ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
హైదరాబాద్
24
గురువారం 3 ఆగస్టు 2017



బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 33.7 | కనిష్ఠం 24.3

నేనే రాణి

బుధవారం రావినారాయణరెడ్డి ఆడిటోరియంలో 'నేనే రాజు.. నేనే మంత్రి' సినిమా యూనిట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాజల్

'అతడు'... విక్రం

కథ కంచికి చేరింది. 'అతడు' సినిమాలో షిండే ఐడియాతో ప్రజల్లో సింపతీ, పాపులారిటీ, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే పదవి, ప్రత్యర్థులలో భయం.. వగైరా అన్ని సాధించాలనుకున్నాడు విక్రం. ఈ 'పవర్' స్టంట్‌కు కథ, స్ర్కీన్‌ప్లే, దర్శకత్వం, డైలాగ్స్... అన్నీ తానే. ఇంతక్రితం సహ నిర్మాతగా ఉన్న రెండు సినిమాలు హిట్ అయ్యాయి. ఈ మూడో సినిమా మాత్రం ఫట్ !

వివరాలు 4

కథ

తండ్రి సంపాదించిన డబ్బు, క్రిమినల్ బ్రెయిన్ ఉన్న ఓ చోటా లీడర్‌కు ఎక్కడా లేని అధికార కాంక్ష. ఈ పిచ్చి అతడిని ఎక్కడికి చేర్చింది అనేదే ఈ సినిమా స్టోరీ.

నటీ నటులు

ఈ సినిమాలో హీరో, విలన్ అన్నీ విక్రమే. హీరోయిన్ లేదు. తొమ్మిదిమంది ఇతర నటులున్నారు. హీరో లక్ష్యం ఎమ్మెల్యే పదవి, మిగతావారి ఆశ.. మనీ...మనీ..!

పబ్‌పై పోలీసు దాడి

- 18 మంది యువతీ యువకుల అరెస్టు
- మద్యం తాగి వికృత చేష్టలు
- అక్రమంగా ముజ్రాడ్యాన్స్

వివరాలు మెయిన్‌లో

అమీర్‌పేటలో

ట్రాఫిక్ రూల్స్

వివరాలు 8

- నేటి నుంచి అమలులోకి
- 45 రోజులు

చావును దాచిన ఆస్పత్రి

- కింగ్‌కోఠి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాలింత మృతి
- సీరియస్‌గా ఉందంటూ సిబ్బంది హైడ్రామా
- గాంధీకి తరలింపు... విషయం తెలియడంతో ఆందోళనకు దిగిన బంధువులు

వివరాలు 10

విస్తరిత ప్రాంతాలకు నీళ్లెలా?

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఔటర్ వరకు 187 గ్రామాలు. రూ.628 కోట్లతో తాగునీటి సరఫరా ప్రాజెక్టు. టెండర్ ప్రక్రియ పూర్తయ్యింది. క్షేత్రస్థాయిలో భూసామర్థ్య పరీక్షలు మొదలయ్యాయి. ఈ వారంలో పైపులైన్, రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వాటర్‌బోర్డు అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఔటర్ వరకు ఉన్న ప్రాంతాల్లో ఇంటింటికి నల్లా నీళ్లు అందుతాయా..? ప్రజలకు సురక్షిత జలాలు అందించాలన్న సర్కారు సంకల్పం నెరవేరుతుందా..? అంటే కచ్చితంగా ఔనని చెప్పలేకపోతున్నాయి బోర్డు వర్గాలు. గ్రామ కంఠాల పరిధి వరకే తమ బాధ్యత.. కొత్తగా వెలిసిన గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు ప్రాజెక్టులో లేవని చెబుతున్నారు. ఆయా ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సురక్షిత నీటి సరఫరా ఎలా..? అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ప్రాజెక్టులో ప్రతిపాదించిన మేరకే పైపులైన్‌లు వేయగలమని, ఇతర ప్రాంతాలకు విస్తరించాలంటే అదనపు ఖర్చవుతుందని బోర్డు వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విస్తరిత ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై అయోమయం నెలకొంది.

- ఔటర్ గ్రామాల ప్రాజెక్టులో లేని గేటెడ్ కమ్యూనిటీలు, నయా కాలనీలు
- గ్రామ కంఠాల పరిధికే పరిమితం
- వేలల్లో కొత్త వెంచర్లు, నిర్మాణాలు
- రూ.628 కోట్లతో ఔటర్ గ్రామాలకు నీళ్లు
- 7.75 లక్షల జనాభా.. 2048 నాటికి రెట్టింపు
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టు
- ఇప్పుడున్న కాలనీలను పరిగణనలోకి తీసుకోని ప్రభుత్వం

7.75 లక్షల మందికి...

తెలంగాణ వాటర్ గ్రిడ్‌లో భాగంగా జీహెచ్ఎంసీ ఆవల ఔటర్ వరకు ఉన్న గ్రామాలకు సురక్షిత తాగునీరు అందించేందుకు సమగ్ర తాగునీటి సరఫరా ప్రాజెక్టును వాటర్‌బోర్డు చేపట్టింది. యాన్యూటీ విధానంలో పనులను మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) దక్కించుకుంది. ముందుగా ఆ సంస్థ పెట్టుబడి పెట్టి పనులు పూర్తిచేయనుండగా.. ఏడేళ్ల వరకు రూ.1135 కోట్లు బోర్డు చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం 185 గ్రామాలు, రెండు నగర పంచాయతీల పరిధిలో ప్రాజెక్టు పనులు చేపట్టనున్నారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించిన అధికారులు... ప్రస్తుతం ఎంతమేర పైపులైన్‌లు ఉన్నాయి..? ఇప్పుడున్న రిజర్వాయర్లు ఎన్ని..? అందులో వినియోగించేందుకు అనువుగా ఉన్నవి..? కొత్తగా నిర్మించాల్సినవి ఎన్ని..? అన్న దానిపై ఓ అంచనాకు వచ్చారు. మొత్తం 412 కొత్త రిజర్వాయర్లు నిర్మించాల్సి ఉంటుందని తేల్చారు. ప్రాజెక్టు పూర్తయితే రంగారెడ్డి జిల్లాలోని 164 గ్రామాలు, మెదక్‌లోని 21 గ్రామాలు, 2 నగర పంచాయతీల పరిధిలోని 7.75 లక్షల మందికి నీటి సరఫరా జరగనుంది. 2095 కిలోమీటర్ల వరకు పైపులైన్‌లు అవసరం కాగా... ఇప్పటికే 1200 కి.మీల మేర పైపులైన్‌లు ఉన్నాయి. మరో 1700 కి.మీలు కొత్త పైపులైన్‌లు వేయాల్సి ఉంది.

గేటెడ్ కమ్యూనిటీలకు...

కాల గమనంలో ఔటర్ కేంద్రంగా గ్రేటర్ ఆవల అభివృద్ధి జరుగుతోంది. కొత్త వెంచర్లు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు వెలుస్తున్నాయి. నగరంపై ఒత్తిడి తగ్గించేందుకు విస్తరిత ప్రాంతాల్లో అభివృద్ధిని కేంద్రీకృతం చేయాలని ప్రభుత్వమూ భావిస్తోంది. ఇందులో భాగంగా మాస్టర్ ప్లాన్‌లో శాటిలైట్ టౌన్‌షిప్‌లు ప్రతిపాదించారు. జీహెచ్ఎంసీతో పోలిస్తే హెచ్ఎండీఏనే ఎక్కువగా లే అవుట్‌లు, బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులిస్తోంది. విస్తరిత ప్రాంతాల్లో దాదాపు 2000లకు పైగా కొత్త కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లు ఉంటాయని అంచనా. విస్తరిత అభివృద్ధికి అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. అప్పుడే డెవలప్‌మెంట్‌కు బాటలు వేసినట్టవుతుంది. ఔటర్ గ్రామాల ప్రాజెక్టులో మాత్రం కొత్తగా వెలిసిన గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలను పరిగణనలోకి తీసుకోలేదని అధికారులు చెబుతున్నారు. గ్రామకంఠం పరిధిలో ఉన్న జనాభా(2011 లెక్కల ప్రకారం), భవిష్యత్ పెరుగుదలను అంచనావేసి ప్రతిపాదనలు రూపొందించారు. అదే గ్రామ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో వెలిసిన గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌లు, కాలనీల పరిస్థితేంటి..? అక్కడ నీటి సరఫరాకు ప్రత్యేక రిజర్వాయర్లు నిర్మిస్తారా..? అలా చేస్తే ఖర్చు ఎక్కువవవుతుందని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. ఇదే ప్రాజెక్టులో విస్తరిత కాలనీల నీటి డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని రిజర్వాయర్లు నిర్మిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇదీ లెక్క....

సంవత్సరం	జనాభా	నీటి డిమాండ్ (మిలియన్ లీటర్లలో)
2018	8,83,023	119.21
2033	11,75,218	158.65
2048	15,65,795	211.38

ఖర్చు భరించేదెవరు?

గేటెడ్ కమ్యూనిటీలు, కొత్త కాలనీలకు నీటి సరఫరా చేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని బోర్డు ఉన్నతాధికారొకరు తెలిపారు. గ్రామాల పరిధిని పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు రూపొందించిన దృష్ట్యా.. విస్తరిత అభివృద్ధి జరిగిన ప్రాంతాలకు పైపులైన్‌లు వేయడం కుదరదని పేర్కొన్నారు. దీనికయ్యే అదనపు వ్యయానికి సంబంధించి ప్రభుత్వం నుంచి మరోసారి పాలనాపరమైన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. వ్యయం పెరిగితే ఒప్పందమూ మార్చాల్సి ఉంటుంది. ప్రస్తుతం దాని జోలికి వెళ్లకుండా రూ.628 కోట్ల ప్రాజెక్టులో ఉన్నంత మేర రిజర్వాయర్లు, పైపులైన్‌లు నిర్మిస్తాం. నిర్మాణ వ్యయాన్ని కాలనీవాసులు భరిస్తే పైపులైన్‌లు వేయడానికి మేం సిద్ధం. ఆ ఖర్చును ఎవరు భరించాలనే దానిపై ఉన్నతస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, స్పష్టత వచ్చిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. కొత్తగా వెలిసిన నివాస సముదాయాలు ఎన్ని ఉన్నాయి? ఎంత నీరు అవసరం..? అన్న దానిపై సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రాజెక్టు సంక్షిప్త స్వరూపం...

జిల్లా	గ్రామాలు	జనాభా (2011 లెక్కల ప్రకారం)
రంగారెడ్డి	164	6,38,936
మెదక్	21	50,947
నగర పంచాయతీలు	2	85,770 (బడంగ్‌పేట, పెద్దఅంబర్‌పేట)
మొత్తం	**187**	**7,75,653**

- నిర్మించనున్న రిజర్వాయర్లు - 412
- ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు - 401
- నీటి నిల్వ సామర్థ్యం - 39420 కిలోలీటర్లు
- ఇప్పటికే ఉన్న ఓహెచ్ఎస్ఆర్‌లు - 247
- నీటి నిల్వ సామర్థ్యం - 16260 కిలోలీటర్లు
- ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు - 11
- నీటి నిల్వ సామర్థ్యం - 5280 కిలోలీటర్లు
- మొత్తం నీటి నిల్వ సామర్థ్యం - 44,700 కిలోలీటర్లు
- మొదటి విడతలో ఎన్ని గ్రామాల్లో - 67
- అంతర్గత సరఫరా పైపులైన్‌లు - 2905.92 కి.మీలు
- ప్రస్తుతం ఉన్నది - 1220.763 కి.మీలు
- ప్రతిపాదిత పైపులైన్ - 1685.15 కి.మీలు

రామంతాపూర్ వరకూ.. ఉప్పల్ కారిడార్

- పొడిగింపునకు సూత్రప్రాయ నిర్ణయం
- అరకిలోమీటర్ మేర ఎక్కువగా నిర్మించే అవకాశం
- రూ.150 కోట్ల అదనపు వ్యయం
- సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేస్తోన్న జీహెచ్ఎంసీ
- జాతీయ రహదారులపైకి రాకపోకలు సులువు
- నగరం నలు దిక్కులా ఎలివేటెడ్ కారిడార్లు

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జాతీయ రహదారి (163)పై నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్‌ను పొడిగించనున్నారు. ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ నుంచి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ప్రతిపాదించిన ఫ్లై ఓవర్‌ను రామంతాపూర్ వైపు దాదాపు అరకిలోమీటర్ మేర నిర్మించాలని భావిస్తున్నారు. పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె.తారక రామారావు వద్ద ఇటీవల జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ అంశంపై చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం. నగరం నుంచి జిల్లాలకు వెళ్లే వాహనాలతో పలు జంక్షన్లపై ట్రాఫిక్ ఒత్తిడి తీవ్రమవుతోంది. ఉప్పల్, ఎల్‌బీ నగర్, జేబీఎస్, బోయిన్‌పల్లి, కూకట్‌పల్లి, మెహిదీపట్నం తదితర ప్రాంతాల్లో ప్రధాన చౌరస్తాల వద్ద ట్రాఫిక్ జామవుతోంది. ఈ నేపథ్యంలో నగరంలోని అంతర్గత రహదారులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యామ్నాయ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా నగరం నుంచి గ్రేటర్ ఆవలి వరకు సిగ్నల్ చిక్కులు, జామ్‌జాటం లేకుండా వాహనదారులు వెళ్లేందుకు వీలుగా ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని నిర్ణయించారు.ఈ క్రమంలో ఉప్పల్ రింగ్‌రోడ్డు నుంచి ఓఆర్ఆర్ వరకు దాదాపు 15 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ఇందుకోసం ఉప్పల్‌లో 162 ఆస్తులను సేకరించాలనుకున్నారు. రూ.900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. జాతీయ రహదారుల సంస్థ ఈ పనులను చేపడుతోంది.

వాస్తవంగా రామంతాపూర్ వైపు నుంచి ఔటర్ వరకు ఈ ఫ్లై ఓవర్ నిర్మించాలని ముందుగా భావించారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు మాత్రం కేంద్రం ఆమోదం ప్రకారం ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు మాత్రమే కారిడార్ నిర్మిస్తామని చెబుతున్నారు. రింగ్ రోడ్డు సమీపంలోని శ్మశాన వాటిక ముందు ఈ కారిడార్ డౌన్ అవుతుంది. రోడ్డు విస్తరణకు అవకాశం లేని శ్మశానవాటిక వద్ద ట్రాఫిక్ జామయ్యే అవకాశముంది. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద చౌరస్తాపై వాహనాల ప్రభావాన్ని మరింత పెంచుతుంది. ఈ ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యామ్నాయాలను అధికారులు పరిశీలించారు. మంత్రి కేటీఆర్ వద్ద జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అండర్‌పాస్ నిర్మించాలనే ఆలోచన వచ్చినప్పటికీ.. శ్మశాన వాటిక వద్ద స్థల సేకరణ ఇబ్బందులు, ఇప్పటికే నిర్మించిన మెట్రో కారిడార్ పిల్లర్లపై ప్రభావం పడే అవకాశమున్న దృష్ట్యా.. ఆ ప్రతిపాదనను పక్కన పెట్టారు. మధ్యేమార్గంగా ఎలివేటెడ్ కారిడార్‌ను రామంతాపూర్ వైపు పొడిగించాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రకారం శ్మశానవాటిక వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికయ్యే ఖర్చును ఎన్‌హెచ్ఏఐ భరించనుండగా.. అక్కడి నుంచి రామంతాపూర్ వైపు అయ్యే వ్యయాన్ని జీహెచ్ఎంసీ వెచ్చిస్తుంది. మెట్రో కారిడార్ పై నుంచి రామంతాపూర్ వైపు 500-600 మీటర్ల వరకు నూతన ఫ్లై ఓవర్ పొడిగించనున్నారు. దీనికి రూ.150కోట్ల వరకు అదనంగా ఖర్చవుతుందని అంచనా. ఈ ప్రతిపాదనలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక జీహెచ్ఎంసీ సిద్ధం చేస్తోంది. రామంతాపూర్ వరకు కారిడార్ పొడిగిస్తే.. ఉప్పల్‌లో ట్రాఫిక్ కష్టాలు తీరతాయని స్థానికులు చెబుతున్నారు.

హెచ్ఎండీఏ, ఎన్‌హెచ్ఏఐ నిర్మించనున్న కారిడార్లు

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనాల ఒత్తిడి నగరంపై పడకుండా హైదరాబాద్ మహానగరం చుట్టూ 158కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మించడంతో నగరంలోకి భారీ వాహనాల రాకపోకలు గణనీయంగా తగ్గాయి. ఇప్పుడు నగరం నుంచి జాతీయ రహదారుల వైపు వెళ్లే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నలు దిక్కులా ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నారు. ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్ వరకు (ప్రస్తుతం రామంతాపూర్ వరకు పొడిగించారు), జేబీఎస్ నుంచి శామీర్‌పేట, ప్యాట్నీ టు సుచిత్ర వయా బోయిన్‌పల్లి, ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వైపు ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. ఉప్పల్, ఆరాంఘర్, సుచిత్ర కారిడార్లను జాతీయ రహదారుల సంస్థ నిర్మించనుండగా.. జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు నిర్మించనున్న ఫ్లై ఓవర్ పనులను హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ)కు అప్పగించాలని భావిస్తున్నట్టు తెలిసింది. బాలానగర్‌లోని నర్సాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను చేపడుతోన్న హెచ్ఎండీఏ.. శామీర్‌పేట కారిడార్ పనులనూ చేపట్టే అవకాశం ఉంది.

REPLY PUBLIC NOTICE

In Reply to Public Notice dated 08-07-2017 published in the siasat (Urdu)) Daily Newspaper issued by M.G. Vijay Kumar, Advocate on behalf of your client this reply notice is issued.
That my client Syed Ahmed Mohiuddin & others are absolute owners of the property covered in Sy No. 115/2 & 115/3 (T.S No. 1/2 Block L) situated at Road Nol Banjara Hills, Khairathabad(V & M) Hyd. The same was jointly succeeded by three natural brothers of Late Smt.Rabia Begum Raheemunnisa Begum w/o. Late Nawab Dastagir Nawaz Jung, namely 1) Late Syed Gulam Panjethan, 2) Late Syed Ahmed Mohiuddin and 3) Syed Mahmood Hussain, vide suit No. 61/ 1/1950, Dar -ul - Qaza (The Hon'ble High Court, Hyderabad). Subsequently the same was succeeded by legal heirs of the above said three brothers of Smt. Rabia Begum vide O.S. No. 259 of 1971 C.C.C. Hyd, and they have executed registered GPA and Agreement of Sale by Accepting huge amount from Syed Ahmed Mohiuddin and Dr.Syed Vilayath Ali and the same is still in force unconditionally.
General public are hereby informed that my clients has filed a civil suit O.S. No. 782 of 2016 against M/s. Village inn (India) Ltd. In respect of the above said property, and also my client filed a criminal complaint and F.I.R is registered against Syed Nayeemuddin @ Salman, Ch. Srinivas and Sambasiva Rao for misguiding the general public with forged & fabricated Release Deed and other documents to, deceive the rights of original owners. It is hereby cautioned that the Agreement and GPA (Regd) entered by LR's of Smt. Rabia Begum with my afore said clients is still in subsistence and continues to be in force unconditionally. Any person or persons or entities entering into any sort of Agreement/s or other deeds in any nature in violation of the afore said Agreement and GPA (Regd) or in meddling in any manner with respect to the above said property will be doing so at their own costs and liable to face the consequences arising thereof.

Sd/- V.L NARA HA RAO, Advocate
Office :# 5-9-273 to 291/C/205/A Mayur Kushal Complex,Gunfoundary, Abids, Hyderabad
Ph. 9866228250.

ఆంధ్రా బ్యాంక్
నల్గొండ శాఖ (0389) - మహబూబ్‌నగర్ జోన్
(టెలిఫోన్ నం.లు 08682-244187, 230590); bm0389@andhrabank.co.in

విక్రయం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు ప్రకటన (30 రోజుల ప్రకటన)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూలు 6(2)/8(6)}

దిగువ వారికి
రుణగ్రహీత / కో-ఆబ్లిగెంట్/హామీదారు
1. శ్రీ బొల్లంపల్లి అరుణ్ కుమార్ తండ్రి బొల్లంపల్లి రవీందర్ కుమార్ 4-11-267, చైతన్యపురి కాలనీ, నల్గొండ-508001
2. శ్రీ బొల్లంపల్లి రవీందర్ కుమార్ తండ్రి బి.పురుషోత్తం, ఇం.నం.4-11-267 చైతన్యపురి కాలనీ
3. శ్రీమతి బొల్లంపల్లి భాగ్యలక్ష్మి భర్త బి.రవీందర్ కుమార్, ఇం.నం.4-11-267, చైతన్యపురి కాలనీ నల్గొండ-508001

విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద ఆంధ్రాబ్యాంక్‌కు బకాయి మొత్తం వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి విక్రయం ఒప్పందం ప్రకారం తదనంతర వడ్డీతో బకాయి మొత్తం రూ.5,65,438.63 (రూపాయలు ఐదు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది మరియు పైసలు అరవై మూడు మాత్రమే) డిమాండ్ చేస్తూ సెక్షన్ 13(2) క్రింద 15.10.2017 తేదీగల డిమాండ్ నోటీసు ద్వారా మా / బ్యాంక్‌చే డిమాండ్ చేయబడినప్పటికీ మీరు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.
పై చట్టం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఈ బ్యాంకు అధీకృత అధికారి 03.02.2017న దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా ఆంధ్రాబ్యాంక్‌కు మీ నుండి బకాయి మొత్తం చెల్లించబడలేదు. అందువలన ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత బహిరంగ వేలం ద్వారా రూ.5,00,000.00 (రూపాయలు ఐదు లక్షలు మాత్రమే)ల రిజర్వు ధర కంటే ఎక్కువగా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. వేలం తేదీ, సమయం దిగువ తెలియజేయబడినవి మరియు అత్యధిక ధర ఆఫర్ చేసినట్టి వ్యక్తికి ఆస్తి విక్రయించబడును.

వేలం తేది:06.09.2017, వేలం సమయం:ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు.

తరువాత ప్రైవేట్ అమ్మకం లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు పొందుట ద్వారా కూడా ఆస్తి విక్రయించబడవచ్చును. అయితే ఈ రెండూ కూడా బ్యాంకుకు అంగీకారయోగ్యమైన నియమ నిబంధనలకు లోబడి ఉంటాయి.
ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్లు పొందుట ద్వారా ఎవరేని వ్యక్తికి ఆస్తి విక్రయించు ఏదేని సదరు ప్రతిపాదన మీరు కలిగి ఉన్నట్లయితే, ఈ లెటర్/ప్రకటన స్వీకరణ తేదీ నుండి ముప్పై రోజులలోగా మాకు దానిని తెలియజేయవలసి ఉంటుంది. లేనిచో ఈ సదరు ప్రతిపాదన ఏదీ మీరు కలిగిలేరని భావించబడును మరియు పైన సూచించిన విధంగా బహిరంగ వేలం ద్వారా ఆస్తి విక్రయానికి నేను ముందుకు కొనసాగుతాను.
సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా విక్రయరూపంలో బదిలీ కొరకు ప్రజలు లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి కొటేషన్లు లేదా టెండరు కోరడం లేదా బహిరంగ వేలంలో నోటీసు ప్రచురణ తేదీకి ముందు తేదీ వరకు బ్యాంకుచే భరించిన వ్యయాలు మరియు ఖర్చులతో పాటు తదనంతర వడ్డీతో బకాయి మొత్తం రూ.5,65,438.63 (రూపాయలు ఐదు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది మరియు పైసలు అరవై మూడు మాత్రమే) చెల్లించమని డిమాండ్ చేస్తూ 15.10.2016 తేదీ గల డిమాండ్ ప్రకటనలో నిర్దిష్టపరచిన బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్య తీసుకొనబడదని తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూలు మరియు నిర్ణయించిన రిజర్వు ధర

క్ర.సం.	ఆస్తి వివరణ	నిర్ణయించిన రిజర్వు ధర
1.	రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట, హయత్‌నగర్ మండలం, పసుమానుల గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద గల 250చ.గజాల విస్తీర్ణం, సర్వే నం.216, 334, 338, 335లలో ఖాళీ ప్లాట్ నం. 50-A యావత్తు.సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.65-A, పడమర: 30' వెడల్పు రోడ్, ఉత్తరం: 40' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నం.49A	రూ.5,00,000.00

తేది: 21.07.2017 (K.V. రమణ మూర్తి)
ప్రదేశం: నల్గొండ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ఎంఎన్‌జేలో అధునాతన పరికరాలు

- ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- ప్రారంభమైన సేవలు

ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో అధునాతన పరికరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటి సేవలు ప్రారంభమయ్యాయి. కేన్సర్ వ్యాధి తీవ్రత బట్టి ఇదివరలో రోజుల తరబడి.. వందసార్లు చికిత్స చేసుకునే వారు ఈ కొత్త మిషన్ల ద్వారా ఒకటి లేదా రెండుసార్లు చేయించుకుంటేచాలని వైద్యులు పేర్కొంటున్నారు.

\- నాంపల్లి

డిజిటల్ మమోగ్రఫీ మిషన్..

జర్మనీలో తయారు చేసిన ఈ పరికరాన్ని ప్రభుత్వం రెండు కోట్లు ఖర్చుపెట్టి ఇక్కడికి తీసుకొచ్చింది. ఈ మెషిన్ మహిళలకు సంబంధించిన రొమ్ము కేన్సర్‌ను త్వరగా నిర్ధారిస్తుంది. రోజుకు సుమారు 50మంది వరకు రోగులు పరీక్ష చేసుకునే సామర్థ్యం కలిగి ఉం టుంది. రొమ్ముకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలు చేసుకోవచ్చు.

ట్రుబిన్ మిషన్..

అమెరికా సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దిన ఈ ఆధునాతన యంత్రం తొలిసారిగా రోగుల సౌకర్యార్థం తీసుకొచ్చారు. దీని ఖరీదు రూ.15కోట్లు. దీనికి నిరవధికంగా 24గంటలపాటు పనిచేసే సామర్థ్యం ఉంటుంది. రోగి శరీరంలో గడ్డలను పసిగట్టడం ఈ మిషన్ ప్రత్యేకత. రేడియోథెరపీ ద్వారా స్టిరియోక్టివ్ సర్జరీ చేయవచ్చు. ఇదివరలో వేరే మిషన్లలో 50రోజులుగా చికిత్సలు తీసుకునే వారు ఈ యంత్రం ద్వారా కేవలం రెండు, మూడుసార్లు తీసుకుంటే సరిపోతుంది.

లాండ్రీ మెక్‌నైజ్ మిషన్..

ఆస్పత్రి చరిత్రలో తొలిసారిగా లాండ్రీ మెక్‌నైజ్ మిషన్‌ను బిగించారు. ఇది ఆస్పత్రికి సంబంధించిన మంచాలపై పరుపులు, సిబ్బంది దుస్తులను నీళ్లలో ఉతకడం, బయటికి తీయడం, ఆరేయడం వంటి పనులు చేస్తుంది. ఒకేసారి సుమారు 70కిలోల బరువు గల దుస్తులను తక్కువ వ్యవధిలో పిండడం, అరేయడం ఈ యంత్రం ప్రత్యేకత. వీటికి అసవరమైన నీళ్లను అందించేందుకు పైన ప్రత్యేక నీళ్ల సంపును నిర్మించారు. అక్కడి నుంచి నీళ్లు లాండ్రీకి సరఫరా అవుతున్నాయి. రోగులకు సంబంధించిన దుస్తులు కూడా ఇక్కడే ఉతుకుతారు.

కాంపొనెంట్ సపరేటర్ మిషన్..

కాంపొనెంట్ సపరేటర్ మిషన్ బ్లడ్ కేన్సర్ రోగులకు త్వరితంగా చికిత్స అందిస్తోంది. వ్యాధిగ్రస్థులకు రక్త మార్పిడి చేసుకోవచ్చు. బ్లడ్ బ్యాంక్‌కు ఎంతగానో ఉపయోగంగా ఉంటుంది. రోజూ సుమారు 200 మందికి చికిత్స అందించవచ్చు. ఓ దాత విరాళం ద్వారా ఈ మిషన్‌ను తీసుకొచ్చారు.

రోగులకు మెరుగైన సేవలు

ఆస్పత్రిలో పేద రోగుల సౌకర్యార్థం కోట్ల రూపాయల వ్యయంతో సరికొత్త యంత్రాలు ఏర్పాటు చేశాం. వీటి ద్వారా రోగులకు త్వరితంగా, మెరుగైన వైద్యసేవలందిస్తాం. ఈ యంత్రాల స్థాపన ఆస్పత్రి చరిత్రలో కనీవినీ ఎరుగని విషయం. పెరుగుతున్న రోగులకు త్వరితంగా చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. అదనంగా విభాగాల ఏర్పాటు నేపథ్యంలో కావాల్సిన సిబ్బంది భర్తీ ప్రక్రియ త్వరలో జరుగుతుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది.

- డాక్టర్ జయలత, ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్

కార్పొరేట్ స్థాయిలో గాంధీ ఆస్పత్రి

- కొత్తగా 65 మంచాలు
- ప్రారంభానికి సిద్ధమవుతున్న సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్
- 11న ప్రారంభించనున్న గవర్నర్

గాంధీ ఆస్పత్రి అనగానే వైద్యం బాగుంటుందా? అక్కడికి వెళితే సకాలంలో వైద్యం అందుతుందా? అంటూ అందరికీ అనుమానాలే. ప్రస్తుతం అలా కాదని అనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తోంది. కొత్త వైద్య పరికరాలు తెచ్చేందుకు నిధులు కేటాయించింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సెంట్రలైజ్‌డ్ ఐసీయూ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీన్ని ఈ నెల 11న తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ప్రారంభిం చనున్నారు.

\- అడ్డగుట్ట

కొత్తగా ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంట్రల్‌లైజ్ వార్డు

రోగులకు సకాలంలో వైద్యం..

తెలంగాణలో అతిపెద్ద సర్కారు ఆస్పత్రిగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి పేరు. 1100 మంచాలు కలిగిన ఆస్పత్రిలో రోగుల సంఖ్య 1800మందికి పెరగడంతో ప్రభుత్వం అదనంగా మంచాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. గాంధీకి వచ్చే రోగులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించడాన్ని వైద్య ఆరోగ్య శాఖ సవాల్‌గా తీసుకుంది. గాంధీ ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పదుల సంఖ్యలో ఆకస్మిక తనిఖీలు చేసిన సంఘటనలు ఉన్నాయి. ముఖ్యంగా ఓ రోజు మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఉదయం 9గంటల నుంచి రాత్రి ఏడుగంటల వరకు ఆస్పత్రిలో జరుగుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.

11న ఐసీయూ వార్డు ప్రారంభం..

గాంధీ ఆస్పత్రి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. హైదరాబాద్‌లో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉండే విధంగా గాంధీ ఆస్ప త్రిలో అత్యవసర విభాగంపైన నాలుగో అంతస్థులో సరికొత్త వైద్య పరికరాలు, వార్డులు, సెంట్రలైజ్‌డ్ వార్డులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సెంట్రలైజ్‌డ్ వార్డులో 65 మంచాలు ఏర్పాటు చేశారు.

రోగికి సేవలు ఇలా..

ఐసీయూ వార్డులో చికిత్స పొంతుతున్న రోగికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. రోగి పడుకునే మంచం వద్ద రోగి కేషీటు పెట్టుకునేందుకు టేబుల్, ఐసీయూ మానిటర్(కంప్యూటర్) మందులు దాచుకునేందుకు చిన్న బీరువా, అటెండర్ కుర్చీ, ఆక్సిజన్, వాక్యూం జారో వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. త్వరలో మరో 45 సెంట్రలైజ్‌డ్ మంచాలు ప్రారంభం కానున్నాయి.

ఆస్పత్రిలో అభివృద్ధి జరుగుతోంది..

గాంధీ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. కొత్తగా 65 సెంట్రలైజ్‌డ్ మంచాలు ఈ నెల 11న గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. చాలా కేసులు కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటారు. కానీ చివరి దశలో వైద్యం అందక చాలా మంది రోగులు గాంధీకి వస్తున్నారు. ఇక్కడ అరుదైన వైద్య పరికారలు, ప్రొఫెసర్లు ఉన్నారు. ప్రతి రోగి గాంధీలో చూపించు కుంటే సరైన వైద్యం అందుతుంది. రూ.2.8కోట్ల రూపాయల వ్యయంతో ఐసీయూ వార్డు సిద్ధమవు తోంది.

- శ్రవణ్ కుమార్, సూపరింటెండెంట్, గాంధీ ఆస్పత్రి

టోల్‌ట్యాక్స్ వసూలు చేసుకోవచ్చు

కంటోన్మెంట్ బోర్డుకు రక్షణ శాఖ లేఖ

సికింద్రాబాద్: టోల్‌ట్యాక్స్ వసూలును పున:ప్రారంభించవచ్చని కేంద్ర రక్షణ శాఖ నుంచి బుధవారం కంటోన్మెంట్ బోర్డుకు లేఖ అందినట్టు తెలిసింది. దేశ వ్యాప్తంగా జీఎస్‌టీ అమలులోకి రావడంతో ఇటీవల సికింద్రాబాద్ కంటోన్మెంట్‌తోపాటు దేశ వ్యాప్తంగా ఉన్న ఇతర కంటోన్మెంట్లలో కూడా టోల్‌ట్యాక్స్, ఆక్ట్రాయ్ వసూళ్లను నిలిపివేశారు. ఆక్ట్రాయ్ రద్దు వల్ల 3కోట్లు, టోల్‌ట్యాక్స్ రద్దు వల్ల 6కోట్లు నష్టపోవాల్సి ఉంటుందని కొద్ది రోజుల కిందట జరిగిన కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సమావేశంలో అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా లేఖ విషయాన్ని బోర్డు సీఈఓ ఎస్‌వీఆర్.చంద్రశేఖర్ మౌఖికంగా బోర్డు పాలక మండలి సభ్యులకు చెప్పినట్టు తెలిసింది. పాలక మండలి అనుమతి తీసుకుని టోల్‌ట్యాక్స్‌ను వసూలు చేయాల్సి ఉండడంతో దానికి సంబంధించిన ప్రతిపాదనలను సర్క్యులర్ ఎజెండా రూపంలో బోర్డు అధ్యక్షుడు అజయ్‌మాలిక్‌కు పంపినట్టు తెలిసింది. బోర్డు అధ్యక్షుడి అనుమతితో సభ్యుల ఇళ్లకు సర్క్యులర్ ఎజెండాను పంపుతారు. వారి అంగీకారంతో తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ పాటికే బోర్డు పాలక మండలి సభ్యులు టోల్‌ట్యాక్స్ వసూలుకు పచ్చజెండా ఊపినందున వారంతా సమ్మతి తెలుపుతారని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ అంతా పూర్తి చేసుకుని, మరో వారం, పది రోజుల్లో టోల్‌ట్యాక్స్ ప్రారంభించాలని అధికారులు యోచిస్తున్నట్టు తెలిసింది.

టోల్‌ట్యాక్స్ వద్దు : ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

బోర్డు సీఈవోతో మాట్లాడుతున్న రాంచందర్‌రావు

కంటోన్మెంట్‌లో టోల్‌ట్యాక్స్ వసూలు చేయవద్దని ఎమ్మెల్సీ, బీజేపీ నగర అధ్యక్షుడు రాంచందర్‌రావు కంటోన్మెంట్ సీఈఓ ఎస్‌వీఆర్.చంద్రశేఖర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం సీఈఓను కలిసి చర్చించారు. టోల్‌ట్యాక్స్ జీఎస్‌టీ పరిధిలో లేనందున దీనిని రద్దు చేయాలని, అవసరమైతే అసెంబ్లీలో ఈ విషయమై ప్రస్తావిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక లోటు భర్తీ చేపిస్తానని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వెంట కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు వి.జైప్రకాష్, బీజేపీ నాయకులు ధనుంజయచారి, మనోజ్, విజయానంద్, నగేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు బుధవారం దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్‌ను కలిశారు. మౌలాలి పరిసర ప్రాంతాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల సౌకర్యార్థం మౌలాలి-హైటెక్ సిటీ మధ్య కొన్ని ఎంఎంటీఎస్ రైళ్లు నడపాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి స్టేషన్‌లో మరి కొన్ని రైళ్లను ఆపాలని కోరారు. లాలాగూడ-మల్కాజిగిరి స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ కింద మురుగునీరు ప్రవహిస్తున్నదని జీఎం దృష్టికి తీసుకువచ్చారు.

-సికింద్రాబాద్

ద్విచక్రవాహనం ఢీకొని యువకుడి మృతి

కూకట్‌పల్లి: అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా ఓ యువకుడు మృతిచెందిన ఘటన కూకట్‌పల్లిలో మంగళవారం రాత్రి జరిగింది. ఖమ్మం జిల్లా పెనుబల్లి గ్రామానికి చెందిన డి. శ్రీహర్ష(30) కేపీహెచ్‌బీ కాలనీ మూడో రోడ్డులో హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం రాత్రి ఒంటిగంట సమయంలో ద్విచక్రవాహనం(టీఎస్08ఈఏ7598)పై కూకట్‌పల్లి నుంచి కేపీహెచ్‌బీకాలనీ వైపు వెళ్తున్నాడు. జాతీయరహదారిపై ఆకార్ ఆషా ఆస్పత్రి వద్దకు వెళ్లగానే అతివేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం(ఏపీ 28 టీ 0522) శ్రీహర్ష ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. రోడ్డుపై పడి తలకు బలమైన గాయమైన అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుమార్తెపై అత్యాచారం చేసిన
తండ్రి అరెస్టు

హయత్‌నగర్: కన్న కూతురిపై అత్యాచారం చేసిన తండ్రిని హయత్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ నరేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి(38) కుంట్లూరులో భార్య, ముగ్గురు పిల్లలతో నివసిస్తున్నాడు. ఓ షాపు వద్ద బోటీ విక్రయించే అతడు ఇటీవల ఆటో నడిపిస్తున్నాడు. తాగుడుకు బానిసై పెద్ద కుమార్తె(13)తో కొంత కాలం నుంచి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. గతనెల 27న భార్య ఇంట్లో లేని సమయంలో కుమార్తెపై అత్యాచారం చేశాడు. అదే సమయంలో భార్య ఇంటికి రాగా పారిపోయాడు. ఈ విషయాన్ని బాలిక తల్లి అత్తకు చెప్పింది. ఆమె కుమారుడికే మద్దతు పలకగా.. బాధితురాలు హయత్‌నగర్ పోలీసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేసింది. బాలికను ఆస్పత్రికి తరలించి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహం చేసుకుంటానని
యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారం

వివాహం చేసుకుంటానని నమ్మించి యువతిపై అత్యాచారం చేశాడో ఆటో డ్రైవర్. హయత్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ డివిజన్‌లో నివసిస్తున్న యువతి(17) ఇంటర్ వరకు చదువుకుంది. ఓ వస్త్ర దుకాణంలో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోంది. హయత్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ అశోక్(23)తో పరిచయం ఏర్పడగా.. ప్రేమకు దారితీసింది. గత ఆదివారం ఆమెను తీసుకుని సినిమాకు వెళ్లాడు. రాత్రి అయిందని నమ్మించి.. పెళ్లి చేసుకుంటానని పథకం ప్రకారం వనస్థలిపురంలో ఓ లాడ్జికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. మైనర్‌ను వివాహం చేసుకుంటే కేసవుతుందని భావించి ఆమెను ఇంటి వద్ద సోమవారం ఉదయం విడిచిపెట్టాడు. జరిగిన విషయం యువతి తల్లిదండ్రులకు చెప్పగా.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలిని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు

చాంద్రాయణగుట్ట: అదనపు కట్నం కోసం భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది. ఫలక్‌నుమా ఫారూఖ్‌నగర్‌కు చెందిన మహ్మద్ నసీరుద్దీన్ అలియాస్ బాబు(27) 2013లో భార్య మలికా బేగంను అదనపు కట్నం కోసం వేధించి గొంతు నులిమి హత్య చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు అతడిపై చార్జిషీట్ దాఖలు చేశారు. నాంపల్లి మొదటి అసిస్టెంట్ మెట్రోపాలిటన్ సెషన్ జడ్జి కోర్టులో విచారణ కొనసాగింది. కేసును విచారించిన న్యాయమూర్తి.. నసీరుద్దీన్‌కు జీవిత ఖైదుతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఇన్‌స్పెక్టర్ పులి జగన్ తెలిపారు.

ఆవు దూడలను తరలిస్తున్న
ఇద్దరు యువకులకు రిమాండ్

పహాడిషరీఫ్: ఆవుదూడలను తరలిస్తున్న ఇద్దరు యువకులను పహాడిషరీఫ్ పోలీసులు అరెస్టు చేశారు. దేవేంద్రనగర్ కాలనీ వద్ద పోలీసులు మంగళవారం రాత్రి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. తుక్కుగూడ వైపు నుంచి వచ్చిన బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా నాలుగు ఆవు దూడలు, ఎనిమిది బర్రెలు ఉన్నాయి. వాటిని గోశాలకు తరలించారు. హఫీజ్‌బాబానగర్, బహదూర్‌పురాకు చెందిన మహ్మద్ ఇమ్రాన్(25), షేక్ రషీద్(25)ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా... యాచారం మండలం, మాల్ గ్రామంలో కొనుగోలు చేసి బహదూర్‌పురాకు తీసుకొస్తున్నామని అంగీకరించారు. ఇద్దరినీ రిమాండ్‌కు తరలించారు.

విక్రం ప్రొడక్షన్స్.. క్రైం థ్రిల్లర్

- డైరెక్షన్ అదుర్స్.. సినిమా ఫ్లాప్ ముఠాతో నిత్యం టచ్‌లో విక్రంగౌడ్
- పోలీసులకు చిక్కితే... నేనే జైలుకెళ్తానంటూ భరోసా
- 2019 ఎన్నికల్లో సానుభూతి కోసం డ్రామా
- భార్యకు తెలియకుండా గోప్యం... బెడిసికొట్టిన వ్యూహం
- ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగానే రిమాండ్‌కు

హైదరాబాద్‌సిటీ, బంజారాహిల్స్ ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ప్రత్యర్థుల నుంచి తుపాకీ లైసెన్స్ కావాలనుకున్నదొకరు. సినిమాల్లో వేషం వస్తే వెండితెరపై వెలిగిపోవాలనుకున్నదొకరు. జులాయిగా చిల్లర దొంగతనాలతో బతుకెళ్లదీసేది ఇంకొకరు. చికెన్ షాపులో ఎన్నాళ్లిలా.. ఒకసారి సుపారీ కుదిరితే లైఫ్ సెటిల్ అవుతుందని భావించిన మరో వ్యక్తి. ఇలా.. తొమ్మిదిమంది ముఠా సభ్యుల్లో నేరచరిత్ర ఉంది ఇద్దరికి మాత్రమే. వీరిలో ఎవరికీ తుపాకీ ఉపయోగించిన అనుభవం లేదు. రూ. 50 లక్షలు కళ్లెదుట కనపడ్డాయి. అనుకున్నదంతా సజావుగా జరిగితే ఒక్కొకరి కల నెరవేరేదే. కానీ.. ఇక్కడే కథ అడ్డం తిరిగింది. జైలు ఊచలు లెక్కపెట్టాల్సిన దుస్థితి దాపురించింది. జులాయి సినిమాలో బ్యాంకు దోపిడీకి ప్లాన్ చేసిన ముఠాసభ్యులను పోలిన వైనం.

ఎలాగైనా సరే.. ప్రజల దృష్టంతా నామీద పడాలి. సానుభూతి కురవాలి. ఎవరూ ఊహించని విధంగా మస్త్ పబ్లిసిటీ రావాలి. అన్నీ అనుకూలిస్తే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలి. ఒకే ఒక్క ప్లాన్‌తో అంతా సెట్ అవ్వాలి. ఎవరికీ అనుమానం రాకూడదు. గతంలో వున్న సినీ అనుభవంతో.. 'అతడు' ఆలోచనను తలదన్నేలా పక్కా స్ర్కిప్ట్. డైరెక్షన్ సిద్ధం చేసుకున్నాడు. అంతా ఒకే.. డైరెక్షన్ అదిరింది. కానీ ఎక్కడో బెడిసికొట్టింది. 'మర్డర్ అటెంప్ట్' ప్లాన్ రివర్స్ అయింది.

బాధితుడే.. నిందితుడు

జూలై 28న ఫిలింనగర్‌లో మాజీ మంత్రి ముఖేష్‌గౌడ్ తనయుడు విక్రంగౌడ్‌పై కాల్పుల ఘటన పోలీసులకు సవాల్‌గా మారింది. తెల్లవారుజామున వచ్చిన ఇద్దరు దుండగులు కాల్పులు జరిపారనేది అతడి భార్య షిపాలీ ఫిర్యాదు. కానీ అక్కడ లభించిన ఆధారాలు భిన్నంగా ఉన్నాయి. రాజకీయంగా కూడా సున్నితమైన కేసు కావటంతో ఖాకీలు సాక్ష్యాల వేటలో నిమగ్నమయ్యారు.నేరపరిశోధనలో అపార అనుభవం ఉన్న డీసీపీలు వెంకటేశ్వర్‌రావు, లింబారెడ్డి, ఇన్‌స్పెక్టర్స్ శ్రీనివాస్, రాజా వెంకటరెడ్డి ఇలా.. 10 పోలీసు బృందాలు ఐదు రాష్ట్రాలు చుట్టొచ్చాయి. ఐదురోజుల శ్రమతో సాక్ష్యాధారాలు సేకరించాయి. బాధితుడే నిందితుడిగా నిర్ధారించారు. బుధవారం విలేకర్ల సమావేశంలో నగర పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డి కేసు దర్యాప్తు వివరాలు వివరించారు.

పాపం పనిమనిషి

ఘటనా స్థలంలో రక్తపు మరకలు తుడవటం ఆనవాళ్లను దూరం చేయటంలో భాగంగా పోలీసులు భావించారు. కానీ అక్కడ పనిమనిషి మాత్రం రక్తపు మరకలు ఎండిపోతే శుభ్రం చేయటం కష్టమవుతుందనే ఉద్దేశంతో తుడిచానంటూ అమాయకంగా చెప్పాడు. తుడిచిన పాత వస్త్రాన్ని అక్కడే ఉంచాడు. దీంతో ఆనవాళ్లు చెదరకుండా ఉంచాడని సీపీ చెప్పారు.

అన్నీ తానై..

గ్రేటర్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి అతడు. ఘోర ఓటమిని చవిచూశాడు. ఎలాగైనా 2019 ఎన్నికల్లో గెలువాలనుకున్నాడు. ప్రజల్లో సానుభూతి పెరగడానికి ఏం చేయాలో ఆలోచించాడు. ఇంటర్‌నెట్‌లో శోధించాడు. పలు సినిమాలు కూడా చూశాడు. ఆ తర్వాత ప్లాన్‌కు స్కెచ్ వేశాడు. ప్రాణానికి హానిలేకుండా తుపాకీతో కాల్చుకుంటే సానుభూతి పెరుగుతుందని, ఓట్లు పడతాయని భావించాడు. ఓ ముఠాను సంప్రదించాడు. సినీపక్కీలో తనపై కాల్పులు జరిపి పారిపోతేచాలు అంటూ.. రూ. 50 లక్షలు ఆఫర్ ఇచ్చాడు. పోలీసులకు పట్టుబడితే అని.. ముఠా సభ్యులు ప్రశ్నిస్తే.. 'నేనే లోపలికి పోతాను' అని ధైర్యం చెప్పాడు. ఈ ఘటనకు కథ, స్ర్కీన్‌ప్లే, డైరెక్షన్, ప్రొడ్యూసర్ విక్రంగౌడ్ అన్నీ తానై నడిపించాడు.

రూ. 20 లక్షల ఖర్చు

నాకా.. ఆర్థిక సమస్యలా! పైసల్లేకపోతే ప్రాణాలు తీసుకుంటామా! సార్.. ఇదీ కాల్పుల ఘటనలో గాయపడిన మొదటిరోజు పోలీసులతో విక్రంగౌడ్ వాంగ్మూలం. విక్రంగౌడ్‌కు ఆర్థిక సమస్యలు లేవని విచారణలో తేలింది. శనివారం సీన్ మారింది. అసలు విషయం పోలీసుల ముందు వెళ్లగక్కాడు. ఐదు అంశాలను లక్ష్యంగా చేసుకుని సుపారీ ప్లాన్ గీసినట్లు చెప్పాడు. నియోజకవర్గంలో ప్రజల, కుటుంబ సభ్యులు, స్నేహితుల సానుభూతి, తనపై అటాక్‌ను అడ్డుపెట్టుకుని ప్రత్యర్థులతో బేరసారాలు, ఒడిశాలో మైనింగ్ వ్యాపారంలో పార్టనర్ అయిన సాంబశివరావు నుంచి డబ్బు వెనక్కి తెచ్చుకోవటం. చివరగా గన్‌మన్, కుదరకపోతే వెపన్ లైసెన్స్. ఎన్నికల్లో గెలవడం కోసమే ఈ డ్రామాకు తెరలేపానని అంగీకరించాడు. తనపై కాల్పులు జరిపేందుకు ముఠా సభ్యులు డీలా పడితే.. రెచ్చగొట్టి మరీ రంగంలోకి దింపాడు. పోలీసు కేసులని భయపడితే ఏం పర్వాలేదంటూ భరోసా ఇచ్చాడు. తొమ్మిది మంది ముఠా సభ్యులకు దశలవారీగా రూ.14.5 లక్షలు ఇచ్చాడు. నాలుగు నెలల వ్యవధిలో ఖర్చుల కోసం.. ప్రయాణాలకు రూ. 10,000-20,000 ఇచ్చాడు. కాల్పుల ఘటన రోజు వరకూ 20లక్షల వరకూ వెచ్చించినట్లు సమాచారం.

అయస్కాంతంతో బయటకు లాగారు

నిందితులెవరో గుర్తించారు. ఆయుధం ఆనవాళ్లు పసిగట్టారు. కానీ నీటికుంటలో పడేసిన తుపాకీ బయటకు తీసేదెలా! టాస్క్‌ఫోర్స్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది సంయుక్తంగా హకీంపేట చెరువులో నాలుగైదు గంటలు శ్రమించారు. తెట్టు అడుగు భాగంలో అయస్కాంతం ఉంచి గాలింపు సాగించారు. అట్టడుగున బురదలో కూరుకుపోయిన కాల్పులకు ఉపయోగించిన తుపాకీని వెలికితీశారు. మట్టితో ఉన్న తుపాకీ, చెరువులో మట్టిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపనున్నట్లు సీపీ మహేందర్‌రెడ్డి చెప్పారు. సాక్ష్యాధారాలతో నిందితులను అరెస్టు చేసేందుకే ఇంత సమయం వెచ్చించాల్సి వచ్చిందని స్పష్టంచేశారు.

వారెవ్వా.. బిల్డప్

శత్రువుల నుంచి ముప్పు ఉందని భార్యతో చెప్పటం.. తనకు వచ్చినట్లుగా బెదిరింపు మెసేజ్‌లు ఆమెకు షేర్ చేయటం ఇవన్నీ పథకంలో భాగమే. ఎక్కడా తన స్కెచ్ బయటపడకూడదు.కుటుంబ సభ్యులు, స్నేహితులకు తెలియకూడదన్నట్లుగానే విక్రంగౌడ్ నాలుగు నెలలుగా బిల్డప్ ఇస్తూ వచ్చాడు. రేయింబవళ్లు ముఠా సభ్యులతో చర్చలు జరుపుతున్న విషయాన్ని.. ఆర్థిక సమస్యలతో ఒత్తిడికి గురవుతున్నట్లుగానే భార్య షిపాలీకు నమ్మకం కలిగించాడు. రెండుమూడు సార్లు ముఠాసభ్యులు ఇంటికి వచ్చినా వారి వివరాలు బయటకు రానివ్వలేదు. జూలై 8 నుంచి 28వ తేదీ వరకూ ఇండోర్‌లో కొనుగోలు చేసి పిస్టల్‌ను ఇంట్లోనే భద్రపరిచాడు. ముఠా సభ్యులను దగ్గరగా ఉండేలా జూబ్లీహిల్స్‌లోని ప్రైవేటు గెస్ట్‌హౌస్ రికార్డుల్లో తన పేరే నమోదుచేశాడు. నాలుగు నెలలుగా నిరంతరం ఫోన్‌లో అందరితో టచ్‌లో ఉంటూ ఎక్కడా ప్లాన్ మిస్సవ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు. ఒకవేళ డ్రామా బయటపడినా ఆయుధం దొరక్కపోతే కేసు నిలవదనే ఉద్దేశంతోనే హకీంపేట్ కుంట(చెరువు)లో పడేయమంటూ తనపై కాల్పులు జరిపిన రయీస్ ఖాన్‌కు సూచించాడు.

డ్రామా జరిగిందిలా..

రెండేళ్ల క్రితం విక్రంగౌడ్‌కు గోవింద్‌రెడ్డి పరిచయమయ్యాడు. కొన్ని నెలల క్రితం చనిపోకుండా తుపాకీతో కాల్చితే రూ. 50 లక్షలు ఇస్తానని డీల్ కుదుర్చుకున్నాడు.

- మూడు నెలల క్రితం తుపాకీ కొనాలని గోవింద్‌రెడ్డికి రూ. 5 లక్షలు ఇచ్చాడు.
- **మే 2017:** గోవింద్‌రెడ్డి అనంతపురానికి చెందిన నందకుమార్‌ను విక్రంగౌడ్‌కు పరిచయం చేశాడు.
- **జూలై 6:** ఆయుధం కొనడానికి షేక్ అహ్మద్, బాబుజన్, చిన్నా ఇండోర్ వెళ్లారు.
- **జూలై 8:** చిన్నా, రయీస్‌ఖాన్ హైదరాబాద్‌కు ఆయుధాన్ని తీసుకువచ్చి విక్రంగౌడ్‌కు ఇచ్చారు.
- **జూలై 17:** పుట్టపర్తికి వెళ్లిన నందకుమార్‌కు రెచ్చగొట్టే సందేశాలు పంపించాడు విక్రంగౌడ్.
- **జూలై 21:** నంద, చిన్నా, బాబుజన్, షేక్ అహ్మద్ హైదరాబాద్‌కు చేరుకున్నారు. వారికి కాల్పులు ఎలా జరపాలో విక్రంగౌడ్ వివరించాడు.
- **జూలై 23:** నంద, షేక్ మహ్మద్ కదిరికి వెళ్లి రూ. 30 వేలకు పల్సర్ బైక్‌ను కొనుగోలు చేశారు.
- **జూలై 24:** పల్సర్ బైక్‌ను తీసుకుని షేక్ అహ్మద్ హైదరాబాద్‌కు వచ్చాడు.
- **జూలై 25:** షేక్ అహ్మద్ చాంద్రాయణగుట్టలోని తన స్నేహితుడు గౌస్ ఇంటికి వెళ్లాడు. పల్సర్ బైక్ చాసిస్ నంబర్, నంబర్ ప్లేట్ మార్చారు.
- **జూలై 26:** తెల్లవారుజామున 03.30 గంటలకు ముఠా సభ్యులంతా విక్రంగౌడ్ ఇంటికి చేరుకున్నారు. ఎలా కాల్చాలో వారికి వివరించాడు. అందరూ అక్కడి నుంచి కదిరికి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ఇండోర్‌లో ఉండే రయీస్ ఖాన్‌కు వివరించాడు.
- **జూలై 27:** రాత్రి 11.45 గంటలకు రయీస్ ఖాన్ హైదరాబాద్‌కు చేరుకున్నాడు.
- **జూలై 28:** తెల్లవారుజామున 02.30 గంటలకు రయీస్ ఖాన్‌ను గన్‌తో కాల్చారు.
- **జూలై 28:** 03.30 గంటలకు విక్రంగౌడ్‌ను అపోలో ఆస్పత్రికి తరలించారు.
- **జూలై 29:** పోలీసుల విచారణలో తానే కాల్పులకు సూత్రధారిగా అంగీకరించాడు
- **జూలై 30:** టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్రకు వెళ్లారు.
- **జూలై 31:** కేసులో అనుమానితుల ఆచూకీ గుర్తించారు.
- **ఆగస్టు 1:** మధ్యప్రదేశ్‌లో రయీస్ ఖాన్, అనంతపురంలో నందకుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు
- **ఆగస్టు 2:** ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్టు పోలీసులు ప్రకటించారు.

పాత కేసులు వెలుగులోకి

విక్రంగౌడ్‌పై గతంలో నమోదైన పాతకేసులను పోలీసులు వెలికితీస్తున్నారు. మియాపూర్ ఠాణాలో కిడ్నాప్ కేసు, అఫ్జల్‌గంజ్‌లో మరో కేసు నమోదైనట్లు గుర్తించారు. ఇతడి నుంచి బెదిరింపులు చవిచూసిన బాధితులు కూడా ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నట్లు తెలుస్తోంది.

ఉపాధిచ్చే ఇళ్లకే కన్నం

● అదును చూసి చోరీలు చేస్తున్న పనిమనుషులు ● వారిని నమ్మాలంటే భయపడుతున్న యజమానులు

పనికి పెట్టుకుంటే యజమానుల నమ్మకాన్ని చూరగొని అదును చూసి చోరీలు చేస్తున్నారు. సూర్య ఎంటర్‌ప్రైజెస్ యజమాని ఇంట్లో గతంలో చోరీ జరగగా.. ప్రధాన నిందితుడు ఆయన షాపులో పనిచేసే వ్యక్తి అని తేలింది. ఈ ఘటన మరువక ముందే ఇటీవల మరొకటి జరిగింది. ఎలక్ట్రిసిటీ విభాగంలో ఏడీఈగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఇంట్లో మూడున్నరేళ్లుగా పనిచేస్తున్న మహిళ ఆభరణాలను అపహరించింది. ఈ ఘటనలు పనిమనుషులపై నమ్మకం పోయేలా చేస్తున్నాయి. సనత్‌నగర్ పోలీసులు నిందితులను పట్టుకుని నగలు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న నగలు (ఫైల్)

క్రైం పాయింట్

సనత్‌నగర్: ఎర్రగడ్డ మీటర్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న జనప్రియ మెట్రో పాలిస్ అపార్ట్‌మెంట్స్‌లో ఎలక్ట్రిసిటీ విభాగంలో ఏడీఈగా పనిచేస్తున్న హరివిలం చంద్రశేఖర్ కుటుంబసభ్యులతో నివసిస్తున్నారు. ఇంట్లో పనిచేయడానికి నేతాజీ నగర్‌కు చెందిన షేక్ హసీనాను నియమించుకున్నారు. మూడేళ్లుగా పనిచేస్తూ యజమాని నమ్మకాన్ని చూరగొంది. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి కులుమనాలి, ఢిల్లీ ప్రాంతాలకు విహారయాత్రలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని హసీనా గ్రహించింది. ఆయన మే 12న కుటుంబసభ్యులతో విహారయాత్రలకు వెళ్లారు. ఇంటికి ఉన్న మూడు తాళం చెవులలో ఒకదానిని యజమానికి తెలియకుండా హసీనా అంతకు ముందే అపహరించింది. వారు ఢిల్లీ వెళ్లగానే తన పథకాన్ని అమలు చేసింది.

మరో ముగ్గురి సహకారంతో..

తాను చోరీ చేస్తే సమస్యలు తలెత్తవచ్చని పరిచయస్తులైన ముగ్గురి సహకారం తీసుకుంది. రాజీవ్‌నగర్‌కు చెందిన జగదీష్, బల్కంపేటలో ఓ ప్రైవేట్ హాస్టల్‌లో పనిచేసే గొల్లపూడి మాణిక్యరావుకు యజమాని ఇంటి తాళం చెవి ఇచ్చింది. చంద్రశేఖర్ కుటుంబం ఢిల్లీ బయలుదేరగానే జగదీష్, మాణిక్యరావు రంగప్రవేశం చేశారు. ఇంట్లోకి చొరబడి బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసి ఉడాయించారు. వాటిని విక్రయించేందుకు గుంటూరు జిల్లా నరసరావు పేటకు చెందిన శ్రీనివాసరావు సహకారాన్ని హసీనా, జగదీష్, మాణిక్యరావు తీసుకున్నారు.

హెచ్చార్సీని ఆశ్రయించిన నిందితురాలు

దొంగే.. దొంగ. దొంగ.. అని కేకలు వేసినట్టుగా ఉంది ఈ కేసులో నిందితురాలు హసీనా వ్యవహారం. ఢిల్లీ వెళ్లిన చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు మీ ఇంట్లో చోరీ జరిగిందని ఇరుగుపొరుగు వారు సమాచారం ఇచ్చారు. వారు నగరానికి తిరిగొచ్చి ఇంట్లోకెళ్లి చూడగా బంగారు, వెండి ఆభరణాలు కనిపించలేదు. చోరీ అయ్యాయని సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హసీనాను ప్రశ్నించగా... తనకు తెలియదని బుకాయించింది. ఆమెపై అనుమానం ఉన్నట్టు చంద్రశేఖర్ పోలీసులకు తెలిపారు. పోలీసులు తనను ప్రశ్నించటానికి పిలిపించి రివాల్వర్‌తో బెదిరించారని.. వారి నుంచి హాని ఉందంటూ తమ వర్గీయులతో కలిసి రాష్ట్ర మానవ హక్కుల సంఘాన్ని ఆమె ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తునకు ఆటంకాలు ఎదురయ్యాయి.

రాజకీయ నాయకుల నుంచి పోలీసులపై ఒత్తిడి

కేసు దర్యాప్తును క్రైమ్ ఎస్ఐ కృష్ణకు అప్పగించారు. ఈ క్రమంలో ఓ రాజకీయ పార్టీ నాయకులు, ఆమె వర్గ సంఘాల నుంచి పోలీసులపై ఒత్తిడి వచ్చింది. ఎస్ఐ చాకచక్యంగా వ్యవహరించి నగలు దాచిన ప్రాంతాన్ని గుర్తించారు. నిందితులు హసీనా, జగదీష్, మాణిక్యరావును అదుపులోకి తీసుకుని సాక్ష్యాధారాలతో బయటపెట్టారు.

నగలు రికవరీ చేశాం

ఈ కేసులో నిందితురాలైన హసీనాను ప్రశ్నించగా.. తనకేమీ తెలియదని బుకాయించింది. పోలీసులు తనను రివాల్వర్‌తో బెదిరించారని మీడియాకు చెప్పింది. హెచ్చార్సీని ఆశ్రయించి కేసు నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు చేసింది. ఎస్ఐ కృష్ణ కేసు మిస్టరీని ఛేదించి ఆభరణాలను రికవరీ చేశారు.

– వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్, సనత్‌నగర్

వీరు మారేదెప్పుడు!

● మహిళలను వేధిస్తున్న 82 మందిపై కేసులు

● ఇద్దరు ఆకతాయిలపై నిర్భయ యాక్ట్

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): కేసులు నమోదు చేసినా..కౌన్సెలింగ్‌తో మార్పునకు ప్రయత్నించినా వారు మారటం లేదు. మహిళలను వేధించటమూ మానుకోవడం లేదు. హైదరాబాద్ షీటీమ్స్ జూలై నెలలో 82 మంది ఆకతాయిలపై కేసులు నమోదుచేశాయి. వీరిలో 72 మంది మేజర్లు, 15 మంది మైనర్లు ఉన్నారు. సోషల్‌మీడియా ద్వారా అసభ్యకర పోస్టింగ్స్ చేస్తున్న ఇద్దరిపై నిర్భయ చట్టం ద్వారా కేసులు నమోదు చేశామని షీటీమ్స్ ఇన్‌చార్జి, అడిషనల్ సీపీ స్వాతిలక్రా బుధవారం తెలిపారు. మీర్జా మహ్మద్ అలీబేగ్(35) నకిలీ పేర్లతో ఫేస్‌బుక్ ఖాతాలు ప్రారంభించాడు. స్నేహం ముసుగులో ఓ యువతితో పరిచయం పెంచుకున్నాడు. ఆమె ఫొటోలు సేకరించి మరో ఫేస్‌బుక్ ఖాతా తెరిచాడు. అసభ్యకర సందేశాలతో ఆ యువతి కుటుంబ సభ్యులను మనోవేదనకు గురిచేశాడు. అవే ఫొటోలను బాలుడికు పంపాడు. బాధితురాలి ఫిర్యాదుతో ఇద్దరిపై కేసు నమోదుచేసి చాంద్రాయణగుట్ట ఠాణాలో అప్పగించారు. ప్రముఖ ఐటీ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళను గతంలో ఆమెతో కలిసి పనిచేసిన సహోద్యోగి సెల్‌ఫోన్ ద్వారా వేధించసాగాడు. ఆరునెలల పాటు నరకాన్ని చూపాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు మందలించినా కొద్దికాలం నిశ్శబ్దంగా ఉండి మళ్లీ వేధింపులు ప్రారంభించాడు. షీటీమ్స్‌కు ఫిర్యాదు అందటంతో అభిషేక్‌పై కేసు నమోదు చేశారు. ఇంటా బయట వేధింపులకు పాల్పడుతున్న ఆకతాయిల చేష్టలపై మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేయాలని అడిషనల్ సీపీ స్వాతిలక్రా సూచించారు. డయల్ 100, షీటీమ్స్ ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ నెంబరు 94906 16555 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

డ్రగ్ యూజర్ల పేర్లు వెల్లడించిన

నైజీరియన్ ముఠా సభ్యుడు

● ఆరుగురిని విచారించిన పోలీసులు

● రక్తం, వెంట్రుకల నమూనాల సేకరణకు ఉస్మానియా ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలింపు

కొత్తపేట: ఎల్‌బీనగర్ పోలీసులు కస్టడీకి తీసుకున్న నైజీరియన్ డ్రగ్ ముఠా సభ్యుల్లో ఒకరు ఆరుగురు డ్రగ్ యూజర్ల పేర్లు వెల్లడించారని రాచకొండ ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాదకద్రవ్యాలను కలిగి ఉన్న సంగీత, నైజీరియన్ జాన్ ఒకోరీని గత నెల 23వ తేదీన ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డు సమీపంలో సితార హోటల్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 3 కొకైన్, 2 గంజాయి పాకెట్లు, 3 సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఎస్‌వోటీ పోలీసులు వారిని విచారించిన అనంతరం నైజీరియన్ ముఠా సభ్యులు ఒజోకు కాస్మోస్, ఒకెరెకె సిరిల్ జాన్ పాల్ ఒనెయ్‌బుచి, ఒగుంక హెన్రీ ఒకెచుక్వులనూ అరెస్టు చేశారు.

నైజీరియా ముఠా సభ్యులందరూ మాదకద్రవ్యాలను, గంజాయిని గుర్తు తెలియని వ్యక్తులు, ప్రదేశాలనుంచి కొనుగోలు చేసి నగరం.. శివారు ప్రాంతాల్లో సరఫరా చేస్తున్నారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. వారిని రిమాండ్‌కు తరలించారు. తదుపరి విచారణ నిమిత్తం జాన్ ఒకోరీ, ఒజోకు కాస్మోస్, జాన్ పాల్ ఒనెయ్‌బుచి, ఒగుంక హెన్రీ ఒకెచుక్వును గత నెల 28న కస్టడీకి తీసుకున్నారు. విచారణలో.. ఒజోకు కాస్మోస్ ఆరుగురు డ్రగ్ యూజర్ల పేర్లను వెల్లడించాడు. కొత్తగూడకు చెందిన కె. అన్నారపు పవన్‌కుమార్‌రెడ్డి(34), జూబ్లీహిల్స్‌లో ఉంటున్న కె.సందీప్‌రెడ్డి(26), ఎస్. అమర సింహారెడ్డి(26), సంజీవరెడ్డినగర్‌కు చెందిన సామ్యూల్ జాన్(30), బంజారాహిల్స్ నివాసి ఎ.ఆకాష్(29), మాదాపూర్ అయ్యప్ప సొసైటీకి చెందిన ఎస్.అర్జున్ రెడ్డి(26)కి డ్రగ్స్ సరఫరా చేసినట్లు పేర్కొన్నాడు. వారందరూ ఎల్‌బీనగర్ పీఎస్‌లో బుధవారం విచారణకు హాజరయ్యారు. వారు రెండు మూడు నెలలుగా మాదకద్రవాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వ్యక్తిగత అనుమతి తీసుకుని రక్తం, వెంట్రుకలు, గోర్ల నమూనాలు సేకరించడానికి వారిని ఉస్మానియా వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగానికి పంపించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఆధారంగా డ్రగ్స్ వాడుతున్న వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై

పోలీసుల దాడి

తనిఖీలు చేస్తున్న పోలీసులు, ఇన్‌సెట్‌లో నిర్వాహకుడు

కల్తీపై కదనం

హసన్‌నగర్: నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారుచేస్తున్న ఓ కేంద్రంపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు బుధవారం దాడి చేశారు. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని కేంద్రాన్ని సీజ్ చేశారు. ఆబిడ్స్‌కు చెందిన ఇర్ఫాన్ అలీ (26) బాబుల్ రెడ్డినగర్‌లో ప్లాట్ నంబర్ 121/ఎ, 121/బీ, 121/సీలో కొంతకాలంగా నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ సత్యనారాయణ సిబ్బందితో కేంద్రంపై దాడిచేశారు. హానికరమైన రసాయనాలు కలిపి నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్టు గుర్తించారు. ఎంకే కిచెన్స్ మాజిక్ పేరుతో అమ్ముతున్నట్టు తెలిపారు.

నాసిరకం బియ్యం, బొంబాయి రవ్వతో

మీల్‌మేకర్ తయారీ

నిర్వాహకుడి అరెస్టు... 5 లక్షల విలువైన ముడిసరుకు స్వాధీనం

హసన్‌నగర్ : ఎలాంటి అనుమతులు లేకుండా సోయాబీన్ ఆయిల్ తయారుచేయగా మిగిలిన వేస్టేజీకి బొంబాయి, బియ్యం రవ్వలు కలిపి మీల్‌మేకర్ తయారుచేస్తున్న స్థావరంపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు బుధవారం సాయంత్రం దాడిచేశారు. రూ. 5 లక్షల విలువగల ముడి సరుకు స్వాధీనం చేసుకున్నారు. సాయిబాబానగర్ ప్లాట్ నంబర్ 25లో దేవకీనందన్ అగర్వాల్(49) నకిలీ మీల్‌మేకర్ తయారుచేసి అఖిల్ ఫుడ్ అండ్ ఫీడ్ పేరుతో నడుపుతున్న కంపెనీ ద్వారా విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు పరిశ్రమపై దాడి చేయగా సోయాబీన్ ఆయిల్ తయారుచేసిన తర్వాత మిగిలిన వేస్టేజీగా వచ్చే దేవ్ అనే పదార్థానికి నాసిరకపు బియ్యం, బొంబాయి రవ్వలు కలిపి తయారుచేస్తున్నట్టు గుర్తించారు. నిర్వాహకుడిని అరెస్టు చేశామని ఎస్ఐ నాగచారి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యోగా మాస్టర్ మృతి

బంజారాహిల్స్: రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా యోగా మాస్టర్ మృతి చెందాడు. మాదాపూర్‌కు చెందిన సురేంద్ర ఉపాధ్యాయ(66) యోగా మాస్టర్. ప్రతిరోజూ కేబీఆర్ పార్కుకు వచ్చి యోగా శిక్షణ ఇచ్చి తిరిగి వెళుతుంటారు. కేబీఆర్ పార్కుకు బుధవారం బయలు దేరాడు. ఎన్టీఆర్ ట్రస్టు భవన్ వద్దకు రాగానే జూబ్లీహిల్స్‌నుంచి వస్తున్న ఓ కారు ఆయనను ఢీకొట్టగా తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బియ్యం తినొద్దని తండ్రి మందలించాడని..

బాలిక ఆత్మహత్య

అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తు నుంచి దూకి అఘాయిత్యం

పూజిత మృతదేహం

కూకట్‌పల్లి: బియ్యం తినొద్దని తండ్రి మందలించాడని మనస్తాపం చెందిన ఓ బాలిక అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన కూకట్‌పల్లిలో బుధవారం జరిగింది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా తాళ్లకూడి మండలం, రాజులపాడు గ్రామానికి చెందిన రాజు కొన్నేళ్లక్రితం నగరానికి వచ్చి కూకట్‌పల్లి సప్తగిరికాలనీలోని శ్రీనివాస రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నాడు. ఇతడి కూతురు పూజిత(14) 8వ తరగతి వరకు చదువుకుని ప్రస్తుతం ఇంట్లోనే ఉంటోంది. ఆమెకు బియ్యం తినే అలవాటు ఉంది. బుధవారం సాయంత్రం బియ్యం తింటుండగా.. తండ్రి మందలించాడు. బియ్యం తింటే రక్తం పాడవుతుందని... ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడం లేదని కోపడ్డాడు. మనస్తాపం చెందిన బాలిక వాటర్ ట్యాంకులో నీళ్లు చూసి వస్తానని చెప్పి.. అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తు పైకి ఎక్కి కిందకు దూకింది. తీవ్రంగా గాయపడిన ఆమెను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డెయిలీ డైరీ

daily dairy

ఆస్ట్రేలియాలో విద్యావకాశాలు, అడ్మిషన్లపై సదస్సు

బేగంపేటలోని తాజ్ వివంతాలో.... ఏఈసీసీ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో సదస్సు. వివరాలకు: 9985550550/9912328645లో సంప్రదించండి.

పుస్తకాల ఆవిష్కరణ

సా. 6కు రవీంద్రభారతి సమావేశ మందిరంలో... సామాజిక రచనాశిల్పి కేకలతూరి కృష్ణయ్య రచించిన 'వేద విజ్ఞానం-సృష్టి రహస్యాలు, 'జంతు విజ్ఞానం-సృష్టి వైచిత్రం' పుస్తకాల ఆవిష్కరణ.

పురస్కార ప్రదానం

సా. 5కు సుందరయ్య కళానిలయం (బాగ్ లింగంపల్లి)లో, సినీ నటి సౌందర్య 47వ జయంతి సందర్భంగా సినీనటి రెజీనా కు పురస్కార ప్రదానం
అతిథులు: రోశయ్య తదితరులు

సినీ సంగీత విభావరి

సా. 4కు త్యాగరాయ గానసభ(చిక్కడపల్లి)లో తొమ్మిదిమంది గాయనీ గాయకులచే 'సినీ సంగీత విభావరి'

ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన

ఉ. 11కు హుడా కమ్యూనిటీ హాల్ వనస్థలిపురంలో... చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం (ఈ నెల 31 వరకు)

'జీవన్‌దాన్' కార్యక్రమం

ఉ. 10కి రవీంద్రభారతిలో 'డోనర్ ఫెలిసిటేషన్ ప్రోగ్రాం'.
అతిథులు: సి.లక్ష్మారెడ్డి, తదితరులు

సెమినార్

ఉ. 9కి ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ ఆధ్వర్యంలో 'జీఎస్టీ: ట్రాన్సిషన్ అండ్ సెక్టార్ స్పెసిఫిక్ ఇష్యూస్' అంశంపై సెమినార్

మీ సభలు, సమావేశాలకు సంబంధించిన సమాచారం, ఆహ్వాన పత్రికలు పంపవలసిన చిరునామా:
వాట్సప్ నెం. 9985411079,
citybureau@andhrajyothy.com

ఉద్యాన కళాశాల విద్యార్థుల ఆమరణ దీక్ష భగ్నం

సంఘీభావం తెలుపడానికి వచ్చిన టీటీడీపీ నేత రేవంత్‌రెడ్డి అరెస్ట్

విద్యార్థినులు బయటకు రాకుండా పోలీసుల కాపలా

రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

రాజేంద్రనగర్: ఉద్యోగ నియామకాల కోసం రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాలలో విద్యార్థి నాలుగు రోజులుగా చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను బుధవారం తెల్లవారుజామున 3-30 గంటలకు శంషాబాద్ జోన్ పోలీసులు భగ్నం చేశారు. దీక్ష చేస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థి సంగారెడ్డిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అతనికి తోడుగా ఉన్న 17 మందిని అరెస్ట్ చేశారు. ఈ పోరాటానికి మద్దతు తెలపడానికి వచ్చిన మహబూబ్‌నగర్ జిల్లా మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులను హాస్టళ్ల నుంచి పంపేశారు. హాస్టల్, కళాశాల ప్రాంగణం నుంచి బయటికి, బయటి నుంచి లోపలికి ఎవరూ రాకుండా పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. దీంతో కళాశాలలో విద్యార్థులు ఎక్కడికక్కడ నిరసన తెలిపారు. విద్యార్థులను అరెస్ట్ గురించి తెలుసుకున్న టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, అధికార ప్రతినిధి సామ భూపాల్‌రెడ్డి, ఎం.సూర్యప్రకాశ్, కార్యదర్శి బుక్కా వేణుగోపాల్, ఆర్.గణేష్‌గుప్త, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.రామేశ్వర్‌రావు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అప్పటికే విద్యార్థులను వేరే స్టేషన్‌కు తరలించారు. రేవంత్‌రెడ్డి బయట ఉన్న విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాల కోసం 30 రోజులుగా ఆందోళనలు చేస్తుంటే స్పందించని ప్రభుత్వం అర్ధరాత్రి హాస్టళ్లలోకి పోలీసులను పంపి భయపెట్టడం బాధాకరమన్నారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాల విద్యార్థులు నల్లబ్యాడ్జీలతో ఒక రోజు నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యాన కళాశాలకు వెళ్ళడానికి ప్రయత్నించిన రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేసి శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విద్యార్థుల అరెస్టు గురించి తెలుసుకున్న మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఏసీపీ కె.గంగారెడ్డితో మాట్లాడి ఇద్దరు విద్యార్థినులను విడిపించారు. సబిత మాట్లాడుతూ ఉద్యాన విద్యార్థులు ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరసనలు తెలుపుతుంటే మంత్రి ఏంచేస్తున్నారని ప్రశ్నించారు.

'నేరెళ్లలో జరిగిన ఘటనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి'

కవాడిగూడ: నూతన రాష్ట్రంలో దళితుల జీవితాలు గాలిలో దీపాలుగా మారాయని తెలంగాణ దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇటిక్యాల లింగం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరెళ్లలో జరిగిన ఘటనపై దళిత యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసు అధికారులపై, అక్రమంగా ఇసుక తరలిస్తున్న మాఫియాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సీఎం కేసీఆర్, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమన్నారు. బుధవారం దోమలగూడలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ దళిత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు కోక నర్సింహ, కార్యదర్శులు పరిమళ్‌కుమార్, గండి కృష్ణలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ విషయంలో టీఆర్ఎస్‌లో ఉన్న దళిత ఎమ్మెల్యేలు, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

●పక్కదోవ పట్టించే యత్నం!: వీహెచ్

అడ్డగుట్ట: నేరెళ్ల ఘటనను ప్రభుత్వం పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ నేత వి హనుమంతరావు ఆరోపించారు. సిరిసిల్లలో ఇసుక లారీ ఢీకొట్టడంతో గాయపడి పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్న శంకరయ్య బుధవారం సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీమార్చురీకి తరలించారు. విషయం తెలుసుకున్న వీహెచ్ గాంధీకి చేరుకొని శంకరయ్య మృత దేహానికి నివాళులర్పించారు. విషయం బయటకు వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం రాత్రి రాత్రే పోస్టు మార్టం నిర్వహిస్తోందంటూ ధర్నాకు దిగారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి కూడా ఆసుపత్రికి వెళ్లి వీహెచ్‌కు మద్దతు పలికారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇన్ఫర్మేషన్ పాయింట్స్

వ్యవసాయ కోర్సుల ప్రవేశాల జాబితా

రాజేంద్రనగర్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు రెండో సీట్ల కేటాయింపు జాబితాను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని, సీట్లు పొందినవారు ఈ నెల 5లోగా ఆయా పాలిటెక్నిక్ కళాశాలల్లో రిపోర్టు చేయాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సుధీర్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. రిపోర్టు చేయని అభ్యర్థుల సీట్లు రద్దవుతాయన్నారు. జాబితాను www.pjtsau.ac.inలో చూడవచ్చన్నారు.

ఓయూలో కాంట్రాక్టు ఉద్యోగుల భారీ ర్యాలీ

ఉప్పల్: ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిపై పనిచేస్తున్న తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఓయూలో కాంట్రాక్టు ఉద్యోగుల భారీ ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఓయూ కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి పరిపాలన భవనం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ తమను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కారానికి చర్యలు మొదలుపెట్టని పక్షంలో ఈ నెల 10 నుంచి సమ్మెకు దిగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా.. ఉత్తమ వార్తా చిత్రాల పోటీలు

బర్కత్‌పుర: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫొటో జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు ఎ.గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తిగల ఫొటో జర్నలిస్టులు ఈ నెల 15లోగా తమ ఉత్తమ వార్తా చిత్రాలను బషీర్‌బాగ్‌లోని తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టు సంఘం కార్యాలయానికి పంపాలని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న న్యాయ నిర్ణేతల పరిశీలన అనంతరం 19న విజేతలను ప్రకటిస్తామని, ఛాయా చిత్రాలను బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ప్రదర్శిస్తామని వెల్లడించారు. 23న విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. మొదటి బహుమతి రూ.10 వేల నగదు, రెండో బహుమతి రూ.7వేలు, మూడో బహుమతి రూ.3 వేలు, 15 మందికి రూ.వెయ్యి చొప్పున ప్రత్యేక నగదు పురస్కారాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

వైట్‌టాపింగ్ రోడ్డు పనులపై స్పందించిన టీఎస్ఐఐసీ అధికారులు

రాయదుర్గం: 'వైట్ ట్యాపింగ్ రోడ్ల పనులపై ఐటీ ఉద్యోగుల నిరసన' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి టీఎస్ఐఐసీ అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా వారు నానక్‌రాంగూడలోని టీఎస్ఐఐసీ భవన్‌లో సమావేశం నిర్వహించారు. నిరసన తెలిపిన ఐటీ ఉద్యోగులతో టీఎస్ఐఐసీ వైస్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ వైట్‌ట్యాపింగ్ పనులను అక్టోబర్ 1లోగా పూర్తిచేస్తామని ఐటీ ఉద్యోగులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైతే వంద బస్సు సర్వీసులను నడుపుతామని ఐటీ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో జోనల్ మేనేజర్ వినోద్‌కుమార్, డీసీపీ అశోక్ పాల్గొన్నారు.

విద్యా రంగం నాశనం అవుతోంది

ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఓలివుల్లా ఖాద్రీ

హయత్‌నగర్: దేశంలో విద్యారంగాన్ని కాషాయికరణ ముసుగులో నాశనం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఓలివుల్లా ఖాద్రీ అన్నారు. సేవ్ ఇండియా చేంజ్ ఇండియా నినాదంతో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో కన్యాకుమారిలో ప్రారంభమైన లాంగ్ మార్చ్ మంగళవారం రాత్రి హయత్‌నగర్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఖాద్రీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. దళిత మైనారిటీ ఆదివాసులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయని అన్నారు. భగత్‌సింగ్ రోజ్‌గార్ ఉపాధి యోజన యాక్టును అమలు చేయాలని కోరుతూ సేవ్ ఇండియా చేంజ్ ఇండియా నినాదం లాంగ్ మార్చ్‌ను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ కార్యదర్శి విశ్వజిత్‌కుమార్, అలీఖాన్, అమర్‌సేన్‌రాజా, వేణు, శివరామకృష్ణ, రాములు యాదవ్, రవీంద్రాచారి, బాలమల్లేష్, ముత్యాల యాదిరెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదయ్య, హరిసింగ్‌నాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఓయూకు చేరుకున్న ఏఐఎస్ఎఫ్ లాంగ్‌మార్చ్...

ఉప్పల్: సేవ్ ఇండియా చేంజ్ ఇండియా నినాదంతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దేశంలోని కన్యాకుమారి నుంచి ప్రారంభమైన లాంగ్ మార్చ్ బుధవారం ఉస్మానియా యూనివర్సిటీకి చేరుకుని, ఓయూ ఏఐఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ గేటు నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు సాగింది. ఈ ర్యాలీకి కేరళ మాజీ మంత్రి చినాయ్ విశ్వం, ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకులు వలీఉల్లా ఖాద్రీ, అపరాజిత, అల్తాఫ్ అలీఖాన్, తిరుమలైలతో పాటు అనేక మంది రాష్ట్ర, ఓయూ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకులు రహమాన్, శ్రీనివాస్, విశ్వం, తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో లాంగ్‌మార్చ్‌లో పాల్గొన్న జాతీయ నాయకులు

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రజాస్వరాజ్ పార్టీ ఆవిర్భావం

అభివాదం చేస్తున్న జాతీయ అధ్యక్షుడు గోపాలకృష్ణ, కట్టెల సుభాష్, జగన్నాథ్

అఫ్జల్‌గంజ్: రాష్ట్రంలో 2019లో జరుగనున్న ఎన్నికల్లో బీసీలు రాజ్యాధికారం సొంతం చేసుకోవడమే లక్ష్యంగా ప్రజాస్వరాజ్ పార్టీ ఆవిర్భవించిందని పార్టీ జాతీయ అధ్యక్షుడు కస్తూరి గోపాలకృష్ణ అన్నారు. బుధవారం ప్రజాస్వరాజ్ పార్టీ కేంద్ర నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం అబిడ్స్‌లోని కుషాల్ ఎస్టేట్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా కస్తూరి గోపాలకృష్ణ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. బీసీలకు కూడా జనాభా శాతం మేరకు సీట్లు తమ పార్టీ కేటాయిస్తుందని, వచ్చే 2019 ఎన్నికల్లో బహుజనులకే రాజ్యాధికారం కట్టబట్టేందుకు తమ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ అధ్యక్షుడు కట్టెల సుభాష్, ఉపాధ్యక్షుడు రమావత్ లాలూ నాయక్, సుధీర్, షరీఫ్, ఎం.డి. హర్షద్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమీర్‌పేటలో మెట్రో పనులు... ట్రాఫిక్ ఆంక్షలు

బంజారాహిల్స్: అమీర్‌పేటలో మెట్రోపనుల నేపథ్యంలో 45 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు నగర పోలీసు కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆంక్షలు ఈ నెల 3 నుంచి అమలులోకి వస్తాయని చెప్పారు.

● ఎర్రగడ్డ నుంచి అమీర్‌పేటకు వెళ్లే వాహనాలను సంజీవరెడ్డినగర్ ఉమేష్ చంద్ర విగ్రహం నుంచి బల్కంపేట, సత్యం థియేటర్ మీదుగా అమ్మవారి దేవాలయం వైపు మళ్లిస్తారు. బేగంపేట వెళ్లేవారు ఎడువ వైపు పంజాగుట్ట వెళ్లే వాహనాలు కుడి వైపు వెళ్లాల్సి ఉంటుంది. ఆంక్షల సమయంలో దుర్గామాత దేవాలయం నుంచి బల్కంపేట రోడ్డులో వన్‌వే మాత్రమే అనుమతిస్తారు.

● ఫతేనగర్ నుంచి అమీర్‌పేటకు వెళ్లే వాహనాలను నేరుగా సత్యం థియేటర్ వైపు అనుమతించరు. ఆర్‌అండ్ బి ఆఫీసు, బల్కంపేట రోడ్డు జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.

● ఎర్రగడ్డ నుంచి మధురానగర్‌కు వెళ్లే ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద కుడి మలుపు తీసుకొని కళ్యాణ్‌నగర్ మీదుగా మళ్లిస్తారు.

● అమీర్‌పేట జీహెచ్ఎంసీ గ్రౌండ్ నుంచి సోనాబాయి దేవాలయం దారి చిన్నగా ఉండటంతో వన్‌వే విధించారు.

● బేగంపేట నుంచి సంజీవరెడ్డినగర్, యూసుఫ్‌గూడ వైపు వెళ్లే వాహనాలు అమీర్‌పేట చౌరస్తా మీదుగా మైత్రీవనం వెళ్లాల్సి ఉంటుంది.

'విద్యార్థి లోకానికి భార్గవ స్ఫూర్తి'

పీఎం భార్గవ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇందిరా ప్రియదర్శిని కళాశాల విద్యార్థినులు

హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి : ప్రముఖ శాస్త్రవేత్త, "సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ" (సీసీఎంబీ) వ్యవస్థాపక సంచాలకులు డా. పుష్పమిత్ర భార్గవ మరణం శాస్త్రవిజ్ఞాన రంగానికి తీవ్ర లోటని బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ (బీఎస్ఎస్) ప్రతినిధి ఆచార్య జానీభాషా విచారం వ్యక్తం చేశారు. నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పీఎం భార్గవ సంస్మరణ సభ నిర్వహించారు. అధ్యాపక బృందం, విద్యార్థినిలు భార్గవ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానీభాషా మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలు, అశాస్త్రీయ ధోరణుల్ని రూపుమాపేందుకు భార్గవ అవిరళ కృషిచేశారని పేర్కొన్నారు. సీసీఎంబీని ప్రపంచ మేటి పరిశోధనా సంస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. కెమిస్ట్రీ విభాగాధిపతి ఆచార్య శశికళ, బీఎస్ఎస్ కన్వీనర్ ఆర్.గంగాధర్, దేవర్షి గంగాజీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దూరదృష్టి గల శాస్త్రవేత్త

నాచారం : డాక్టర్ పీఎం భార్గవ దూరదృష్టి గల శాస్త్రవేత్త అని సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ రాకేష్ మిశ్రా పేర్కొన్నారు. బుధవారం సీసీఎంబీ ఆవరణలో భార్గవ సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు శాస్త్రవేత్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాకేష్ మిశ్రా మాట్లాడుతూ భార్గవ సైన్స్ పట్ల ఎంతో మక్కువ గల వ్యక్తి అని, విలువల కోసం తపించిన వ్యక్తి అని, ప్రతిభ ఉన్న వ్యక్తులను గుర్తించి ప్రోత్సహించేవారని అన్నారు. సీసీఎంబీ మాజీ డైరెక్టర్లు మోహన్‌రావు, అమిత్ చటోపాధ్యాయ మాట్లాడుతూ ఆయనతో ఎన్నో సంవత్సరాల అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. సీసీఎంబీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని, కొత్త తరానికి మార్గనిర్దేశం చేస్తూ యువ శాస్త్రవేత్తలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. పలువురు శాస్త్రవేత్తలు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు, పీహెచ్‌డీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాప్రస్థానంలో భార్గవ భౌతికకాయం

రాయదుర్గం: ప్రఖ్యాత శాస్త్రవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ పీఎం భార్గవ భౌతికకాయాన్ని రాయదుర్గంలోని మహాప్రస్థానంలో భద్రపరిచారు. ఆయన అంత్యక్రియలు 4వ తేదీ సాయంత్రం నిర్వహించేందుకు కుటుంబసభ్యులు నిర్ణయించడంతో అప్పటివరకు భౌతికకాయాన్ని మహాప్రస్థానంలో భద్రపరిచారు.

పీఎం భార్గవ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీసీఎంబీ డైరెక్టర్ రాకేష్ మిశ్రా

రెండు రోజుల్లో 50 కొత్త కార్ల రిజిస్ట్రేషన్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో రెండు రోజుల్లో 50 కొత్త కార్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. మంగళవారం టోయోటా ఇథియోస్ 25 కార్లను, బుధవారం మహీంద్రా కంపెనీకి చెందిన 25 జైలో మోడల్ కార్లను రిజిస్ట్రేషన్ చేయించారు. ఇక్కడ ప్రతి రోజు కొత్తగా 100-120 వరకు కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతుంటాయి. వీటిలో 80 శాతం ద్విచక్రవాహనాలే ఉంటాయి. రెండు రోజులుగా రోజుకు 25 కార్ల చొప్పున ఒకే కంపెనీ రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం విశేషంగా చెప్పుకుంటున్నారు. ఇంతకు ముందెప్పుడు ఈ స్థాయిలో రిజిస్ట్రేషన్‌లు జరగలేదని ఆర్టీఏ అధికారులు తెలిపారు. చైన్నె కేంద్రంగా ప్రారంభమైన ఆరిస్టో లాజిస్టికా కంపెనీ నగరంలో పెద్ద ఎత్తున సేవలందించేందుకు ముందుకొచ్చింది. ఐటీ, ఐటీఈఎస్, బీపీఓ, బహుళ జాతి సంస్థలకు చెందిన ఉద్యోగుల రవాణాకు సంబంధించి సేవలందించేందుకు వీటిని వినియోగించనున్నట్టు తెలిసింది. రిజిస్ట్రేషన్ అయిన 50 కార్లను అమెజాన్ కంపెనీకి చెందిన ఉద్యోగుల రవాణా కోసం వినియోగించనున్నట్టు చెప్పారని రవాణాశాఖ అధికారులు తెలిపారు. నగరంలోని పలు ఐటీ, ఐటీఈఎస్, బీపీఓ, బహుళ జాతి సంస్థల ఉద్యోగుల కోసం ఇప్పటికే వందల సంఖ్యలో అద్దె కార్లు, బస్సులు, మినీ బస్సులు ఉన్నాయి. ఉద్యోగుల రవాణాకు కంపెనీలు ప్రాధాన్యతనిస్తుండడంతో ప్రైవేట్ ట్రావెల్ కంపెనీలు పెద్ద మొత్తంలో అద్దె కార్లను కొనుగోలు చేస్తున్నాయని రవాణాశాఖ అధికారులు తెలిపారు.

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఆర్టీసీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, యోగా చేస్తున్న ఉద్యోగులు

ఆర్టీసీ డ్రైవర్లకు యోగా తరగతులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఆర్టీసీ ఉద్యోగులు యోగాపై ఆసక్తి కనబరుస్తున్నారు. ట్రాఫిక్‌లో బస్సులు నడపలేక కొంతమంది డ్రైవర్లు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. వీరిపై ఒత్తిడి తగ్గించేందుకు బస్ డిపోల పరిధిలో ప్రత్యేకంగా యోగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం డిపోల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో యోగా తరగతులు నిర్వహించుకుంటున్న వారికి మరిన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హకీంపేటలోని ఆర్టీసీ కళాశాలలో ప్రతి నెలా ఉద్యోగులకు ప్రత్యేకంగా పర్సనల్ డెవలప్‌మెంట్ క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో పని చేస్తున్న వారిలో 80 శాతం మంది ఉద్యోగులు యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొంటున్నారని అధికారులు చెబు తున్నారు.

ప్రతి వారం వ్యక్తిత్వ వికాస తరగతులు

ఆర్టీసీ ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం నింపేందుకు హకీంపేట ఆర్టీసీ కళాశాల ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నారు. డిపోల వారీగా ఉద్యోగులు పాల్గొనే అవకాశాన్ని ఆర్టీసీ కల్పిస్తోంది. గ్రేటర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు చాలావరకు ట్రాఫిక్‌లో పని చేయడంతో ఒత్తిడి పెరిగి ఇబ్బందులకు గురవుతున్నట్టు గుర్తించిన అధికారులు విధుల్లోకి వెళ్లేముందు ఉద్యోగులు ప్రతి రోజూ 30 నిమిషాలు యోగా చేయాలని సూచిస్తున్నారు. పలు రంగాల్లో నిపుణులైన వారితో ఉద్యోగులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నామని ఆర్టీసీ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ తెలిపారు.

ఉల్లాసంగా పనిచేసే వాతావరణం

కిరణ్, ఆర్టీసీ కళాశాల ప్రిన్సిపాల్

ఆర్టీసీలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లతో పాటు అన్ని విభాగాల అధికారులు ఉల్లాసంగా పనిచేసే వాతావరణం కల్పించేలా కళాశాలలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తున్నాం. మహిళా కండక్టర్లకు నెలకు రెండు సార్లు కరాటేలో శిక్షణ ఇస్తున్నాం. పలు రంగాలకు చెందిన ప్రముఖులతో క్లాసులు చెప్పిస్తున్నాం.

యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత

సాల్మన్, యోగా మాస్టర్

యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత పొందవచ్చు. జిల్లాల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పోల్చితే నగరాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. యోగా శిక్షణతో ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. డిపోల్లో శిక్షణ ఇన్స్‌పెక్టర్లకు ముందు యోగా నేర్చించి వారితో ఉద్యోగులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం.

గోల్డ్ ఫైనాన్స్

★ మీ బంగారం బ్యాంకుల్లోగాని, మార్వాడీ షాప్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి: 9100329739 AJH-11501

★ మీ బంగారం ముత్తూట్, మణపురం ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ సంప్ర॥7731032401 AJH-11503

★ మీ బంగారం ముత్తూట్, మణప్పురం, బ్యాంకుల్లో గాని, మార్వాడి షాప్స్, ఏ ఫైనాన్స్‌లలో ఉన్న మా డబ్బుతో విడిపించి ఆ రోజు రేటుకు కొనబడును. సంప్రదించండి. 9885888335. AJH-11807

★ మీ బంగారం బ్యాంకుల్లో గాని మార్వాడి షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బుతో విడిపించి ఆరోజు మార్కెట్ ధరకు కొనబడును. 100% గ్యారంటీ స్పాట్ క్యాష్. ఫోన్:8106775655 AJH-376281

LOANS

★ శ్రీ తిరుమల ఎంటర్‌ప్రైజెస్ : కారు, బిజినెస్, హౌజింగ్, మార్ట్‌గేజ్, కన్‌స్ట్రక్షన్స్, Open Plots, Take Over Loans, Below 80 Sqy. without ITS & Plan. All MNC Bank Loans, 5 Lak to 5 Cr. 939 999 1639 AJH-384777

★ DHILLON HERE PURCHASE PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్ రిజక్ట్ చేసిన / సిబిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 8054189600 AJH-276

సినిమా చాన్స్

★ సరికొత్త కథాబలంతో మా బ్యానర్‌లో త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న సినిమాకి నూతన నటీనటులు & అసిస్టెంట్ డైరెక్టర్స్ ఎంపిక జరుగుచున్నది. సం. 9640191675 AJH-11806

నూతన నటీనటులకు అవకాశం

★ అంతా క్రొత్తవారితో నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం. నటించాలనే ఆసక్తి ఉన్న హీరో, హీరోయిన్స్, ఫ్రెండ్స్, క్యారెక్టర్ ఆర్టిస్టు, రైటర్స్ & అ.డైరెక్టర్స్‌కు అవకాశం. సంప్ర: జూబ్లీహిల్స్, హై. Ph: 9397812331, 9949512696 AJH-023

పాత పట్టు చీరలు కొనబడును

★ శ్రీ సౌజన్య సిల్క్స్, మీ పాత కంచి పట్టు గద్వాల్, బెనారస్, వెంకటగిరి, ప్యూర్ జరీ చీరలు రూ.500/- నుండి 30,000/- లకు మీ ఇంటి వద్దనే కొనబడును. ఫోన్: 9989996661, 9299151515. AJH-2997

FLAT FOR SALE

★ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతిదగ్గరలో 2B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్ : 96031 45395 AJB-263

PLOT FOR SALE

★ చౌటుప్పల్ టోల్‌గేట్ వద్ద హైవే ఫేసింగ్‌తో 100ఎ॥లో శ్రీగంధం మొక్కలతో ఫామ్‌ల్యాండ్ ప్లాట్లు & రీసార్ట్స్ చ॥గ॥ 1651/- మాత్రమే. సంప్ర॥ కట్టా ప్రసాద్, 9346363436 AJG-13

★ 99,000/-లకే 100 చ.గ.ల ఇంటి స్థలం. శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. సంప్ర: 9949695027 AJH-6854

★ ఆదిభట్ల, బొంగ్లూరు "X" రోడ్ విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ కాలేజ్ ఎదురుగా, HMDA గేటెడ్ కమ్యూనిటీ L.P.No. కలిగిన ఓపెన్ ప్లాట్లు 80% లోన్‌తో. Ph: 7306432555, 8885937555 AJH-11808

★ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 96031 45395 AJB-371

HOUSE FOR SALE

★ నాగోల్ మెట్రోస్టేషన్ దగ్గర్లో 200Ft. మెయిన్‌రోడ్డుకు గేటెడ్ కమ్యూనిటీ డీలక్స్, Indp. హౌసెస్ అతి తక్కువ ధరలో, 90% బ్యాంక్‌లోను సెల్: 9030932391/9100695909 AJH-15146

CHANGE OF NAME

★ I, BALLARI VIJAYA KUMAR S/o. B. Sudershan R/o.H.No.7-1-396/2/E, S.R. Nagar, Hyd. will hence forth be known as BALLARI VIJAY KUMAR. AJH-11647

మ్యూజిక్ ఆల్బమ్స్ చేయబడును

★ ప్రముఖ సంగీత దర్శకుడు స్వర్గీయ శ్రీ చక్రి గారి శిష్యుడు సంజోష్ ఆధ్వర్యంలో అన్ని రకాల పాటలు బెస్ట్ క్వాలిటీతో అందించబడును. సంప్ర : 9000702102, 9494285086 AJH-384914

WANTED

★ స్పాట్ జాయినింగ్. చాక్లెట్, బిస్కెట్, సోలార్, సెల్‌ఫోన్, ఫ్యాన్, కాటన్, బీరు, ఫార్మా కం॥కై హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్, కా॥ జీ॥ 12-18. రూం+మీల్స్ ఫ్రీ॥ చదువు లేకున్నా జాబ్. సంప్ర॥ 9010948799 AJH-11644

★ Wanted PRO's for Admissions into M.Ed, B.Ed & TTC (D.Ed) courses. Sree Sai College of Education, Nandikotkur, SLS College of Education, KURNOOL. 98486 03082; 83286 73713. AJL-379381

అర్జెంట్‌గా కావలెను

★ బ్యాంక్ & ఏజెన్సీలకై M/F స్టాఫ్ Q: 10th- PG జీ:18,500/- Exp. ఉప్పల్, సి॥బాద్, ECIL, KPHB, మె॥పట్నం, బం॥హిల్స్, హై॥సిటీ, DSNR, బే॥పేట్ ఫోన్: 7893738342, 9000985573 AJH-5063

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

పొదుపైన మరియు ఫలితాన్నిచ్చే మార్గం...
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం.
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతిరోజూ 4 లైన్లకు రూ. 690/-* ప్రతి అదనపు లైన్ రూ. 140/-* మాత్రమే
*01.07.2017 నుండి ప్రతి ప్రకటనపై GST (Goods and Service Tax) అదనం
పూర్తి వివరాలకు: ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయం, ప్లాట్ నెం. 76, హుడా హైట్స్, అశ్విని ఎన్‌క్లేవ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.
Cell: 9985921380

అమీర్‌పేట్ : 9703618806, సికింద్రాబాద్: 9985921363, కూకట్‌పల్లి: 9703618806
చిక్కడపల్లి: 9985423492, 9985921356, తార్నాక: 9985921363
మెహిదీపట్నం: 9985921386, చార్మినార్: 9985909122, దిల్‌సుఖ్‌నగర్: 9985921352, 9985401470

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విదేశాల్లో చదువు, ఉపాధి పేరుతో మోసం

- ఆర్యన్ కళాశాలపై విద్యార్థుల తల్లిదండ్రుల దాడి
- పరారీలో డైరెక్టర్లు, ప్రిన్సిపాల్

చాదర్‌ఘాట్: మాల్దీవుల్లో ఉపాధి కల్పిస్తామని జాబ్ వీసాపై హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్న 30 మంది విద్యార్థుల నుంచి రూ.కోటి 30 లక్షలు వసూలు చేసి ఉడాయించిన దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్యన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ నిర్వాహకులపై మలక్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మాల్దీవులకు వెళ్లిన 30 మంది విద్యార్థుల్లో ఇదివరకే 10 మంది నగరానికి తిరిగి రాగా, మరో 10 మంది తిరుగు ప్రయాణంలో ఉన్నారు. మరికొంతమంది విద్యార్థులను మాల్దీవుల్లోని జా హోటల్ గదిలో నిర్బంధించినట్టు తెలుసుకున్న బాధితుల తల్లిదండ్రులు బుధవారం కళాశాలపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేశారు. పరారీలో ఉన్న ప్రిన్సిపాల్, డైరెక్టర్లు నందు, చైతన్యపై చీటింగ్ కేసు నమోదు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ గంగారెడ్డి తెలిపారు. పరారీలో ఉన్న ముగ్గురిని పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థులను మోసం చేసిన తీరుపై విచారణ చేపట్టినట్టు తెలిపారు.

మాల్దీవుల్లో హోటల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ, ఉపాధి కల్పిస్తామంటూ నమ్మబలికి ఆర్యన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ నిర్వాహకులు 30 మంది విద్యార్థుల వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.4.25 లక్షలు వసూలు చేశారు. జూన్ 23న మొదటి బ్యాచ్‌ను, జూలై 4న రెండో బ్యాచ్‌ను పంపారు. వీరితో వెళ్లిన కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి రెండు రోజుల పాటు విద్యార్థులతో అక్కడి హోటల్‌లో బస చేశారు. అప్పటికీ అక్కడి కన్సల్టెన్సీ నిర్వాహకుడు కలవకపోవడంతో ప్రిన్సిపాల్ వెనుతిరిగాడు. డబ్బులు ఉన్నంత వరకు వసతి కల్పించిన హోటల్ యాజమాన్యం విద్యార్థుల వద్ద డబ్బులు లేవని తెలియగానే నిర్బంధించింది. వీరిలో 10 మంది విద్యార్థులు నగరానికి తిరిగి రాగా, 10 మంది తిరుగు ప్రయాణంలో ఉన్నారు. మరో 10 మంది అక్కడే బందీలుగా ఉన్నారు. హోటల్ యాజమాన్యం పాస్‌పోర్టులు లాక్కొని నరకయాతనకు గురిచేస్తున్నట్టు బాధిత విద్యార్థులు వాట్సప్ ద్వారా కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం కళాశాలకు వచ్చి ప్రిన్సిపాల్ నారాయణరెడ్డిని నిలదీయగా, కొంత సమయం ఇవ్వమని చెప్పి అక్కడి నుంచి ఉడాయించాడు.

ఆర్యన్ కళాశాల ముందు విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన

విద్యార్థులకు కార్పొరేటర్ అండ

మాల్దీవుల్లో చిక్కుకుపోయిన విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు చేస్తున్న ఆందోళనకు ముసారాంబాగ్ కార్పొరేటర్ సునరితారెడ్డి అండగా నిలిచారు. మంత్రి కేటీఆర్‌కు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేశారు. విద్యార్థులు తిరిగి నగరానికి వచ్చే విధంగా ప్రభుత్వం ద్వారా ఏర్పాట్లు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్టు ఆమె తెలిపారు.

విద్యార్థులకు న్యాయం చేయాలి : ఏబీవీపీ

విద్యార్థులను మోసం చేసిన ఆర్యన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ గుర్తింపు రద్దు చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మర్రి శ్రవణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మద్దతుగా బుధవారం ఆర్యన్ కళాశాల ముందు బైఠాయించి ధర్నా చేశారు. డైరెక్టర్లు, ప్రిన్సిపాల్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, భవిష్యత్తులో విద్యార్థులతో ఏ కళాశాల యాజమాన్యం చెలగాటమాడకుండా చట్టాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉస్మానియాలో కార్పొరేట్ వైద్యసేవలు

- డీఎంఈ రమేష్‌రెడ్డి

అఫ్జల్‌గంజ్: ఉస్మానియా ఆస్పత్రిలో రోగులకు కార్పొరేట్ స్థాయిలో వైద్య చికిత్సలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలంగాణ డీఎంఈ డాక్టర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో బుధవారం అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ వైద్యులపై రోగి సహాయకులు దాడి చేయడం ఉస్మానియా ఆస్పత్రిలో పరిపాటిగా మారిందని, దాడి చేసే వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయించి జైలుకు పంపుతామని హెచ్చరించారు. జూనియర్ వైద్యుల డిమాండ్ల మేరకు ఆస్పత్రిలో 30 సీసీ కెమెరాలు, బజర్ అలారం ఏర్పాటు పనులను ప్రారంభించామని తెలిపారు. వారి భద్రత కోసం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందిని అదనంగా పంపాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. హెచ్‌ఓడీలు తమ విభాగంలో యంత్రాలు పనిచేస్తున్నాయో లేదో తెలుసుకుని సూపరింటెండెంట్‌కు తెలియజేయాలని, రోగులకు సరిపడా మందులను నిల్వ ఉంచుకోవాలని సూచించారు. ఈసీజీ మిషన్లు, 2డీఈకో యంత్రాల పనితీరును డ్యూటీ ఆర్‌ఎంఓలు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవీఎస్.మూర్తి మాట్లాడుతూ జూనియర్ వైద్యులకు భద్రత కల్పించడంతో పాటు రోగులకు మౌలిక వసతులను సమకూరుస్తున్నామని తెలిపారు. ప్రవేశ ద్వారాల వద్ద ప్రైవేటు సెక్యూరిటీని పటిష్టం చేశామన్నారు. వార్డులో రోగి వద్ద ఒకరికంటే ఎక్కువ మంది సహాయకులు ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోగిని పరామర్శించేందుకు వచ్చే వారు ఓపీ భవనంలో ఏర్పాటుచేసిన విశ్రాంతి గదుల్లో సేదతీరవచ్చని తెలిపారు. సమావేశంలో హెచ్‌ఓడీలు డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ దీన్‌దయాళ్, డాక్టర్ కోదండపాణి, డాక్టర్ నాగప్రసాద్, డాక్టర్ పాండునాయక్, డాక్టర్ ఎజిల్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ రాకేష్ సహాయ్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్‌ఎంఓలు డాక్టర్ కవిత, డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

ఓపీ భవనం వద్ద చీటీల కోసం బారులు తీరిన రోగులు

విధులకు హాజరైన జూనియర్ వైద్యులు

తమపై దాడిని నిరసిస్తూ ఉస్మానియా ఆస్పత్రిలో రెండు రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు బుధవారం విధులకు హాజరయ్యారు. దీంతో ఆస్పత్రికి రోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆస్పత్రిలోని అత్యవసర విభాగం, ఏఎంసీ, ఎన్ఎస్ఈ, క్యాజువాల్టీ, ఆర్ఐసీయూ, ఎఫ్ఎస్-1, 2 వార్డుల్లో సేవలు పొందారు.

వైద్యులపై దాడి సమంజసం కాదు

జూనియర్ వైద్యులపై రోగి సహాయకులు దాడి చేయడం పద్ధతి కాదని తెలంగాణ డాక్టర్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ గోపాలకృష్ణ అన్నారు. కోఠిలోని మెడికల్ కాలేజీ అల్యూమినీ ఆడిటోరియంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉస్మానియా ఆస్పత్రిలో నిష్ణాతులైన వైద్యులు ఉన్నారని చెప్పారు. ఆస్పత్రిలో రోగులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. జూనియర్ వైద్యులు సమ్మెను విరమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉస్మానియా ఆస్పత్రి జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేవేందర్, సలహాదారు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ పలు వార్డుల్లో యంత్రాలు, ఈసీజీ మిషన్లు, గ్లౌజులు, మాస్కులు, హెచ్ఐవీ స్ట్రిప్స్ అందుబాటులో లేవని చెప్పారు. వైద్యులపై దాడి చేసిన రోగి సహాయకులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ వైద్యులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలింత మృతి

- ఆందోళనకు దిగిన బంధువులు

అడ్డగుట్ట/ అఫ్జల్‌గంజ్: బాలింత మరణించి గంటకు పైగానే అయింది. అలస్యంగా గుర్తించిన సిబ్బంది హడావిడి చేశారు. సీరియస్‌గా ఉందంటూ హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చనిపోయి రెండు గంటలవుతుందని ప్రకటించారు. దీంతో మృతురాలి బంధువులు కింగ్‌కోఠి ప్రసూతి ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లికి చెందిన తాటికొండ శ్యాంసుందర్ భార్య సంధ్య (26) గర్భవతి. జూలై 24న బంధువులు ఆమెను ప్రసవం కోసం కింగ్‌కోఠి ప్రసూతి ఆస్పత్రికి తీసుకువచ్చారు. అదే నెల 26న మగబిడ్డకు జన్మనిచ్చింది. సంధ్యను పరీక్షించిన వైద్యులు ఆరోగ్యం బాగుందని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం గుండెలో దడగా ఉందని సంధ్య చెప్పింది. డ్యూటీలో ఉన్న నర్సులు ఏం కాదని, గ్యాస్ అయి ఉంటుందని చెప్పారు. కొద్దిసేపటికి సంధ్య నిద్రలోకి జారుకుంది. మందులు వేసేందుకు నర్సులు ఆమెను పైకి లేపగా లేవలేదు. మరణించినట్టు తెలుసుకున్న నర్సులు సంధ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందంటూ హడావిడి చేశారు. కుటుంబసభ్యులు లేకున్నా పక్కనే ఉన్న ఓ వృద్ధురాలిని ఇచ్చి సంధ్యను గాంధీ ఆస్పత్రికి తరలించారు. సంధ్యను పరీక్షించిన వైద్యులు ఆమె మరణించి రెండు గంటలు దాటిందని చెప్పారు. విషయం తెలుసుకున్న సంధ్య భర్త, బంధువులు మృతదేహాన్ని కింగ్‌కోఠి ఆస్పత్రికి తీసుకువచ్చి ఆందోళన చేపట్టారు. వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సంధ్య మరణించిందని ఆరోపించారు. అర్ధరాత్రి వరకు వారి ఆందోళన కొనసాగింది.

బాలికను మోసం చేసిన ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

నార్సింగ్: ఓ ఉపాధ్యాయుడు ఇంటర్మీడియట్ విద్యార్థినిని మాయమాటలతో ప్రబోభపెట్టి ప్రేమపాఠాలు బోధిస్తుండగా తెలుసుకున్న గ్రామస్తులు దాడి చేసి పట్టుకున్నారు. ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి అనంతరం నార్సింగ్ పోలీసులకు అప్పగించారు. నగర శివార్లలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి (40) ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన ఇంటర్ చదువుతున్న బాలికను ప్రలోభపెట్టాడు. మంగళవారం బైక్‌పై బాలికను ఇంటికి తీసుకెళ్లి వెకిలిచేష్టలు చేస్తున్నాడని సమాచారం అందుకున్న గ్రామస్తులు దాడి చేసి పట్టుకున్నారు. బుధవారం ఉపాధ్యాయుడ్ని గ్రామ పొలిమేరలోని వేణుగోపాల స్వామి ఆలయం వద్దకుపిలిపించారు. దాదాపు వంద మంది కలిసి ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై 'ఆంధ్రజ్యోతి' నార్సింగ్ ఎస్ఐ నాగిరెడ్డిని వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదని చెప్పారు.

జఫ్రీన్‌కు ఘన స్వాగతం

మొయినాబాద్: టర్కీలో జరిగిన బధిర ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన టెన్నిస్ క్రీడాకారిణి జఫ్రీన్‌కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో ఘన స్వాగతం లభించింది. గత నెల 18 నుంచి 30 వరకు జరిగిన బధిర ఒలింపిక్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్యం నెగ్గిన జఫ్రీన్‌ను ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజలు అభినందించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన బధిర యువతి టెన్నిస్‌లో రాణిస్తుండడాన్ని పలువురు ప్రశంసించారు. బధిర ఒలింపిక్స్‌లో ఆమె భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించింది. మంగళవారం అర్ధ రాత్రి ఢిల్లీ నుంచి మొయినాబాద్‌కు చేరుకున్న ఆమెకు కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు ఘన స్వాగతం పలికారు. భవిష్యత్తులో భారత్ తరపున బంగారు పతకం సాధించడమే జఫ్రీన్ లక్ష్యమని ఆమె తండ్రి జాకీర్ తెలిపారు. భారత స్టార్ క్రీడాకారిణి సానియా మీర్జా టెన్నిస్ అకాడమీలో జఫ్రీన్ శిక్షణ తీసుకుంటోంది.

రమాకాంత్, శంకర్ ముందంజ

● తెలంగాణ ఓపెన్ స్నూకర్ టోర్నీ

రమాకాంత్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): శ్రీనిధి ఎడ్యుకేషనల్ గ్రూప్ తెలంగాణ ఓపెన్ స్నూకర్ టోర్నీలో రమాకాంత్, శంకర్ ముందంజ వేశారు. బుధవారం జరిగిన మ్యాచ్‌లో శంకర్ భవాని 3-1తో నజీముద్దీన్ జుబేర్‌పై గెలిచాడు. రమాకాంత్ 3-2తో కిరణ్ కుమార్‌పై నెగ్గాడు. రిషి దాస్ 3-0తో చరణ్‌తేజ్‌ను ఓడించాడు. సయ్యద్ సల్మాన్ 3-1తో సుదర్శన్ రెడ్డిపై నెగ్గాడు. లక్కీ 3-0తో మహ్మద్ అజరుద్దీన్‌పై గెలిచాడు. సాజద్ ఖాన్ 3-2తో అలీపై, శ్రీధర్ 3-2తో గౌతమ్‌పై, ఫర్హాజ్ 3-1తో మురళీపై, ధీరజ్ 3-0తో విలాస్‌పై నెగ్గారు. విజయ్ 3-1తో జునైద్ అజార్‌పై, ఇమ్రాన్ 3-0తో ప్రశాంత్‌పై, నిషాంత్ 3-0తో చరణ్‌పై గెలిచారు.

క్వార్టర్స్‌లో ప్రాంజల

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): థాయ్‌లాండ్‌లో జరుగుతున్న ఐటీఎఫ్ మహిళల టోర్నీ సింగిల్స్ విభాగంలో తెలంగాణ క్రీడాకారిణి యడ్లపల్లి ప్రాంజల క్వార్టర్స్‌లో ప్రవేశించింది. బుధవారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో ప్రాంజల 5-7, 6-2, 6-4తో నినో మియా మకోటో (జపాన్)పై విజయం సాధించింది.

టర్కీలో జూలై 18 నుంచి 30 వరకు జరిగిన బధిర ఒలింపిక్స్‌లో టెన్నిస్ పురుషుల డబుల్స్‌లో ఐదో స్థానంలో నిలిచిన సాయి చరణ్‌కు హైదరాబాద్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు చాముండేశ్వర్ నాథ్, జాతీయ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ నగరంలో బుధవారం కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

5న ఖో-ఖో సెలెక్షన్స్

వైఎంసీఏ: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 5న రంగారెడ్డి జిల్లా ఖో-ఖో సంఘం ఆధ్వర్యంలో మహిళల, పురుషుల సీనియర్ సెలెక్షన్ ట్రయల్స్‌ను నిర్వహించనున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లను ఈ నెల 17 నుండి 20 వరకు జరగనున్న రాష్ట్ర చాంపియన్‌షిప్‌కు ఎంపిక చేయనున్నారు. వికారాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ సెలెక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనవచ్చు. మిగతా వివరాలకు టి.జయప్రకాష్‌ను ఫోన్ నెంబర్:7032150451, 9000045197లలో సంప్రదించవచ్చు.


గచ్చిబౌలి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రొ కబడ్డీ మ్యాచ్‌లో హరియాణా రైడర్‌ను టాకిల్ చేస్తున్న గుజరాత్ ఆటగాళ్లు

ప్రణీత్, జోషీ సెంచరీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హెచ్‌సీఏ ఎ-డివిజన్ మూడ్రోజుల లీగ్‌లో ప్రణీత్ కుమార్ (141 బ్యాటింగ్), హిమాన్షు జోషీ (126) సెంచరీలతో రాణించడంతో రెండో రోజైన బుధవారం ఆట చివరకు స్పోర్టింగ్ లెవెన్‌తో మ్యాచ్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్ 66 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. అంతకుముందు స్పోర్టింగ్ లెవెన్ 440 పరుగులు చేసింది. ఇక ఆంధ్రబ్యాంక్‌పై డెక్కన్ క్రానికల్ 90 ఓవర్లలో 3 వికెట్లకు 285 పరుగులు సాధించింది. ప్రణయ్ రెడ్డి (119 బ్యాటింగ్) శతకంతో పాటు రేవంత్ (57), వరుణ్ గౌడ్ (56 బ్యాటింగ్) అర్ధ సెంచరీలతో మెరిశారు. బీడీఎల్‌పై ఆర్ దయానంద్ 79 ఓవర్లలో 9 వికెట్లకు 260 రన్స్ చేసింది. కుశాల్ పర్వేజ్ (118) సెంచరీ సాధించాడు.

బూట్‌నెట్ వైరస్‌పై 93.6 శాతం

ఫిర్యాదులు పరిష్కరించిన బీఎస్‌ఎన్‌ఎల్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): బూట్‌నెట్ వైరస్ బారినపడిన బీఎస్‌ఎన్‌ఎల్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 93.6 శాతం పరిష్కరించినట్టు తెలంగాణ సర్కిల్ టెలికం చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్.అనంతరామ్ తెలిపారు. జూలై 24న బూట్‌నెట్ వైరస్ బారినపడినట్టు 12,308 మంది వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందగా 11,521 ఫిర్యాదులను పరిష్కరించినట్టు ఆయన పేర్కొన్నారు. బూట్‌నెస్ వైరస్ దాడికి ముందుగా బీఎస్‌ఎన్‌ఎల్ బ్రాండ్ బ్యాండ్‌తో ముఖ్యమైన పనివేళలో గంటకు 2,47,741 కార్యకలాపాలు జరగగా, ఆగస్టు 2న ముఖ్యమైన పనివేళలో 2,29,298 కార్యకలాపాలు కొనసాగినట్టు ఆయన తెలిపారు. బీఎస్‌ఎన్‌ఎల్ బ్రాడ్ బ్యాండ్ నెట్‌వర్క్ మళ్లీ సాధారణ స్థాయికి చేరిందని బుధవారం 92.56 శాతం పని చేసినట్టు వివరించారు. అన్ని జిల్లాల్లో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు తీసుకుని అవసరమైన సహాయ,సంప్రదింపుల కోసం కంట్రోల్‌రూంలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వినియోగదారులు మోడేన్ని పునరుద్ధరించుకునేందుకు సమీపంలోని సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

విద్యుత్‌సౌధ ముందు

ఎస్పీఎం కార్మికుల నిరసన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్లలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ వర్కర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు వెంకన్న డిమాండ్‌చేశారు. బుధవారం విద్యుత్‌సౌధ ముందు ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ వయసు, చదువుతో సంబంధం లేకుండా పనిచేస్తున్న కార్మికులందరికీ న్యాయం చేయాలని కోరారు. సమస్యల పరిష్కారంపై స్పష్టత వచ్చే వరకు ఎస్పీఎం కార్మికులు సమ్మె కొనసాగిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు వేల మంది కార్మికులు సమ్మెలో ఉన్నారని తెలిపారు.

తప్పుడు పత్రాలతో

పోస్టల్ శాఖకు రూ. 7.66 కోట్లు నష్టం

ముత్యాల వ్యాపారులు, సహకరించిన సిబ్బందిపై సీబీఐ కేసు

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : తప్పుడు పత్రాలతో పోస్టల్ శాఖకు రూ. 7.66 కోట్లు నష్టం కలిగించిన కేసులో ముత్యాల వ్యాపారులతో పాటు వారికి సహకరించిన పోస్టల్ సిబ్బందిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ముత్యాల వ్యాపారులతో కలిసి సిబ్బంది అక్రమాలకు పాల్పడ్డారని, ఫలితంగా సంస్థకు పెద్దమొత్తంలో నష్టం వాటిల్లిందంటూ పోస్టల్ శాఖ హైదరాబాద్ సిటీ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ హెచ్‌ఆర్.చంద్రశేఖర్ అచర్ సీబీఐకి ఫిర్యాదు చేశారు. అబిడ్స్ రోడ్డులోని ప్రిష పెరల్స్ ప్రైవేటు లిమిటెడ్ ఎండీ నీలేష్‌కుమార్ అగర్వాల్, డైరెక్టర్ శైలేష్ అగర్వాల్ నిబంధనలకు విరుద్ధంగా వీపీఎల్, వీపీపీ పార్సిళ్లలో పరిమితికి మించి ఆర్టికల్స్‌ను బుక్ చేసేవారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న ఈ వ్యవహారానికి హుమాయూన్‌నగర్ సబ్‌పోస్టాఫీస్‌లో పనిచేస్తున్న కొందరు సిబ్బంది సహకరించారని వారి పేర్లు, వివరాల్ని ఫిర్యాదులో వివరించారు. ప్రిష పెరల్స్ బుక్ చేసిన ఆర్టికల్స్‌కు, పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు సమకూరిన ఆదాయాన్ని పరిశీలిస్తే భారీ వ్యత్యాసం ఉందని సీనియర్ సూపరింటెండెంట్ సీబీఐకి ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు.

ఎన్.కామేశ్వర్‌రావు సబ్ పోస్టుమాస్టర్, ఎస్.పద్మావతి (రిటైర్డు) డిప్యూటీ సబ్ పోస్టు మాస్టర్, ఎస్.వెంకటస్వామి (రిటైర్డు) సబ్ పోస్టుమాస్టర్‌తో పాటు మరికొంత మంది ప్రైవేటు వ్యక్తులు కలిసి మొత్తం వ్యవహారం నడిపినట్టు సీబీఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫిర్యాదు ఆధారంగా, ప్రాథమిక విచారణ అనంతరం ప్రిష పెరల్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన వారితో పాటు పోస్టల్ సిబ్బందిపై సీబీఐ కేసు నమోదు చేసింది. పరిమితికి మించి 18 లక్షలకు పైగా బుకింగ్స్ చేయడం వల్ల పోస్టల్ శాఖకు రూ. 7.66 కోట్ల నష్టం వాటిల్లినట్టు సీబీఐ ప్రాథమిక విచారణలో తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

చెట్లను కూల్చివేసిన మెట్రో నిర్మాణదారులు

అటవీశాఖ అధికారుల ఆగ్రహం...ఎల్‌ఎండ్‌టీ సంస్థపై కేసు నమోదు

హిమాయత్‌నగర్ : ఓ వైపు హరితహారంతో మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకువెళ్లడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే మరోవైపు హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. నారాయణగూడలో భారీ రావి, వేపచెట్లను నిలువునా కూల్చేశారు. హుస్సేన్‌సాగర్ నాలా పక్కన ఉన్న సీవరేజ్ కార్యాలయంలోని నాలుగు చెట్లను బుల్డోజర్‌తో కూల్చివేశారు. విషయం తెలిసిన టీఆర్‌ఎస్ నేత, హిమాయత్‌నగర్ వార్డు సభ్యుడు డి.రాజేందర్ అక్కడికి చేరుకుని మెట్రో అధికారులను నిలదీశారు. అటవీశాఖ నుంచి చెట్ల కూల్చివేతకు అనుమతి తీసుకోలేదని, దరఖాస్తు చేస్తున్నామంటూ దాటవేసే ప్రయత్నం చేశారు. దీంతో రాజేందర్ వెంటనే అటవీశాఖ మంత్రి జోగు రామన్నకు ఫోన్ ద్వారా చెట్ల కూల్చివేతపై ఫిర్యాదు చేశారు. మంత్రి వెంటనే హైదరాబాద్ ఈస్ట్‌జోన్ ఫారెస్ట్ అధికారి ఏవీ.రామమ్మను ఘటనాస్థలానికి పంపించారు. కూల్చివేతకు ఉపయోగించిన జేసీబీని సీజ్ చేసి, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రామమ్మ మాట్లాడుతూ అనుమతి తీసుకోకుండా చెట్లను కూల్చడం నేరమని, ఘటనకు బాధ్యులైన ఎల్‌అండ్‌టీ సంస్థపై కేసు నమోదు చేసి, జరిమానా విధిస్తామని చెప్పారు. కార్యాలయ ఆవరణలోని చెట్లను కూల్చివేయడంపై సీవరేజ్ సిబ్బంది కలత చెందారు.

రెండో పెళ్లి అడ్డుకున్న భార్య

● భర్త స్నేహితుడి ద్వారా సమాచారం

● మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు

మంగళగిరి టౌన్, ఆగస్టు 2: మరి కొద్ది క్షణాల్లో పెళ్లి. మండపంలో అంతా సందడి వాతావరణం. ఇంతలో ఓ మహిళ కుటుంబసభ్యులతో అక్కడకు చేరుకుంది. పెళ్లి కొడుకు తన భర్త అని.. తమకు గతంలోనే వివాహం జరిగిందని వాపోయింది. ఊహించని ఈ ఘటనతో అక్కడి వారంతా అవాక్కయ్యారు. అంతలోనే సీన్‌లోకి పోలీసులు ఎంటరయ్యారు. పెళ్లికొడుకుని, ఆరోపణలు చేసిన మహిళను తమతో తీసుకెళ్లారు. సికింద్రాబాద్‌కు చెందిన కనుమూరి రాజు, దేవి దంపతుల రెండో కుమార్తె లలిత, అదే ప్రాంతానికి చెందిన పఠాన్ జమీర్ కొన్నేళ్లుగా ప్రేమించుకున్నారు. ఇరు కుటుంబాలు అంగీకరించకపోవడంతో 2015, నవంబరు 23న రిజిస్టర్ వివాహం చేసుకున్నారు. దీంతో లలిత తల్లిదండ్రులు కుమార్తెను, అల్లుడిని చేరదీసి మరుసటి రోజు పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. జమీర్ ఈ విషయాన్ని తన ఇంట్లో చెప్పకుండా కాపురం చేస్తున్నాడు. వారం క్రితం తన తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని భార్యకు చెప్పిన జమీర్... మంగళగిరిలో రెండో పెళ్లి ఏర్పాట్లను ప్రారంభించాడు. భర్త స్నేహితుడి ద్వారా సమాచారం అందుకున్న లలిత సైదాబాద్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పెళ్లి మంగళగిరిలో జరుగుతుంది కాబట్టి అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించగా బుధవారం ఉదయం మంగళగిరి చేరుకుని జమీర్‌పై పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు పెళ్లికొడుకు జమీర్‌తోపాటు బంధువులతో పాటు లలితను పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఏడాదిన్నర క్రితం తమకు పెళ్లయిందని, బాధితురాలు పెళ్లి ఫొటోలను పోలీసులకు ఇచ్చింది. రెండు రోజుల క్రితమే రెండో పెళ్లి విషయం తనకు తెలిసిందని, ఫోనులో నిలదీయగా అలాంటిదేమీ లేదని బుకాయించి మోసం చేసేందుకు ప్రయత్నించాడని విలపిస్తూ చెప్పింది. ఇదిలావుంటే.. లలిత ఎవరో తమకు తెలియదని, జమీర్ కూడా తమకు ఎప్పుడూ చెప్పలేదని జమీర్ తరపు బంధువులు పేర్కొన్నారు. జమీర్ మాత్రం ఆమెకు రూ.5 లక్షలు చెల్లించినట్టు బంధువులతో చెప్పడంతో అందరూ అవాక్కయ్యారు. ఏది ఏమైనా తన భర్త తనకు కావాలని, వేరే మహిళని పెళ్లి చేసుకుంటే ఒప్పుకునేది లేదని లలిత తేల్చిచెప్పింది.



శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ గ్రహణాలపై మూఢ నమ్మకాల ప్రభావం ఇంకా తొలగిపోలేదు. గ్రహణాలు ఏర్పడినప్పుడు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపదని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించవని ఒకవైపు ఖగోళ శాస్త్రవేత్తలు, సైంటిస్టులు చెబుతుండగా మరోవైపున జ్యోతిష్యులు, బాబాలు ఫలానా రాశిలో ఉన్న వారికి అరిష్టం జరుగుతుందని ఫలానా పూజలు చేయాలని ఊదరగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.

- 7న పాక్షిక చంద్రగ్రహణం
- 21న సంపూర్ణ సూర్యగ్రహణం
- ఉత్తర అమెరికా ఖండానికి పరిమితం కానున్న సూర్యగ్రహణం
- చంద్రగ్రహణాన్ని వీక్షించేందుకు ప్లానిటరీ సొసైటీ విస్తృత ఏర్పాట్లు

ఒకే నెలలో రెండు గ్రహణాలు

గ్రహణాలు ఎలా ఏర్పడతాయి..

రాహు, కేతువులు సూర్య చంద్రులను మింగుతాయని అప్పుడే గ్రహణం పడుతుందని, ఆ తర్వాత వదిలిపెడతాయని ప్రచారం నేటికీ బలంగా ఉంది. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే సరళ రేఖపై వచ్చినప్పుడు గ్రహణాలు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూమి, సూర్యుడు, చంద్రుడు ఒకే సరళ రేఖపైకి రావడం, చంద్రుడు భూమి నీడలోకి జారిపోవడం, అది పౌర్ణమి రోజు సంభవిస్తే చంద్రగ్రహణం ఏర్పడుతుంది. భూమి, సూర్యుడికి మధ్య చంద్రుడు రావడం అది అమావాస్య రోజు సంభవిస్తే సూర్యగ్రహణం వస్తుంది.

7న పాక్షిక చంద్రగ్రహణం

ఒకే నెలలో సూర్య, చంద్రగ్రహణాలు సంభవిస్తున్నాయి. ఈ నెల 7, 8వ తేదీల్లో దేశవ్యాప్తంగా పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడుతుంది. ఈ నెల 7న రాత్రి 9.18నిమిషాలకు చంద్రగ్రహణం ప్రారంభమై 8న తెల్లవారుజాము 2.23 నిమిషాలకు ముగుస్తుంది. 7వ తేదీ రాత్రి 10.52నిమిషాల నుంచి అర్ధరాత్రి 12.49 నిమిషాల వరకు ఈ గ్రహణం పూర్తి స్థాయిలో కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చంద్రగ్రహణం వీక్షించేందుకు ప్లానిటరీ సొసైటీ ఇండియా విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. నగరంలోని ఇందిరాపార్కు ఎదురుగా గల రామకృష్ణమఠం గేట్ పక్కన సెంటర్ ఫర్ స్పెస్ మెడిసన్, నెక్లెస్ రోడ్‌లోనూ, ప్రైవేటు పాఠశాలల్లోనూ గ్రహణాన్ని చూడడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రలో విశాఖపట్నం ఆర్‌కే బీచ్‌లో కూడా ఏర్పాట్లు చేశారు.

21న సంపూర్ణ సూర్యగ్రహణం... భారత్‌లో కనిపించదు

సంపూర్ణ సూర్యగ్రహణం ఈ నెల 21, 22తేదీల్లో సంభవిస్తుంది. ఇది భారత్‌లో కనిపించదు. కేవలం ఉత్తర అమెరికా ఖండంలో పూర్తిస్థాయిలో దక్షిణ అమెరికా ఖండంలో కొంత భాగం కనిపిస్తుంది. గతంలో మన దేశంలో 1980లో ఏర్పడిన సంపూర్ణ సూర్యగ్రహణం మాదిరిగానే ప్రస్తుతం ఈ సూర్యగ్రహణం ఉండడం గమనార్హం. భారత కాలమానం ప్రకారం ఈ నెల 21న రాత్రి 9.17 నిమిషాల నుంచి 22 తెల్లవారుజామున 2.34 నిమిషాల వరకు సూర్యగ్రహణం కొనసాగుతుంది. పూర్తిగా సూర్యగ్రహణం 2నిమిషాల 30సెకన్లు ఉంటుంది.

మూఢ నమ్మకాలతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

గ్రహణాల రోజు ఆహారం తీసుకుంటే విషంగా మారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందనే మూఢ నమ్మకం బలంగా ఉంది. గ్రహణాలకు, ఆరోగ్యానికి ఎలాంటి సంబంధం లేదని, అన్ని పనులు చేసుకోవచ్చని, ఏ ఆహార పదార్థం కూడా విషంగా మారదని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

కలాం అబ్జర్వేషన్ సెంటర్ ఏర్పాటు

అంతరిక్షంలో నిత్యం అద్భుతాలు జరుగుతుంటాయి. గ్రహాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు యువ శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు కలాం అబ్జర్వేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. విస్తృతమైన కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇస్రో విజయాలు విద్యార్థులకు వివరిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నాం.

- ఎన్.రఘునందన్‌కుమార్, వ్యవస్థాపక కార్యదర్శి, ప్లానిటరీ సొసైటీ ఇండియా

సముద్రంలో అలల ఉధృతి పెరుగుతుంది

సూర్య, చంద్రగ్రహణాల రోజున సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే సరళరేఖపైకి రావడం వల్ల గురుత్వాకర్షణ శక్తి పెరిగిపోయి సముద్రంలో అలల ఉధృతి పెరుగుతుంది. సముద్ర స్నానాలకు, చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్తగా ఉండాలి. గర్భిణులపై అంక్షలు పెట్టవద్దు. మూఢ నమ్మకాలతో ఇబ్బందులకు గురిచేయవద్దు.

- డాక్టర్ పి.హిమబిందు, హెచ్‌వోడీ, ఫిజిక్స్ విభాగం, నిజాం కళాశాల

గ్రహణాలకు, గ్రహణమొర్రికీ సంబంధం లేదు

గ్రహణాల వల్ల గ్రహణమొర్రి రాదు. ఇది అపోహ మాత్రమే. జన్యుపరమైన లోపాలతో గ్రహణమొర్రి వస్తుంది. గ్రహణం రోజున గర్భిణులు అన్ని పనులు చేసుకోవచ్చు. వంట చేస్తే అది విషంగా మారుతుందనేది అపోహ మాత్రమే.

- డాక్టర్ విజయభాస్కర్, డైరెక్టర్ సెంటర్ ఫర్ స్పేస్ మెడిసిన్

ఉదయం 11 గంటలలోపే రాఖీలు కట్టాలి

చంద్రగ్రహణం వల్ల సోమవారం ఉదయం 11 గంటలలోపే రాఖీలు కట్టాలి. గ్రహణం సందర్భంగా అన్ని దేవాలయాలు మూసివేస్తారు. ధ్రవణ నక్షత్రం, శ్రవణ నక్షత్రం మకరరాశి వారు చంద్రగ్రహణాన్ని చూడవద్దు. అరిష్టం కలుగుతుంది. ఉదయం 10.30 గంటలకే జంధ్యాలు మార్చుకోవాలి. మకరరాశివారు తెల్లని వస్త్రాలు, బియ్యం దానాలు చేయవచ్చు.

- అంబరిపేట వరదరాజులు, మేనేజర్, శ్యాంబాబామందిర్



రక్షాబంధన్‌కు చంద్రగ్రహణం ఎఫెక్ట్

రక్షా బంధన్‌పై చంద్రగ్రహణం ఎఫెక్ట్ పడనున్నది. ఇప్పటికే జ్యోతిష్యులు, ఆధ్యాత్మికవేత్తలు గ్రహణం గడియకు ముందే సోమవారం ఉదయం 11గంటల వరకే రాఖీలు కట్టాలని పేర్కొంటున్నారు. గ్రహణ సమయంలో సోదరులకు రాఖీలు కడితే ఎలాంటి దుష్ప్రభావం ఉండదని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

7న గురు, శని గ్రహాలను వీక్షించవచ్చు..

7న చంద్రగ్రహణంతోపాటు సూర్యాస్తమయం తర్వాత రెండు గ్రహాలను చూడ వచ్చని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆకాశంలో చుక్కలు మిరుమిట్లు గొల్పుతాయని, గ్రహాలు మాత్రం క్రాంతివంతంగా ఉంటాయని ఆ విధంగా గుర్తు పట్టవచ్చని వారు చెబుతున్నారు. సోమవారం రాత్రి పడమర వైపు గురు గ్రహం, తల పైకి ఎత్తి చూస్తే శని గ్రహం కనిపిస్తుంది. వచ్చే అక్టోబర్ వరకు ఈ రెండు గ్రహాలను తిలకించవచ్చు. ఈ నెల 19న శుక్ర గ్రహన్ని కూడా వీక్షించవచ్చు.

- బర్కత్‌పుర

హైదరాబాద్‌లో హ్యాబిటాట్ సెంటర్

- 15ఎకరాల స్థలంలో రూ.125కోట్ల వ్యయంతో ప్రణాళిక
- ప్రారంభం ఎప్పుడో.. పూర్తి ఎప్పటికో చెప్పలేకపోతున్న అధికారులు

దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న హ్యాబిటాట్ సెంటర్ తరహాలోనే హైదరాబాద్‌లో కూడా ఏర్పాటు చేయాలని హెచ్‌ఎండీఏ నిర్ణయించింది. హైటెక్ సిటీ మాదాపూర్‌లోని న్యాక్ క్యాంపస్ పక్కనే ఉన్న 15ఎకరాల స్థలంలో రూ.125కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించాలని ప్రణాళిక రూపొందించారు. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపొందించడంతోపాటు నిర్వహణ సేవలను అందించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా కోర్ సౌకర్యాలు, ఆర్టిప్లెక్స్, ఆఫీస్ స్పేస్, సభ్యులకు సేవలు వంటి సౌకర్యాలు హ్యాబిటాట్‌లో ఉంటాయి. ఈ ప్రాజెక్టు ఆర్కిటెక్ట్‌గా హఫీజ్ కాంట్రాక్టర్‌ను హెచ్‌ఎండీఏ నియమించుకుంది. హైదరాబాద్ నగర చారిత్రాత్మక నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకొని డిజైన్‌లను రూపొందించాలని సూచించింది. దీనికి సంబంధించిన డిజైన్లు, డీపీఆర్‌లను సిద్ధం చేసే పనిలో కాంట్రాక్టు సంస్థ ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ హ్యాబిటాట్ సెంటర్‌కు ఓ సొసైటీని ఏర్పాటు చేసి దాని ద్వారా అభివృద్ధి, నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని ఆలోచించారు. సొసైటీకి అకౌంట్‌ను ఓపెన్ చేసి దాని ద్వారా పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, బహుళ జాతి కంపెనీలు, ఎన్జీఓల నుంచి నిధులు సమకూర్చుకొని ప్రాజెక్టు చేపడితే లాభదాయకంగా ఉంటుందని హెచ్‌ఎండీఏ భావించింది. కాగా ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభమవుతుందో, ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేకపోతున్నారు.

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

రవాణా ఆధారిత అభివృద్ధి కేంద్రం నమూనాతో..

గ్రీన్‌ఫీల్డ్ నోడల్ డెవలప్‌మెంట్ సెంటర్

ఎంత స్థలం: 104.74ఎకరాలు
ప్రాజెక్టు వ్యయం: అభివృద్ధి కోసం రూ.90.98 కోట్లు
ప్రతిపాదించిన సంవత్సరం: 2013
తాజా పరిస్థితి: 104ఎకరాల్లో కొంత స్థలాన్ని ఐటీ కంపెనీలకు టీఎస్ఐఐసీ కేటాయించింది. ఇంకా 43ఎకరాలే మిగిలి ఉంది.
ప్రారంభం కాకపోవడానికి కారణాలు: ప్రభుత్వం చొరవ చూపకపోవడం. సొంతంగా నిధులు లేకపోవడం.

ప్రాజెక్టు స్వరూపం

ఆధునిక పోకడలతో నగరాల ముఖ చిత్రం మారుతోంది. ఈ నేపథ్యంలోనే కొత్తగా రవాణా ఆధారిత అభివృద్ధి కేంద్రాలను అభివృద్ధి చేయాలన్న ఆలోచన తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఒకదానికొకటి సంబంధం లేకుండా ఉన్న రోడ్డు, రైలు, విమాన మార్గాల ద్వారా వచ్చే ప్రజల అవసరాలను ఒకే గొడుగు కిందకు చేర్చాలనే ఆలోచనతోనే రవాణా ఆధారిత అభివృద్ధి కేంద్రాలను నిర్మించాలని హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్‌ఎండీఏ) నిర్ణయించింది. హైటెక్ సిటీకి చేరువలో... ఖానాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 104 ఎకరాల స్థలంలో అత్యంత ఆధునిక పోకడలను అవలంబిస్తూ దీనిని చేపట్టాలని నిర్ణయించారు. మాదాపూర్ హైటెక్ సిటీ-కూకట్‌పల్లి జేఎన్‌టీయూ ప్రాంతానికి మధ్య ఉన్న ఈ ప్రాంతం రవాణా పరంగా ఎంతో అనుకూలంగా ఉంటుందని అంచనా వేశారు. రోడ్డు, మెట్రో, ఎంఎంటీఎస్, రైలు వంటి ప్రయాణ సాధనాల ద్వారా ఇక్కడకు చేరుకునేందుకు ఎంతో అనుకూలమైన ప్రాంతంగా గుర్తించారు. ఇప్పటికే దేశంలోనే ఐటీ కార్యకలాపాలకు రెండో ప్రధాన కేంద్రంగా ఉన్న హైటెక్ సిటీ పరిధిలోనే ఉండడం వల్ల ఈ ప్రాజెక్టు భవిష్యత్ అవసరాలకు తప్పకుండా సరిపోతుందనే ఉద్దేశంతోనే ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్రమైన అభివృద్ధి కోసం జోన్స్ ల్యాంగ్ లాసెల్లె సంస్థను కన్సల్టెన్సీగా నియమించారు. ఈ సంస్థ ప్రాథమికంగా అందుబాటులో ఉన్న 104ఎకరాల స్థలంలో నోడల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ఒక రూపాన్నిచ్చింది.

37 ప్లాట్లుగా నోడల్ డెవలప్‌మెంట్ సెంటర్

హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి స్పెషల్ డెవలప్‌మెంట్ కంట్రోల్ అండ్ రెగ్యులేషన్స్(ఎస్‌డీసీఆర్) ప్రాజెక్టుగా దీన్ని పరిగణించారు. మొత్తం 104ఎకరాలను వ్యాపార కేంద్రాల నిర్వహణకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి పనులను చేపట్టాలని, ఇందుకోసం ఎకరాకు రూ.86లక్షల చొప్పున మొత్తం రూ.90.98కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఇందులో మొత్తం 37ప్లాట్లను ఏర్పాటు చేస్తారు. ఒక్కో ప్లాట్ సైజ్ 0.5ఎకరాల నుంచి 3.6ఎకరాలు ఉంటుంది. అభివృద్ధిలో భాగంగా ఇక్కడ రోడ్లు, ల్యాండ్ స్కేపింగ్, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, గ్రే వాటర్ ట్రీట్‌మెంట్, ప్రజావసరాలు, ఎన్విరాన్‌మెంటల్ డిజైన్స్, వేస్ట్ వాటర్, సీవరేజ్ లైన్, ప్లాట్ డెవలప్‌మెంట్‌ను ప్రైవేటు సంస్థలతో కలిసి హెచ్‌ఎండీఏ, టీఎస్ఐఐసీ సంయుక్తంగా చేపడతాయి. ఇలా అభివృద్ధి చేసిన ప్లాట్లలో 1, 19, 32, 37నెంబర్లు కలిగిన 4ప్లాట్లు(6.58 ఎకరాలు) హెచ్‌ఎండీఏ, టీఎస్ఐఐసీ వాటాగా ఉంటుంది. ఇక మిగిలిన ప్లాట్లను వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించారు.

అభివృద్ధి చేసిన భూమి కేటాయింపు ఎకరాల్లో...

కమర్షియల్/ఆఫీస్	51.95
సపోర్టు రిటైల్	6.79
సపోర్టు హస్పిటాలిటీ	4.54
ప్లాజాస్, విస్టాస్	0.99
గ్రీన్ ఏరియా	15.74
రోడ్ల కోసం	23.50
ప్రజావసరాల కోసం	1.24
మొత్తం	104.74

హెచ్‌ఎండీఏ ప్రతిపాదించిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులన్నీ ఏదో ఒక సమస్యతో కార్యరూపం దాల్చలేదు. ప్రాజెక్టుల పెండింగ్‌కు అనేక కారణాలున్నా.. ప్రధానంగా నిధులలేమితోనే సొంతంగా ఏ ప్రాజెక్టూ చేపట్టలేని స్థితిలో ఉన్న హెచ్‌ఎండీఏ.. పీపీపీ విధానం ద్వారా అనుమతులొస్తే ఇతర సంస్థలైనా చేపడతాయనే ఆశతో ఉంది.

నాటి ఆయుధాగారంలో పాతవస్తువులు

- నిరుపయోగంగా మూడంతస్తుల భవనం
- చరిత్ర తెలుసుకోలేకపోతున్న పర్యాటకులు

లంగర్‌హౌజ్: చారిత్రాత్మకమైన గోల్కొండ కోటలో ఏ కట్టడాన్ని చూసినా ఎంతో ఘనచరిత్ర ఉంది. ఇందులో నాడు ఆయుధాలను భద్రపరిచే మూడంతస్తుల భవనాన్ని అధికారులు పాతవస్తువుల కేంద్రంగా మార్చారు. దీంతో భవన చరిత్రను నేడు పర్యాటకులు తెలుసుకోలేకపోతున్నారు. ఈ భవనం చరిత్రను పర్యాటకులకు తెలిపే విధంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర పురావస్తుశాఖ తెలంగాణ సర్కిల్ సూపరింటెండెంట్ మిలాన్‌కుమార్ చౌలే ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం ఈ భవనంలో ఉన్న పాతవస్తువులన్నీ తొలగించి పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోనున్నారు. నాటి తుపాకులు, ఫిరంగి గుళ్లను ఈ భవనంలో ప్రదర్శనకు ఉంచడమే కాక, నాడు ఉపయోగించిన కెమెరాల ప్రదర్శనను ఏర్పాటు చేసేందుకు పురావస్తుశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

భవనం చరిత్ర..

మూడంతస్తుల భవనం బాలాహిసార్ గేటు ప్రవేశంలోనే ఎడమ వైపు నిర్మింపబడి ఉంది. దీనిలో అస్త్ర, శస్త్రములు దాచి ఉంచబడేవి. అనగా చిన్న, చిన్న తుపాకులు, ఫిరంగి గుళ్లు మొదలైనవి దాచిన స్థలం. దీనికి దక్షిణంగా చరిత్ర ప్రసిద్ధి మైన ఒక బావి కలదు. 1687లో ఔరంగజేబు దండెత్తి తానాషాహ్‌ని బంధించి గోల్కొండ కోటను ఆక్రమించిన సమయములో ఆయన భార్య, బిడ్డలు ఈ భవనంలో తలదాచుకున్నట్లు చారిత్రక కథనాలు ఉన్నాయి.

ఆయుధాగారంలో ఉంచిన పాత వస్తువులు

కోటలోని ఆయుధాగారం

దారి కనుక్కోండి

ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.

చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



లైంగికత
మహిళలు - 52
పురుషులు - 48



మేని ఛాయ (స్కిన్ కలర్)
తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70

కంప్యూటర్
సిస్టమ్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93

జాతీయత
ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1

విద్య
కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99

హెచ్ఐవీ
(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)
సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



ఆహారం
స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నవాళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్లు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరకనివాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1



స్వేచ్ఛ
స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)

అక్షరాస్యత
అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్
విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24

నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. గంభాభూ ....
2. లఆస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000

జవాబులు

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,6.15

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - 2.10PM
PVR - బంజారాహిల్స్
PVR ఎ/సి - 4.35PM
PVR ఎ/సి - 1.45PM
INOX ఎ/సి - 4.55PM
INOX ఎ/సి - కాచిగూడ
Cinemas AMEERPET ఎ/సి - 4.20PM
Cinemas SHAMEERPET ఎ/సి - 7.50PM
Cinépolis KUKATPALLY ఎ/సి - 8.05PM
Cinépolis ఎ/సి - 5.10PM
Cinépolis ATTAPUR ఎ/సి - 8.05PM
TIVOLI - 11.00,4.20
Cine Planet - కొంపల్లి 10.50, 1.40,4.50,7.45
- దిల్‌సుఖ్‌నగర్ 2.00PM
T ఎ/సి - 11.15,6.15
ASIAN - 10.50,1.50,7.50
ASIAN CINEPRIDE - 11.30,6.15
ASIAN MULTIPLEX - 1.50,7.40
ASIAN - 1.45,4.50,7.50
ASIAN RADHIKA - 1.45,7.45
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్
Cinetown - 2.15,9.30
MULTIPLEX - 11.15am
ASIAN SHAH SHAHENSHAH - 6.30PM
ASIAN - హన్మకొండ
GEETHA ASIAN - నిజామాబాద్
SVC - కరీంనగర్
S2 ఎ/సి - వరంగల్

తిరుమల - కరీంనగర్
దేవి ఎ/సి - వరంగల్
అశోక - నిజామాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
మయూరి - మంచిర్యాల
శ్రీనివాస - జగిత్యాల
రాజేష్ - గోదావరిఖని
హరిహర - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సాయిబాలాజి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
సాగర్ డీలక్స్ - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట
శ్రీనివాస - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
నవ్య - సూర్యాపేట
చంద్ర - తాండూర్
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
శ్రీదేవి - కొత్తకోట
బృందావన్ - ఆర్మూర్
లక్ష్మీ ఎ/సి - సిరిసిల్ల
GLOBAL CINEMAS

చంటిగాడు, గుండమ్మగారి మనవడు, లవ్లీ వంటి సూపర్‌హిట్ చిత్రాల తర్వాత డైనమిక్ లేడీ డైరెక్టర్ జయ.బి దర్శకత్వంలో వస్తున్న మరో సూపర్ మ్యూజికల్ లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PVR FROUM MALL కూకట్‌పల్లి | Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి | Cinemas SHAMEERPET శామీర్‌పేట | Cine Planet కొంపల్లి

శుక్రవారం నుండి

స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్

రాజా డీలక్స్ - కరీంనగర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి
ssvగణేష్ - షాద్‌నగర్
నటరాజ్ - హుజూరాబాద్
సాయికృష్ణ - పరిగి
వేణుగోపాల్ - పాల్వంచ

త్వరలో:
అలంకార్ - సూర్యాపేట వెంకటేశ్వర - మర్రిపెడ వెంకటేశ్వర - తిరుమలగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల

Laxmikala Cinepride లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
రంగా 70 ఎ/సి - వనపర్తి | మహేశ్వరి - మహబూబ్‌నగర్ | బాబా 35 - నారాయణ్‌పేట్
మరియు మీ అభిమాన థియేటర్లలో
SHUKA ENTERTAINMENTS throu REJENDER FILMS - 9848162553

పరమేశ్వరి ఎ/సి - కొత్తగూడెం
వాసవి 70 ఎ/సి - మధిరా
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్
విజయభాస్కర్ ఎ/సి - భద్రాచలం
శ్రీనివాస ఎ/సి - మహబూబాబాద్
సాయిబాబ ఎ/సి - షాద్‌నగర్
హరిహర ఎ/సి - జమ్మికుంట
విజయభాస్కర్ - భద్రాచలం
మయూరి ఎ/సి - మంచిర్యాల
సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
నవ్య 70 ఎ/సి - సూర్యాపేట
శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
వేణుగోపాల్ ఎ/సి - పాల్వంచ
లక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - సిరిసిల్లా
వెంకటేశ్వర 70 ఎంఎం - సిద్దిపేట

VMM VISHNAVI MOVIES
9676342345 / 9676376767

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

మూసాపేట్ - 2.30,9.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.30,10.30
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా 1.30,7.30
ASIAN ఉప్పల్ - 1.40,10.20
ASIAN అత్తాపూర్ 1.30,7.30,10.30
ASIAN SHAH ఎ/సి - చింతల్ 6.15PM
PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 4.45PM
Cine Planet కొంపల్లి ఎ/సి - 10.20PM
PVR మాదాపూర్ - 11.15,7.20
PVR బంజారాహిల్స్ - 1.15,7.55
PVR పంజాగుట్ట ఎ/సి - 4.25PM
PVR కూకట్‌పల్లి - 11.00,4.40,7.35
దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.20
INOX బంజారాహిల్స్ - 2.10PM
INOX కాచిగూడ - 4.15PM
Cinemas అమీర్‌పేట్ - 4.50PM
Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45PM
Cinépolis అత్తాపూర్ - 10.20PM
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 7.30PM
GEETHA ASIAN నిజామాబాద్ - 1.50PM
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్
S2 ఎ/సి -వరంగల్ - 4.00PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
శ్రీనివాస - ఖమ్మం
విజయ - హన్మకొండ
వెంకటేశ్వర - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
శ్రీనివాస - గోదావరిఖని
వెంకటేశ్వర - మంచిర్యాల
ప్రియ 70 - కామారెడ్డి
మహేశ్వరి- కొత్తగూడెం
వెంకటేశ్వర - సిద్దిపేట
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
నటరాజ్ - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - కోదాడ
భద్రాద్రి ఎ/సి - భువనగిరి
అనురాగ్ - జహీరాబాద్
శాంత మహల్ - తాండూర్
అరవింద్ కళామందిర్ - నర్సంపేట్
అంజిరెడ్డి - చౌటుప్పల్
శ్రీనివాస ఎ/సి - బోధన్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
మహేశ్వరి - నారాయణ్‌పేట్
రవి - నాగర్‌కర్నూల్
సాయికృష్ణ - పరిగి

రేపే బ్రహ్మాండమైన విడుదల

INDRA CINEMAS రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15
తారకరామా - కాచిగూడ 11.15,2.15,6.00,9.00
శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 9.00,11.45, 12.00,2.30,2.45, 5.15,5.30,8.00,8.15,11.00 బిగ్ స్క్రీన్: 12.30,4.00,10.15
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis KUKATPALLY 9.40,10.40,11.30,12.30, 1.30,4.40,7.50,9.25,10.15,11.00
Cinépolis 9.40,10.40,12.30,1.30, 3.40,4.40,6.50,7.50,10.00,11.00
Cinépolis ATTAPUR 9.40,10.40,11.30,12.30, 1.30,3.40,4.40,6.50,7.50,10.00,11.00
TIVOLI సికింద్రాబాద్ - 11.00,1.50, 4.10,4.45,7.00,7.45,10.00,10.45
Cine Planet 10.40,1.35,4.35,7.20,10.25
మీరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్
ASIAN ఉప్పల్ - 10.35,1.35, 1.55,4.45,7.30,7.40,10.40
ASIAN CINEPRIDE 11.30,2.45,6.20,9.45
ASIAN MULTIPLEX 10.40,1.45,4.50,10.20
ASIAN 10.30,1.25,4.50,7.25,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా - 10.40,1.40,7.40,10.40
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 2.15,6.15,9.15
Cinetown 11.15,2.30,6.15,9.15
MULTIPLEX 11.00,1.50,7.30,10.30
ASIAN SHAH ఎ/సి - చింతల్ 2.30,9.30
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఏషియన్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 ఎస్2 సినిమాస్ - వరంగల్

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
షామా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
మెట్రో - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీసాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన - తార్నాక 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్
దేవి 70 ఎ/సి - వరంగల్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం
తిరుమల - నిజామాబాద్
మమత ఎ/సి - కరీంనగర్
నటరాజ్ - నిజామాబాద్
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - తాండూరు
సినీమ్యాక్స్ - జహీరాబాద్
పరమేశ్వరి- కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
దుర్గా కళామందిర్ - జగిత్యాల
ఎస్ఎన్‌టి - రాయచూర్
శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ
మీరాజ్ సినిమాస్ - గుల్బర్గ
ముక్తా ఎ2 - గుల్బర్గ
అమర్ 70 ఎ/సి - బాల్కి
అమర్ ఎ/సి - గంగావతి
మంజునాథ్ - సింధనూర్
జయశ్రీ ఎ/సి - షాపూర్
వెంకటేశ్వర - బసవకళ్యాణి
లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్
ఎస్ఎన్‌టి - రాయచూర్
ఇంద్ర సప్నమాల్ - భీదర్

INDRA FILMS RELEASE

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఓ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?

ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఓకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యోషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?

ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?

ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి	
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ	
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి	
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి	
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి	
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి	
		19) బి	26) డి	33) సి	40) డి	

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్‌ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.

B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}(a^{-12}) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$
4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile + 25%		Laptop − 15%
	+5%	
[5−(−15)] = 20%		[25 −5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
= 10 × 12 : 6 × 12 : 9 × 6
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

క్రియేటివ్ డైరక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల

PRASADS 8.45,8.45,8.45,9.30,12.15,12.45,4.00,7.00,7.15,10.15,10.30,10.45
PVR INORBIT MALL 10.10,1.35,4.10,7.35,10.45
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR CENTRAL MALL 10.10,12.45,4.20,7.15,10.50
PVR FORUM MALL 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX GVK 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
BIG Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis KUKATPALLY 10.00,4.20,7.20,10.40
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,4.20,7.40,10.40
Cinépolis ATTAPUR 10.10,4.10,7.30,10.45
TIVOLI SECUNDERABAD సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
MIRAJ CINEMAS 10.00,4.20,7.30,10.20
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN CINE SQUARE - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా 70 ఎ/సి - బహదుర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినీమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
తారా సినీమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల

లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్
శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మీ - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి

సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల
అన్నపూర్ణ - ముల్కనూర్
మహేశ్వరి - రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్

సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మీ ఎ/సి - ఖానాపూర్
లక్ష్మీ - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్
అన్నపూర్ణ - చేల్పూర్
సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్

RK Media - 7799777904

SUPER HIT నేడే చూడండి

దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40
PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00
PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40
PVR FROUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX GVK 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
BIG Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
BIG Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
ASIAN LAXMIKALA CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC CINEMAS **మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00**

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS **ప్రతిమ ఎ/సి - కరీంనగర్** | SVC CINEMAS **కృష్ణ కళామందిర్ - జనగాం** | SVC CINEMAS **శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం** Dolby Atmos Sound System

వరంగల్
జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి
శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం

సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC Cinemas మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

PRASADS 10.30,11.00,11.45,2.15,2.30,4.15,5.00,5.15,5.30,7.45,8.15,10.30,11.00

PVR Inorbit Mall ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20

PVR RK Complex ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00

PVR Central Mall సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00

PVR Froum Mall ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45

BIG Cinemas Ameerpet ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40

Cinépolis Kukatpally కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45

Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

SVC Cinemas సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

Cinépolis Attapur అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45

TIVOLI Secunderabad సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30

Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35

దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40

Asian Cine Square సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15

INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00

INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30

ASIAN Radhika రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30

ASIAN Shiva Ganga శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15

BVK Multiplex L.B.Nagar ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15

ASIAN Shah Shahenshah షెహన్ షా - చింతల్ - 11.30,2.15,9.15

ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ – వరంగల్

రేపటి నుండి:

BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్

సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం

శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

కృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్

SSV సినీస్క్వేర్ 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు

శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC Cinemas దేవి 70 ఎ/సి - జనగాం

SVC Cinemas రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మీ ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మీ ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మీ ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మీ ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధనూర్

రేపటి నుండి

వెంకటేశ్వర - ఆమన్‌గల్
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీ శ్రీనివాస - ఎన్కూర్
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
కమల ఎ/సి - బైంసా
శ్రీలక్ష్మి - డోర్నకల్
అచ్చిరెడ్డి - హాలియ
దుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
శ్రీనివాస - కడ్తాల్
శ్రీప్రేమ - తుక్కుగూడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తిరుమల - ములుగు

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,6.20,9.20
సినీటౌన్ మల్టీప్లెక్స్ - మియాపూర్ 2.15,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.00,2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్ 2.15,7.45	దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.50
PVR - మాదాపూర్ 4.10,10.30	- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
PVR - బంజారాహిల్స్ 10.15,7.55	- ఉప్పల్ 10.50,7.40
PVR - పంజాగుట్ట 11.00,7.25	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.40
PVR - కూకట్‌పల్లి 12.40,7.15	- అత్తాపూర్ 10.50,4.30
INOX - బంజారాహిల్స్ 1.30,7.40	- కాప్రా 10.50,4.40
INOX - కాచిగూడ 1.00, 7.10	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
- అమీర్‌పేట్ 10.45,10.50	- ఎల్.బి.నగర్ 2.10.,7.45
- శామీర్‌పేట్ 4.50	షా - చింతల్ 11.15,6.15
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI - సికింద్రాబాద్ 11.00,1.40	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
Cine Planet - కొంపల్లి 10.45,7.40	

రాధికా - వరంగల్	తేజా మ్యాక్స్ - సూర్యాపేట్	మహేశ్వరి - కొత్తగూడెం
నర్తకి ఎ/సి - ఖమ్మం	కృష్ణ ప్రియ ఎ/సి - కోదాడ	భద్రాద్రి - భువనగిరి
రాజా డీలక్స్ - కరీంనగర్	శ్రీనివాస - సిద్దిపేట	నటరాజ్ - జగిత్యాల
అశోకా - నిజామాబాద్	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	రాజేష్ - గోదావరిఖని	70 ఎంఎం ఎ/సి జడ్చర్ల

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎ/సి -అబిడ్స్ 11.30AM

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతిమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	
రామకృష్ణ - వరంగల్	రంగ ఎ/సి - వనపర్తి	కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం

Releases - 9296509333 / 9989522999



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్	రాజా డీలక్స్ - కరీంనగర్	నటరాజ్ - హుస్నాబాద్	నవరంగ్ - గద్వాల్
శ్రీదేవి - నిజామాబాద్	తిరుమల ఎ/సి - నిర్మల్	పరమేశ్వర - కొత్తగూడెం	రామకృష్ణ - వరంగల్
నటరాజ్ - ఆదిలాబాద్	రంగ ఎ/సి - వనపర్తి	సితారా - సంగారెడ్డి	రాఘవ - మిర్యాలగూడ
కిన్నెరసాని - ఖమ్మం	సాయిబాలాజీ - సత్తుపల్లి	వాసవి ఎ/సి - మధిర	

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244

శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మూసాపేట్ 6.15PM	Cinépolis - కూకట్‌పల్లి 5.10PM
ఉప్పల్ 4.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 2.20PM
PVR కూకట్‌పల్లి 10.30PM	Cinépolis 4.55PM

రేపే బ్రహ్మాండమైన విడుదల

చిన్మయానంద ఫిలింస్, త్రూ పిఆర్‌కె ఫిలింస్ రిలీజ్ - 9154578901

లక్ష్మీకళా - మూసాపేట్ 11.30AM

విజయలక్ష్మి మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	తిరుమల 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	??? - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహ నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

రేపే బ్రహ్మాండమైన విడుదల

లక్ష్మీకళా సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

సినీప్లానెట్ మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ - కోదాడ

మరియు మీ అభిమాన థియేటర్లలో N CINEMAS 9000181796

వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

తెలుగు సాహిత్య మహాశిఖరం సినారె

దేశం గర్వించదగ్గ తెలంగాణ ముద్దుబిడ్డ

పంజాగుట్ట: ఆధునిక సాహిత్యంలో తనదైన ముద్ర వేసిన దేశం గర్వించదగ్గ తెలంగాణ ముద్దుబిడ్డ.. తెలుగు సాహిత్య మహా శిఖరం సినారె రచనలను భవిష్యత్తు తరాలకు అందించాలని వక్తలు అన్నారు. ఆయన మాట్లాడిన మాటలు వెలుగులోకి రాలేదని... సై తెలంగాణ... రెండుగా విడిపోయి బతకాలన్నారని గుర్తు చేశారు. అడుగుజాడలు పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సినారె మృతి చెందిన తరువాత వచ్చిన వ్యాసాలు, కవితలు, స్పందన, మహాప్రస్థానం, ప్రధాని మోదీ నుంచి సీఎం కేసీఆర్ వరకు ఇచ్చిన సందేశాలను 'విశ్వంబరుడు' కృతి కావ్యం పేరుతో తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, సభ్యులు జూలూరి గౌరీ శంకర్, రాజేందర్, ప్రొఫెసర్ రఘు సంపాదకత్వంలో సినారెపై వచ్చిన అతి పెద్ద పుస్తకాన్ని మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అల్లం నారాయణ, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, సభ్యులు జూలూరి గౌరీ శంకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, రాజేందర్, సీనియర్ పాత్రికేయులు దిలీప్ రెడ్డిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఏకైక మిలిటెంట్ పోరాటం విగ్రహాల కూల్చివేత అని అన్నారు. తెలంగాణ అస్తిత్వ ఉద్యమాలు రికార్డు కాలేదని ఇప్పుడిప్పుడే పుస్తక సంకలన రూపంలో వస్తున్నాయని, మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. సినారె కవిగా నిత్యనూతనంగా జీవించారన్నారు. ఎన్నో పదవులు అనుభవించారు. వాటికి అంతే స్థాయిలో వన్నె తెచ్చారన్నారు. 6 దశాబ్దాల అభ్యుదయ, విప్లవ, అస్తిత్వ సాహిత్యాలతోపాటు కవితలు కూడా ఎన్నో రాశారన్నారు. ఆయన మాట్లాడిన మాటలు చాలా వరకు వెలుగులోకి రాలేదని ఆయన అన్నారు. మన చరిత్రను మనం గౌరవించుకోవాలని బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు అన్నారు. ఈ పుస్తకం భవిష్యత్తు తరాల వారికి ఒక దిక్సూచి లాగా పనిచేస్తుందని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. నటనలో ఎన్టీఆర్ మాటలు, హావభావాలు, రాజసం వెనుక సినారె పాత్ర ఉందన్నారు. సినీ కవిగా, సాహితీవేత్తగా ఎన్నో కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారని ఆయన అన్నారు. సినీ రంగానికి సినారె పరిచయమైన తరువాత రచయితలకు డిమాండ్ సృష్టించారని దిలీప్‌రెడ్డి అన్నారు. సినారె గురించి చెప్పాల్సిన అవసరం లేదని, ఏమి చేసిన ఆయనకే చెల్లు అని జూలూరి గౌరీ శంకర్ అన్నారు. బమ్మెర పోతన మన వాడే అని చెప్పిన వ్యక్తి సినారె అన్నారు. తెలంగాణ సాహిత్య ఔన్నత్యాన్ని చాటడానికి సీఎం కేసీఆర్ స్వయంగా రావడమే కాకుండా సినారె అంతిమ యాత్ర వరకు ఉన్నారన్నారు. సినారె మరణం తరువాత వచ్చిన వ్యాసాలు, కవితలు, స్పందనలు, మహాప్రస్థానం, ప్రధాని మోదీ నుంచి సీఎం కేసీఆర్ వరకు ఇచ్చిన సందేశాలు, అరుదైన సంఘటనలను, చిత్రాలను ఈ 480 పేజీల పుస్తకంలో పొందుపరిచామన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఒక గైడ్‌గా ఉపకరిస్తుందన్నారు.



విశ్వంబరుడు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అల్లం నారాయణ, బీఎస్ రాములు, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జూలూరి గౌరీ శంకర్.

జూకు చేరిన అరుదైన పాము

మదీన: ఏషియా ఖండంలో చాలా అరుదుగా కనిపించే పామును బుధవారం జూపార్కు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు 45 సెంటిమీటర్ల పొడవు గల ఈ పాము చూడటానికి త్రాచుపాములా ఉంది. తల భాగం పసుపు పచ్చ వర్ణంలో ఉంది. జూపార్కు సమీపంలోని అబూబకర్ మసీదు ఆవరణలో ఈ పాము కనిపించిందని స్థానికులు జూ అధికారులకు సమాచారమందించారు. అక్కడికి చేరుకున్న అధికారులు పామును సురక్షితంగా పట్టుకుని జూకు తరలించారు. విష రహితమైన ఈ పాము ఏషియాఖండంలో అరుదుగా కనిపిస్తుందని అధికారులు తెలిపారు.

'దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ పోలీసులు'

సోమాజిగూడ: తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, రాష్ట్ర పోలీసుల పనితీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రశంసించారని తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. బుధవారం ఆయన పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. దామోదర్‌కు ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ రవీందర్ కమాండ్ కంట్రోల్‌రూం, సీసీ కెమెరాల పనితీరు తదితర విషయాలను వివరించారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూత్వరలోనే పోలీసులకు ఆధునిక హంగులతో అపార్టుమెంట్ల తరహాలో క్వార్టర్స్ నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. 2019 వరకు అన్ని జిల్లాల ఎస్పీ కార్యాలయాలు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఐ లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న దామోదర్

ఆలయ సందర్శన

కేపీహెచ్‌బీకాలనీ మలేషియాటౌన్‌షిప్ ఎదురుగా గోవర్ధనగిరి కొండపై ఉన్న వేణుగోపాలస్వామి ఆలయాన్ని బుధవారం శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి సందర్శించారు. ఆలయంలో రెండో రోజు కొనసాగుతున్న శ్రీమత్ భాగవత జ్ఞాన యజ్ఞంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామిని కార్పొరేటర్ దంపతులు పన్నాల కావ్యరెడ్డి, హరీశ్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించి గుడిలోకి తీసుకెళ్లారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న కల్యాణ మండపం, అభయాంజనేయస్వామి ఆలయం నిర్మాణ పనులను చిన్నజీయర్ స్వామి ప్రారంభించారు.

- కూకట్‌పల్లి

డాక్టర్ పీఎం భార్గవ ప్రజా శాస్త్రవేత్త

గొప్ప సామాజిక స్పృహ... నిబద్ధత కలిగిన వ్యక్తి

ఉప్పల్/నాచారం: శాస్త్ర పరిశోధన రంగంలో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నత శాస్త్రవేత్త పద్మవిభూషన్ డాక్టర్ పీఎం భార్గవ గొప్ప మానవతా వాది కూడా. పరిశోధన ఫలాలు సామాన్యులు అందాలని నిరంతరం పరితపించే ఆయను కొందరు ప్రజా శాస్త్రవేత్తగా పొగుడుతారు. జామాజిక సమస్యలపై శాస్త్రీయ కోణంలోనే స్పందించేవారని, మూఢ నమ్మకాలను తన జీవితంలో ఎట్టి పరిస్థితిలో దరిచేరనీయలేదని ఆయనతో సన్నిహితంగా ఉన్నవారు చెబుతారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఆయన తన పరిశోధనా జీవితంలో ఎక్కవ భాగం హైదరాబాద్‌లో గడిపారు. అది ఐఐసీటీలో పరిశోధకుడిగా చేరి సీసీఎంబీని ప్రారంభించి గొప్పగొప్ప పరిశోధనలను ఆవిష్కరించారు. జీవితాతంతం సామాన్యుల కోసం పరిశోధనలు ఉపయోగపడాలని పరిపతిపించిన ఆయన మంగళవారం సాయంత్రం ఉప్పల్‌లోని తన నివాసంలో తది శ్వాస విడిచారు. పీఎం భార్గవతో ఉన్న సాన్నిహిత్యం శాస్త్రవేత్తలు 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శి

ప్రతిభ గల యువశాస్త్రవేత్తలను ప్రోత్సహించడంలో డాక్టర్ పీఎం భార్గవ ముందుండేవారు. పీహెచ్‌డీ పూర్తి చేసుకొని విదేశాలను వెళ్ళాలి అనుకుంటున్న సందర్భంలో పీఎం భార్గవను కలిస్తే ఆయన తనతో విదేశాలకు వెళ్ళడం ఎందుకు, ఇక్కడే బాగుంటుందని చెప్పి తనను సీసీఎంబీలోనే పరిశోధకుడిగా నియమించారు. ఆయన చేపమందు శాస్త్రీయతను ప్రశ్నిస్తూ హైకోర్టును ఆశ్రయించారని, అప్పటి నుంచి చేప ప్రసాదంగా పిలవాలని సూచించింది.

- మోహన్‌రావు, సీసీఎంబీ మాజీ డైరెక్టర్

పరిశోధనలు సామాన్యులకు ఉపయోగపడాలి

1988లో సీసీఎంబీలో చేరాను. యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించే వారు. పీహెచ్‌డీ విద్యార్థులకు కూడా అవకాశాలు కల్పించి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వారు. ఈ రోజు సీసీఎంబీ ఈ స్థాయిలో ఉందంటే ఆయన దూరదృష్టే కారణం.

- రాకేశ్ మిశ్రా , సీసీఎంబీ డైరెక్టర్

పరిపాలన విధానం నచ్చింది



సీసీఎంబీ స్థాపించిన నాటి నుంచి సంస్థకు ప్రత్యే క గుర్తింపు తీసుకురావడానికి ఆయన ఏనలేని కృషి చేశారు. ఎవరిని నొప్పించకుండా అందరితో సఖ్యతగా మెలిగే వారు ఆయన ఆధ్వర్యంలో చక్కటి పరిశోధనా వాతావరణంలో పనిచేశాం.

-అమిత్ చటోపాధ్యాయ, సీసీఎంబీ మాజీ డైరెక్టర్

రోల్‌మోడల్‌గా ఉండేవారు

ఎప్పుడు పరిశోధనలే కాకుండా ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు ఆయన ప్రాధాన్యమిచ్చే వారు. సృజానాత్మకతను పెంపొందించుకోవాలని అందరికీ సూచించేవారు. సైన్స్ పరిశోధనలు ప్రజలకు ఉపయోగపడి, సైన్స్ పట్ల మక్కువ ఏర్పరిచేలా ఆయన ప్రసంగాలు ఉండేవి.

- డీపీ కస్‌బేకర్, సీనియర్ శాస్త్రవేత్త, సీసీఎంబీ

సినిమా గైడ్

హిందీ

ముబాకరన్
రామకృష్ణ 35ఎంఎం 11.15,2.30,9.15, 9.15పీఎం. జీపీఆర్(కూకట్‌పల్లి) 4.40, 10.40పీఎం. లక్ష్మీకళ (సినీప్రైడ్) 2.30పీఎం, 9.20పీఎం. సినీస్కేర్ 10.45ఏఎం. 4.30,7.20పీఎం.10.25పీఎం,ఎంక్యూబ్ 10.40ఏఎం,1.30, 4.40పీఎం, 7.30, 10.30పీఎం.రాధిక (కాప్రా)10.45ఏఎం, 4.30పీఎం, 10.20పీఎం. షహెన్‌షా(చింతల్) 6.15పీఎం. బీవీకే విజయలక్ష్మి(ఎల్‌బీనగర్)4.45పీఎం,10.30పీఎం,సినీపోలీస్(మంత్రామాల్)9.50ఏఎం, 1.00పీఎం, 4.05, 7.20పీఎం, 10.30పీఎం. సినీటౌన్(మియాపూర్)11.15.2.1పీఎం, 9.15పీఎం,సినీపోలీస్(సీసీపీఎల్) 10.05, 1.10పీఎం, 4.15, 7.20,10.30పీఎం. సినీప్లానెట్(కోంపల్లి) 10.45ఏఎం,4.30పీఎం,10.30పీఎం.సినీపోలీస్(మంజీరామాల్) 10.00ఏఎం,1.10పీఎం.4.20పీఎం,7.30పీఎం, 10.40పీఎం. పీవీఆర్(ఇనార్‌మాల్)10.20ఏఎం,1.15పీఎం, 1.50, 4.30, 7.45, 11.00పీఎం. పీవీఆర్(ఆర్‌కే) 10.15ఏఎం, 3.50పీఎం,11.10పీఎం.ఐనాక్స్(జీవీకే) 10.15ఏఎం,1.10,3.40పీఎం, 6.55, 10.10పీఎం. ఐనాక్స్(ఎంపీమాల్) 10.05ఏఎం, 1.20, 3.30, 7.00, 10.10పీఎం. మెట్రో11.30ఏఎం, 2.30, 6.00పీఎం, 9.00పీఎం. ప్రసాద్స్ 10.15ఏఎం,1.15పీఎం, 4.15, 7.15, 10.15పీఎం. ప్రియ70ఎంఎం(మల్లేపల్లి) 12.00, 3.00, 6.30, 9.30పీఎం. పీవీఆర్(పంజాగుట్ట) 10.15ఏఎం, 1.20, 4.20, 7.35, 10.50పీఎం. పీవీఆర్(సుజనామాల్,కూకట్‌పల్లి) 10.40ఏఎం, 1.25, 2.10, 4.20, 7.35, 10.05, 11.00పీఎం. సెన్సేషన్(ఇన్‌స్నోమియా) 12.00, 3.00, 7.00, 10.00. శ్రీ సాయిరాజ(ముషీరాబాద్)11.30, .2.30, 6.00, 9.00పీఎం. షమ11.45ఏఎం,.2.45, 6.00, 9.00పీఎం. టివోలి 11.00, 4.20, 7.30, 10.30పీఎం. వెంకటరమణ 70ఎంఎం11.30, 2.30, 6.00, 9.15పీఎం.

ఇందుసర్కార్
పద్మావతి(కాచిగూడ) 11.30,2.30,6.00, 9.15 ప్రసాద్స్ 2.00, 10.30పీఎం. పీవీఆర్ 10.20, 7.30పీఎం, సినీస్కేర్ 1.45పీఎం. ఐనాక్స్(ఎంపీమాల్) 1.50, 7.40పీఎం. ఐనాక్స్(జీవీకే)11.20, 7.45. సినీపోలీస్(మంజీరామాల్)10.45పీఎం. పీవీఆర్(ఆర్కే) 12.50పీఎం. సినీటౌన్6.15పీఎం. పీవీఆర్(ఇనార్‌మాల్)5.05, 10.30పీఎం. సినీప్లానెట్(కోంపల్లి) 1.35, 7.35పీఎం. సినీపోలీస్(సీసీపీఎల్) 11.30ఏఎం, 8.00పీఎం.సిఇనీపోలీస్(మంత్రామాల్) 10.35పీఎం, ఎంక్యూబ్10.50ఏఎం, 4.30పీఎం. టివోలి 10.00పీఎం,పీవీఆర్(సుజనామాల్)10.15, 4.00, 10.50పీఎం.

రాగ్‌దేశ్
సినీపోలీస్(సీసీపీఎల్) 2.20పీఎం, పీవీఆర్(సుజనామాల్) 4.40పీఎం, టివోలి1.30పీఎం.

లిప్‌స్టిక్ అండర్ మై బుర్ఖా
సినీపోలీస్(మంత్రామాల్) 2.10పీఎం, 7.45పీఎం, సినీపోలీస్11.40ఏఎం,5.00పీఎం. పీవీఆర్(ఇనార్‌మాల్)4.40పీఎం. ఐనాక్స్(జీవీకే) 11.25ఏఎం, 10.35పీఎం. ఐనాక్స్(ఎంపీమాల్) 12.55,4.30పీఎం. పీవీఆర్(సుజనామాల్) 1.15పీఎం. టివోలి 2.00పీఎం, 7.50పీఎం.

మున్నామిచెల్
సినీపోలీస్(మంత్రామాల్) 5.15పీఎం, రామకృష్ణ70ఎంఎం 11.30, 2.30, 6.00, 9.15.

మామ్
ఐనాక్స్(జీవీకే) 1.55పీఎం,టివోలీసినిమా 7.00పీఎం.

సలామ్‌జిందగీ
సప్న 35ఎంఎం(అబిడ్స్) 6.00, 9.00పీఎం.

మిస్టర్-ఐటమ్
సప్న35ఎంఎం(అబిడ్స్) 11.30ఏఎం, 2.3పీఎం.

భారత్‌కంపెనీ
సినీస్కేర్(ఉప్పల్) 4.30పీఎం, సినీపోలీస్(మంత్రామాల్) 2.15పీఎం, ఐనాక్స్(ఎంపీమాల్)5.00పీఎం, పీవీఆర్(సుజనామాల్) 2.50పీఎం.

ఇంగ్లీష్

వాలెరియన్
పీవీఆర్(ఫోరంమాల్) 11.00ఏఎం, 1.35, 4.30, 7.25, 10.20పీఎం. పీవీఆర్(పంజాగుట్ట)10.35, 1.30, 7.20, 10.20పీఎం. ప్రసాద్స్ 12.00, 2.45పీఎం, 8.15, 11.00పీఎం. ఐనాక్స్(ఎంపీమాల్) 10.00ఏఎం, 4.40పీఎం, 4.40పీఎం, 9.45పీఎం. ఐనాక్స్(జీవీకే) 11.05, 5.05, 10.40పీఎం. పీవీఆర్(ఆర్కే) 1.05పీఎం, 7.35పీఎం. పీవీఆర్(ఇనార్‌మాల్) 11.35, 5.00పీఎం, 7.55, 10.50పీఎం. సినీపోలీస్(మంజీరామాల్) 11.10ఏఎం, 5.30, 11.00పీఎం. సినీపోలీస్(మంత్రామాల్) 10.30ఏఎం, 4.35పీఎం, 10.45పీఎం.

డన్‌కిర్క్
సినీస్కేర్ (ఉప్పల్)10.35పీఎం, సినీపోలీస్(మంత్రామాల్)12.00, 8.10పీఎం. సినీపోలీస్(సీసీపీఎల్) 7.30పీఎం,సినీపోలీస్ (మంజీరామాల్)2.10, 8.20పీఎం. పీవీఆర్(ఇనార్‌మాల్) 11.20ఏఎం,2.30, 8.05, 10.20పీఎం. ఐనాక్స్(జీవీకే)1.25, 7.40, 10.50పీఎం.ఐనాక్స్(ఎంపీమాల్)11.35ఏఎం,7.30, 10.30పీఎం. ప్రసాద్స్ ఐమాక్స్ 10.00ఏఎం, 12.15,2.45, 5.15, 11.00పీఎం.పీవీఆర్ 1.45, 10.30పీఎం. పీవీఆర్(సుజనామాల్) 11.20, 1.55, 8.30, 11.00పీఎం.

స్పైడర్‌మ్యాన్
సినీపోలీస్(మంత్రామాల్) 11.30ఏఎం,ఐనాక్స్(జీవీకే) 7.55పీఎం, పీవీఆర్(ఫోరంమాల్) 5.35పీఎం,

బేబి డ్రైవర్
ఐనాక్స్(జీవీకే) 5.00పీఎం.

పట్నం- పటం

పాఠకులు పంపిన చిత్రాలు

కొండాపూర్‌లోని మసీద్‌బండ ఆదిత్యామోనార్చ్ వెళ్లే దారిలో తెరిచి ఉన్న మ్యాన్‌హోల్ ..ఫొటో కృష్ణమూర్తి

హిమాయత్‌నగర్‌లోని అపోలో ఆస్పత్రికి ఎదురుగా చెట్టు కిందే చెత్తకు నిప్పంటించారు.
ఫొటో: బీఆర్ జితేందర్

ఎన్‌టీఆర్ మార్గ్(ట్యాంక్‌బండ్)లో బుధవారం సాయంత్రం పడవ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్న నగరవాసులు.
ఫొటోలు: పి.సాల్మాన్‌రాజు

సాయిదుర్గారాజీవ్ రెసిడెన్సీ వద్ద చెట్లను కొట్టేసి చెత్తను రెండు వారాలుగా ఇలా నిర్లక్ష్యంగా వదిలేశారు
ఫొటో: విద్యాసాగర్

జీహెచ్ఎంసీ, ఇతర విభాగాల నిర్లక్ష్యానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల చెత్తను శుభ్రం చేయడం లేదు. మ్యాన్‌హోళ్లకు మూతలు ఉండడం లేదు. కొందరు పాఠకులు సమస్యల పరిష్కారం కోసం పంపించిన చిత్రాలివి.

మీరూ ఫొటోలు పంపొచ్చు

మీకు రిపోర్టింగ్ చేయాలని ఉందా? అందుకు ఇదో అవకాశం.. మీ చుట్టూ కనిపించే సమస్యలను ఆంధ్రజ్యోతి ద్వారా వెలుగులోకి తేవొచ్చు. ఆ సమస్యపై మీరు తీసిన ఫొటోలను patnampatam@gmail.com, citybureau@andhrajyothy.com కు పంపండి. సమస్య ఉన్న ప్రాంతం, ఫొటో తీసిన సమయం, మీ పేరు, చిరునామా, మొబైల్ నంబరు తెలియచేయగలరు.

డీజీపీ కార్యాలయం వద్ద భద్రత పెంపు

హైదరాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తెలంగాణ డీజీపీ కార్యాలయం వద్ద భద్రతను పెంచారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. డీజీపీ చాంబర్ వద్ద ప్రత్యేక పరికరాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం సెల్‌ఫోన్లను పట్టేసే యంత్రాన్ని ప్రారంభించారు. ఐపీఎస్‌ల కోసం ప్రత్యేక విజిటర్స్ లాంజ్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు డీజీపీ కార్యాలయం వద్ద ఇన్ అండ్ ఔట్ గేట్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు తెరిచి ఉండేవి. ఇందులోనూ అధికారులు మార్పులు చేశారు. నిరంతరం గేట్లు దగ్గరకు వేసి ఉంచుతున్నారు. కార్యాలయంలోకి వెళ్లే సమయంలో భద్రతా సిబ్బంది అనుమతితోనే వెళ్లాల్సి ఉంటుంది. బయటకు వచ్చే ఔట్ గేటును మనిషి పట్టేంత మాత్రమే తెరిచి ఉంచుతున్నారు. వాహనాలు ఇష్టానుసారంగా వచ్చిపోకుండా డీజీపీ కార్యాలయం వద్ద భద్రత ఎక్కువగా ఉందనే భావన కలిగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. డీజీపీ కార్యాలయం బయట నిరంతరం సాయుధ బలగాలు ఇంటర్‌సెప్టర్ వాహనంతో గస్తీలో ఉంటారు.

ఉక్కపోత..!

● నగరంలో పెరిగిన ఉష్ణోగ్రతలు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఉష్ణోగ్రతలు పెరగడంతో నగరవాసులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతు న్నారు. బుధవారం గరిష్ఠంగా 33.7డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నా లుగు రోజులుగా ఉష్ణోగ్రతలు సా ధారణం కంటే 4-5డిగ్రీలు ఎక్కువగా నమోదవుతుండడంతో గాలిలో తేమ తక్కువగా నమోద వుతోంది. మరో రెండు రోజుల పాటు ఇదేతరహాలో వాతావరణం ఉంటుందని, తెలంగాణ వ్యాప్తంగా అక్కడక్కడ ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంటుం దని బేగంపేట వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

తగ్గుతున్న టమాట ధర

● పెరిగిన దిగుమతులు
● కిలో రూ.50

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొంత కాలంగా మండుతున్న టమాట ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. రెండు మూడు రోజులుగా ప్రధాన మార్కెట్‌లకు భారీ ఎత్తున టమాట దిగుమతులు పెరగడమే ఇందుకు కారణం. హైదరాబాద్‌తో పాటు, వరంగల్, మహబూబ్ నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో టమాట దిగుమతులు పెరుగుతున్నాయి. ప్రధాన మార్కెట్లకు బెంగళూరు, ఏపీలోని చిత్తూరు జిల్లా మదనపల్లి నుంచి పెద్ద మొత్తంలో టమాటలు దిగుమతి అవుతున్నట్టు అధికారులు తెలిపారు. మార్కెట్‌లలో హోల్‌సేల్ ధర కిలో రూ.40-45కు అమ్ముతుండగా, రిటైల్‌లో కిలో రూ.50 పలుకుతోంది. రైతు బజార్లలోనూ కిలో ధర రూ.40-45 ఉంది. పది రోజుల్లో ధర మరింత తగ్గే అవకాశముంది.

ప్రముఖ జానపద నాట్య గురువు దివంగత డాక్టర్ గోపాల్‌రాజ్ భట్ జ్ఞాపకార్థం బుధవారం రవీంద్రభారతిలో ప్రదర్శించిన జానపద సంగీత నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి(రవీంద్రభారతి)

నిబంధనలు ఉల్లంఘించిన ఖాకీలు

నెక్లెస్ రోడ్డులో...

పోలీసు కమిషనర్ కార్యాలయం వద్ద..

ఆర్‌బీఐ సర్కిల్ వద్ద...

కమిషనర్ కార్యాలయం రోడ్డులో..

పెనాల్టీ పాయింట్ సిస్టం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చినా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యంతో వాహనాలు నడుపుతూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. బుధవారం నగరంలో పలు చోట్ల కన్పించిన దృశ్యాలివి.
ఫొటోలు: ఎం.అనిల్‌కుమార్

'మతం పేరుతో జాతి సమైక్యతకు భంగం కలిగించొద్దు'

రవీంద్రభారతి: మతం పేరుతో జాతీయ సమైక్యతను దెబ్బతీసేలా కుట్రలు చేస్తున్న విచ్ఛిన్నకర శక్తులను ప్రజలు ఐకమత్యంతో ఎదుర్కోవాలని మాజీ రాజ్యసభ సభ్యుడు అజీజ్‌పాషా పిలుపునిచ్చారు. సియాసత్ ఉర్దూ దినపత్రిక ఆధ్వర్యంలో తెలుగు వర్సిటీ ఆడిటోరియంలో మంగళవారం 'జాతీయ సమన్వయం దేశం వైపు' విధి అనే అంశంపై నిర్వహించిన సదస్సులో అజీజ్‌పాషా మాట్లాడారు. పాలకులు తమ ప్రభుత్వాల బలహీనతలను, తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

నాంపల్లి: ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి రోడ్డు మీదనే వ్యాపారాలు, డబ్బాలు వేసుకుని దందాలు చేసే వారిని కఠిన చర్యలు తీసుకుంటామని నాంపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ సింగ్ అన్నారు. ఈ దిశగా నాంపల్లి, ఎక్‌మినార్, దారుసలాం తదితర చోట్ల ఫుట్‌పాత్, రోడ్డును తమ ఆధీనంలోకి తీసుకుని.. ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్న వారిపై యాభైకి పైగా కేసులు పెట్టామని తెలిపారు. ఆలానే ఫుట్‌పాత్‌లను అక్రమించుకుని చిల్లర వ్యాపారాలు చేస్తున్న 15 మందిని జైలుకి పంపించామని, వీరిలో కొందరు రెండు రోజుల నుంచి ఐదు రోజుల వరకు కటకటాలకు తరలించామని ఆయన వివరించారు. రోడ్డు నిబంధనలకు అతిక్రమించిన వారిపై రోజువారీగా జరిమానాలు విధిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుంటే కఠినంగా వ్యవహరిస్తామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం ఆంధ్రజ్యోతి చేసిన ఇంటర్వ్యూలో పలు ప్రశ్నలకు సమాధానాలు ఆయన మాటల్లో..

నాంపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ సింగ్

ఇంటర్వ్యూ...

ఆంధ్రజ్యోతి: నాంపల్లి పరిసరాల్లో తీవ్రరూపం దాల్చుతున్న ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు ఎలాంటి చర్యలు చేపడుతారు ?

సీఐ: ట్రాఫిక్ సమస్యను ప్రజల సహకారంతో ప్రణాళికబద్ధంగా చక్కదిద్దేందుకు విస్తృత చర్యలు తీసుకుంటున్నాం. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, మెట్రో రైల్ నిర్మాణ పనులు. తరుచూ వానల కారణంగా ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు, అసౌకర్యాలు కల్గకుండా యుద్ధప్రాతిపాదికన చర్యలు తీసుకున్నాం. కొన్ని రూట్లలో ట్రాఫిక్ మళ్లింపుతో పరిస్థితిని క్రమబద్ధీకరిస్తున్నాం. పలు రోడ్లను మూసేసి.. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నాం.

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు అదనంగా సిగ్నల్ లైట్లు ఏర్పాటుపై ఏమంటారు?

సీఐ: తీవ్రమవుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకుని గోకుల్‌నగర్, నాంపల్లిదర్గా, ఎక్‌మినార్, కేన్సర్ ఆస్పత్రి వద్ద, చాపెల్ రోడ్డు తదితర చోట్ల త్వరలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తున్నాం. ఈమేరకు నేను పంపించిన ప్రతిపాదనకు ఇంజినీరింగ్ బృందం ఆయా చోట్ల సర్వే నిర్వహించింది. త్వరలో అక్కడ నెలకొల్పుతాం.. మిగతావి చోట్ల కూడా మెట్రోరైల్ నిర్మాణ పనులు కాగానే మళ్లీ పునరుద్ధరిస్తాం.

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్‌కు ఇబ్బందులు కల్గిస్తున్న పార్కింగులు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు పెరిగిపోతున్నాయి దీనిపై మీరేమంటారు?

సీఐ: పార్కింగులు, పలు చోట్ల ఫుట్‌పాత్‌లు, రోడ్లను అక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న 50 మందిపై చర్యలు తీసుకున్నాం. ఇందులో 15మందిని జైలుకి పంపించాం. పార్కింగ్ బెడదను ఎప్పటికప్పుడు సిబ్బంది తిరుగుతూ జరిమానాలు వేస్తున్నాం. ప్రజల ప్రయోజనాల కోసం తమ విధి నిర్వహణలో భాగంగా నిరంతర ప్రక్రియగా చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎక్కడపడితే అక్కడే వాహనదారులపై జరిమానాలు వేయడంలో మీ సమాధానం?

సీఐ: ప్రజల ప్రాణాలను కాపాడేందుకు.. ఇష్టారీతిన ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కేసులు పెడుతున్నాం. ఇందులో తప్పేమి లేదు. ఇక ముందు కూడా జరిమానాల ప్రక్రియ సాగుతుంది. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టం.

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్ 12 పాయింట్ గురించి ప్రజలకు మీరిచ్చే సలహాలేమిటీ?

సీఐ: రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాల భద్రత కోసం తొలి దశ కింద 12 పాయింట్లు అమలు చేస్తాం. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా, హెల్మెట్ పెట్టుకోవడం, మద్యం తాగి వాహనాలు నడపకూడదు, ఆటోరిక్షా డ్రైవర్ పక్కకు ప్రయాణికుడి కూర్చొబెట్టుకోకూడదు. బైక్‌పై ముగ్గురు కూర్చొని వెళ్తే ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధం. 13 పాయింట్ దాటితే వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తాం. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను తుచతప్పకుండా పాటించాలి. ఇతర ప్రాణాలను కాపాడే విధంగా వ్యవహరించాలి.

ఆంధ్రజ్యోతి: ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారా?

సీఐ: రోడ్డు నియమాలపై, 12 పాయింట్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా కరపత్రాల పంపిణీ, విద్యార్థులతో ర్యాలీలు, ప్రయాణికులకు కౌన్సెలింగ్‌లు ఇస్తున్నాం. పాఠశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

జ్యోతి వారధి

జీహెచ్ఎంసీ సర్కిల్-8 విభాగంలో

ఏమైనా ఇబ్బందులున్నాయా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

జీహెచ్ఎంసీ సర్కిల్-8 గోషామహల్ నియోజకవర్గం డీఎంసీ పరిధిలో పారిశుధ్యం, పాడైపోయిన రోడ్లు, కమ్యూనిటిహాల్, ఇళ్ల అక్రమ నిర్మాణాలు, ఫుట్‌పాత్‌ల అక్రమణలు వంటి వాటిని ఆంధ్రజ్యోతి వారధి దృష్టికి తీసుకు రండి. వాటిని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తాం.

\- అఫ్జల్‌గంజ్

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు..

గోషామహల్ నియోజకవర్గంలోని గోషామహల్, జాంబాగ్ , అబిడ్స్, ఎంజెమార్కెట్, పురాణాపూల్, మంగళ్‌హట్ ప్రాంతాల వారు.

తేదీ : ఈ నెల 3 (గురువారం)

సమయం : ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు సాయంత్రం 3 నుంచి 5 వరకు

చేయాల్సిన మొబైల్ నంబర్:

9985499090

వాట్సప్ నంబర్: 9490616961

mail : ajckpzone@gmail.com

టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

విద్యార్థులకు టీఆర్ఎస్వీ కండువా కప్పి స్వాగతం పలుకుతున్న నందకిశోర్ వ్యాస్

అఫ్జల్‌గంజ్: గన్‌ఫౌండ్రీ డివిజన్‌లో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని, కాలేజీల విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నందకిశోర్ వ్యాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం గన్‌ఫౌండ్రీ డివిజన్ హనుమాన్ టేకిడీలోని ప్రగతి మహా విద్యాలయంలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందకిశోర్‌వ్యాస్, గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ మమతా గుప్తా, గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆర్వీ మహేందర్ కుమార్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఎస్. ధన్‌రాజ్, మహిళా నాయకురాలు శాంతిదేవీ, ముఖేష్ ముదిరాజ్ హాజరై పలువురు విద్యార్థులకు పార్టీ కండువా కప్పి సభ్యత్వ నమోదు రశీదులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్‌లోనే అత్యధికంగా గన్‌ఫౌండ్రీ డివిజన్‌లో టీఆర్ఎస్వీ సభ్యత్వాన్ని నమోదు చేసుకునేందుకు యువత ఎంతో ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సాయిప్రశాంత్ యాదవ్, అశోక్, వీరూసింగ్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులనూ క్రమబద్ధీకరించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

అఫ్జల్‌గంజ్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించడాన్ని స్వాగతిస్తున్నామని, అలాగే రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలతో పాటు నగర పంచాయతీ, జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను కూడా క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు ముందు ఎన్నికలప్పుడు కూడా మున్సిపల్ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పరిశుభ్రంగా ఉంచే మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, మరి ఎందుకు మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించడంలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలతో పాటు నగర పంచాయతీ, జీహెచ్ఎంసీ పరిధిలో పని చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

'పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలి'

రిలే దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అఫ్జల్‌గంజ్: తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని, లేదంటే దీక్షను విరమించేదిలేదని ఎమ్మార్పీఎస్ గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వీఎస్. రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి పి.రవి మాదిగ పేర్కొన్నారు. గన్‌ఫౌండ్రీ డివిజన్‌లోని మురళీధర్‌బాగ్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారంతో పదవ రోజుకు చేరుకుంది. నిరాహార దీక్షలో సీమ శంకర్, ములుగు శివ, ఎస్‌కె. శ్రీనివాస్, ధన్‌రాజ్, సాయి పాల్గొన్నారు. 9రోజులుగా దీక్ష చేపడుతున్నామని, ఈనెల 7వరకు నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శంకర్, అరుణ్, ధన్‌రాజ్, నరేష్, సర్దార్ శివ మాదిగ, జిత్తు మాదిగ, ధన్‌రాజ్, సాయి పాల్గొన్నారు.

'కల్లుగీత సొసైటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి'



అభివాదం చేస్తున్న ప్రతినిధుల బృందం

రవీంద్రభారతి: కల్లుగీత సొసైటీలకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడంతో పాటు నగరంలో సర్ధార్ పాపన్న భవనం నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ కోరారు. తెలంగాణ గౌడ సంఘం హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం తెలంగాణ సారస్వత పరిషత్తులో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌గౌడ్ నియామక పత్రాలను అందజేశారు. 18న సర్ధార్ పాపన్న జయంతి నిర్వహించేదుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన వివరించారు. ఐదు ఎకరాల స్థలంలో పది కోట్లతో నగరంలో పాపన్న భవనం నిర్మించాలని లక్ష్మణ్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నగర అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు శేషగిరిరావుగౌడ్, సమన్వ కమిటీ చైర్మన్ బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
అనీల్ : 9985403628

మంచినీటి సరఫరా బంద్‌తో ఇబ్బందిపడ్డ ప్రజలు

ముషీరాబాద్: కృష్ణా పైప్‌లైన్ మరమ్మతులలో భాగంగా బుధవారం మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందిపడ్డారు. చిలకలగూడ రిజర్వాయర్ పరిధిలోని ముషీరాబాద్, ఆజామాబాద్, బాగ్‌లింగంపల్లి సెక్షన్లతోపాటు భోలక్‌పూర్‌లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడ్డప్పటికీ జలమండలి అధికారులు అవసరమైనవారికి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశారు. చిలకలగూడ రిజర్వాయర్ డీజీఎం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరం ఉంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు.

గోల్నాకలోని గంగానగర్‌లో ప్యాచ్‌వర్క్ ప్రారంభించిన కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్

'గోల్నాకలో సమస్యల పరిష్కారానికి చర్యలు'

నల్లకుంట: గోల్నాక డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న స్థానిక సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేష్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని గంగానగర్‌లో సీసీ ప్యాచ్‌వర్క్ పనులను ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలలో నెలకొన్న వెలగని వీధి దీపాలు, మంచినీటి లోప్రెషర్ వంటి సమస్యలను గుర్తించడానికి తరచు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఆయా శాఖల అధికారులతో చర్చించి వాటిని వెనువెంటనే పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సమస్యలను టీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు గుర్తించడంతో వాటి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు స్థానికంగా ఉత్పన్నమైన వాటిని నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆమె స్థానికులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఆర్.కె.బాబు, రాజయ్య, రాజనర్సయ్య, రాముకాక, సాయిప్రసాద్, గోపాల్, సాయికుమార్, డి.ధర్మరాజు, దడిగె జగన్‌యాదవ్, పి.సంతోష్, బి.శ్రీకాంత్, తారకరాజు తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయం పక్కన ఆటోల పార్కింగ్

నడి రోడ్డుపై ఆటోల పార్కింగ్

- ఆటోలోనే మద్యం తాగుతున్నా పట్టించుకోని పోలీసులు
- డీసీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో తతంగం

బర్కత్‌పుర/అంబర్‌పేట: అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌కు, కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరం తూర్పు మండలం డీసీపీ కార్యాలయానికి పక్కనే నడిరోడ్డుపైన ఆటోల అక్రమ పార్కింగ్ మద్యం సేవించడం, నిత్యం గొడవలకు దిగడం ఇది ఆటోవాలాలకు పరిపాటిగా మారింది. ప్రతిరోజు సాయంత్రం ఈ తతంగం జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. అయినా ఆటోల అక్రమ పార్కింగ్ వల్ల పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఆటోలు నిలుపడమే కాకుండా కొన్ని సందర్భాల్లో కార్లను ఇక్కడ పార్కింగ్ చేస్తున్నారు. 6 నెలల క్రితం అంబర్‌పేట తహసీల్దార్ కార్యాలయం పక్కన చెత్తను తొలగించి ఫుట్‌పాత్, రోడ్డును విస్తరించారు.

డీసీపీ కార్యాలయం పక్కనే పార్కింగ్‌లు

అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తా నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో అంబర్‌పేట ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఆటోవాలాలు అక్రమ పార్కింగ్‌కు పాల్పడుతున్నారు. తూర్పు మండలం డీసీపీ కార్యాలయానికి అతి సమీపంలో ఆటోలను నిలుపుతుండడం గమనార్హం. ఆటోల అక్రమ పార్కింగ్‌కు ఎదురుగానే మద్యం దుకాణం ఉంది. కొందరు ఆటో డ్రైవర్లు ఆటోల్లో కూర్చుని మద్యం సేవిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. సాయంత్రం అయితే ఆటోవాలాలు ఇక్కడ తిష్ట వేస్తుంటారు. తహసీల్దార్ కార్యాలయం వైపు ఆటో అక్రమ పార్కింగ్, అటు వైన్‌షాప్ పక్కన ద్విచక్రవాహనాల అక్రమ పార్కింగ్‌లతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆటోల అక్రమ పార్కింగ్‌తోపాటు నిత్యం ఇక్కడ గొడవలు జరుగుతున్నాయి. చీకటి పడితే ఈ దారిగుండా వెళ్లాలంటే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు భయపడుతున్నారు. మందుబాబులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తునాయి. ఈ రోడ్డుపై వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. తహసీల్దార్ కార్యాలయం గేటు పక్కన పటేల్‌నగర్ వెళ్లే ఆటోలను నిలుపుతున్నారు. చాలా ఆటోలకు లైసెన్స్‌లు లేకపోవడమేగాక మద్యం సేవించి నడుపుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఆటోలను అక్రమంగా నిలిపితే చర్యలు

నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు, కార్లు, ఇతర వాహనాలను నోపార్కింగ్ స్థలంలో పార్కుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. చలాన్లు విధిస్తాం. లైసెన్స్ లేకుండా ఆటోలను నడిపితే జైలుకు పంపుతాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. రోడ్లపక్కన పార్కింగ్‌ను నిరోధించడానికి మొబైల్ టీంలను ఏర్పాటుచేశాం. తహసీల్దార్ కార్యాలయం పక్కన ఆటోల అక్రమ పార్కింగ్ విషయం నా దృష్టికి వచ్చింది. కఠిన చర్యలు తీసుకుంటాం. మద్యం సేవించి ఆటోలను నడిపితే కేసులు తప్పవు.

చంద్రకుమార్, కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

మొక్కలను పంపిణీచేస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా

'ఆకుపచ్చ తెలంగాణను నిర్మించుకుందాం'

బర్కత్‌పుర: కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ చెట్లను పెంచాలని కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా పిలుపునిచ్చారు. నగరంలో చెట్లను నరికివేయడం వల్ల కాలుష్యం పెరిగిపోయి ప్రజలు ప్రాణాంతకమైన రోగాలబారిన పడుతున్నారని అన్నారు. ఆకుపచ్చ తెలంగాణాను నిర్మించుకోవడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని, దీనిలో ప్రతిఒక్కరూ భాగస్వాములై ముఖ్యమంత్రి కలలను నిజం చేయాలని ఆమె కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని చప్పల్‌బజార్‌లోని అభివృద్ధి కార్యాలయం వద్ద దాదాపు వెయ్యి మొక్కలను పాఠశాల విద్యార్థులకు, స్థానికులకు పంపిణీ చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణా బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మొక్కలను నాటి ఆదర్శంగా నిలవాలన్నారు. పాఠశాల యాజమాన్యాలు చెట్లను పెంచేవిధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ కాచిగూడ డివిజన్ ఇన్‌ఛార్జి ఎక్కాల కన్నా, ప్రియ, మంజుల, రుక్మిణి, లావణ్య, సునీత, అంజమ్మ పాల్గొన్నారు.

'అనాథ విద్యార్థులకు అండగా పడావో బడావో'

బర్కత్‌పుర: అనాథ విద్యార్థులకు అండగా ఉండేందుకు పడావో బడావో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఓవైఎస్‌టీఈఆర్ అధ్యక్షుడు వేముల శరత్‌బాబు తెలిపారు. బుధవారం అనాథ విద్యార్థుల కోసం బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా శరత్‌బాబు మాట్లాడుతూ 10రోజులపాటు అనాథ విద్యార్థుల కోసం నోటుపుస్తకాలు, పెన్నులు, పిన్సిళ్లు విరాళాలను సేకరిస్తున్నామని ఆయన చెప్పారు. నగరంలోని అన్ని కళాశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. అనాథలను ఆదుకునేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల ప్రతినిధులు ముందుకువస్తున్నారని ఇది శుభపరిణామమని అన్నారు. సేకరించిన స్టడీ మెటీరియల్స్, విరాళాలను ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అనాథ విద్యార్థులకు అందజేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు టి.శివ, కె.రమాదేవి పాల్గొన్నారు.

అనాథ విద్యార్థుల కోసం విరాళాలు సేకరిస్తున్న ఓవైఎస్‌టీఈఆర్ సంస్థ ప్రతినిధులు

మంచినీటి ఎద్దడిని జలమండలి అధికారులకు వివరిస్తున్న మాజీ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి

'కాచిగూడలో నీటి ఎద్దడిని నివారించాలి'

బర్కత్‌పుర: కాచిగూడ డివిజన్ పరిధిలోని కుత్బీగూడ మనియార్ పట్టీ చప్పల్‌బజార్, ఇందిరానగర్ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని కాచిగూడ బీజేపీ మాజీ కార్పొరేటర్ కన్నె ఉమాదేవీ డిమాండ్‌చేశారు. ఈ ప్రాంతాల్లో నాలుగు రోజులుగా మంచినీటి సరఫరా సరిగ్గా జరుపకపోవడం వల్ల స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. బుధవారం జలమండలి డీజీఎం రమణారెడ్డి, మేనేజర్ మహేందర్‌రెడ్డిను ఆయా ప్రాంతాలకు పిలిపించి సమస్యలను విన్నవించారు. కన్నె ఉమాదేవీ మాట్లాడుతూ వర్షాకాలంలో కాచిగూడ ప్రజలు మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రజలకు నీటిఎద్దడి తప్పడంలేదని ఆరోపించారు. సునార్‌గల్లీ, మోతీ మార్కెట్, చప్పల్‌బజార్ నాలా ప్రాంతాలలో నల్లాల్లో కలుషిత నీటి సరఫరా జరుగుతోందని, ఈ నీటిని తాగినవారు రోగాలబారినపడుతున్నారని అన్నారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని నల్లాల్లో అన్ని ప్రాంతాలకు సమానంగా నీటి సరఫరా చేయాలని, కలుషిత నీటిని నివారించేందుకు మంచినీటి పైపులైన్లను ఆధునికీకరించాలని కోరారు. బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, వార్డు కమిటీసభ్యులు ఆర్.సంతోష్‌కుమార్, వి.రమాదేవి పాల్గొన్నారు.

'విద్యార్థులు పట్టుదలతో చదివితే సివిల్స్‌లో రాణించొచ్చు'

అవగాహన శిబిరంలో మాట్లాడుతున్న వై.సత్యనారాయణ

బర్కత్‌పుర: విద్యార్థులు పట్టుదలతో చదివితే సివిల్స్‌లో రాణించవచ్చని విశ్రాంత కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ వై.సత్యనారాయణ తెలిపారు. ప్రతి సబ్జెక్టుపై మంచి అవగాహన పెంపొందించుకోవాలని అప్పుడే ర్యాంకు సాధించగలుగుతారని అన్నారు. బుధవారం బర్కత్‌పురలోని ఆర్‌బీవీఆర్.రెడ్డి కాలేజీలో ఎస్‌ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వై.సత్యనారాయణ మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన తరువాత సివిల్స్ పరీక్ష రాయవచ్చని చెప్పారు. సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధిస్తే ఐఏఎస్ అవుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి అంశాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి సివిల్స్‌లో ర్యాంకు సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదవాలని ఇందుకోసం ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సామాన్య, పేద కుటుంబంలో పుట్టిన వారు సివిల్స్‌లో మంచి ర్యాంకులు సాధిస్తున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఎస్‌ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ సివిల్స్‌లో ర్యాంకు సాధించేందుకు పూర్తి సహకారం అందిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంస్థ ఏవో పి.సతీష్‌కుమార్ పాల్గొన్నారు. సబ్జెక్టులను ఆప్షనల్‌గా ఎంచుకుని వాటిపై పట్టు సాధించాలని పుస్తక పరిజ్ఞానంతో పాటు ఇతర సామాజిక

మ్యాన్‌హోళ్లకు మరమ్మతు

బర్కత్‌పుర: నల్లకుంట డివిజన్‌లోని పాతరామాలయం ఎదురుగా ఉన్న వీధిలో పగిలిపోయి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్ కవర్‌ను తొలగించారు. నల్లకుంట డివిజన్‌లో జీహెచ్‌ఎంసీ సిబ్బంది నాలుగు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్ కవర్లు తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేశారు. జీహెచ్‌ఎంసీ ఏఈ దివ్యతేజ ఆ ప్రాంతాలను సందర్శించి మ్యాన్‌హోల్ కవర్ల ఏర్పాటు పనులను పర్యవేక్షించారు.

అంబర్‌పేట సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

నల్లకుంట : అంబర్‌పేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో మంచినీటి ఎద్దడి నివారణ, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, జనాభాకు అనుగుణంగా నూతనంగా మంచినీరు, డ్రైనేజీ పైప్‌లైన్ల ఆధునీకీకరణకు చర్యలు తీసుకున్నామన్నారు. బుధవారం గోల్నాక డివిజన్‌లోని వడ్డెర బస్తీ, అన్నపూర్ణనగర్, దుర్గానగర్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలెదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. తమ ప్రాంతంలో మంచినీటి లోప్రెషర్‌తో ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆయనకు తెలిపారు. అలాగే ప్యాచ్ వర్క్ పనులు చేపట్టడం లేదన్నారు. ఈ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేని దీంతో రాత్రి వేళల్లో తీవ్ర అంధకారం రాజ్యమేలుతోందని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల శాశ్వత పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. త్వరలో ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

గోల్నాక కొత్త బ్రిడ్జి లక్ష్మీనగర్ నుంచి గంగానగర్, కమలానగర్, అన్నపూర్ణనగర్ మీదుగా దుర్గానగర్ వరకు జనావాసాల మధ్య నెలకొన్న ఇరిగేషన్‌నాలాను పూడ్చివేతకు కోటిన్నరనిధులతో పనులుపూర్తి చేశామన్నారు.

గోల్నాకలో నిర్వహించిన పాదయాత్రలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

అయితే ఈ నాలాను పూర్తి స్థాయిలలో పూడ్చివేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. దీంతో ఎవరు కూడా ఈ నాలా ఆక్రమణకు పాల్పడవద్దని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోని 26 లైన్ల నుంచి వచ్చే వర్షం నీరు మూసీలోకి వెళ్లే విధంగా పెద్ద పైప్‌లైన్‌లు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ నిత్యానందం, ఏఎంహెచ్‌వో హేమలత, జలమండలి డీజీఎం సతీష్, ట్రాన్స్‌కో ఏఈ అరవింద్‌కుమార్, బీజేపీ గోల్నాక డివిజన్ అధ్యక్షుడు ఎస్.నర్సింగ్‌రావు, బీజేపీసీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, గంధమల్ల ఆనంద్‌గౌడ్, సల్లా నరేందర్, స్థానిక నాయకులు భిక్షపతి, కె.రాంచందర్, బీజేపీ మైనారిటీ సెల్ నాయకులు మహ్మద్ సలీం, మహ్మద్ ఖాజా, ఎస్.రాజేష్, స్థానికులు జంగయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ నుంచి రాయలసీమకెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు

లోకల్ గైడ్
localguide

కాచిగూడ, బర్కత్‌పుర ఆర్టీసీ డిపోల నుంచి రాయలసీమకు సూపర్‌లగ్జరీ బస్సులను నడుపుతున్నారు. ప్రతి రోజూ ఈ రెండు డిపోల నుంచి బస్సులు బయలుదేరి మొదట కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తాయి. అక్కడి నుంచి నేరుగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ గుండా సీమాంధ్రకు వెళుతున్నాయి. ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగా అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకోవచ్చు.

1. **హైదరాబాద్ - నంద్యాల:** (సర్వీసనెం.1227) వయా జడ్చర్ల, కొత్తకోట, పెబ్బేర్,కర్నూల్.
   బయలుదేరు సమయం: 16:45గంటలకు
2. **హైదరాబాద్ - కుప్పం:** సర్వీస్‌నెం.1753, వయా జడ్చర్ల, కర్నూల్, అనంతపురం, మదనపల్లి, పలమనేరు, వి.కోట) బయలుదేరు సమయం : 18:45 గంటలకు
3. **హైదరాబాద్-కడప:**(సర్వీస్‌నెం.1742, వయా జడ్చర్ల, కర్నూల్, నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు) బయలుదేరు సమయం : 11:40 గంటలకు
4. **హైదరాబాద్ - మైదుకూరు:** (సర్వీస్ నెం 1748, వయా జడ్చర్ల, కర్నూల్, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు) బయలుదేరు సమయం : 07:40 గంటలకు
5. **హైదరాబాద్ - ధర్మవరం:** (సర్వీస్ నెం1746, వయా జడ్చర్ల, కర్నూల్, డోన్, గుత్తి) బయలుదేరు సమయం: 06:15 గంటలకు
6. **హైదరాబాద్ - తాడిపత్రి:** వయా జడ్చర్ల, కర్నూల్.
   బయలుదేరు సమయం : 07:00గంటలకు

కాచిగూడలో యువతి అదృశ్యం

బర్కత్‌పుర: ప్రయివేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న ఓ యువతి అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇసామియాబజార్‌లో నివాసంఉంటున్న శశిధర్ కుమార్తె నేహ(22) బర్కత్‌పురలోని ఓ ప్రయివేట్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. గత నెల 25న ఉద్యోగానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయింది. తిరిగి రాలేదు. స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం తండ్రి శశిధర్ కాచిగూడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

హత్యకు గురైన వ్యక్తి ఆచూకీ గుర్తింపు

గత నెల 28న నింబోలిఅడ్డా రైల్వే ప్లాట్‌ఫామ్ సమీపంలో బండరాయితో మోది హత్యకు గురైన వ్యక్తి ఆచూకీని రైల్వేపోలీసులు గుర్తించారు. రైల్వే ట్రాక్ సమీపంలో ముళ్ల పొదల్లో గుర్తుతెలియని వ్యక్తి హత్యకు గురైన విషయం విదితమే. అయితే రైల్వే పోలీసులు హత్యకు గురైన వ్యక్తి రంగారెడ్డి జిల్లాకు చెందిన డి.ఎల్లయ్య(35)గా గుర్తించారు. ఎల్లయ్య పాత నేరస్థుడు. పన్నెండేళ్ల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయి ముసారాంబాగ్‌లో నివాసం ఉంటున్నాడు. రాజేంద్రనగర్‌తోపాటు పలు పోలీస్‌స్టేషన్‌లలో ఇతనిపై కేసులు ఉన్నాయి. ఎల్లయ్యను ఎవరు చంపారనే విషయంపై రైల్వే పోలీసులు విచారణ జరుపుతున్నారు. హంతకులను త్వరలో పట్టుకుంటామని రైల్వే సీఐ విజయలాల్ తెలిపారు.

విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి : అశోక్ రెడ్డి

బర్కత్‌పుర: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సైయింట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధ్యక్షుడు బి.అశోక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాచిగూడలోని బద్రూక కళాశాల వ్యవస్థాపక దినోత్సవం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. బద్రూక ఎడ్యుకేషనల్ సొసైటీ, బద్రూక కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ రెడ్డి మాట్లాడుతూ సేవా భావాన్ని పెంపొందించుకుంటేనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. చాలా మంది విద్యార్థులు విద్యకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సమాజ సేవకు కూడా కొంత సమయం కేటాయించాలని ఆయన కోరారు. ఎన్‌సీసీ లాంటి సంస్థలు దేశ సేవకు అంకితమవుతున్నాయని ఆయన గుర్తుచేశారు. పారిశ్రామిక రంగంలో దేశం అభివృద్ధి చెందుతుండడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడుతున్నాయని ఆయన చెప్పారు. విద్యార్థులు స్కిల్స్‌ను డెవలప్‌మెంట్ చేసుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమని ఆయన చెప్పారు. తెలంగాణ, ఏపీ ఎన్‌సీసీ డైరెక్టరేట్ హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ సీఎస్ వర్ధన్ మాట్లాడుతూ బద్రూక కళాశాల విద్యార్థులు ఎన్‌సీసీలో రాణిస్తున్నారని అదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ దేశసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. నేడు దేశంలో ఎన్‌సీసీ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ బ్రోచర్‌ను ముఖ్య అతిథి ఆవిష్కరించారు. విద్యార్థులచే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐసీసీఎల్ చైర్మన్ దేవేంద్ర సురానా, బద్రూక ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ హరికిషన్ మలానీ, కరస్పాండెంట్ ముకుందలాల్ బద్రూక, సంయుక్త కార్యదర్శి శ్రీకిషన్ బద్రూక, కళాశాల డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ టీఎల్ఎన్ స్వామి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం

లోకల్ గైడ్
localguide

కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా వీరన్న గుట్టపై శ్యామ్‌బాబా మందిరం వెలసింది. ఈ మందిరం ప్రాంగణంలోని శ్యామ్‌బాబా వీరభద్రస్వామి, బలరామకృష్ణులు, పార్వతీ పరమేశ్వరులు, సీతారామాంజనేయస్వామి, గణపతి దేవాలయం, నవగ్రహాలు, నల్లపోచమ్మ ఆలయాలు ఉన్నాయి. ఈ దేవాలయం రాష్ట్ర పర్యాటక శాఖ జాబితాలో చేరింది. నిత్యం వందలాది మంది భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు.

ఆలయ సమయాలు: శ్యామ్‌బాబా మందిర్‌ను ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు తెరుస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మూసివేస్తారు. తిరిగి సాయంత్రం 4నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఈ దేవాలయం తెరిచి ఉంటుంది.

నిత్యన్నదానం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ అన్నదానం జరుగుతోంది. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 నుంచి 1.30గంటల వరకు ఈ అన్నదానం చేస్తారు.

ఉచిత యోగా: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 7.30గంటల వరకు ఉచిత యోగా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

ఉచిత పిజియోథెరపీ కేంద్రం: శ్యామ్‌బాబా మందిర్ ప్రాంగణంలో ఉచిత పిజియోథెరపీ కేంద్రం నిత్యం పనిచేస్తోంది. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8గంటల వరకు ఈ ఉచిత పిజియోథెరపి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవచ్చు.

గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రాజుగౌడ్

రాజుగౌడ్‌కు నియామక పత్రం అందజేస్తున్న నారాయణగౌడ్

బర్కత్‌పుర: గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రావుల రాజుగౌడ్ నూతనంగా నియమితులయ్యారు. సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ బుధవారం రాజుగౌడ్‌కు నియామక పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా నారాయణగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గౌడ ఐక్యసాధనా సమితిని బలోపేతం చేయడానికి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అరబిందో స్కూల్ బ్రిడ్జి వద్ద రక్షణ కంచె ఏర్పాటు పనులు ప్రారంభం

రక్షణ కంచె నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

బర్కత్‌పుర: విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు అరబిందో స్కూల్ సమీపంలోని బ్రిడ్జి వద్ద రక్షణ కంచెను ఏర్పాటు చేస్తున్నట్లు నల్లకుంట కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవీ రమేష్ తెలిపారు. బుధవారం రూ.2.8లక్షలతో చేపడుతున్న కంచెనిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల సమీపంలో బ్రిడ్జికి కంచె లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనచెందేవారని పలు మార్లు తమ దృష్టికి తీసుకొచ్చారని ఆమె వెల్లడించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బ్రిడ్జి వద్ద ప్రత్యేక ఇనుపకంచెను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక నిధులను విడుదల చేయించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నగర నాయకులు గరిగంటి రమేష్, నాయకులు కె. శ్యాం, హమీద్, పాఠశాల ఉపాధ్యాయులు సీత, రాఘవరావు, కల్పన, వర్ష, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పొదుపు మహిళా సంఘాలకు రుణాల పంపిణీ

బర్కత్‌పుర: నల్లకుంట డివిజన్‌లోని నర్సింహాబస్తీలోని కమ్యూనిటిహాల్‌లో పొదుపు మహిళా సంఘాలకు రుణాలను అంబర్‌పేట ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు పంపిణీ చేస్తారని బీజేపీ డివిజన్‌అధ్యక్షుడు శ్యామ్‌రాజ్ ముదిరాజ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా న్యూనల్లకుంటలోని శ్రీరామ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్నం 12 గంటలకు నోట్‌బుక్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.

ఆంధ్రజ్యోతి 7

అంబర్‌పేట నియోజకవర్గం

హైదరాబాద్ గురువారం 3 ఆగస్టు 2017

హరితహారానికి ఆదర్శం

- పచ్చనిచెట్లకు నిలయం హర్రాజీపెంట హిందూ శ్మశాన వాటిక

సమాధుల మధ్యలో ఏపుగా పెరిగిన చెట్లు

పచ్చని చెట్లకు నిలయం ఈ శ్మశాన వాటిక. వందల రకాల చెట్లను పెంచుతూ నగరంలోని శ్మశాన వాటికలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారానికి ఈ శ్మశాన వాటిక మార్గదర్శనం. అంతిమ సంస్కారాలకు వచ్చే వారికి నిలువనీడ ఇవ్వడానికి ప్రబంధక సేవా సమితి నిర్వాహకులు చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు. ఎంతో చరిత్రగల అంబర్‌పేట హిందూ శ్మశాన వాటికపై ప్రత్యేక కథనం

- బర్కత్‌పుర

గోల్నాక డివిజన్ హర్రాజీపెంటలో గల ఈ శ్మశాన వాటిక నగరంలోనే అతి పెద్దది. ప్రభుత్వం చేపట్టిన హరితహారానికి ఈ శ్మశాన వాటిక ఓ మచ్చుతునక. వందేళ్ల చరిత్ర గల ఈ శ్మశానవాటికలో ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తోంది. అన్నిరకాల చెట్లకు ఇది నిలయం. సమాధుల మధ్యలో చెట్లను పెంచుతున్నారు. అంబర్‌పేట హిందూ శ్మశాన వాటిక ప్రబంధక సమితి నిర్వాహకులు చెట్లను పెంచడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మొక్కలను కొనుగోలు చేయడం, వాటిని పెంచడం నేటికీ కొనసాగుతోంది. నగరంలోని హిందూ శ్మశాన వాటికల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది.

వందేళ్ల క్రితం ఈ శ్మశాన వాటిక నిర్మాణం

అంబర్‌పేట హిందూ శ్మశాన వాటికకు వందేళ్ల చరిత్ర ఉంది. నిజాం హయాంలో మూసీ ఒడ్డున ఈ శ్మశాన వాటికను ఏర్పాటు చేశారు. ఉత్తర భారతదేశంలో ఉన్న ప్రధాన శ్మశాన వాటికలు నదుల ఒడ్డున ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఇందులో హిందూవుల పవిత్ర స్థలమైన కాశీలో శ్మశాన వాటికలు గంగానది ఒడ్డునే ఉన్నాయి. అంబర్‌పేట హిందూ శ్మశాన వాటిక కాశీ నమూనాలో మూసీ నది ఒడ్డున ఏర్పాటు చేశారు. అంత్యక్రియలు పూర్తిచేసుకున్న తర్వాత మూసీలో స్నానం చేసుకునే వీలుగా ఈ నిర్మాణంజరిగింది. అయితే ప్రస్తుతం మూసీ నది మురికికూపంగా మారిపోయి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది.

హర్రాజీపెంట హిందూ శ్మశాన వాటికలో గార్డెన్

21 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు

అంబర్‌పేట హిందూ శ్మశాన వాటిక 21 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. దీనిలో 3ఎకరాల స్థలాన్ని జీహెచ్‌ఎంసీ విద్యుత్ దహన వాటిక కోసం తీసుకోగా మిగత 17ఎకరాలలో 2 ఎకరాలు శ్మశానవాటిక దహన సంస్కారాల మధ్య చెట్లను పెంచారు. మిగతా 15 ఎకరాల్లో శవాలను బొంద పెట్టడానికి వినియోగిస్తున్నారు. అంబర్‌పేట హిందూ శ్మశానవాటిక నిర్వహణను ప్రబంధక సమితి చూస్తోంది. మూడు దశాబ్దాలుగా ఈ శ్మశాన వాటికలో చెట్లు పెంచుతోంది. ఆ చెట్లు నేడు మహావృక్షాలుగా మారిపోయి ఎటు చూసినా పచ్చదనమే కనిపిస్తోంది. ఈ శ్మశాన వాటికలో దాదాపు 6 వేల వరకు చెట్లు ఉన్నాయి. వాటి పరిరక్షణకు ఇద్దరు తోటమాలీలు పనిచేస్తున్నారు. ఈ శ్మశానవాటికలో మూడు గార్డెన్‌లు ఏర్పాటు చేశారు. ఈ గార్డెన్లలో రకరకాల పూల చెట్లను, ఔషధ మొక్కలను పెంచుతున్నారు. ఇప్పటికే వేల చెట్లు ఈ శ్మశాన వాటికలో ఉండగా మరికొన్నిచెట్లను పెంచడానికి ప్రబంధక సమితి నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా మరో 200 మొక్కలను నాటారు. శ్మశాన వాటికలోని రోడ్లకు ఇరువైపులా కొన్ని రకాలపూల చెట్లను పెంచుతున్నారు. ఈ శ్మశాన వాటికలోనే శివాలయం, హనుమాన్ దేవాలయం నిర్మించారు. ఈ దేవాలయాల పరిసరాల్లో కూడా చెట్లను పెంచుతున్నారు.

ఎంతో మంది ప్రముఖుల సారథ్యం

అంబర్‌పేట హిందూ శ్మశాన వాటిక ప్రబంధక సమితిలో ఎంతో మంది ప్రముఖులు పనిచేశారు. శ్మశాన వాటికను తీర్చిదిద్దడంలో ప్రబంధక సమితి పాత్ర చాలా ఉంది. శ్మశానవాటిక నిర్మించినప్పుడే కొన్ని చెట్లను నాటారు. ఇప్పుడవి మహావృక్షాలుగా మారాయి. చాలా చెట్లు గాలివానకు కూలిపోగా వాటి స్థానంలో మరిన్ని చెట్లను నాటారు. ఇటీవల శ్మశాన వాటిక పార్కింగ్ స్థలంలో కూడా మొక్కలు నాటారు. జస్టిస్ మాధవరెడ్డి, ధర్మవీర్ వామన్ నాయక్, కొండా వెంకటరంగారెడ్డి, భాగ్యరెడ్డి వర్మ, బొజ్జా నర్సింహులు, జస్టిస్ బిశ్వేశ్వర్‌నాథ్‌రెడ్డి, టి.వి.నారాయణ తదితరులు ఈ ప్రబంధక సమితిలో బాధ్యతలు మోసినవారిలో ప్రముఖులు.

శ్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నాం

అంబర్‌పేట హిందూశ్మశాన వాటికను పూర్తిస్థాయి లో అభివృద్ధి చేస్తున్నాం. దీనిలో భాగంగా ఇప్పటి వరకు జరిగిన మూడు హరితహారాల్లో శ్మశాన వాటిక పరిధిలో ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాం. దహన సంస్కారాలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా గడపడానికి ఈచెట్లను నాటుతున్నాం. శ్మశాన వాటికకు వచ్చే వారు తమ బాధలను మరచిపోయి కొంతసేపు సేదతీరేవిధంగా అభివృద్ధి చేస్తున్నాం.

- ఎస్.గోపాల్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రబంధక సమితి

ప్రభుత్వం సహకరిస్తే మరింత అభివృద్ధి

హర్రాజీపెంట హిందూ శ్మశాన వాటికకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తాం. జీహెచ్‌ఎంసీ అసలు పట్టించుకోవడం లేదు. శ్మశాన వాటికలో ఇప్పటికే కొత్తగా రెండు షెడ్‌లను నిర్మించాం. రకరకాల పూల చెట్లు, ఔషధ చెట్లను పెంచుతున్నాం.

- రాజేందర్ పటేల్‌గౌడ్, ఉపాధ్యక్షుడు, ప్రబంధక సమితి

జ్యోతి వారధి

సర్కిల్ - 16 యూసీడీ విభాగంలో

సమస్యలు ఉన్నాయా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

జీహెచ్‌ఎంసీ సర్కిల్-16 అంబర్‌పేట నియోజకవర్గం యూసీడీ పరిధిలో పొదుపు సంఘాలకు రుణాలు సకాలంలో ఇస్తున్నారా, కొత్త గ్రూప్‌ల ఏర్పాటులో సమస్యలు ఉన్నాయా, అధికారులు సహకరిస్తున్నారా లేదా వంటి వాటిని ఆంధ్రజ్యోతి వారధి దృష్టికి తీసుకురండి. వాటిని జీహెచ్‌ఎంసీ యూసీడీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తాం.

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు

అంబర్‌పేట నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, నల్లకుంట, గోల్నాక, కాచిగూడ డివిజన్లలోని ప్రాంతాల వారు.

తేదీలు: ఈ నెల 3 (గురువారం)

సమయం: **ఉదయం 9 నుంచి 11గంటల వరకు**

మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నెంబరు : 9393353519, 9985411018

(వాట్సప్ నెంబర్) 9393353519

మెయిల్ ఐడి : ajckpzone @gmail.com

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బర్కత్‌పురలో ర్యాలీ నిర్వహిస్తున్న డీవైఎఫ్‌ఐ కార్యకర్తలు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డీవైఎఫ్‌ఐ

బర్కత్‌పుర: మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని డీవైఎఫ్‌ఐ నగరకార్యదర్శి కె.విజయ్ కుమార్ కోరారు. మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని గతంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విడుదల చేసిన జాబితాలో ఉన్న పాఠశాలల యాజామాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా బర్కత్‌పుర నుంచి నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి వరకు డీవైఎఫ్‌ఐ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలల విద్యార్థులు, సినీ ప్రముఖులు మాదకద్రవ్యాలను వినియోగిస్తూ సమాజానికి సవాల్‌గా మారుతున్నారని ఆయన ఆరోపించారు. పాఠశాల విద్యార్థులు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న వారిపై ప్రభుత్వం కఠినతరంగా వ్యవహరించాలని అవసరమైతే చట్టాల్లో సవరణలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు సురేష్, కృష్ణ ప్రసాద్, విక్రమ్, కార్తీక్, నరేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బర్కత్‌పురలో ర్యాలీ చేస్తున్న ఎంఎస్‌ఎఫ్ కార్యకర్తలు

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి : గణేష్ మాదిగ

బర్కత్‌పుర: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మోదీ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎంఎస్‌ఎఫ్ నగర ఇన్‌చార్జి బి.గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ బుధవారం బర్కత్‌పుర చౌరస్తా వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారని మూడున్నర సంవత్సరాలు గడిచినా మోదీ ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ నాయకులు మునగాల రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 97036 18721

చంద్రమోహన్ : 9985400064

మహిళలను వేధించిన యువకుల అరెస్ట్

హసన్‌నగర్: ఆటోలో షాపింగ్‌కు వెళ్తున్న మహిళలను వెంబడించి వేధించిన నలుగురు పోకిరీలను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శాస్త్రిపురం కాలనీకి చెందిన యువకులు జరార్ బిన్ ఉమర్, మహ్మద్ ఖమర్ అలీ, ఖాజా సమీరుద్దీన్, మహ్మద్ అన్వర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. సోమవారం మొగల్‌కాలనీకి చెందిన ఫాతిమాబేగం తన వదిన సపురా బేగంతో కలిసి ఆటోలో ఆబిడ్స్‌కు షాపింగ్‌కు వెళ్తుండగా నలుగురు యువకులు వెంబడించి ఆటోడ్రైవర్‌ను చితకబాది ఇద్దరు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నలుగురు యువకులును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అప్పు అడిగినందుకు బీరు సీసాతో దాడి

హసన్‌నగర్: అప్పు ఇచ్చిన అతనిపై ఓ వ్యక్తి హత్యాయత్నం చేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తలాబ్‌కట్టకు చెందిన మహ్మద్‌జావిద్ (32) తన బావమరిది అయిన మహ్మద్ ఫైసల్‌తో కలిసి వంట పని చేస్తుంటాడు. కొద్దిరోజుల క్రితం ఫైసల్‌కు తెలిసిన ఓ వ్యక్తి ఎజాజ్, జావిద్ వద్ద నుంచి రూ.650 అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా దాటవేస్తున్నాడు. ఈనెల 1వ తేదీన డబ్బులు కావాలని కోరగా ఎజాజ్ దానమ్మ జోపిడి వద్దకు రావాలని చెప్పాడు. డబ్బుల కోసం జావిద్ రాత్రి 2 గంటల సమయంలో దానమ్మ జోడి వద్దకు రావడంతో అక్కడి వారిద్దరి మధ్య వాగ్వవాదం జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఎజాజ్ కల్లు సీసా పగలగొట్టి జావిద్ మెడపై కొట్టి పారిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నిందితుని కోసం గాలిస్తున్నారు.

యువకుడి అదృశ్యం

పహాడిషరీఫ్: ఇంటి నుంచి బయటికి వెళ్ళిన ఓ వ్యక్తి తిరిగి రాలేదు. బాలాపూర్ కొత్తపేటకు చెందిన జాహెద్ అలీఖాన్ కుమారుడు రియాజ్ ఖాన్ (30) టోలిచౌకిలోని వీడియోకాన్ షోరూమ్‌లో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. జూలై 24న పని కోసమని ఇంటి నుంచి వెళ్ళిన రియాజ్‌ఖాన్ రాత్రయినా తిరిగిరాలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు షోరూమ్‌కు ఫోన్ చేయగా ఈరోజు పనికి రాలేదని చెప్పాడు. దీంతో అతని స్నేహితులు, తెలిసినవారి వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో బాలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భార్యతో గొడవపడి యువకుడి అదృశ్యం

చార్మినార్: భార్యతో గొడవపడి ఇంటి నుంచి బయటికి వెళ్ళిన ఓ వ్యక్తి తిరిగిరాలేదు. గత నెల 14న కొంపల్లికి చెందిన యూసఫ్ ఖాన్ (30) భార్య అతియా బేగంతో కలిసి చంచల్‌గూడలోని చిన్నమ్మ ఇంటికి వచ్చారు. అదే రోజు భార్యాభర్తల మధ్య వాగ్వివాదం జరిగింది. యూసుఫ్‌ఖాన్ బయటికి వెళ్ళి రాత్రయినా తిరిగిరాలేదు. బస్తీలో, స్నేహితులు, తెలిసినవారి వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో డబీర్‌పురా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గృహిణి అదృశ్యం

పహాడిషరీఫ్: ఇంటి నుంచి బయటికి వెళ్ళిన ఓ యువతి తిరిగి రాలేదు. తుక్కుగూడకు చెందిన రమావత్ శ్రీరాం,రమావత్ లలిత (19) భార్యాభర్తలు. లలిత జులై 31న మధ్యాహ్నం 2 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్ళి రాత్రయినా తిరిగి రాలేదు. దీంతో భర్త రమావత్ శ్రీరాం పహాడిషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'పోలీస్ గృహనిర్మాణ సంస్థ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి'

రవీంద్రభారతి: రాష్ట్ర పోలీస్ గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ బుధవారం డీజీపీ అనురాగ్‌శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రామ్‌దాస్, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, సభ్యులు సుధాకర్, వెంకట్‌రాములు, నర్సింగ్‌రావు, వీణ, పద్మ తదితరులు మాట్లాడుతూ పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ డీజీపీని కోరినట్టు తెలిపారు.

అభివాదం చేస్తున్న సంఘం నేతలు

'మన' మార్కెట్‌లలో తాజా కూరగాయలు

- ఎర్రగడ్డ డివిజన్‌లో రెండు మార్కెట్లు
- పెరుగుతున్న వినియోగదారులు

ఎర్రగడ్డ: సరసమైన ధరలు.. అందుబాటులో అన్ని రకాల తాజా కూరగాయలు.. ఇవీ మన కూరగాయల మార్కెట్ ప్రత్యేకతలు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన కూరగాయల మార్కెట్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. బహిరంగ, సూపర్ మార్కెట్‌లలో ఎక్కువ ధరలకు కూరగాయలు కొనలేని వారు, సుదూర ప్రాంతాల్లో ఉన్న రైతుబజార్లకు వెళ్లలేని వారికి మనకూరగాయల మార్కెట్లు ఎంత గానో ఉపయోగపడుతున్నాయి. తాజా కూరగాయ లు లభిస్తుండడంతో పాటు బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరలకు అందుబాటులో ఉంటున్నయి. ఈ మార్కెట్‌కు రోజురోజుకూ వినియోగదారుల సంఖ్య పెరుగుతూనే ఉంది. బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలు అధికంగా ఉండడంతో వినియోగదారులు మనకూరగాయల మార్కెట్లవైపే మొగ్గు చూపుతున్నారు. ఆధునిక సూపర్‌మార్కెట్‌లను తలపించే విధంగా కూరగాయలను వినియోగదారులకు ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసి అందిస్తున్నారు.

విక్రయానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు, జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద గల మార్కెట్

మార్కెట్ నిర్వహణ

మనకూరగాయల మార్కెట్ల నిర్వహణ బాధ్యత తెలంగాణ మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. నగరంలోని ఒక్కొక్క ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న మన కూరగాయల మార్కెట్‌లను ఒక్కో ప్రైవేటు సంస్థకు నిర్వహణ బాధ్యతలను మార్కెటింగ్ శాఖ అప్పగిస్తుంది. బోయిన్‌పల్లి మార్కెట్ నుంచి ప్రభుత్వమే కూరగాయలను కొనుగోలు చేసి మన కూరగాయల మార్కెట్‌కు అందజేస్తుంది. రోజువారి కూరగాయల ధరలను కూడా ప్రభుత్వమే నిర్ధారించి నిర్వాహకులకు కొంత కమిషన్ పద్దతిన కూరగాయల ధరలను నిర్ణయించి వాటిని వినియోగదారులకు విక్రయిస్తోంది. కళ్యాణ్‌నగర్ వెంచర్-3లోని మనకూరగాయల మార్కెట్‌ను జనేర అనే సంస్థకు అప్పగించింది. జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద గల మార్కెట్‌ను ఫార్మ్ పిక్స్ అనే సంస్థకు అప్పగించింది. బిల్లింగ్ విధానం ఆధునిక పద్ధతిలో ఏర్పాటు చేసి వెయింగ్ మిషన్ల ద్వారా బిల్లింగ్ చేసి వినియోగదారులకు కచ్చితమైన బిల్లులను అందజేస్తారు.

కళ్యాణ్‌నగర్ వెంచర్-3లోని మనకూరగాయల మార్కెట్

ఎర్రగడ్డ డివిజన్‌లో రెండు..

ఎర్రగడ్డ డివిజన్‌లో రెండు మన కూరగాయల మార్కెట్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేశారు. ఒకటి కల్యాణ్‌నగర్ వెంచర్-3 ఫెస్టివల్ పార్కు ప్రాంతంలో ఉం డగా, రెండోది జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద డాన్‌బాస్కో స్కూల్ నుంచి బి.శంకర్‌లాల్‌నగర్ వెళ్లే దారి లో ఏర్పాటు చేశారు. ఈ రెండు మనకూరగాయల మార్కెట్ల వల్ల చుట్టుపక్కల ఉండే ప్రజలకు తాజా కూరగాయలు లభ్యమవుతున్నాయి. కల్యాణ్‌నగర్ వెంచర్-3 మార్కెట్‌కు సారధినగర్, భరత్‌నగర్, బీఎస్‌పీకాలనీ, మోతీనగర్, బోరబండ, రహ్మత్‌నగర్, కార్మికనగర్, ఎస్పీఆర్‌హిల్స్ తదితర ప్రాంతాల ప్రజలు వస్తున్నారు. జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద ఉన్న మార్కెట్‌కు బి.శంకర్‌లాల్‌నగర్, సుల్తాన్‌నగర్, నేతాజీనగర్, ప్రేమ్‌నగర్, ఓల్డ్‌సుల్తాన్‌నగర్, హేమావతినగర్, బంజారానగర్, ఛత్రపతిశివాజీనగర్, ఆనంద్‌నగర్, న్యూప్రేమ్‌నగర్, నందనగర్, సౌత్ శంకర్‌లాల్‌నగర్, ప్రేంనగర్‌కుంట, తదితర బస్తీల ప్రజలు ఈ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. ఈ రెండు మార్కెట్లలో తాజా కూరగాయలతో పాటు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు, పాలు, కోడిగుడ్లు, దోశపిండి తదితర నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో ఉన్నాయి.

ధరలు తక్కువగానే ఉన్నాయి..

బహిరంగ మార్కెట్లతో పోలిస్తే మన కూరగాయల మార్కెట్‌లో ధరలు తక్కువగానే ఉంటున్నాయి. సూపర్ మార్కెట్లలో 20 రూపాయలు ఉన్న కూరగాయలు మన కూరగాయల మార్కెట్‌లో 16 నుంచి 18 రూపాయలలోపే లభిస్తున్నాయి. దీంతో మన కూరగాయల మార్కెట్ల ద్వారా కొంత మేరకు పొదుపు చేయగలుగుతున్నాం. మన కూరగాయల మార్కెట్ల ధరల కన్న రైతుబజార్‌లలో ధరలు తక్కువగానే ఉంటాయి. కానీ అక్కడ కూరగాయలు తాజాగా లేక పోవడం, రైతుబజార్లు దూరంగా ఉండడంతో అక్కడికి వెళ్లలేకపోతున్నాం.

- శివరాజ్, వినియోగదారుడు, కల్యాణ్‌నగర్

వినియోగదారులకు తగిన సేవలు

మన కూరగాయల మార్కెట్‌కు వచ్చే వినియోగదారులకు తగిన సేవలు అందించడానికి కృషి చేస్తున్నాం. వారు కూరగాయల కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. అన్ని రకాల కూరగాయలను తక్కువ ధరలకు తాజావి అందిస్తున్నాం. బోయిన్‌పల్లి కూరుగాయల మార్కెట్ నుంచి ఉదయం 6 నుంచి 7 గంటలలోపు ఒకసారి కూరగాయలను ది గుమతి చేసుకుం టాం. సాయంత్రం 3 నుంచి 4 గంటల లోపు మరొకసారి దిగుమతి చేసుకొంటున్నాం. వినియోగదారులకు ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను అందుబాటులోకి ఉంచుతున్నాం.

- శ్రీహరి, కల్యాణ్‌నగర్ మార్కెట్ ఇన్‌చార్జి

జరభద్రం..

నగరంలో బుధవారం బషీర్‌బాగ్ రోడ్డులో బండి మీద తండ్రిని హత్తుకొని నిద్రిస్తున్న కుమారుడు
- అనీల్‌కుమార్

రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఉచితంగా అల్పాహారం అందించే స్వచ్ఛ ఫుడ్ బ్యాంక్‌ను జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ బీ. జనార్దన్‌రెడ్డి సందర్శించారు. ఫంక్షన్ హాళ్లలో మిగిలిన ఆహార పదార్థాలను ఈ కేంద్రాలకు అప్పగిస్తే ఉపయుక్తంగా ఉంటుందన్నారు.
- రాజేంద్రనగర్

మహిళలకు వివిధ అంశాల్లో శిక్షణ

నాంపల్లి: మహిళలకు వృత్తిపరమైన స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఫ్యాషన్ డిజైన్, బ్యూటిషీయన్, సోలార్ తదితర అంశాలపై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఔత్సాహికులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోందని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల మహిళా ఔత్సాహికుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీవాణి తెలిపారు. నాంపల్లిలో చేనేతభవన్ సెల్లార్ కింద సంఘం కార్యాలయంలో ధరఖాస్తులు అందించాలి. ఇతర వివరాల కోసం 9948662862 నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

చార్మినార్ జోన్ పరిధిలోని సమస్యలను పై నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపవచ్చు

రాజేంద్రనగర్	9985411065
చార్మినార్/పహాడిషరీఫ్	98484 15181
చాంద్రాయణగుట్ట	80084 95517
మదీన	99486 61189
హసన్‌నగర్	9393363212

లోకల్ గైడ్ (localguide)

ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు

చాంద్రాయణగుట్ట: ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలోకు) ఈ విధంగా ఉన్నాయి. ఈ రోజు ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ముజీబుద్దీన్ ఖాన్ తెలిపారు.

బీట్‌రూట్ 25, కాకరకాయ 28, సొరకాయ15, వంకాయ 33, క్యాబేజీ 11, క్యాప్సికమ్ 38, క్యారెట్ (లోకల్) 18, క్యారెట్ (బెంగుళూరు) 48 గోబిపువ్వు 28, గోరుచిక్కుడ 33, చామగడ్డ 28, దోసకాయ 23, దొండకాయ 23, మునగకాయలు 43, ఉల్లిగడ్డ 14, చిక్కుడుకాయ 53, బిన్నీస్(లోకల్) 43, బిన్నీస్ (నెం.1) 33, పచ్చిమిర్చి 43, మామిడికాయ 15, ఉల్లి పొరక 35, పచ్చి బఠానీ 63, అరటికాయ 9 (ఒకటి), కీర 16, బెండకాయ 33, ఆలుగడ్డ 14, బూడిద గుమ్మడికాయ 13, ముల్లంగి 9, బీరకాయ 23, పొట్లకాయ 18, మొరంగడ్డ 28, నిమ్మకాయలు 22-24 (డజన్), టమాట 43, కందగడ్డ 25

ఆధ్యాత్మిక సమాచారం...

చాంద్రాయణగుట: లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు మహా హారతి, మధ్యాహ్నం 1 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని, ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6-30 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు హారతి, 8-30 గంటల వరకు ప్రత్యేక పూజలు ఉంటాయి.

● అక్కన్నమాదన్న శ్రీ మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, 9 గంటలకు మహా హారతి, 11 గంటలకు అర్చనలు, తీర్థ ప్రసాదాలు తిరిగి సాయంత్రం 6 గంటలకు అర్చన, 7 గంటలకు హారతి, 7-30 గంటలకు పవలింపు సేవ ఉంటాయి.

రాజేంద్రనగర్: బుద్వేల్ శివాంజనేయస్వామి దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి 9 గంటల నుంచి 10-30 గంటల వరకు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ప్రతి ఏకాదశి, అమావాస్య, పౌర్ణమి రోజులలో భజనలు ఉంటాయి. ప్రతి శనివారం దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

నియామకాల ప్రకటన వచ్చేవరకూ నిరసన

● **ఉద్యాన శాఖ విద్యార్థులు**

ఉద్యాన కళాశాల హాస్టల్ ముందు బైఠాయించిన విద్యార్థినులు, లోపలికి వెళ్లకుండ చెక్‌పోస్ట్ ఏర్పాటు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల విద్యార్థులు ఉద్యానశాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక ఉద్యాన అధికారి, ముగ్గురు ఉద్యాన విస్తరణ అధికారులను నియమించాలని 30 రోజులుగా నిరసనలు తెలుపుతున్నారు. నాలుగు రోజులుగా ఉద్యాన కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థి ఎన్.సంగారెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేస్తుండగా బుధవారం తెల్లవారుజామున రాజేంద్రనగర్ పోలీసులు దీక్షను భగ్నం చేసి అతన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అతన్ని నిరాహారదీక్షకు ప్రోత్సహించారని మరో 15 మంది విద్యార్థులపై కేసులు పెట్టారు. ఉద్యాన కళాశాల విద్యార్థులను పరామర్శించడానికి టీటీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డిలు వచ్చారు. కళాశాలలోకి ఎవరిని రానియకుండా పోలీసులు అడ్డుకున్నారు.

విద్యార్థులతో పోలీసులు, అధికారుల చర్చ

ఉద్యాన కళాశాల విద్యార్థులు నెల రోజులుగా తరగతులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నారని దీంతో వారు ఒక సెమిస్టర్ నష్టపోయే ప్రమాదముందని, విద్యార్థులు గురువారం నుంచి తరగతులకు హాజరు కావాలని వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ కె.రవీందర్‌రెడ్డి, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్, కళాశాల అసోసియేట్ డీన్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ వనజాలత, అధ్యాపకులు డాక్టర్ పి.సైదయ్య, డాక్టర్ రావి చంద్రశేకర్, డాక్టర్ రాజాగౌడ్ విద్యార్థులకు నచ్చజెప్పారు.

విద్యార్థులతో చర్చించిన పోలీసులు కళాశాలలో ఒక్క అద్దం పగిలినా కేసులు పెడతామని అన్నట్లు తెలిసింది. ఇప్పటికే సంగారెడ్డిపై 309, మిగతా 15 మంది విద్యార్థులపై 109 సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

నిరసన కొనసాగుతుంది

ఉద్యోగాలు లేని చదువులు మాకొద్దు అనే భావనలో ఉన్న విద్యార్థులు ఒక సెమిస్టర్ నష్టపోయినా, సంవత్సరం వృథా అయినా ప్రభుత్వం నుంచి ప్రతి మండలానికి ఒక ఉద్యాన అధికారి, ముగ్గురు ఉద్యాన విస్తరణ అధికారులను భర్తీ చేస్తామని ప్రకటన వచ్చేవరకు నిరసనను కొనసాగిస్తూనే ఉంటామని అంటున్నారు.

శాంతియుతంగా నిరసన తెలుపుతున్నాం

ఉద్యాన కళాశాలలో ఉద్యోగాల భర్తీ కోసం నెలరోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నాం. అయినా పోలీసులు తమ పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. తమకు మద్దతు తెలుపడానికి ఎవరినీ రానీయడంలేదు. ఇది అన్యాయం.

-స్పందన, విద్యార్థిని

చాంద్రాయణగుట్ట క్రీడా మైదానంలో సమస్యలు

ప్రమాదకరంగా మారిన ఇనుప రాడ్లు

చాంద్రాయణగుట్ట: క్రీడా మైదానాలు సమస్యలకు నిలయంగా మారుతున్నాయి. క్రీడా మైదానాల్లో సరైన వసతులు లేకపోవడంతో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నా రాణించలేకపోక క్రీడలకు దూరమవుతున్నారు. చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ వద్ద క్రీడా మైదానంలో సమస్యలు పట్టి పీడిస్తున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విచారకం. క్రీడా మైదానంలో చెత్తకుప్పలు పేరుకుపోవడంతో మైదానం డంపింగ్ యార్డుగా మారిపోతుంది. దీంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చాంద్రాయణగుట్ట క్రీడా మైదానంలో ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ కసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. కొన్ని సంఘటనల వల్ల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బ్రేక్ పడడంతో నిర్మాణం కోసం తెచ్చిన ఇనుప రాడ్‌లు ప్రమాదకంగా మారాయి. నిర్మాణ పనులు ఆగిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇనుప రాడ్లను తొలగించకపోవడంతో క్రీడాకారులు ప్రమాదకర స్థితిలో ఆటలు ఆడుతున్నారు. ఇనుప రాడ్‌లను తొలగించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్రీడా మైదానికి గేటు టేకపోవడంతో రాత్రి వేళల్లో మందుబాబులు అడ్డాగా మార్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చాందా్రయణగుట్ట క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చాంద్రాయణగుట్ట: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదం పొందేవరకు దండోరా ఉద్యమాన్ని ఆపేది లేదని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండి నరేశ్ మాదిగ, ఎన్.ఎం నర్సింహస్వామి మాదిగ, మంద మోహన్ మాదిగలు అన్నారు. ఛత్రినాక చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీల వర్గీకరణ కోసం 23 సంవత్సరాలుగా మంద కృష్ణమాదిగ నాయకత్వంలో పోరాటం చేస్తున్నామన్నారు. కానీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన బీజేపీ ఇప్పటికైనా తన హామీని నిలబెట్టుకోవాలన్నారు. వర్గీకరణ విషయంలో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు.

అందుకోసం ఇరువురు ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం.రమేశ్ మాదిగ, ఎం.కిష్టమ్మ మాదిగ, దార్ల యాదగిరి మాదిగ, ఎన్.యాదయ్య, ఎం.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

లాంగ్‌మార్చ్‌కు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు

బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న హరినాథ్‌గౌడ్

చాంద్రాయణగుట్ట: సేవ్ ఇండియా చేంజ్ ఇండియా నినాదంతో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న లాంగ్‌మార్చ్ కార్యక్రమానికి నగర ఏఐవైఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్‌గౌడ్, నాయకులు దేవేందర్ , రాజ్‌కుమార్, నరేశ్, దుర్గేశ్ యాదవ్‌లు బుధవారం పాతబస్తీ నుంచి బైక్‌ర్యాలీ నిర్వహించి ఊరేగింపుగా ఉస్మానియా యూనివర్సిటీకి చేరుకున్నారు.

బాబుల్‌రెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలను

అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశ్, సోమ శ్రీనివాస్‌గుప్తా

రాజేంద్రనగర్: బాబుల్‌రెడ్డినగర్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసేవిధంగా చొరవ తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్, టీఆర్ఎస్ నాయకుడు సోమ శ్రీనివాస్‌గుప్తా వినతిపత్రం అందజేశారు. బాబుల్‌రెడ్డినగర్, మార్కండేయ నగర్ ప్రాంతంలో వేలాది మంది నివసిస్తున్నారని, ఇక్కడి నుంచి పిల్లలు హైస్కూల్‌కు వెళ్లాలంటే మైలార్‌దేవ్‌పల్లి వెళ్లాల్సి వస్తుందన్నారు. స్థానికంగానే ఉన్నత పాఠశాల ఉంటే బాగుంటుందని, అందుకోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని బాబుల్‌రెడ్డినగర్ పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయించాలన్నారు.

ఎల్ఈడీ లైట్‌ల ఏర్పాట్ల పరిశీలన

లంగర్‌హౌజ్: జీహెచ్ఎంసీ చేపట్టిన ఎల్ఈడీ లైట్‌ల ఏర్పాట్లు అన్ని ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కార్వాన్ నియోజకవర్గంలో ఎల్ఈడీ లైట్‌లను జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేపట్టింది. ఈ ఏర్పాట్లును బుధవారం టోలిచౌకి, గోల్కొండ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎల్ఈడీ లైట్‌ల ఏర్పాట్లును కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ పరిశీలించారు. ఎల్ఈడీ లైట్‌ల నాణ్యత, వాటి పనితీరుపై అడిగి తెలుసుకున్నారు.

ఫొటో మీది... ప్రచురణ మాది..

మీ ప్రాంతంలోని ఎలాంటి సమస్యలనైనా ఆంధ్రజ్యోతి ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలంటే 9010953101 వాట్సప్ నెంబర్‌కు ఫొటోలతో పాటు మీ పేరు రాసి పంపండి. వాటి పరిష్కారానికి మేము కూడా అధికారులతో మాట్లాడుతాం.

- చార్మినార్ జోన్

తడి, పొడి చెత్త కేంద్రం పరిశీలన

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్‌లో తడి, పొడి చెత్తను వేరుచేయడం, వర్మీ కంపోస్ట్ ఎరువుగా తయారు చేయడం, పొడి చెత్తను ఐటీసీ ద్వారా విక్రయించడం, ఫుడ్‌బ్యాంక్ పెట్టి శానిటేషన్ విభాగంలో పనిచేసే స్వచ్ఛ ఆటోలు, లారీ డ్రైవర్‌లకు అన్నం పెట్టడం లాంటి కార్యక్రమాలను చక్కగా చేపడుతున్నారని గ్రేటర్ కమిషనర్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి అభినందించారు. రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్)లో జీరో వేస్ట్ కమ్యూనిటీస్ అనే అంశంపై రెండురోజుల పాటు నిర్వహిస్తున్న సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ఆయన రాజేంద్రనగర్ సర్కిల్‌లోని తాత్కాలిక చెత్త ట్రాన్స్‌ఫర్ కేంద్రాన్ని పరిశీలించారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు వివిధ ప్రాంతాలనుంచి వస్తున్న ఆహార పదార్థాలను శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి ఇవ్వడానికి ఫుడ్‌బ్యాంక్‌ను ప్రారంభించడం సంతోషకరమన్నారు. దీనివల్ల ప్రతి రోజు కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం స్టేషన్ ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించారు. వాటిలో రెండు చెట్లు ఎండిపోవడాన్ని చూసి ఎందుకలా అయ్యాయని ప్రశ్నించారు. వాటర్ హార్వెస్టింగ్ పిట్‌ను చూసి అధికారులను అభినందించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇళ్లల్లోనుంచి వచ్చే విధంగా, స్వచ్ఛ ఆటోలు వేర్వేరుగానే తీసుకొచ్చేలా ప్రజలకు, స్వచ్ఛ ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించాలన్నారు. కమిషనర్ వెంట రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ.విజయలక్ష్మి, ఏఎంహెచ్ఓ డాక్టర్ పి.పద్మ, శానిటరీ సూపర్‌వైజర్లు కృష్ణకిశోర్, అంజనేయులు ఉన్నారు.

వాటర్ హార్వెస్టింగ్ పిట్‌ను పరిశీలించి కార్మికులకు ఆహారం అందజేస్తున్న గ్రేటర్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి

'శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరం'

ఎస్సై మోజిరాంకు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

చాంద్రాయణగుట్ట: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కె.మనోజ్‌కుమార్ అన్నారు. సిటిజన్ ఫ్రెండ్లీ పోలిసింగ్‌లో భాగంగా బుధవారం లలితాబాగ్ రాఘవేంద్రస్వామి నగర్‌లో ఎస్సై మోజిరామ్ ఫెల్ట్ నీడ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేవలం పోలీస్‌శాఖకు సంబంధించిన సమస్యలే కాకుండా మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ, సీసీ రోడ్లు వంటి సమస్యలను కూడా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కె.మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్‌శాఖపై ఉన్న భయాన్ని వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నేర రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి కమిషనర్ మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ముందుకు సాగుతున్నామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ బస్తీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

బీజేపీ ఉప్పుగూడ డివిజన్ నూతన కమిటీ

చాంద్రాయణగుట్ట: వచ్చేఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికార లక్ష్యంగా ముందుకు సాగాలని బీజేపీ నగర అధికార ప్రతినిధి కౌడి మహేందర్, నగర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మాదిరి చంద్రశేఖర్‌లు అన్నారు. బుధవారం ఉప్పుగూడ డివిజన్ అధ్యక్షుడు పొన్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పాతనగరంలో బీజేపీ బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఉప్పుగూడ డివిజన్ నూతన కమిటీని నియమించారు. ఉప్పుగూడ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడిగా సందీప్, శ్రీనివాస్ యాదవ్, హన్మంత నాయక్, నరేందర్, సురేశ్, ప్రధాన కార్యదర్శులుగా సీహెచ్ శివకుమార్, కె.శ్రీనివాస్, కార్యదర్శులుగా భానుచందర్, శ్రీనివాస్, అశోక్‌కుమార్, కోశాధికారిగా సి.అశోక్‌కుమార్ నియమితులయ్యారు. కార్యక్రమంలో మామిడి కృష్ణ, జె.చిరంజీవి, గడ్డం మహేందర్ పాల్గొన్నారు.

తడి పొడి చెత్తను వేరుచేసి లక్ష గెల్చుకున్న హసీనాబీకి సన్మానం

హసీనాబీను సన్మానిస్తున్న డీఎంసీ రవీందర్‌కుమార్

చార్మినార్: స్వచ్ఛ దూత యాప్ ద్వారా తడిపొడి చెత్తను వేరుచేసినందుకు జీహెచ్ఎంసీ లక్కీ డ్రాలో లక్ష రూపాయలు గెల్చుకున్న హసీనాబీని పాతబస్తీ ప్రజలు ఆదర్శంగా తీసుకొని తడి పొడి చెత్తను వేరు చేయాలని సర్కిల్-7 డీఎంసీ రవీందర్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఏఎంహెచ్ఓ విజయ్‌కుమార్,తలాబ్ చంచలం డివిజన్ కార్పొరేటర్ నస్రీన్‌బేగంతో హసీనాబీ ఇంటికి వెళ్లి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా హసీనాబీ మాట్లాడుతూ, తాను ముందు నుంచి తడి పొడి చెత్తను వేరుగా పెడతానని, దీంతో ఇంట్లో దోమలు వృద్ధి చెందవన్నారు. ఈ విషయంలో కుటుంబ సభ్యులందరూ తనకు సహకరిస్తారన్నారు. తడి పొడి చెత్తను వేరుచేసి ఫొటోలు ఇటీవల జీహెచ్ఎంసీ అందుబాటులోకి తెచ్చిన స్వచ్ఛ దూత యాప్‌లో కుటుంబ సభ్యుల ద్వారా ఫొటోలు పంపించానన్నారు. మంగళవారం జరిగిన లక్కీడ్రాలో తనకు లక్ష రూపాయలు బహుమతిగా అందడం సంతోషంగా ఉందన్నారు. డీఎంసీ మాట్లాడుతూ, మహిళలు తడి పొడి చెత్తను వేరుచేసి ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని, ఈ ఫొటోలను స్వచ్ఛదూత మొబైల్ యాప్‌కు పంపిస్తే బహుమతులు గెల్చుకోవచ్చని సూచించారు.

మంచినీటి రిజర్వాయర్ ప్రారంభం

రిజర్వాయర్ నుంచి నీటి సరఫరాను పరిశీలిస్తున్న మజ్లిస్‌పార్టీ నాయకులు

హసన్‌నగర్: సులేమాన్‌నగర్ డివిజన్‌లోని వాదియె మహమూద్‌లో నూతనంగా నిర్మించిన రిజర్వాయర్ ద్వారా బుధవారం ప్రజలకు మంచినీరు సరఫరా చేశారు. ఈ సందర్భగా మజ్లిస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ నవాజుద్దీన్, మీర్జా రహ్మత్ బేగ్‌లు మాట్లాడుతూ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి రిజర్వాయర్ నిర్మించడం జరిగిందన్నారు. రిజర్వాయర్ నిర్మాణంలో రెండు సులేమాన్‌నగర్, శాస్త్రిపురం రెండు డివిజన్లకు మంచినీటి సమస్య తీరిపోతుందన్నారు. బస్తీల్లో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మజ్లిస్ పార్టీ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో మహ్మద్ తాహెర్, అబ్దుల్ అజీజ్, హిసాముద్దీన్, మహబూబ్‌పటేల్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

ఆలయాలకు రెండోదఫా చెక్కుల పంపిణీ

కార్వాన్: బోనాల పండగ సందర్భంగా ప్రభుత్వం పలు దేవాలయాలకు ఎండోమెంట్ ఆధ్వర్యంలో అందించినటువంటి రెండోదఫా చెక్కులను బుధవారం కార్పొరేటర్ బంగారి ప్రకాష్ ఆలయ నిర్వాహకులకు అందించారు. ప్రభుత్వం ప్రతీ దేవాలయానికి చెక్కులను అందజేయాలన్న సదుద్దేశంతో రెండో దఫాకూడా మొదటి దఫాలో అందనటువంటి వారికి చెక్కులను అందజేసిందని కార్పొరేటర్ బంగారి ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, టీఆర్ఎస్ నాయకులు తూముకుంట అరుణ్, జూపల్లి భాస్కర్, శివరాత్రి రాములు, పప్పీ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను ఉపయోగించే పద్ధతిపై అవగాహన

రాజేంద్రనగర్: గ్రామాలలో, పట్టణాలలో వెలువడుతున్న చెత్తను ఉపయోగకరంగా మార్చడానికి ప్రజలకు అవగాహన కల్పించి వాటిద్వారా వ్యాపారం చేయవచ్చనే భావనను కలిగించినప్పుడు జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ సులభంగా సాధ్యపడుతుందని కేంద్ర ఆర్థికశాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ అరవింద్ మాయారాం అన్నారు. రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ అభివృద్ధి సంస్థ(ఎన్ఐఆర్‌డీపీఆర్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరుగనున్న నేషనల్ కన్‌క్లేవ్ ఆన్ ప్రమోటింగ్ జీరో వేస్ట్ కమ్యూనిటీస్ అనే సదస్సును బుధవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. చెత్తను అనేక రకాలుగా ఉపయోగించుకోవచ్చని, దానిపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు దాన్ని నుంచి వ్యాపారపరంగా లబ్ధిపొందవచ్చనే సూచనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కమిషనర్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు నగరంలో వెలువడుతున్న చెత్త నుంచి ఉపయోగాలను ప్రజలకు వివరించి అటు పర్యావరణానికి ఇటు ఆర్థికపరమైన భారాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రేటర్ పరిధిలో తడి, పొడి చెత్తను ఇండ్లలో నుంచి వేరువేరుగా సేకరించడానికి రెండు బిన్‌లు ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగిందన్నారు. సేకరించిన పొడి చెత్తను ఐటీసీ భాగస్వామ్యంతో వారికి విక్రయించడం జరుగుతుందన్నారు. విక్రయించగా వచ్చిన డబ్బును ఇళ్ల నుంచి చెత్తను సేకరిస్తున్న స్వచ్ఛ ఆటోల డ్రైవర్లకే ఇస్తున్నామన్నారు. దీంతో వారు హుషారుగా తడి, పొడి చెత్తను సేకరించగలుగుతున్నారన్నారు. తడి చెత్తను వర్మీ కంపోస్ట్ ఎరువుగా తయారు చేస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించడానికి బహుమతులను అందజేస్తున్నామన్నారు.

ప్రజలలో తడి, పొడి చెత్తను వేరువేరుగా ఇచ్చే అంశాన్ని అవగాహన కల్పించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ డబ్ల్యుఆర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ సాధించగలిగినప్పుడు పర్యావరణ పరంగా బాగుంటుందని, ప్రభుత్వాలపై కూడా అనేక విధాలుగా భారం తగ్గుతుందన్నారు.

అందుకోసం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సదస్సులో 18 రాష్ట్రాల నుంచి 115 మందిని పిలిచి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. వారికి తమ సంస్థలో చెత్త నుంచి తయారు చేస్తున్న వర్మీ కంపోస్ట్ ఎరువు కేంద్రాన్ని చూపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డీపీఆర్‌కు చెందిన డాక్టర్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్‌లో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ గురించి చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తున్న గ్రేటర్ కమిషనర్ డాక్టర్ జనార్దన్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 9703618721
రాజ్‌కుమార్ : 99859 21389

బీజేవైఎం మీడియా సెల్ జిల్లా కన్వీనర్‌గా అనిల్‌కుమార్

చంపాపేట: బీజేవైఎం రంగారెడ్డి జిల్లా మీడియా సెల్ కన్వీనర్‌గా చంపాపేటకు చెందిన సిల్వేరు అనిల్‌కుమార్ నియమితులయ్యారు. బుధవారం జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బైతి శ్రీధర్‌యాదవ్ చేతుల మీదుగా అనిల్‌కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ, బీజేవైఎం బలోపేతానికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.

ఆహ్లాదం... సాయిరాంనగర్ కాలనీ

- రహదారుల వెంట ఏపుగా పెరిగిన చెట్లు
- పచ్చిక బయళ్లతో పార్కులు

చంపాపేట: విశాలమైన రహదారులు... రహదారుల వెంట ఏపుగా పెరిగిన చెట్లు.. పచ్చని గడ్డితో కళకళలాడుతున్న పార్కులు... ఆ కాలనీలోకి అడుగు పెడితే ఎటుచూసినా ఆహ్లాదమే కన్పిస్తుంది. చంపాపేట డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీ 1992లో ఏర్పడింది. కాలనీలో 245 ప్లాట్లు ఉన్నాయి. కాలనీలో హుడా లేఅవుట్ ప్రకారం 1997లో భవన నిర్మాణాలు చేపట్టారు. కాలనీలో విశాలమైన రహదారులు ఏర్పాటుచేసుకున్నారు.

పచ్చిక బయళ్లతో పార్కులు

కాలనీలో మొత్తం 4 పార్కులున్నాయి. ఇందులో రెండు పార్కులు పూర్తిగా పచ్చిక బయళ్లతో కళకళలాడుతున్నాయి. పూలమొక్కలు, పచ్చని గడ్డి, ఏపుగా పెరిగిన చెట్లతో పార్కులు హరితవనంగా తలపిస్తున్నాయి. నిత్యం పార్కుల్లో ఆయా కాలనీలకు చెందిన వృద్ధులు, యువకులు, మహిళలు నడకతో పాటు వ్యాయామం, యోగా వంటివి చేస్తుంటారు. కాలనీ ఏర్పడినప్పుడు రహదారుల వెంట అసోసి యేషన్ వారు మొక్కలను నాటారు. అప్పుడు నాటిన మొక్కలే నేడు వృక్షాలుగా దర్శనమిస్తున్నాయి.

పచ్చని గడ్డి, చెట్లతో కళకళలాడుతున్న పార్కు, కాలనీలో ఏర్పాటు చేసిన హుడా లేఅవుట్ బోర్డు

సీనియర్ సిటిజన్స్‌కు వేదికగా...

సాయిరాంనగర్ కాలనీకి రెండు అసోసియేషన్లు ఉన్నాయి. ఒకటి సాయిరాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్. అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, మరొకటి సీనియర్స్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్. ఆధ్యక్షు డిగా కంచర్ల యాదగిరిరెడ్డి కొనసాగుతున్నారు. సీని యర్ సిటిజన్ల కాలక్షేపానికి పార్కు వేదికగా మారింది. సాయంత్రం వేళల్లో భాగవతం, పారా యణం, ప్రాణాయామం, యోగా, నడకకు వినయోగిస్తున్నారు.

కాలనీలో రహదారిపై ఏపుగా పెరిగిన చెట్లు

కాలనీలో ప్రముఖుల నివాసాలు

సాయిరాంనగర్ కాలనీలో ఉన్నతస్థాయి ఉద్యో గులతో పాటు పదవీ విరమణ పొందిన పలువురు ఉద్యోగులు ఉంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో ఇంజనీర్ ఇన్ ఛీఫ్‌గా పనిచేస్తున్న ధన్ సింగ్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ రఘునాథ్‌రావు, రిటైర్డ్ ఐఏఎస్ ఎల్లప్పతో పాటు పలు డిపార్టుమెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎందరో ఉన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల దానం

సాయిరాంనగర్ కాలనీలో సబ్‌స్టేషన్ నిర్మిస్తామంటే కాలనీ వాసులు సుమారు 3000ల గజాల స్థలాన్ని ఉచితంగా అందజేశారు. 33/11కేవి విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు ట్రాన్స్‌కో ఏఈ, ఏడీఈ, డీఈ కార్యాలయాలు చంపాపేట పేరుతో కొనసాగుతున్నాయి. సబ్‌స్టేషన్ పక్కనే కాలనీ వాసులు శ్రీ కోదండ రామాలయ దేవస్థానాన్ని ఏర్పాటు చేసుకొని నిత్యపూజలు కొనసాగిస్తున్నారు. కాలనీలోని రహ దారులు, పార్కులు పచ్చదనంతో కళకళలాడుతూ అహ్లాదకరమైన వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

అండర్‌గ్రౌండ్ కేబుల్ వేయాలి

సాయిరాంనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలి. రహదారుల వెంట చెట్లు ఏపుగా పెరిగాయి. విద్యుత్ వైర్లకు అడ్డంకిగా మారాయని తరచూ చెట్ల కొమ్మలు నరికివేస్తున్నారు. చెట్లను కాపాడాలని, మొక్కలు పెంచాలని ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది.

-కృష్ణారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

సీనియర్ సిటిజన్‌లకు భవనం నిర్మించాలి

సాయిరాంనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్‌లకు విశాలమైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. వృద్ధుల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయాలి.

-కంచర్ల యాదగిరిరెడ్డి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

ట్రంక్‌లైన్ ఏర్పాటు చేయాలి

సాయిరాంనగర్ కాలనీలోకి వరదనీరు రాకుండా అడ్డుకట్ట వేయాలి. కాలనీలోకి పై ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో పాటు డ్రైనేజీ నీటితో ఇబ్బందులకు గురవుతున్నాం. ట్రంక్‌లైన్ ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలి.

-కృపాకర్‌రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షుడు

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మధార్‌సాహెబు

సదస్సులో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మధార్‌సాహెబు

ఎల్‌బీనగర్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మధార్ సాహెబు అన్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యా ర్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసి తప్పు చేసినా, తెలియక చేసిన శిక్షార్హులవుతారన్నారు. ఒక సారి శిక్షకు గురైతే భవి ష్యత్తు అంధకారమవుతుందన్నారు. బాల్య వివాహాలు చేసుకోకూడదని బాలకార్మికులుగా పనిచేయకూడదని ఆయన సూచించారు. లైసెన్సు లేకుండా మోటారు సైకిల్ నడపకూడదన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో విద్యనభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తల్లి దండ్రులు, గురువులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. మత్తుపదార్థా లకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ దుష్పరిణామాలను వివరించారు. సదస్సు లో సీనియర్ న్యాయవాదులు సత్యనారా యణరెడ్డి, శ్యామలాదేవి, విజయలక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

● తొట్టెల ఊరేగింపు...

సరూర్‌నగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్ కాలనీలోని ఎల్లమ్మ ఆలయం నుంచి తొట్టెల ఊరేగింపు ఘనంగా జరిగింది. సిరిపంగి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపులో కాంగ్రెస్ మహేశ్వర నియోజకవర్గ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, పోలె రాజశేఖర్, పెద్దపూర సైదులు, ఇమ్రాన్, సతీష్, సుజిత్, వినోద్‌కుమార్, మహేష్ యాదవ్, రాజు పాల్గొన్నారు. -ఎల్‌బీనగర్

● రిలే నిరాహారదీక్ష...

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలో మలక్‌పేట ఇన్‌చార్జి యాదయ్య, సీనియర్ నాయకులు ఉప్పలయ్య, దామోదర్, కల్యాణ్ తదితరులు బుధవారం ముసారాంబాగ్‌లోని సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నరేందర్ స్పష్టం చేశారు.

-చాదర్‌ఘాట్

బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘానికి స్థలం కేటాయించండి

బీసీ తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

ఎల్‌బీనగర్: తెలంగాణ బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘానికి స్థలం కేటాయించాలని తెలంగాణ బీసీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నను కలిసిన ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన జూనియర్ న్యాయవాదులకు మూడు సంవత్సరాల పాటు నెల రూ. 8000 వేతనం చెల్లించాలని సీనియర్ న్యాయవాదులకు నెలకు రూ. 10000 పింఛన్ ఇవ్వాలన్నారు. న్యాయవాదులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. న్యాయవాదుల కొరికలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారని కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భూపాల్‌రాజ్, రావుల మల్లేష్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వర్ రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జోగు రామన్నకు వినతిపత్రం అందజేస్తున్న జూపల్లి కృష్ణ

గుర్తుతెలియని మహిళ మృతి

సంతోష్‌నగర్: సోమవారం సాయంత్రం గుర్తు తెలియని మహిళ సంతోష్‌నగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద పడిపోయి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మహిళను వైద్య పరీక్షల కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి వయస్సు 45ఏళ్లు ఉంటుందని పోలీసులు బావిస్తున్నారు.

కేసును సంతోష్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

సరూర్‌నగర్, ఆర్‌కేపురం, లింగోజిగూడ	99854 11064	చంపాపేట, కర్మన్ ఘాట్	9666809700
గడ్డిఅన్నారం, చైతన్యపురి	99854 11565	సంతోష్‌నగర్, రక్షాపురం	8712127489
సైదాబాద్, అక్బర్‌బాగ్, మాదన్నపేట, ఐఎస్‌సదన్	99854 04043	కొత్తపేట	9848632021
బడంగ్‌పేట, మీర్‌పేట, జిల్లెల్లగూడ	94407 83545	మన్సూరాబాద్, నాగోల్	9490747807
ఆజంపుర, చాదర్‌ఘాట్, మలక్‌పేట, ముసారాంబాగ్	99850 04556	వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	9985410133/9391912999

● ఇంద్రప్రస్థ కాలనీ పార్కులో బోరు ఏర్పాటు

ఇంద్రప్రస్థ కాలనీ పార్కులో బుధవారం బోరుబావి ఏర్పాటు పనులను ఐఎస్‌సదన్ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్‌రెడ్డి ప్రారంభించారు. డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అశోక్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శంకరాచారి, భాస్కర్‌రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. -సైదాబాద్

● ఎస్ఎస్‌రెడ్డినగర్‌లో హరితహారం

బడంగ్‌పేట నగర పంచాయతీలోని అల్మాస్‌గూడ 7వ వార్డులోని ఎస్ఎస్‌రెడ్డినగర్ కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన హరితహారంలో చైర్మన్ సామ నర్సింహాగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక కౌన్సిలర్ సంరెడ్డి స్వప్నావెంకట్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటినీరుపోశారు. ఇన్‌చార్జి కమిషనర్ వెంకటేశం, కోఆప్షన్ సభ్యుడు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు. - సరూర్‌నగర్

● బడంగ్‌పేట పాఠశాలలో..

బడంగ్‌పేటలోని ప్రభుత్వపాఠశాల ఆవరణలో బుధవారం టీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, రఘుపతి, మౌలానా, లాలాగౌడ్,. జంగయ్య, యాదయ్య, మహేశ్, రాజు, సురేశ్, లింగంయాదవ్, పాల్గొన్నారు. - సరూర్‌నగర్

రోడ్డుపై మందుబాబు హంగామా

చంపాపేటలో తాగుబోతు వీరంగం

సైదాబాద్: చంపాపేట ప్రధానరహదారిపై సుమారు అరగంట పాటు ఓ తాగుబోతు వీరంగం సృష్టించాడు. ట్రాఫిక్ జామ్‌తో రోడ్డుపై ఆగిన ఓ స్కూల్ బస్సు టైరు ముందు అడ్డంగా పడుకున్నాడు. డ్రైవర్ బస్సు దిగొచ్చి తాగుబోతును పక్కకులాగాడు. దీంతో ఆగ్రహించిన తాగుబోతు రాయితో బస్సు అద్దం పగులగొట్టాడు. పగిలిన అద్దాలతో చేతికి గాయం చేసుకున్నాడు. సుమారు అరగంట పాటు రోడ్డుపై వీరంగం సృష్టించిన తాగుబోతు అనంతరం ఫుట్‌పాత్‌పై నిద్రలోకి జారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతనిని ఆదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు.

కల్తీ వ్యాపారులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ

సైదాబాద్: కల్తీ వ్యాపారుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, కల్తీని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నగరమాజీ డిప్యూటీమేయర్ జి.సుభాష్‌చందర్జీ సూచించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే సమస్య ఏర్పడిందన్నారు. జీహెచ్ఎంసీలో ఖాళీగా ఉన్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. మార్కెట్‌లలో తనిఖీలు చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానం పరికరాలను అందజేసి అక్కడే కల్తీని గుర్తుపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ చేస్తూ పట్టుబడిన వ్యాపారులపై భారీ జరిమానాలు విధించాలని చెప్పారు. ముఖ్యంగా ప్రధాన మార్కెట్లలో ప్రచారం నిర్వహించి ప్రజల్లో కల్తీపై అవగాహన కల్పించాలని కోరారు. కల్తీ ఆహార పదార్థాలను నియంత్రించేందుకు సమష్టిగా పోరాడాలని అన్నారు. ప్రజలు కూడా తమ బాధ్యతలు గుర్తించాలని ఆంధ్రజ్యోతికి సుభాష్‌చందర్జీ ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి: చట్టాల్లో లొసుగులు ఉండటం వల్లనే కల్తీలు పాల్పడుతున్నారనే ఆరోపణలపై మీ స్పందన ఏమిటి?

సుభాష్‌చందర్జీ: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 1954 కల్తీనిరోధక చట్టంలో అనేకలొసుగులు ఉన్నాయి. నేటి పరిస్థితులకు అనుగుణంగా కొత్తచట్టాలు రూపొందించాలి. శిక్షలు కఠిన తరం చేయాలి. కల్తీ వ్యాపారుల ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. కేసులను సత్వరమే పరిష్కరించడానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయియాలి. శిక్షలు కఠినంగా లేకపోవడం వల్ల అక్రమార్కులు జైలు నుంచి విడుదలై తిరిగి కల్తీకి పాల్పడుతున్నారు.

ఇంటర్వ్యూ...

ఆంధ్రజ్యోతి: నిత్యావసర, ఆహార పదార్థాల కల్తీ నివారణలో మీరు ఎలాంటి సూచనలు చేస్తారు?

సుభాష్‌చందర్జీ: కల్తీ నివారణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను అమలుచేయడానికి అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో కల్తీ చేసేవారిపై దాడులు నిర్వహించాలి. ప్రజలు తినే ఆహార పదార్థాలను కల్తీ చేసే వారు ఎంతటి వారైనా వారిని జైలుకు పంపి కఠినంగా శిక్షించాలి.

ఆంధ్రజ్యోతి: కల్తీపై ప్రజల్లో ఎలాంటి చైతన్యం తీసుకొస్తే బాగుంటుంది?

కార్పొరేటర్: కల్తీపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వం ఇందుకోసం కొంత బడ్జెట్ కేటాయించి కార్యక్రమాలు నిర్వహించాలి. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములనుచేయాలి. టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయాలి. అధికారులు దా డులు చేయడానికి ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయాలి. ప్రజలు నాణ్యమైన ఆహార వస్తువులను కొనుగోలు చేయాలి.

ఆంధ్రజ్యోతి: కల్తీని పూర్తి స్థాయిలో నివారించాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

సుభాష్‌చందర్జీ: కల్తీ వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి. సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి ఎప్పటికప్పుడూ మార్కెట్‌లలో దాడులు చేస్తూ కల్తీదారుల్లో భయం పుట్టించాలి. వారికి బెయిల్ రాకుండా కేసులు నమోదు చేయాలి.

ఆంధ్రజ్యోతి: కల్తీలపై మాజీ డిప్యూటీ మేయర్‌గా ప్రజలకు ఇచ్చే సూచనలు, జాగ్రత్తలు ఏమిటి?

సుభాష్‌చందర్జీ: తక్కువ ధరకు ఇస్తున్నారని కల్తీ వస్తువులను కొనుగోలు చేయవద్దు. నాణ్యమైన వస్తువులనే కొనుగోలు చేయాలి. వస్తువుపై ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమందించాలి. కల్తీలపై ముఖ్యంగా బస్తీల్లో అవగాహన కల్పించాలి. కల్తీలను గుర్తించే విధంగా ఆధునిక ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలి. ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే కల్తీని నివారించవచ్చు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు

గుడుంబా వ్యాపారం మానేసిన వారికి పునరావాసం

● ఒక్కొక్కరికి 2 లక్షల ఆర్థిక సాయం ● చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే తీగల

సరూర్‌నగర్ : గతంలో గుడుంబా వ్యాపారం చేసి, ఎక్సైజ్ అధికారుల కౌన్సెలింగ్‌తో తమ నడవడిక మార్చుకుని, సొంత వ్యాపారంపై ఆసక్తి కనబరిచిన పలువురికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసింది. గుడుంబా పునరావాస పథకంలో భాగంగా సరూర్‌నగర్ అర్బన్ డివిజన్‌లోని ఎన్‌టీఆర్‌నగర్, భగత్‌సింగ్‌నగర్ తదితర ప్రాంతాలకు చెందిన 17 మందికి ఒక్కొక్కరికి రూ.2లక్షలు చొప్పున మొత్తం రూ.34లక్షలు మంజూరయ్యాయి. బుధవారం సరూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి చెడు కలిగించే గుడుంబా వ్యాపారాన్ని విడనాడడం చాలా మంచి పరిణామమని అన్నారు. భవిష్యత్‌లో మళ్లీ గుడుంబా జోలికి వెళ్లకుండా, ప్రభుత్వం అందజేసిన ఆర్థిక సాయంతో మంజూరైన స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ఎంపీపీ తీగల విక్రమ్‌రెడ్డి, కార్పొరేటర్ అనితాదయాకర్‌రెడ్డి, బడంగ్‌పేట నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహాగౌడ్, ఎంపీడీవో ప్రశాంతి, ఈవోఆర్డీ స్మిత, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు అంకిరెడ్డి, బేర బాలకిషన్, ఎక్సైజ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

మహిళలకు తులసి మొక్కలను పంపిణీ చేస్తున్న విఠల్‌రెడ్డి

ప్రతి వీధినీ పచ్చదనంతో నింపాలి : కార్పొరేటర్

దిల్‌సుఖ్‌నగర్: ప్రతివీధినీ పచ్చనిచెట్లతో నింపాలని చైతన్యపురి కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం చైతన్యపురి డివిజన్‌లోని సాయినగర్ కాలనీలో శారదమహిళా మండలి మహిళలకు ఆయన తులసి మొక్కలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహిళలు మొక్కలు పెంచేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో శారదమహిళామండలి సభ్యులు సామిత్రమ్మ, భాగ్యశ్రీ, సుధ, బ్రమరాంబ, సమితిరాణి పాల్గొన్నారు.

ముసారాంబాగ్ బ్రిడ్జి నుంచి గోల్నాకా బ్రిడ్జి వరకు ఉన్న మూసీ సమాంతర రోడ్డును బుధవారం జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ జోనల్ కమిషనర్ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి మలక్‌పేట సర్కిల్-6 ఈఈ గౌస్ మోహీయుద్దీన్‌తో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల తాకిడికి తారు రోడ్డు కొట్టుకుపోయి అధ్వానంగా తయారైనందున తక్షణమే మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఈఈని ఆదేశించారు. - చాదర్‌ఘాట్

నేడు పొదుపు మహిళా సంఘాలకు రుణాల పంపిణీ

బర్కత్‌పుర: నల్లకుంట డివిజన్‌లోని నర్సింహాబస్తీలోని కమ్యూనిటిహాల్‌లో పొదుపు మహిళా సంఘాలకు రుణాలను అంబర్‌పేట ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు పంపిణీ చేస్తారని బీజేపీ డివిజన్‌అధ్యక్షుడు శ్యామ్‌రాజ్ ముదిరాజ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా న్యూనల్లకుంటలోని శ్రీరామ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్నం 12 గంటలకు నోట్‌బుక్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.

లెనిన్‌నగర్.. చెత్తమయం!

- పేరుకుపోయిన చెత్త కుప్పలు
- హరితహారంపైనే అధికారుల శ్రద్ధ

కట్ట మైసమ్మ ఆలయం ఎదుట పేరుకుపోయిన చెత్త, పందుల స్వైరవిహారం

సరూర్‌నగర్: మీర్‌పేట మునిసిపాలిటీలోని పలు ప్రాంతాలు చెత్తమయంగా మారుతున్నాయి. 'స్వచ్ఛ మీర్‌పేట' పేరుతో చేపట్టే కార్యక్రమాలు ప్రచారార్భాటంగానే మిగిలిపోతున్నాయి తప్ప పరిశుభ్రత మాత్రం మచ్చుకైనా కానరావడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మునిసిపాలిటీలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లతో చెత్తను ఎప్పటికప్పుడు తరలించాల్సి ఉండగా, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించడంలేదు. సదరు ట్రాక్టర్లను హరితహారం కార్యక్రమంలో తిప్పుతూ, చెత్త సంగతిని పక్కన పడేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా లెనిన్‌నగర్ కట్టపై పేరుకుపోయిన చెత్త కుప్పలే అధికారుల పనితీరుకు కొలమానంగా నిలుస్తున్నాయి.

ఆలయం ఎదురుగా అధ్వానం

లెనిన్‌నగర్‌లోని కట్ట మైసమ్మ ఆలయం వద్ద పరిస్థితి దారుణంగా ఉంటోంది. గత ఆదివారం బోనాల జాతర ఉన్నప్పటికీ ఇక్కడ పారిశుధ్య పనులు మాత్రం చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నామమాత్రంగా ఇద్దరు కార్మికులు వచ్చి, రోడ్డు మీద ఉన్న చెత్తను ఓ చోట కుప్ప చేసి వెళ్లారని, మిగతా చెత్తంతా అక్కడే ఉందని భక్తులు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను ఎత్తివేయాల్సి ఉండగా, అధికారులు ఆ దిశలో చర్యలు చేపట్టకపోవడంతో సమస్య అలాగే నానుతోంది. కట్ట మైసమ్మ ఆలయం వద్ద బుధవారం సైతం ఆదివారంనాటి దుస్థితే కనిపించడం గమనార్హం!

పందులకు ఆవాసంగా చెత్త కుప్పలు

లెనిన్‌నగర్, ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీ, ప్రశాంత్‌నగర్, మురళీకృష్ణానగర్, రైతుబజార్ తదితర ప్రాంతాల్లోని చెత్త కుప్పలు పందులకు ఆవాసంగా మారుతున్నాయి. గుంపులకొద్దీ పందులు చెత్తపై తచ్చాడుతూ పరిస్థితి తీవ్రతను మరింత పెంచుతున్నాయి. పందుల బెడదను నివారించాలని స్థానికులు ఎన్నోసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదు. ట్రాక్టర్ల కొద్దీ చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.

'చెత్త' ట్రాక్టర్లు 'హరితహారం'లో బిజీ

కేవలం చెత్తను తరలించడానికే ఉపయోగించాల్సిన ట్రాక్టర్లను హరితహారం కార్యక్రమానికి వినియోగిస్తున్నారు. దీంతో చెత్త సమస్య తీవ్ర రూపందాలుస్తోంది. అందుబాటులో ఉన్న ట్రాక్టర్లు రోజూ చెత్తను తరలిస్తేనే పరిస్థితి అంతంత మాత్రం ఉంటుందని, ఇప్పుడు కనీసం వారానికోసారి కూడా తరలించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు ఇకనైనా లెనిన్‌నగర్, పరిసర కాలనీల్లో చెత్త సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..

లెనిన్‌నగర్ కట్టమైసమ్మ ఆలయం వద్ద, పోచమ్మ గుడి వద్ద, రక్త మైసమ్మ ఆలయం వద్ద బోనాల సందర్భంగా పారిశుధ్య పనులు చేపట్టాల్సిందిగా అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదు. దీంతో భక్తులు తీవ్రఇబ్బందులకు గురయ్యారు. చెత్తకుప్పలు, వాటిపై తిరిగే పందుల వల్ల పరిసరాలు దుర్గంధంగా మారినా అధికారులు స్పందించడంలేదు. బోనాలరోజు ఇద్దరు మహిళా కార్మికులే వచ్చి మీద మీద ఊడ్చివెళ్లారు తప్ప చెత్తను మాత్రం తరలించలేదు. ఇప్పటికీ పరిస్థితి అలాగే ఉంది. ఇదేం మునిసిపాలిటీయో.. వీళ్లేం అధికారులో అర్థం కావడంలేదు. ఎమ్మెల్యే సొంత గ్రామంలోనే పరిస్థితి ఇలా ఉంటే ఎలా?

- దిండు రాజుగౌడ్,
కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్

పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం..

చెత్త సమస్యపరిష్కారానికి చర్యలుతీసుకుంటాం. ట్రాక్టర్లను పూర్తిగా హరితహారం కోసం వాడుకోవడంలేదు. ఎప్పుడో ఒకసారి మొక్కలు తీసుకురావడానికి, గుంతలు తవ్వడానికే వాడుతున్నాం. పారిశుధ్య విభాగాన్ని కమిషనర్ గారే పర్యవేక్షిస్తున్నారు. ఈ రోజు మేడమ్ లీవ్‌లో ఉన్నారు. గురువారం ఆమె దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- రామ్మోహన్‌రావు, ఏఈ,
మీర్‌పేట

ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలనీ రోడ్డుపై ఇదీ దుస్థితి

పేరుకుపోయిన చెత్తకుప్పలు

జ్యోతి వారధి

చంపాపేట డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉన్నాయా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

చంపాపేట సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉన్నాయా...? లోఓల్టేజీ సమస్య ఉందా...? కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయా...? కరెంట్ సరఫరా సరిగా ఉండటంలేదా...? డబ్బులు చెల్లించి దరఖాస్తు చేసినా కరెంట్ మీటర్లు సకాలంలో ఇవ్వడంలేదా..? ఫిర్యాదు చేసినా అధికారులు, సిబ్బంది స్పందించడం లేదా...? అయితే ఆంధ్రజ్యోతి వారధికి మీ సమస్య చెప్పండి. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం.

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు

చంపాపేట సబ్‌డివిజన్ పరిధిలోని చంపాపేట, లెనిన్‌నగర్, నందనవనం సెక్షన్ పరిధిల్లోని అన్ని ప్రాంతాల ప్రజలు ఫోన్ చేసి సమస్యను తెలియజేయవచ్చు.

తేదిలు : ఈ నెల 3 (గురువారం)
సమయం : ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు
మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నంబరు : 9666809700
mail: ajdsnr123 @gmail.com

లోకల్ గైడ్
localguide

సరూర్‌నగర్ రైతు బజార్‌లో ధరలు

టమాట (లోకల్) 43-00, టమాట (618) 43-00, వంకాయ 33-00, బెండకాయ 33-00, పచ్చిమిర్చి 43-00, కాకరకాయ 28-00, బీరకాయ 23-00, క్యాలీఫ్లవర్ 28-00, క్యాబేజీ 11-00, క్యారెట్ 48-00, దొండకాయ 23-00, ఆలుగడ్డ 14-00, ఉల్లిగడ్డ 15-00, గోకరకాయ 33-00, దోసకాయ 23-00, సొరకాయ (1)15-00, పొట్లకాయ(1)18-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 53-00, చామగడ్డ 28-00, ములగకాడ 33(కేజీ), కందగడ్డ 25-00, బీట్‌రూట్ 25-00, కీర 16-00, ఫ్రెంచ్‌బీన్స్ 43-00, క్యాప్సికమ్ 38-00. **గమనిక :** ఈ రోజు ఉదయం 9 గంటల వరకే ఈ ధరలు అమలులో ఉంటాయి. (ఎల్‌బీనగర్)

డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత ఉండాలి : కార్పొరేటర్

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సామ రమణారెడ్డి

చంపాపేట: జీహెచ్‌ఎంసీ నిధులతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతగా చేయాలని కార్పొరేటర్ సామ రమణారెడ్డి కోరారు. చంపాపేట డివిజన్ రెడ్డికాలనీలో రూ.6.30 లక్షలతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం కార్పొరేటర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో కాలనీవాసుల సహకారం ఎంతో అవసరమన్నారు. మంత్రులు పట్నం మహేందర్‌రెడ్డి, కేటీఆర్, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య సహకారంతో డివిజన్‌ను మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘుమారెడ్డి, ప్రధాన కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, వార్డు సభ్యులు ముడుపు రాజిరెడ్డి, గంగబాబు, నాయకులు సామ సురేందర్‌రెడ్డి, సామ వంశీధర్‌రెడ్డి, గుణశేఖర్, మాతంగి నర్సింహ, కాలనీవాసులు శ్యామ్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, జనార్దన్, నగేష్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే కఠినచర్యలు : స్వర్ణలతారెడ్డి

సైదాబాద్: సైదాబాద్ డివిజన్‌లో అభివృద్ధి పనుల అమలులో పారదర్శకత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి హెచ్చరించారు. బుధవారం జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ డీఈ రాధిక, ఏఈ మల్లికార్జున్‌లతో కలిసి పూసలబస్తీలో అభివృద్ధి పనులను ఆమె పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
రాజు :9985402786

బీజేపీ డివిజన్ అధ్యక్షుడిగా పులి రాంమోహన్

యూసుఫ్‌గూడ: యూసుఫ్‌గూడ బీజేపీ డివిజన్ అధ్యక్షుడిగా వెంకటగిరికి చెందిన పులి రాంమోహన్ బుధవారం నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ నగర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు రాంమోహన్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసి తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడతానని అన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

యూసుఫ్‌గూడ: వెంకటగిరిలోని వీరాంజనేయస్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసే కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. వెంకటగిరిలో 53 ఏళ్ల క్రితం 1964లో వీరాంజనేయస్వామి ఆలయం నిర్మించారు. కాలక్రమంలో ఈ ఆలయ ప్రాంగణంలో కాశీవిశ్వనాథ సమేత అన్నపూర్ణాదేవి ఆలయం, నవగ్రహాలు, అయ్యప్ప ఆలయం, శ్రీకృష్ణ ఆలయాలు నిర్మించారు. స్థలాభావం కారణంగా ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కె.సుదర్శన్‌రావు, అధ్యక్షుడు నర్సింగరావు, సభ్యులు శ్రీశైలంయాదవ్, శ్రీనివాస్, వేణుగోపాల్, భీమేందర్ సింగ్, రామాంజనేయులు, నారాయణ, పులిరాం, జ్ఞానేశ్వర్‌లు నిర్ణయించి బుధవారం శంకుస్థాపన చేశారు. వేడుకలో ఎమ్మెల్యే మాగటి గోపీనాథ్ పూజలు నిర్వహించారు. యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్, టీఆర్‌ఎస్ నేతలు మురళీగౌడ్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బసవరాజు, పెరుకరవి, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డికి అభినందనలు

ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డిని అభినందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

యూసుఫ్‌గూడ: ఉత్తమ ఇన్‌స్పెక్టర్‌గా అవార్డు అందుకున్న జూబ్లీహిల్స్ సీఐ సామల వెంకటరెడ్డికి స్రవంతినగర్ వెల్‌ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు బుధవారం తెలిపారు. పశ్చిమ మండలంలో ఉత్తమ సేవలందించినందుకు సీఐ వెంకటరెడ్డి, డీఐ ముత్తు, ఎస్సై విజయకుమార్ అవార్డులు అందుకున్నన్నారు. అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బోజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్‌రెడ్డి, సభ్యులు జి.శ్రీనివాసరావు, వీరేందర్, పాండురంగం, గోపాల్‌గౌడ్ జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి, సిబ్బందిని అభినందించారు.

చెట్లు పెంచుదాం.. వర్షాలు రప్పిద్దాం

మొక్కలు నాటుతున్న హబీబాసుల్తానా, టీఆర్‌ఎస్ నాయకులు

బోరబండ: మొక్కటు నాటి చెట్లు పెంచితే వర్షాలు సకాలంలో కురుస్తాయని డిప్యూటీ మేయర్ సతీమణి హబీబాసుల్తానా అన్నారు. హరితహారంలో భాగంగా పెద్దమ్మనగర్‌లో టీఆర్‌ఎస్ నాయకులతో కలసి ఆమె మొక్కలు బుధవారం నాటారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ఎం సరళ, చికోటి కవిత, సుకన్య, ఎం.పద్మ, నేతలు షర్మిలాజాదవ్, వేముల వీరేషం, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రాంభూపాల్‌రావు, రవీందర్‌నాయుడు, ధనలక్ష్మి, చంద్రకళ పాల్గొన్నారు.

లోకల్ గైడ్
localguide

జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాలు

వెంగళరావునగర్: జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాల గురించి పోలీసులకు సమాచారం అందించవచ్చు.

ఎ.వెంకటేశ్వరరావు	డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
నోముల మురళి	ఏసీపీ, బంజారాహిల్స్	9490616575
ఎస్.వెంకట్‌రెడ్డి	ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616585
ముత్తు	డిటెక్టివ్ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616191
డి.శ్రీను	డీఎస్సై, జూబ్లీహిల్స్	7382296582
ఎస్.విజయ్‌కుమార్	ఎస్సై, పరిపాలన విభాగం	9490616145

వృథాగా స్కూలు భవనం

- విద్యాశాఖ వద్దంటున్నా ముప్పై లక్షలు ఖర్చుచేశారు
- నాలుగేళ్లుగా మందుబాబులకు అడ్డాగా మారిన వైనం
- బండారు బాల్‌రెడ్డినగర్‌లో నిరుపయోగంగా మారిన భవనం

బంజారాహిల్స్: క్షణాల్లో లక్షల నిధులు మంజూరై... ఆరు నెలల్లో ఎంతటి పనులైనా పూర్తవ్వడం చూశారా? పాలకులు తలుచుకుంటే ఇది సాధ్యమే. వారికి పని మీద మనసు పడితే ఇలాంటి అద్భుతాలు ఎన్నైనా చేయగలుగుతారు. ప్రజా అవసరంతో సంబంధం ఉండదు. తమ ఆధ్వర్యంలో పనులు చేయడమే వారికి ముఖ్యం.... దీని వెనుక పరమార్థం ఏమున్నా ప్రజా ఖజానాకు మాత్రం తూట్లు పొడుస్తున్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ బండారు బాల్‌రెడ్డినగర్‌లో ఇదే జరిగింది. విద్యాశాఖ అవసరం లేదంటున్నా నిధులు ఉన్నవి కాబట్టి అప్పటి పాలకులు వాటిని ఎలాగైనా ఖర్చు చేయాలని ఏకంగా కొత్త పాఠశాల కోసం 30 లక్షలు ఖర్చు చేశారు. కేవలం ఎనిమిది నెలల్లో పనులు పూర్తి చేశారు. అక్కడ స్కూల్ అవసరం లేకున్నా ఆగమేఘాల మీద పనులు పూర్తి చేసి ఇప్పుడు దాన్ని నిరుపయోగంగా వదిలేశారు.

ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ భవనం మందుబాబులకు, సంఘ విద్రోహ శక్తులకు అడ్డాగా మారింది. చీకటి పడగానే ఇందులో జరిగే కార్యకలాపాలతో స్థానికులు బెంబేలెత్తి పోతున్నారు. 30 లక్షల ప్రజాధనం వృథా అవుతున్నా అధికారులు, ఇప్పటి పాలకులు చోద్యం చూస్తున్నారే తప్ప దాన్ని సద్వినియోగపర్చుకునేందుకు ప్రయత్నాలు చేయడం లేదు.

సర్వశిక్ష అభియాన్ నిధులతో....

బండారు బాల్‌రెడ్డినగర్, వినాయకనగర్ బస్తీలో కలిసే ఉంటాయి. ఇక్కడ బస్తీల విద్యార్థుల కోసం వినాయక నగర్‌లో ఓ పాఠశాల ఉంది. దాదాపు మూడు వందల మంది విద్యార్థులు చదువుతున్నారు. 2013లో సర్వశిక్ష అభియాన్ కింద స్కూల్ భవనం నిర్మించేందుకు నిధులు అప్పటి మంత్రి దానం నాగేందర్ వద్ద మిగిలిపోయాయి. నిధులు వెనక్కి వెళితే తిరిగి రావని స్కూల్ భవనం కోసం స్థలం అన్వేషించారు. బండారు బాల్‌రెడ్డినగర్‌లో 250 గజాల ఖాళీ స్థలం ఉండటంతో అందులో భవనం నిర్మించాలని నిర్ణయించారు. దీనికి విద్యాశాఖ అక్కడ పాఠశాల

భవనంలో ఖాళీ మద్యం బాటిళ్లు

నిర్మించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇది వినిపించుకోకుండా అప్పటి పాలకులు 30 లక్షల నిధులు మంజూరు చేసి పనులను గుత్తేదారుకు అప్పగించారు. ఎనిమిది నెలల్లోనే నాలుగంతస్తుల భవన నిర్మాణం పూర్తయింది. ఇందులో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని పాలకులు ప్రకటించారు. ఇంతలో రాష్ట్ర విభజన జరగడం, ఎన్నికలు రావడంతో ఈ భవనం గురించి నేతలు మరిచిపోయారు.

నిరుపయోగంగా ఉన్న భవనం

మందుబాబులకు అడ్డాగా....

భవనం గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో రాత్రి కాగానే మందుబాబులు భవనంలోకి వచ్చి చేరుతున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు పీకల దాకా తాగి అక్కడే తూలి పడిపోతున్నారు. కొంత మంది బస్తీకి చెందిన పిల్లలు మరుగుదొడ్ల కింద భవనంలో గదులను ఉపయోగించుకుంటున్నారు. దీంతో భవనం చుట్టు పక్కల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ భవనంలో పాఠశాల లేదా ఆసుపత్రిని నెలకొల్పాలని స్థానికులు మంత్రులకు వినతి పత్రాలు సమర్పించినా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఫిలింనగర్‌లో సరైన ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో ఇక్కడ ఏర్పాటు చేస్తే పేదలకు మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

త్వరలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు

వెంగళరావునగర్: పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయనున్నట్లు వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. బుధవారం జవహర్‌నగర్ మసీదుగడ్డ నూర్ హైస్కూల్ ఎదురుగా శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలను ఆయన బుధవారం పరిశీలించారు. శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటుచేస్తామని, విద్యుత్ స్తంభాల వద్ద మరమ్మతులు చేపడతామని అన్నారు. ఆయన వెంట విద్యుత్ శాఖ ఏఈ మధురంజన్, నాయకులు సమద్, బాబర్, కుటుంబరావు, రూప, తదితరులు ఉన్నారు.

సీఎం క్యాంపు కార్యాలయం ఎదుట ఏఎన్‌ఎంల ఆందోళన

సోమాజిగూడ: వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అదనపు ఏఎన్‌ఎంలు, ఎంపీహెచ్‌ఎ(ఎఫ్)లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పూర్తి స్థాయి వేతనం చెల్లించాలని తెలంగాణ అదనపు ఏఎన్‌ఎంస్(యూరోపియన్ కమిషన్) కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. గడిచిన 14 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి కాంట్రాక్టు అదనపు ఏఎన్‌ఎంలు, ఎంపీహెచ్‌ఎ(ఎఫ్)లు ముఖ్యమంత్రి కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. 2002లో ప్రభుత్వం నిర్వహించిన రాత పరీక్ష రాసి అందులో తాము ఎంపిక అయ్యామన్నారు. బేసిక్ పే ప్రకారం వందశాతం జీతం చెల్లించాలని యూనియన్ నాయకులు రాజమణి అన్నారు. తమ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అసీన, అరుణాదేవి, మంజులత పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఏఎన్‌ఎంలు

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు

డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కిలారి మనోహర్

వెంగళరావునగర్: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. జవహర్‌నగర్‌లని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అటెండెన్స్, మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. ఆయా సమస్యలను కలెక్టర్, విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని కార్పొరేటర్ అన్నారు. రాజీవ్‌నగర్ విద్యా వికాస్ సొసైటీ సహకారంతో విద్యార్థులకు నోట్‌పుస్తకాలను, విద్యాశాఖ అందించిన యూనిఫామ్‌లను విద్యార్థులకు ఆయన అందచేశారు. విద్యార్థులు మంచిగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానిక నాయకులు కుటుంబరావు, రూప, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
6
జూబ్లీహిల్స్ నియోజకవర్గం
హైదరాబాద్ । గురువారం 3 ఆగస్టు । 2017
బోరబండ । ఎర్రగడ్డ । యూసుఫ్‌గూడ । శ్రీనగర్ కాలనీ । వెంగళరావునగర్ । షేక్‌పేట్ । మోతీనగర్

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 33, పొడుగు వంకాయ 31, బెండకాయ 33, పచ్చిమిర్చి 43, బజ్జి మిర్చి 23, క్యాప్సికం 38, పచ్చ కాకరకాయ 28, తెల్ల కాకర 18, పందిరి బీర 23, బీర 18, క్యాబేజి 11, క్యారెట్ 48, దొండకాయ 18...23, బీన్స్ 43, గింజ చిక్కుడు 53, చిక్కుడు 33, గోకరకాయ 33, కీర 21..16 , దోసకాయ 23, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 14, ఆలుగడ్డ 14, చామగడ్డ 28, కందగడ్డ 25, కాలీఫ్లవర్ 28, సొరకాయ 15, పొట్లకాయ 18, అల్లం కోహిర్ (పావుకిలో) 15, తెల్లఅల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

శ్రీనగర్‌కాలనీ 9848320091, వెంగళరావునగర్ 9490618222
ఎర్రగడ్డ 9395523749, యూసుఫ్‌గూడ 9885419998,
బోరబండ 9393010164, షేక్‌పేట 9985411067
రహ్మత్‌నగర్ 7396241100

పరిధి దాటితే జైలే

పెనాల్టీ పాయింట్లపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీవీఎస్ రామలింగరాజు

కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

ట్రాఫిక్ 'పెనాల్టీ పాయింట్ల'పై అప్రమత్తంగా ఉండాలి: రామలింగరాజు

యూసుఫ్‌గూడ: దేశంలోనే ప్రప్రథమంగా మన నగరంలో ప్రవేశపెట్టిన ట్రాఫిక్ ఉల్లంఘనలకు పెనాల్టీ పాయింట్ల విషయంలో పౌరులు అప్రమత్తంగా ఉండాలని, యువకులు ఈ విషయంలో మరింత అవగాహన పెంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించటం ద్వారా నగరంలో ట్రాఫిక్ సులభతరమవుతుందని ఎస్పార్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీవీస్. రామలింగరాజు పేర్కొన్నారు. బుధవారం యూసుఫ్‌గూడలోని సెయింట్ మేరీస్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, ఉల్లంఘనలకు విధించ బోయే పెనాల్టీ పాయింట్లు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని వివరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కోసం రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఏ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్ని పెనాల్టీ పాయింట్లు పడతాయి, ఎన్ని పాయింట్లు దాటితే లైసెన్సు రద్దు చేయబడుతుంది వంటి విషయాలు వివరంగా వివరించారు. మన నగరంలో ఏటా సంభవిస్తున్న ప్రమాదాలలో మరణాలు 70 నుంచి 80శాతం వరకు 30 నుంచి 35 సంవత్సరాలలో లోపు వారేనని, వాటిలో కూడా 70శాతం హెల్మెట్ లేకపోవటం వల్లే సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కాబట్టి యువత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకుని వాటిని పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని రామలింగరాజు తెలిపారు.

పాయింట్ల విధానం

సీసీ కెమెరాల పుటేజీతో గానీ, ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కెమెరాలతో ఫొటోలు తీయటం జరిగినప్పుడు కానీ పెనాల్టీ పాయింట్లు పడవు, వీటి ఆదారంగా వాహనదారులకు చలాన్లు విధించటం జరుగుతుంది. పోలీస్ అధికారులు ప్రత్యేకంగా వాహనదారుడిని ఆపి కేసు రాసినపుడు మాత్రమే పెనాల్టీ పాయింట్లు పడి లెక్కకు రావటం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామలింగరాజు పేర్కొన్నారు.

ఏ ఉల్లంఘనకు ఎన్ని పాయింట్లు

- డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులను తీసుకుని పోవటానికి 1 పాయింటు
- గూడ్స్ వాహనాలు(ట్రాలీ ఆటోలు, లారీలు)లలో ప్రయాణికులను అనధికారంగా తీసుకుపోవడానికి 2 పాయింట్లు
- కారులో సీట్‌బెల్టు పెట్టుకోకుండా, ద్విచక్రవాహనం హెల్మెట్లు లేకుండా నడపటం వంటి వాటికి 1 పాయింట్
- రాంగ్‌రూట్ డ్రైవింగ్, అతివేగం గంటకు 40 కిలోమీటర్లు వేగంకు మించినా 2 పాయింట్లు.
- సెల్‌ఫోన్ డ్రైవింగ్, వాహనానికి ఇరుపక్కల అధిక మోతాదులో వస్తువులు తీసుకు వెళ్లటం, సిగ్నల్ అతిక్రమించటం, ట్రాఫిక్ లైన్ క్రాస్ చేయటం, అపాయకరంగా వాహనం నడిపితే 2 పాయింట్లు.
- మద్యం సేవించి ద్విచక్రవాహనం నడిపితే 3 పాయింట్లు,
- మద్యం సేవించి నాలుగు చక్రాల వాహనాలు నడిపితే 4 పాయింట్లు
- ప్రజా రవాణ వాహనాలు బస్సులు, క్యాబ్‌లు, ఆటోలు నడిపితే 5 పాయింట్లు
- వాహన బీమా (ఇన్సూరెన్సు) లేకపోతే 2 పాయింట్లు

12 పాయింట్లు దాటితే లైసెన్సు రద్దు

పెనాల్టీ పాయింట్ల విధానం మంగళవారం నుంచి అమలులోకి వచ్చింది. రెండు సంవత్సరాలు లోపు అనగా ఈ ఆగస్టు నుంచి 24 నెలల్లో పైన తెలిపిన విధంగా 12 పాయింట్లు మించి పెనాల్టీ పడితే వారికి 1 సంవత్సరం పాటు డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయబడుతుంది. ఈ డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేసిన సంవత్సర సమయంలో ఎక్కడైనా వాహనం నడుపుతూ అధికారులకు చిక్కితే జైలు శిక్ష విధించబడుతుంది. సంవత్సరం తరువాత లైసెన్సును తిరిగి పునరుద్ధరిస్తారు. మరల 12 పాయింట్లు దాటితే లైసెన్స్‌ను సంవత్సరంపాటు రద్దు చేయటం జరుగుతుంది. మూడో సారి కూడా 12 పాయింట్లు దాటితే జీవిత కాలం లైసెన్సు రద్దు చేయబడుతుంది. మద్యం తాగి వాహనం నడిపిన వారికి బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్ 100శాతంకు మించితే జైలు శిక్ష పడుతుంది. ప్రతి కేసుకు అధార్ నెంబరుతో లింక్ చేయటం జరుగుతుంది. కాబట్టి ఇలాంటి ఉల్లంఘనల వల్ల జైలు శిక్ష పడటం వల్ల కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు ఎదురవుతాయి. విదేశాలలో విద్య కోసం, ఉపాధి కోసం వెళ్లేందుకు ఈ కేసులు అడ్డుగా నిలిచే ప్రమాదం ఉంటుందని, అందువల్ల అప్రమత్తత ఎంతో అవసరమని ఆయన వివరించారు.

బిడ్డకు తల్లి పాలే శ్రీరామ రక్ష

డాక్టర్ రవీందర్

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ద్రవ్యగుణ విభాగం అధిపతి డాక్టర్ విజయలక్ష్మి

ఎర్రగడ్డ: బిడ్డకు తల్లి పాలే శ్రీరామ రక్ష. తల్లిపాలలో ఉన్న పోషక విలువలతో పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఎర్రగడ్డ ఆయుర్వేద ఆస్పత్రి గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ రవీందర్ అన్నారు. ఆస్పత్రిలోని గైనకాలజీ ద్రవ్యగుణ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ద్రవ్యగుణ విభాగం అధిపతి డాక్టర్ ఏ.విజయలక్ష్మి మాట్లాడుతూ సృష్టిలో కల్తీ లేనివి తల్లిపాలేనని, పిల్లలను తల్లిపాలకు దూరం చేయకుండా డబ్బాపాలు పట్టడం మానివేయాలన్నారు. డబ్బాపాల ద్వారా చిన్న పిల్లల్లో రోగనిధక శక్తి తగ్గి ఆరోగ్యం చెడిపోతుందని, తమ పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తప్పనిసరిగా చనుపాలు పట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. గురువారం ప్రదర్శనలో భాగంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు చనుపాల వృద్ధికి ఉపయోగించే కొన్ని వంటకాలు, ఔషధాల తయారీ ప్రత్యక్ష కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. తల్లులు ఈ కార్యక్రమానికి హాజరై చనుపాలను వృద్ధి చేసుకునే చిట్కాలను తెలుసుకుంటే అవి భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైద్యులు విద్యానాథ్, నర్సింహ, విజయజ్ఞానేశ్వర్, శ్రీనివాసచారి, ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

'రాజకీయాలకతీతంగా అభివృద్ధి'

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

బంజారాహిల్స్: రాజకీయాలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వెంకటేశ్వరనగర్‌కాలనీ డివిజన్ గౌరీశంకర్‌నగర్‌లో 8 లక్షలతో పార్కు అభివృద్ధి, పంజాగుట్ట దోభీఘాట్‌లో 6.5 లక్షలతో ప్రహరీగోడ నిర్మాణం, ప్రతాప్‌నగర్‌లో 5 లక్షలతో కమ్యూనిటీహాల్ ఆధునీకరణ పనులకు ఆయన బుధవారం కార్పొరేటర్ మన్నెకవితారెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. పంజాగుట్ట దోభీఘాట్‌ను దాదాపు ఐదు కోట్ల రూపాయల నిధులతో ఆధునీకరిస్తున్నట్టు చెప్పారు. మన్నె కవితారెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

'హరితహారాన్ని ఉద్యమంగా చేపట్టాలి'

హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

ఎర్రగడ్డ: హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపడితేనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎర్రగడ్డ డివిజన్‌లోని రాజీవ్‌నగర్ పార్కులో 80 ఔషధ మొక్కలను ఆయన స్థానిక కార్పొరేటర్ షాహీన్‌బేగంతో కలిసి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంతాలలో మొక్కలు నాటడానికి వ్యక్తి గతంగానే కాకుండా సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహ్మద్ షరీఫ్, రాజీవ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణశర్మ,

డాన్‌బాస్కో స్కూల్‌లో...

డాన్‌బాస్కో స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ స్కూల్ విద్యార్థులకు 4వేల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు చిన్న పిల్లలకు మొక్కలవల్ల కలిగే ఉపయోగాలను తెలియజెప్పాలని సూచించారు. ఈ నెల 5వ తేదీన జరపతలపెట్టిన మెగా హరితహారం కార్యక్రమంలో 2 లక్షల మొక్కలు నాటడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు డీ.సంజీవ, గంటా మల్లేష్, హఫీజ్‌ఖాన్, ప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వపాఠశాలలో హరితహారం.

యూసుఫ్‌గూడ: యూసుప్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించి వెయ్యి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమలో పాఠశాల అధ్యాపకులు మదుసూధన్, ప్రభాకర్, తబిత పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

బంజారాహిల్స్: ఎస్సీ వర్గీకరణ బిల్లును వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరాయి. ఫిలింనగర్‌లో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరంలో దాదాపు పన్నెండు మంది రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా సన్నెం ప్రకాశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో రాజకీయం చేస్తున్నాయన్నారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు బెంజిమెన్, నడిమింటి కృష్ణ, కాటూరి రమేష్, రవి, నాగరాజు, అశోక్, జి.ప్రశాస్, జి.వెంకట్ పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మనూలో 11 నుంచి ఐటీఐ అడ్మిషన్లకు కౌన్సెలింగ్

రాయదర్గం: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని ఐటీఐ ట్రేడ్‌లలోని పలు కోర్సుల్లో అడ్మిషన్లకు ఈ నెల 11వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్షియా ఆజమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పలు విభాగాల్లో ఖాళీలున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 040- 23008413, 9441250126లలో సంప్రదించాలని తెలిపారు.

తాజా 'మన' కూరగాయలు

- ఎర్రగడ్డ డివిజన్‌లో రెండు మన కూరగాయల మార్కెట్లు
- ఎప్పటికప్పుడు తాజాగా దిగుబడి
- మార్కెట్‌లకు పెరుగుతున్న వినియోగదారులు

మార్కెట్‌లో సిద్ధంగా ఉన్న కూరగాయలు, జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద గల మార్కెట్

ఎర్రగడ్డ: సరసమైన ధరలు.. అందుబాటులో అన్ని రకాల తాజా కూరగాయలు.. ఇవీ మన కూరగాయల మార్కెట్ ప్రత్యేకతలు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన కూరగాయల మార్కెట్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. బహిరంగ, సూపర్ మార్కెట్‌లలో ఎక్కువ ధరలకు కూరగాయలు కొనలేని వారు, సుదూర ప్రాంతాల్లో ఉన్న రైతు బజార్లకు వెళ్లలేని వారికి మనకూరగాయల మార్కెట్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. తాజా కూరగాయలు లభిస్తుండడంతో పాటు బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరలకు దొరుకుతున్నాయి. దీంతో మార్కెట్‌కు రోజురోజుకూ వినియోగదారుల సంఖ్య పెరుగుతూనే ఉంది. బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలు అధికంగా ఉండడంతో వినియోగదారులు మనకూరగాయల మార్కెట్లవైపే మొగ్గు చూపుతున్నారు. ఆధునిక సూపర్‌మార్కెట్‌లను తలపించే విధంగా కూరగాయలను వినియోగదారులకు ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసి అందిస్తున్నారు.

మార్కెట్ నిర్వహణ

మనకూరగాయల మార్కెట్ల నిర్వహణ బాధ్యత తెలంగాణ మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. నగరంలోని ఒక్కొక్క ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న మన కూరగాయల మార్కెట్‌లను ఒక్కో ప్రైవేటు సంస్థకు నిర్వహణ బాధ్యతలను మార్కెటింగ్ శాఖ అప్పగిస్తుంది. బోయిన్‌పల్లి మార్కెట్ నుంచి ప్రభుత్వమే కూరగాయలను కొనుగోలు చేసి మన కూరగాయల మార్కెట్‌కు అందజేస్తుంది. రోజువారి కూరగాయల ధరలను కూడా ప్రభుత్వమే నిర్ధారించి నిర్వాహకులకు కొంత కమిషన్ పద్దతిన కూరగాయల ధరలను నిర్ణయించి వాటిని వినియోగదారులకు విక్రయిస్తోంది. కళ్యాణ్‌నగర్ వెంచర్-3లోని మనకూరగాయల మార్కెట్‌ను జనేర అనే సంస్థకు అప్పగించింది. జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద గల మార్కెట్‌ను ఫార్మ్ పిక్స్ అనే సంస్థకు అప్పగించింది. బిల్లింగ్ విధానం ఆధునిక పద్ధతిలో ఏర్పాటు చేసి వెయింగ్ మిషన్ల ద్వారా బిల్లింగ్ చేసి వినియోగదారులకు కచ్చితమైన బిల్లులను అందజేస్తారు.

కల్యాణ్‌నగర్ వెంచర్-3లోని మార్కెట్

ఎర్రగడ్డ డివిజన్‌లో రెండు..

ఎర్రగడ్డ డివిజన్‌లో రెండు మన కూరగాయల మార్కెట్ ఔట్‌లెట్లను ఏర్పాటు చేశారు. ఒకటి కల్యాణ్‌నగర్ వెంచర్-3 ఫెస్టివల్ పార్కు ప్రాంతంలో ఉం డగా, రెండోది జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద డాన్‌బాస్కో స్కూల్ నుంచి బి.శంకర్‌లాల్‌నగర్ వెళ్లే దారి లో ఏర్పాటు చేశారు. ఈ రెండు మనకూరగాయల మార్కెట్ల వల్ల చుట్టుపక్కల ఉండే ప్రజలకు తాజా కూరగాయలు లభ్యమవుతున్నాయి. కల్యాణ్‌నగర్ వెంచర్-3 మార్కెట్‌కు సారధినగర్, భరత్ నగర్, బీఎస్‌పీకాలనీ, మోతీనగర్, బోరబండ, రహ్మత్‌నగర్, కార్మికనగర్, ఎస్పీఆర్‌హిల్స్ తదితర ప్రాంతాల ప్రజలు వస్తున్నారు. జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద ఉన్న మార్కెట్‌కు బి.శంకర్‌లాల్‌నగర్, సుల్తాన్‌నగర్, నేతాజీనగర్, ప్రేమ్‌నగర్, ఓల్డ్‌సుల్తాన్‌నగర్, హేమావతినగర్, బంజారానగర్, ఛత్రపతిశివాజీనగర్, ఆనంద్‌నగర్, న్యూప్రేమ్‌నగర్, నందనగర్, సౌత్ శంకర్ లాల్‌నగర్, ప్రేంనగర్‌కుంట, తదితర బస్తీల ప్రజలు ఈ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు. ఈ రెండు మార్కెట్లలో తాజా కూరగాయలతో పాటు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లు, పాలు, కోడిగుడ్లు, దోశపిండి తదితర నిత్యావసర వస్తువులు కూడా అందుబాటులో ఉన్నాయి.

ధరలు తక్కువగానే ఉంటున్నాయి

బహిరంగ మార్కెట్లతో పోలిస్తే మన కూరగాయల మార్కెట్‌లో ధరలు తక్కువగానే ఉంటున్నాయి. సూపర్‌మార్కెట్లలో 20 రూపాయలు ఉన్న కూరగాయలు మన కూరగాయల మార్కెట్‌లో 16 నుంచి 18 రూపాయలలోపే లభిస్తున్నాయి. దీంతో మన కూరగాయల మార్కెట్ల ద్వారా కొంత మేరకు పొదుపు చేయగలుగుతున్నాం. మన కూరగాయల మార్కెట్ల ధరల కన్న రైతుబజార్‌లలో ధరలు తక్కువగానే ఉంటాయి. కానీ అక్కడ కూరగాయలు తాజాగా లేక పోవడం, రైతుబజార్లు దూరంగా ఉండడంతో అక్కడికి వెళ్లలేకపోతున్నాం. మన కూరగాయల మార్కెట్ అన్ని విధాలా అందుబాటులో ఉంటుంది.

- శివరాజ్, వినియోగదారుడు, కల్యాణ్‌నగర్

తాజాగా కూరగాయలు

అన్ని రకాల కూరగాయలు తాజాగా లభిస్తున్నాయి. మార్కెట్లకు ఉదయం, సాయంత్రం కూరగాయలు దిగుమతి అవుతుండడం తాజాగానే ఉంటున్నాయి. పైగా ఈ మార్కెట్ల నిర్వాహకులు కూరగాయలను ప్రత్యేక రీతిలో ప్యాకింగ్ చేసి మరీ అందిస్తుండడం వల్ల అవి ఇంటి వద్ద కూడా దాచేందుకు సులువుగా ఉంది. అందుకే ఈ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతున్నాం.

- ప్రతిభ, వినియోగదారురాలు

వినియోగదారులకు తగిన సేవలు

మన కూరగాయల మార్కెట్‌కు వచ్చే వినియోగదారులకు తగిన సేవలు అందించడానికి కృషి చేస్తున్నాం. వారు కూరగాయల కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. అన్ని రకాల కూరగాయలను తక్కువ ధరలకు తాజావి అందిస్తున్నాం. బోయిన్‌పల్లి కూరుగాయల మార్కెట్ నుంచి ఉదయం 6 నుంచి 7 గంటలలోపు ఒకసారి కూరగాయలను ది గుమతి చేసుకుం టాం. సాయంత్రం 3 నుంచి 4 గంటల లోపు మరొకసారి దిగుమతి చేసుకొంటున్నాం. వినియోగదారులకు ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను అందుబాటులోకి ఉంచుతున్నాం.

- శ్రీహరి, కల్యాణ్‌నగర్ మార్కెట్ ఇన్‌చార్జి

పెరుగుతున్న ఆదరణ

జనప్రియ అపార్ట్‌మెంట్స్ ప్రాంతంలో మార్కెట్ ఏర్పాటు చేసిన మొదట్లో 80 నుంచి వంద మంది వినియోగదారులు మాత్రమే వచ్చేవారు. ప్రస్తుతం 200 నుంచి 250 మంది వస్తున్నారు. శని, ఆదివారాల్లో 300 మంది విచ్చేస్తున్నారు. ప్రస్తుతం ఆదరణ బాగానే ఉంది. కూరగాయలు తాజాగా, తక్కువ ధరలకు అందిస్తుండడమే కారణం. కోడిగుడ్లు, పండ్లు, బిస్కెట్లు, పాలు, దోశ పిండి, బ్రెడ్లు తదితర నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంచడం వల్ల రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది.

- గిరిబాబు, జనప్రియ అపార్ట్‌మెంట్స్ మార్కెట్ ఇన్‌చార్జి

జ్యోతి వారధి

ఎర్రగడ్డ డివిజన్‌లో

విద్యుత్ సమస్యలున్నాయా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందా. ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పెరిగి ఇబ్బందులు వస్తున్నాయా. ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడం లేదా. మీటర్ రీడింగ్ కోసం సకాలంలో సిబ్బంది వస్తున్నారా. విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయా. తదితర సమస్యలపై ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన వారు తమ సమస్యలను ఆంధ్రజ్యోతి వారధికి తెలియజేయండి మీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తాం.

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు

ఎర్రగడ్డ డివిజన్‌లోని వెంకటేశ్వరకాలనీ, సారధినగర్, నేతాజీనగర్, నందానగర్, ఎర్రగడ్డ ప్రధాన రహదారి, ఛత్రపతి శివాజీనగర్, ఓల్డ్ సుల్తాన్‌నగర్, సుల్తాన్‌నగర్, ప్రేమ్‌నగర్, న్యూ ప్రేమ్‌నగర్, బంజారానగర్, ఆనంద్‌నగర్, శాస్త్రినగర్, న్యూ శాస్త్రినగర్ ,హేమావతినగర్ తదితర ప్రాంతాలకు చెందిన వారు తమ సమస్యలను తెలియజేయవచ్చు.

ఫోన్ చేయాల్సిన తేదీలు: 3, 4 (గురు, శుక్రవారం)
సమయం: ఉదయం 8 నుంచి 11 గంటల వరకు
సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు
ఫోన్ నెంబరు : 9395523749
9490618222

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వెంగళరావునగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు..

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5-11 వరకు 11 కేవీ ఎంసీఆర్ ఫీడర్ల పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5, 10, నటరాజన్‌హౌస్, త్రినేత్ర సూపర్ మార్కెట్ వెనుక ప్రాంతం, పీఆర్‌పీ కార్యాలయం, బాటా చౌరస్తా, ఉమెన్స్ కో ఆపరేటీవ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25, 26, 27, 31 ప్రాంతాలు.

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు..

11 కేవీ శ్రీరామ్‌నగర్, సాయి ఎన్‌క్లేవ్, ఫీడర్ల పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, రేణుకా చౌదరి ఇంటి వెనుక ప్రాంతం, పిజ్జాహట్ భవనం, ఎల్బిట్ హాస్పిటల్, పెన్షన్ ఆఫీస్, సాయి ఎన్‌క్లేవ్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, ప్రధాన రహదారి, శ్మశానవాటిక ప్రధాన రహదారి ప్రాంతాలు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు

11 కేవీ ఏజీకాలనీ, వెంగళరావునగర్ ఫీడర్ల పరిధిలోని ఏజీ కాలనీ, యునానీ ఆసత్రి, టీబీ ఆస్పత్రి, సిద్ధార్థనగర్‌నార్త్, కల్యాణ్‌నగర్ ఫేజ్ 1,2, వికాస్‌పురి, లక్ష్మీనగర్, వెంగళరావునగర్ ఏ, బీ, సీ, డీ బ్లాక్‌లు, ఈ-సేవ, శ్రీనివాస్‌కాలనీ వెస్ట్, మధురానగర్ బీ బ్లాక్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ తెలిపారు. వినియోగదారులు సహకరించగలరని కోరారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహా, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
రాజా : 9985408944

యువకుడి అదృశ్యం

గచ్చిబౌలి: కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలోని దుకాణంలో విధులు నిర్వహించేందుకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైయ్యాడు. యూసఫ్‌గూడలో ఉండే షేక్ అబ్దుల్ నవీద్(21) రోజువారీగా విధులు నిర్వర్తించేందుకు శ్రీరాంనగర్ కాలనీలోని అపోలో ఫార్మసీకి గత నెల 30న వచ్చాడు. అయితే అప్పటి నుంచి నవీద్ కనిపించక పోవడంతో తల్లిదండ్రులు బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో తల్లి అమీనాబేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

లోకల్ గైడ్
localguide

జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాల గురించి పోలీసులకు సమాచారం అందించవచ్చు.

ఎ.వెంకటేశ్వరరావు	డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
నోముల మురళి	ఏసీపీ, బంజారాహిల్స్	9490616575
ఎస్.వెంకట్‌రెడ్డి	ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616585
ముత్తు	డిటెక్టివ్‌ఇన్‌స్పెక్టర్, జూబ్లీహిల్స్	9490616191
డి.శ్రీను	డీఎస్సై, జూబ్లీహిల్స్	7382296582
ఎస్.విజయ్‌కుమార్	ఎస్సై, పరిపాలన విభాగం	9490616145

సెక్టార్ 1: ఎస్.గురుస్వామి, ఎస్సై (73822 96509)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.69 నుంచి 82 వరకు, నందగిరి హిల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవనిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్, ఫిలింనగర్‌రోడ్, అంబేద్కర్‌నగర్ వరకు.

సెక్టార్1ఏ: మహ్మద్‌మక్సూద్‌అలీ, ఎస్సై 94906 16497

ప్రాంతాలు: రోడ్ నెం.36 నుండి 68 వరకు.

సెక్టార్ 2: బి.జగదీశ్వర్, ఎస్సై (94906 16589)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం.12 నుంచి 20 వరకు, 10/36 నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బీ, సీ బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయిన్ రోడ్, పోలీస్ లైన్స్, తాహెర్ విల్లా వరకు.

సెక్టార్ 3: ఆర్.రామకృష్ణ, ఎస్సై (75690 08467)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసిహెచ్‌ఆర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యేకాలనీ, గుడ్డోల్లబస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్యనగర్, పెద్దమ్మనగర్, శివగంగనగర్, గాయత్రిహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి.

సెక్టార్ 4: ఈ.శంకర్, ఎస్సై (90002 22455)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, కాలనీ, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు.

సెక్టార్ 4ఏ: ఎన్.ఆనంద్, ఎస్సై (94906 16119)

ప్రాంతాలు: కృష్ణకాంత్‌పార్కు ప్రధాన రహదారి, యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు నుంచి రహ్మత్‌నగర్ చౌరస్తా తదితర ప్రాంతాలు.

సెక్టార్ 5: కురుమూర్తి, ఏఎస్సై (94943 08496)

ప్రాంతాలు: రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుంచి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్.

సెక్టార్ 5ఏ: కె.సత్తయ్య, ఎస్సై (99596 26280)

ప్రాంతాలు: ఓంనగర్, ఎన్ఎస్‌బినగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభానగర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్‌పిఆర్‌హిల్స్, కమలానగర్, తదితర ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-1 (83339 92181)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్‌నెం. 69 నుంచి 82 వరకు, నందగిరి హిల్స్, జర్నలిస్టుకాలనీ, ప్రశాసన్‌నగర్, పద్మాలయ అంబేద్కర్‌నగర్, నవనిర్మాణ్‌నగర్, సీవీఆర్‌న్యూస్ నుంచి ఫిలింనగర్‌రోడ్ వర కు, అంబేద్కర్‌నగర్, జూబ్లీహిల్స్ రోడ్ నెం.36 నుంచి 68 వరకు.

పెట్రోలింగ్ కార్-2 (83339 92182)

ప్రాంతాలు: యాదగిరినగర్, కృష్ణకాంత్‌పార్కు, జవహర్‌నగర్, జీటీఎస్ కాలనీ, యూసుఫ్‌గూడ చెక్ పోస్టు. రహ్మత్‌నగర్ ఎక్స్‌రోడ్ నుండి జీటీఎస్ కాలనీ వరకు, రహ్మత్‌నగర్, సంతోష్‌గిరి, కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్, ఓంనగర్, ఎన్ఎస్‌బినగర్, వెంకటేశ్వర్‌కాలనీ, ప్రతిభానగర్, సంజయ్‌నగర్, హబీబ్‌ఫాతిమానగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, ఎస్‌పిఆర్ హిల్స్, కమలానగర్ ప్రాంతాలు.

పెట్రోలింగ్ కార్-3 (83339 92122)

ప్రాంతాలు: జూబ్లీహిల్స్ రోడ్ నెం. 12 నుండి 20 వరకు, 10/36 నుండి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు, బంజారాహిల్స్ రోడ్ నెం.2, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5, 7, 8, 9, జూబ్లీహిల్స్ ఉమెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెం.2, శ్రీకృష్ణనగర్ బిసి బ్లాకులు, శ్రీకృష్ణనగర్ మెయిన్‌రోడ్, పోలీస్‌లైన్స్, తాహెర్ విల్లా వరకు, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 10సి, ఎంసిహెచ్‌ఆర్‌డీ, ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ, గుడ్డోల్ల బస్తీ, బోరబండ సైట్-3, ఆరోగ్యనగర్, పెద్దమ్మనగర్, శివగంగ నగర్, గాయత్రిహిల్స్, హైలంకాలనీ, వెంకటగిరి, ప్రధాన రహదారి వరకు.

అధికారుల్లో కొరవడిన 'స్వచ్ఛ' స్ఫూర్తి!

రోడ్లపైనే చెత్తకుండీలు... రాకపోకలకు అంతరాయం...

యథేచ్ఛగా ఫుట్‌పాత్‌లపై మూత్ర విసర్జనలు

సెన్సేషన్ థియేటర్ మార్గంలో రోడ్డుపైనే ఉంచుతున్న చెత్తకుండీలు

ఖైరతాబాద్: జీహెచ్ఎంసీ అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పలు ప్రాంతాల్లో స్వచ్ఛత కొరవడింది. సర్కిల్ 17 (ఖైరతాబాద్ సర్కిల్) పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో రోడ్లపైనే చెత్తకుండీలు ఏర్పాటు చేయడం, పలు ప్రాంతాల్లో మట్టికుప్పలు, చెత్తకుప్పలు పేరుకుపోయినా పట్టించుకోక పోవడం, బహిరంగ మూత్రవిసర్జన జరుగుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో అటు ప్రజలు కూడా ఇదేనా జీహెచ్ఎంసీ ప్రకటించిన స్వచ్ఛ హైదరాబాద్ అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. అసలే వర్షాకాలం కావడం, చెత్తకుండీలను ఎప్పటికప్పుడు ఎత్తకపోవడం, ఇళ్లలో నుంచి స్వచ్ఛ ఆటో టిప్పర్ల సిబ్బంది ప్రతిరోజూ చెత్తను స్వీకరించక పోవడంతో దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి. ఈ విషయమై అధికారులు పట్టించుకోక పోవడంతో పారిశుధ్య విభాగంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వాహనదారుల ఇబ్బందులు...

ఖైరతాబాద్ గ్రంథాలయం నుంచి సెన్సేషన్ సినిమా థియేటర్ వైపు వెళుతున్న మార్గంలో ఆర్ అండ్‌బీ కార్యాలయం ఎదుట జీహెచ్ఎంసీ సిబ్బంది మూడు చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. అవి మూడు కూడా రోడ్డుపైనే నిలపడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో పాటు చెత్తతో నిండిపోతోంది. వర్షం వచ్చిన సమయంలో ఈ చెత్తకుండీల చుట్టుపక్కల పోగైన చెత్త మధ్య రోడ్డుకు రావడంతో అక్కడ బురదమయంగా, దుర్గంధభరితంగా మారి వాహనదారులు జారిపడిపోతున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో వాహనదారులు కిందపడి గాయాలపాలైనా జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఈ విషయంలో నిర్లక్ష్యం వహించడంతో గతంలో ఆంధ్రజ్యోతి ఈ సమస్యపై ఫొటోలను ప్రచురించింది. ఆ సమయంలో ఆర్అండ్‌బీ కార్యాలయం ఎదురుగా చెత్తకుండీలను ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేసేందుకు సిమెంట్ దిమ్మెను నిర్మించారు. దానిపైకి చెత్తకుండీలు వెళ్లలేక పోవడంతో తిరిగి కుండీలను రోడ్డుపైనే ఉంచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పక్కనే ఉన్న సినిమా థియేటర్లలో చిత్రం ముగిసిన అనంతరం ఒక్కసారిగా వచ్చే వాహనాలు, ప్రేక్షకుల రద్దీని ఈ రోడ్డు తట్టుకోవడంలేదు. దానికి తోడు చెత్తకుండీలు రోడ్డుపై ఉండడంతో ముక్కులు మూసుకొని వెళ్ళాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ చెత్తకుండీల విషయమై ఖైరతాబాద్‌లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు మంత్రి కేటీఆర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్‌కు, ఇతర అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోక పోవడంతో వారు విసుగు చెంది మాకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరూ లేరంటూ.. ఓ బ్యానర్‌ను సైతం ఏర్పాటు చేశారు. అయినా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం.

రోడ్లపైనే మూత్ర విసర్జన...

స్వచ్ఛభారత్ సర్వేక్షన్ జరిగిన సమయంలో ర్యాంకు కోసం జీహెచ్ఎంసీ అనేక పాట్లు పడింది. స్వచ్ఛతను పరిశీలించి కేంద్ర బృందం వెళ్ళిపోయిన అనంతరం జీహెచ్ఎంసీ ఈ స్వచ్ఛతను గాలికి వదిలేసింది. దీంతో ఖైరతాబాద్ సర్కిల్ పరిధిలోని ఎన్నో ప్రాంతాల్లో బహిరంగంగానే మూత్రవిసర్జన కానిచ్చేస్తున్నారు. ర్యాంకుల కోసం ప్రజల డబ్బును ఖర్చుపెట్టి స్వచ్ఛ టాయిలెట్ల వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేయడం, ఎంపిక చేసిన వాణిజ్య ప్రాంతాల్లో చెత్తను జారవిడిచేందుకు బిన్‌లను అమర్చడం, మురికివాడల ప్రాంతాల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడం చేశారు. ప్రస్తుతం దాన్ని పట్టించుకోక పోవడంతో ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్, గ్రంథాలయం వెనకభాగం, బీజేఆర్‌నగర్, ఎర్రమంజిల్ క్వార్టర్స్, వెంకటరమణ కాలనీలోని వివాదాస్పద పార్కుస్థలం, పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ ఎదురుగా, పడవ స్కూల్ వద్ద, ఫిలింనగర్, రోడ్ నెం.1,3, రోడ్ నెం.12 కమాన్ వద్ద తదితర ప్రాంతాల్లో బహిరంగ మూత్రవిసర్జన యథేచ్ఛగా సాగుతోంది. జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన ప్రజా టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడంతో వాటిలోకి వెళ్లేందుకు జనాలు సాహసించడం లేదు. ఫుట్‌పాత్‌లపై మూత్ర విసర్జన చేస్తుండడంతో బాటసారులు ఫుట్‌పాత్‌లపై నడవలేక, దుర్వాసనను భరించలేక సతమతమవుతున్నారు.

అందుబాటులో లేని వైద్యాధికారి...

ఖైరతాబాద్ సర్కిల్ వైద్యాధికారి సందర్శకులకు అందుబాటులో ఉండడం లేదనే ఫిర్యాదులు పెరుగుతున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు సందర్శకులకు అధికారులు అందుబాటులో ఉండాలనే నిబంధన ఉన్నా ఈయన ఏ ఒక్కరోజు కూడా కార్యాలయంలో విజిటర్లకు చిక్కడం లేదు. దీంతో పలు సమస్యలపై అధికారిని కలిసేందుకు వస్తున్న ఎంతో మంది విసుక్కుంటూ కిందిస్థాయి సిబ్బందిని కలిసి వెళుతున్నారు. ఉదయం సమయాల్లో క్షేత్రస్థాయిలో ఉండే అధికారులు కార్యాలయంలో తప్పకుండా అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించినా ఈ వైద్యాధికారి పట్టించుకోవడం లేదని, ఇప్పటి వరకు సర్కిల్-10ఎ (17) వైద్యాధికారిని తాము చూడలేదని ఎంతో మంది పౌరులు ఫిర్యాదు చేస్తున్నారు. మరోవైపు ఖైరతాబాద్‌లోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛ ఆటో టిప్పర్ల సిబ్బంది చెత్తను ప్రతిరోజూ సేకరించడం లేదు. రోజు విడిచి రోజు, ఒక్కోసారి మూడు నాలుగు రోజుల వరకు స్వచ్ఛ ఆటో టిప్పర్ల వారు చెత్తను ఇళ్ల నుంచి సేకరించడం లేదు. మరోవైపు గ్రంథాలయం వెనకభాగంలో చెత్తకుండీలు ఉండే ప్రాంతాన్ని ఓపెన్ పాయింట్‌గా తీర్చిదిద్దారు. దీంతో స్థానికులు చెత్తను జారవిడిచేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు.

జ్యోతి వారధి

సోమాజిగూడ డివిజన్‌లో విద్యుత్ సమస్యలు ఉన్నాయా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

తరచూ కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందా...? ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పెరిగి ఇబ్బందులు వస్తున్నాయా...? అధికారులు ఫిర్యాదులపై స్పందించడం లేదా..? మీటర్ రీడింగ్ కోసం సకాలంలో సిబ్బంది వస్తున్నారా... విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయా... తదితర సమస్యలపై ఆంధ్రజ్యోతి వారధి దృష్టికి తీసుకురండి. మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది.

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు

శ్రీనగర్‌కాలనీ, వెస్ట్ శ్రీనివాస్‌నగర్‌కాలనీ, సారథి స్టూడియో ప్రాంతం, పంజాగుట్టకాలనీ, ఎర్రమంజిల్, దుర్గానగర్ , ద్వారకాపురికాలనీ, బీఎస్ మక్తా, సంగీత్‌నగర్, హరిగేట్, ఎంఎస్ మక్తా, అమీర్‌పేట మార్కెట్, రాజ్‌భవన్ రోడ్డు, తదితర ప్రాంతాలకు చెందినవారు తమ సమస్యలను ఎస్ ద్వారా తెలియజేయవచ్చు.

సమస్యలు చెప్పాల్సిన తేదీ : 3, 4
(గురువారం, శుక్రవారం)
సమయం : ఉదయం 9 నుంచి 11 గంటల వరకు.
మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నెంబర్లు : 9705522333
వాట్సాప్ నెంబర్ : 9490618222

బిడ్డకు తల్లి పాలే శ్రీరామ రక్ష

డాక్టర్ రవీందర్

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ద్రవ్యగుణ విభాగం అధిపతి డాక్టర్ విజయలక్ష్మి

ఎర్రగడ్డ: బిడ్డకు తల్లి పాలే శ్రీరామ రక్ష. తల్లిపాలలో ఉన్న పోషక విలువలతో పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఎర్రగడ్డ ఆయుర్వేద ఆస్పత్రి గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ రవీందర్ అన్నారు. ఆస్పత్రిలోని గైనకాలజీ ద్రవ్యగుణ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ద్రవ్యగుణ విభాగం అధిపతి డాక్టర్ ఏ.విజయలక్ష్మి మాట్లాడుతూ సృష్టిలో కల్తీ లేనివి తల్లిపాలేనని, పిల్లలను తల్లిపాలకు దూరం చేయకుండా డబ్బాపాలు పట్టడం మానివేయాలన్నారు. డబ్బాపాల ద్వారా చిన్న పిల్లల్లో రోగనిధక శక్తి తగ్గి ఆరోగ్యం చెడిపోతుందని, తమ పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తప్పనిసరిగా చనుపాలు పట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. గురువారం ప్రదర్శనలో భాగంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు చనుపాల వృద్ధికి ఉపయోగించే కొన్ని వంటకాలు, ఔషధాల తయారీ ప్రత్యక్ష కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. తల్లులు ఈ కార్యక్రమానికి హాజరై చనుపాలను వృద్ధి చేసుకునే చిట్కాలను తెలుసుకుంటే అవి భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైద్యులు విద్యానాథ్, నర్సింహ, విజయజ్ఞానేశ్వర్, శ్రీనివాసచారి, ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ : టమాట 43, నల్లవంకాయ 33, పొడుగు వంకాయ 31, బెండకాయ 33, పచ్చిమిర్చి 43, బజ్జి మిర్చి 23, క్యాప్సికం 38, పచ్చ కాకరకాయ 28, తెల్ల కాకర 18, పందిరి బీర 23, బీర 18, క్యాబేజి 11, క్యారెట్ 48, దొండకాయ 18...23, బీన్స్ 43, గింజ చిక్కుడు 53, చిక్కుడు 33, గోకరకాయ 33, కీర 21..16 , దోసకాయ 23, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 14, ఆలుగడ్డ 14, చామగడ్డ 28, కందగడ్డ 25, కాలీఫ్లవర్ 28, సొరకాయ 15, పొట్లకాయ 18, అల్లం కోహిర్ (పావుకిలో) 15, తెల్లఅల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావు

పదో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

రిలే నిరాహార దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బంజారాహిల్స్: ఎస్సీ వర్గీకరణ బిల్లును వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరాయి. ఫిలింనగర్‌లో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరంలో దాదాపు పన్నెండు మంది రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా సన్నెం ప్రకాశ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో రాజకీయం చేస్తున్నాయన్నారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు వర్గీకరణ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు బెంజిమెన్, నడిమింటి కృష్ణ, కాటూరి రమేష్, రవి, నాగరాజు, అశోక్, జి.ప్రశాస్, జి.వెంకట్ పాల్గొన్నారు.

వృథాగా స్కూలు భవనం

- విద్యాశాఖ వద్దంటున్నా ముప్పై లక్షలు ఖర్చుచేశారు
- నాలుగేళ్లుగా మందుబాబులకు అడ్డాగా మారిన వైనం
- బండారు బాల్‌రెడ్డినగర్‌లో నిరుపయోగంగా మారిన భవనం

బంజారాహిల్స్: క్షణాల్లో లక్షల నిధులు మంజూరై... ఆరు నెలల్లో ఎంతటి పనులైనా పూర్తవ్వడం చూశారా? పాలకులు తలుచుకుంటే ఇది సాధ్యమే. వారికి పని మీద మనసు పడితే ఇలాంటి అద్భుతాలు ఎన్నైనా చేయగలుగుతారు. ప్రజా అవసరంతో సంబంధం ఉండదు. తమ ఆధ్వర్యంలో పనులు చేయడమే వారికి ముఖ్యం.... దీని వెనుక పరమార్థం ఏమున్నా ప్రజా ఖజానాకు మాత్రం తూట్లు పొడుస్తున్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ బండారు బాల్‌రెడ్డినగర్‌లో ఇదే జరిగింది. విద్యాశాఖ అవసరం లేదంటున్నా నిధులు ఉన్నవి కాబట్టి అప్పటి పాలకులు వాటిని ఎలాగైనా ఖర్చు చేయాలని ఏకంగా కొత్త పాఠశాల కోసం 30 లక్షలు ఖర్చు చేశారు. కేవలం ఎనిమిది నెలల్లో పనులు పూర్తి చేశారు. అక్కడ స్కూల్ అవసరం లేకున్నా ఆగమేఘాల మీద పనులు పూర్తి చేసి ఇప్పుడు దాన్ని నిరుపయోగంగా వదిలేశారు.

ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆ భవనం మందుబాబులకు, సంఘ విద్రోహ శక్తులకు అడ్డాగా మారింది. చీకటి పడగానే ఇందులో జరిగే కార్యకలాపాలతో స్థానికులు బెంబేలెత్తి పోతున్నారు. 30 లక్షల ప్రజాధనం వృధా అవుతున్నా అధికారులు, ఇప్పటి పాలకులు చోద్యం చూస్తున్నారే తప్ప దాన్ని సద్వినియోగపర్చుకునేందుకు ప్రయత్నాలు చేయడం లేదు.

సర్వశిక్ష అభియాన్ నిధులతో....

బండారు బాల్‌రెడ్డినగర్, వినాయకనగర్ బస్తీలో కలిసే ఉంటాయి. ఇక్కడ బస్తీల విద్యార్థుల కోసం వినాయక నగర్‌లో ఓ పాఠశాల ఉంది. దాదాపు మూడు వందల మంది విద్యార్థులు చదువుతున్నారు. 2013లో సర్వశిక్ష అభియాన్ కింద స్కూల్ భవనం నిర్మించేందుకు నిధులు అప్పటి మంత్రి దానం నాగేందర్ వద్ద మిగిలిపోయాయి. నిధులు వెనక్కి వెళితే తిరిగి రావని స్కూల్ భవనం కోసం స్థలం అన్వేషించారు. బండారు బాల్‌రెడ్డినగర్‌లో 250 గజాల ఖాళీ స్థలం ఉండటంతో అందులో భవనం నిర్మించాలని నిర్ణయించారు. దీనికి విద్యాశాఖ అక్కడ
పాఠశాల

భవనంలో ఖాళీ మద్యం బాటిళ్లు

నిర్మించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇది వినిపించుకోకుండా అప్పటి పాలకులు 30 లక్షల నిధులు మంజూరు చేసి పనులను గుత్తేదారుకు అప్పగించారు. ఎనిమిది నెలల్లోనే నాలుగంతస్తుల భవన నిర్మాణం పూర్తయింది. ఇందులో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని పాలకులు ప్రకటించారు. ఇంతలో రాష్ట్ర విభజన జరగడం, ఎన్నికలు రావడంతో ఈ భవనం గురించి నేతలు మరిచిపోయారు.

నిరుపయోగంగా ఉన్న భవనం

మందుబాబులకు అడ్డాగా....

భవనం గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో రాత్రి కాగానే మందుబాబులు భవనంలోకి వచ్చి చేరుతున్నారు. రాత్రి పొద్దుపోయే వరకు పీకల దాకా తాగి అక్కడే తూలి పడిపోతున్నారు. కొంత మంది బస్తీకి చెందిన పిల్లలు మరుగుదొడ్ల కింద భవనంలో గదులను ఉపయోగించుకుంటున్నారు. దీంతో భవనం చుట్టు పక్కల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దుర్వాసన వ్యాపిస్తోంది. ఈ భవనంలో పాఠశాల లేదా ఆసుపత్రిని నెలకొల్పాలని స్థానికులు మంత్రులకు వినతి పత్రాలు సమర్పించినా ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఫిలింనగర్‌లో సరైన ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో ఇక్కడ ఏర్పాటు చేస్తే పేదలకు మేలు జరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

లోకల్ గైడ్
localguide

పంజాగుట్ట పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాల వివరాలు

పంజాగుట్ట: పంజాగుట్ట పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాలు తదితర వాటిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించవచ్చు. పీఎస్ లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఏసీపీ, సీఐ, ఎస్సైల ఫోన్ నెంబర్లు.

ఎ. వెంకటేశ్వరరావు - డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
ఎం. వెంకటేశ్వర్లు - ఏసీపీ, పంజాగుట్ట	9490616609
ఎస్. రవీందర్ - ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616610
లక్ష్మినారాయణరెడ్డి - డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616613
శ్రీనివాసులు -డిఎస్ఐ, పంజాగుట్ట	9490616730
వెంకట్‌రెడ్డి- డిఎస్ఐ, పంజాగుట్ట	8333900174
కె.బ్రహ్మం మురారి, ఎస్ఐ, పరిపాలనవిభాగంఎస్ఐ	73822 96629
పోలీస్ స్టేషన్ నెంబర్	040-27852494

సెక్టార్-1,నాగరాజ్‌గౌడ్, ఎస్ఐ(9490616615) ప్రాంతాలు: శ్రీనగర్ కాలనీ, ప్రతాప్ నగర్, ఎల్లారెడ్డి గూడ, శాలి వాహన నగర్, అమీర్‌పేటచౌరస్తా, శాలివాహన నగర్, నాగార్జునా హిల్స్, ముఫకంజా కళాశాల.

సెక్టార్-2, శ్రీనివాసులు , ఎస్ఐ(9492063429) ప్రాంతాలు: దుర్గానగర్, బొంగుల బస్తీ, ఆర్‌బిఐ క్వార్టర్స్, లాల్ బంగ్లా, అపరాజిత కాలనీ, పోచమ్మ బస్తీ, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, ఐఎఎస్ క్వార్టర్స్, పంజాగుట్ట కాలనీ, అమీర్‌పేట

సెక్టార్-3, శివకుమార్, ఎస్ఐ(9490616103) ప్రాంతాలు: కుందన్ బాగ్, మెథడిస్ట్ కాలనీ, ఉమానగర్, బిఎస్ మక్తా, అయ్యప్ప టెంపుల్, పార్క్ హోటల్, కత్రియ హోటల్.

సెక్టార్-4, గురునాథ్, ఎస్ఐ(8333900180) ప్రాంతాలు: సోమాజిగూడ, జాఫర్ అలీబాగ్, దుర్గానగర్, కపాడియా లేన్, రాజ్‌భవన్, యశోద ఆసుపత్రి, సెంట్రల్, తదితర ప్రాంతాలు.

సెక్టార్-5,శ్రీకాంత్‌గౌడ్, ఎస్ఐ(9030075321) ప్రాంతాలు: పంజాగుట్ట పిఎస్, ద్వారకా పురి కాలనీ, హింది నగర్, ఎర్రమంజిల్ కాలనీ, బాలపుర బస్తీ, నిమ్స్ ఆసుపత్రి, తాజ్ దక్కన్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1.

సెక్టార్-6,వై.లింగారెడ్డి , ఎస్ఐ (9490616052) ప్రాంతాలు: ఆనందనగర్ కాలనీ, ఖైరతాబాద్ చౌరస్తా, ప్రేమ్‌నగర్, వెంకట రమణ కాలనీ, తారా పుర రోడ్, తాజ్ క్రిష్ణ, కేర్ ఆసుపత్రి, అశోక మెట్రో పాలిటన్.

సెక్టార్-7, షఫీ , ఎస్ఐ(9000832732) ప్రాంతాలు: ఎంఎస్ మక్తా, రాజ్‌నగర్, రాజ్‌భవన్‌రోడ్, ఖైరతాబాద్ చౌరస్తా.

పంజాగుట్ట ట్రాఫిక్ పీఎస్ అధికారుల ఫోన్ నెంబర్లు.......

పంజాగుట్ట: ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అధికారుల ఫోన్ నెంబర్లు.

సంతోష్ కిరణ్ (ఇన్స్‌పెక్టర్)	:	94906 16023
జె.నాగేశ్వర్‌రావు (ఎస్ఐ)	:	73822 96646
రవికిరణ్ (ఎస్ఐ)	:	73822 96601
రాంప్రసాద్ (ఎస్ఐ)	:	94906 16026
మొగులయ్య (ఎస్ఐ)	:	95501 24995
ఆర్.కృష్ణమూర్తి నాయుడు (ఎస్ఐ)	:	73822 96511

రాజకీయాలకతీతంగా అభివృద్ధి: ఎమ్మెల్యే చింతల

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్: రాజకీయాలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వెంకటేశ్వరనగర్‌కాలనీ డివిజన్ గౌరీశంకర్‌నగర్‌లో 8 లక్షలతో పార్కు అభివృద్ధి, పంజాగుట్ట దోభిఘాట్‌లో 6.5 లక్షలతో ప్రహరీగోడ నిర్మాణం, ప్రతాప్‌నగర్‌లో 5 లక్షలతో కమ్యూనిటీహాల్ ఆధునీకరణ పనులకు ఆయన బుధవారం కార్పొరేటర్ మన్నెకవితారెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. పంజాగుట్ట దోభిఘాట్‌ను దాదాపు ఐదు కోట్ల రూపాయల నిధులతో ఆధునీకరిస్తున్నట్టు చెప్పారు. మన్నె కవితారెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

సరస్వతి విద్యామందిర్‌లో విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులను అందచేస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి (బంజారాహిల్స్)

చెట్లను నరికేస్తున్నారని ఫిర్యాదు

బంజారాహిల్స్: రోడ్డుపై ఉన్న చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికేశారని సర్కిల్ 10 బయో డైవర్సిటీ సిబ్బంది బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 1 హోటల్ తాజ్‌కృష్ణా ఎదురుగా బయోడైవర్సిటీ విభాగం సిల్వర్ ఓక్ చెట్లను పెట్టినట్టు చెప్పారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు వాటిని కొట్టేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా బంజారా లేక్ పరిసర ప్రాంతాల్లో హరితహారంలో భాగంగా 542 మొక్కలు నాటినట్టు చెప్పారు. కాని వాటిని కూడా తొలగించారని తెలిపారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి విచారిస్తున్నారు.

చంపాపేటలో తాగుబోతు వీరంగం

సైదాబాద్: చంపాపేట ప్రధానరహదారిపై సుమారు అరగంట పాటు ఓ తాగుబోతు వీరంగం సృష్టించాడు. ట్రాఫిక్ జామ్‌తో రోడ్డుపై ఆగిన ఓ స్కూల్ బస్సు టైరు ముందు అడ్డంగా పడుకున్నాడు. డ్రైవర్ బస్సు దిగొచ్చి తాగుబోతును పక్కకులాగాడు. దీంతో ఆగ్రహించిన తాగుబోతు రాయితో బస్సు అద్దం పగులగొట్టాడు. పగిలిన అద్దాలతో చేతికి గాయం చేసుకున్నాడు. సుమారు అరగంట పాటు రోడ్డుపై వీరంగం సృష్టించిన తాగుబోతు అనంతరం ఫుట్‌పాత్‌పై నిద్రలోకి జారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతనిని ఆదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు.

సీఎం క్యాంపు కార్యాలయం ముందు

అదనపు ఏఎన్ఎంల ఆందోళన

నిరసన తెలుపుతున్న అదనపు ఏఎన్ఎంఎస్ కాంట్రాక్టు ఎంప్లాయీస్

సోమాజిగూడ: వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అదనపు ఎఎన్ఎంలు, ఎంపీహెచ్ఎ(ఎఫ్)లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పూర్తి స్థాయి వేతనం చెల్లించాలని తెలంగాణ అదనపు ఎఎన్ఎంస్(యూరోపియన్ కమిషన్) కాంట్రాక్టు ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. గడిచిన 14 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి కాంట్రాక్టు అదనపు ఏఎన్ఎంలు, ఎంపీహెచ్ఎ(ఎఫ్)లు ముఖ్యమంత్రి కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. 2002లో ప్రభుత్వం నిర్వహించిన రాత పరీక్ష రాసి అందులో తాము ఎంపిక అయ్యామన్నారు. బేసిక్ పే ప్రకారం వందశాతం జీతం చెల్లించాలని యూనియన్ నాయకులు రాజమణి అన్నారు. తమ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అసీన, అరుణాదేవి, మంజులత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వెంగళరావునగర్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు..

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5-11 వరకు 11 కేవీ ఎంసీఆర్ ఫీడర్ల పరిధిలోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5, 10, నటరాజన్‌హౌస్, త్రినేత్ర సూపర్ మార్కెట్ వెనుక ప్రాంతం, పీఆర్‌పీ కార్యాలయం, బాటా చౌరస్తా, ఉమెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25, 26, 27, 31 ప్రాంతాలు.

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు..

11 కేవీ శ్రీరామ్‌నగర్, సాయి ఎన్‌క్లేవ్, ఫీడర్ల పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, రేణుకా చౌదరి ఇంటి వెనుక ప్రాంతం, పిజ్జాహట్ భవనం, ఎల్బిట్ హాస్పిటల్, పెన్షన్ ఆఫీస్, సాయి ఎన్‌క్లేవ్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, ప్రధాన రహదారి, శ్మశానవాటిక ప్రధాన రహదారి ప్రాంతాలు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు

11 కేవీ ఏజీకాలనీ, వెంగళరావునగర్ ఫీడర్ల పరిధిలోని ఏజీ కాలనీ, యునానీ ఆసత్రి, టీబీ ఆస్పత్రి, సిద్ధార్థనగర్‌నార్త్, కల్యాణ్‌నగర్ ఫేజ్ 1,2, వికాస్‌పురి, లక్ష్మీనగర్, వెంగళరావునగర్ ఏ, బీ, సీ, డీ బ్లాక్‌లు, ఈ-సేవ, శ్రీనివాస్‌కాలనీ వెస్ట్, మధురానగర్ బీ బ్లాక్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ తెలిపారు. వినియోగదారులు సహకరించగలరని కోరారు.

ప్రభుత్వ బడికి కార్పొరేట్ హంగులు

- డిజిటల్ తరగతులతో విద్యాబోధన
- రూ.4.50 కోట్లతో రాజ్‌భవన్ పాఠశాల అభివృద్ధి

ప్రభుత్వ పాఠశాల అనగానే ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చేది మౌలిక వసతులు.. విద్యాబోధన కూడా సక్రమంగా ఉండదని చాలా మంది అపోహ... కానీ రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోకుండా విద్యాబోధనలో ముందుకు వెళ్తోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సోమాజిగూడ రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దారు. డిజిటల్ తరగతులు... లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్, సీసీ కెమెరాలు, కంప్యూటర్ క్లాసులతో విద్యార్థులకు పాఠాలను బోధిస్తున్నారు.

సోమాజిగూడ: ఎవరైనా తమ పిల్లలకు మంచి కార్పొరేట్ పాఠశాలలో చేర్చేందుకు మొదటి ప్రాధాన్యమిస్తారు. కార్పొరేటర్ పాఠశాలలో అయితేనే చదువు బాగా చెప్తారని ఓ నమ్మకం. కార్పొరేట్ పాఠశాలలను సైతం ఔరా అనిపించేలా రాజ్‌భవన్ పాఠశాలకు కార్పొరేట్ పాఠశాలలను నుంచి అడ్మిషన్‌ల తాకిడి పెరిగింది. ఈ విద్యాసంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల నుంచి భారీగా అడ్మిషన్లు వచ్చాయి. నగరంలోనే ఈ పాఠశాలకు మంచి గుర్తింపు ఉంది. గవర్నర్ ప్రత్యేక దృష్టి సారిస్తే పాఠశాలను ఆధునిక హంగులతో నిర్మించే విధంగా కృషి చేశారు. జి ప్లస్ టూతో నిర్మించిన ఈ భవనంలో 32 గదులు ఉన్నాయి. ప్రతి తరగతిలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు ప్రైవేటు పాఠశాలల నుంచి 810 అడ్మిషన్‌లు వచ్చాయి. ప్రస్తుతం పాఠశాలలో 1200 మంది విద్యార్థులు చదువుతున్నారు.

రూ.4.50 కోట్లతో అభివృద్ధి...

రాజ్ భవన్ పాఠశాలను 1952వ సంవత్సరంలో ప్రారంభించారు. 1963లో ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయింది. ఇక్కడ చదివిన ఎంతో మంది ఉన్నత స్థానంలో ఉన్నారు. అప్పటి నుంచి తెలుగు మీడియంలో బోధన ఉండేది. రాష్ట్ర గవర్నర్ నరసిహంహన్ ప్రత్యేక దృష్టి సారించి రూ. 4.50 కోట్లతో అభివృద్ధి చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యనందించాలనే సదుద్దేశంతో పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలోనే విద్యాబోధన నిర్వహిస్తున్నారు. ఆధునిక హంగులతో మూడంతస్తుల్లో భవనాన్ని నిర్మించారు. ఇందులో లిఫ్ట్, సోలార్, సీసీ కెమెరాలు, డిజిటల్ తరగతులతో పాటు బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేశారు.

రాజ్‌భవన్ స్కూల్ ఆవరణలో ఆటలు ఆడుతున్న విద్యార్థులు

గదుల కొరత...

ఆధునిక హంగులతో పాఠశాలను ముస్తాబు చేయడంతో అడ్మిషన్‌లు బాగా పెరిగిపోయాయి. ప్రాథమిక పాఠశాలలోనే 500 కొత్త అడ్మిషన్‌లు వచ్చాయి. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో కలిపి సుమారు 12వందల మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగిపోవడంతో ఒక్కో తరగతికి మూడు సెక్షన్‌లుగా విభజించారు. దీంతో గదులు సరిపోవడం లేదు.

క్రీడలకు ప్రాధాన్యం...

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించే విధంగా పీఈటీ టీచర్ పీర్‌కొండ విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రోజూ 2గంటల పాటు శిక్షణ ఇస్తూ వారిని క్రీడల్లో తీర్చిదిద్దుతున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లలో పోటీల్లో చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయులు చెప్తున్నారు. రోజూ పాఠశాల ఆవరణలో సాయంత్రం 4గంటల నుంచి 5.30 వరకు విద్యార్థులకు క్రీడలపై శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులు కబడ్డీ, కోకో, త్రో బాల్‌లో శిక్షణ పొందుతున్నారు.

ప్రజల ఆలోచనా విధానం మారాలి...

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సాధించింది. దీంతో ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేస్తున్నారు. మేము కూడా విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సామాజిక అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి తరగతిలో డిజిటల్ తరగతులు ఉండడంతో విద్యార్థులు పాఠాలను సులువుగా అర్థం చేసుకుంటున్నారు. దీంతో పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత శాతం పెరుగుతుంది.

-నర్ర మంజులత, హెచ్ఎం

పాఠాలు బాగా చెప్తున్నారు...

నేను 9వ తరగతిలో పాఠశాలలో అడ్మిషన్ అయ్యాను మొదట్లో పాఠాలు ఎలా చెప్తారో అని మా అమ్మానాన్నలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. కానీ అక్కడికి ఇక్కడికి చాలా వ్యత్యాసం ఉంది. ఇక్కడి ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెప్తున్నారు. అర్థం కానీ విషయాలను అడిగితే బోర్డుపై రాస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

-శ్రావణి, 9వ తరగతి

స్కూలు వాతావరణం బాగుంది

ప్రైవేటు పాఠశాలలో ఫీజులు మాత్రం సమయానికి చెల్లించకపోతే పాఠశాలకు రావద్దు అని చెప్పేవారు. పేరుకే ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నామని చెప్పుకోవడం మాత్రమే ఉండేది. కానీ రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన తర్వాత ఇక్కడ స్కూల్ వాతావరణం చాలా బాగుంది. క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మా స్కూల్‌ను ఆధునిక హంగులతో ముస్తాబు చేసింది.

-పూజా కుమారి, రజిత, 9వ తరగతి

క్రీడలపై శిక్షణ ఇస్తున్నాం...

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నాం. పాఠశాల సమయం అయిపోగానే గంటన్నర పాటు విద్యార్థులకు కబడ్డీ, కోకో, త్రో బాల్‌లపై శిక్షణ నిర్వహిస్తున్నాం. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నాం. విద్యార్థులు క్రీడలను ఆడేందుకు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. విద్యార్థినులు త్రో బాల్‌లో నైపుణ్యం సాధించారు.

-కొల్లూరు పీర్‌కొండ, పీఈటీ టీచర్

ఖైరతాబాద్ గ్రంథాలయ మార్గంలో బుధవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి, ఆమెతో పాటు ఖైరతాబాద్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి సుదర్శన్, టీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్‌యాదవ్, శ్యాంసుందర్‌గౌడ్, కుమార్, శ్యామ్, రాజు, తేజ, మున్సిపల్ అధికారులు ఉన్నారు. **(ఖైరతాబాద్)**

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం

ముషీరాబాద్: ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు పురుషులు, ఓ యువతి అదృశ్యమయ్యారు. ముషీరాబాద్‌లోని భరత్‌నగర్‌కు చెందిన వి.జితేందర్ (32) బోయిన్‌పల్లిలోని రక్షణ ఎంటర్‌ప్రైజెస్‌లో రికవరీ ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతనెల 25న ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ముషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. గంగపుత్ర కాలనీకి చెందిన ఎస్.కె. అశిష్‌కుమార్ సాహు(21) వృత్తిరీత్యా ప్లంబర్. గత నెల 28న ఉదయం 10.30గంటలకు ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో అతని తండ్రి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆయన కొంత కాలంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. భోలక్‌పూర్‌కు చెందిన ఉమర్ కుమార్తె నేహా ఆఫ్రిన్(22) గత నెల 29న సాయంత్రం 4 గంటలకు భోలక్‌పూర్‌లోని గుల్షన్‌నగర్‌కు వెళ్లారు. తండ్రితో మీరు ఇంటికి వెళ్లండి కొద్దిసేపటి తర్వాత వస్తానని చెప్పింది. కానీ ఆమె ఎంత సేపటికీ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
డి.వి.అశోక్ : 99859 21365

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యలను
ఈ వాట్సప్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు
బాలానగర్ : 9391361712, ఫతేనగర్ : 9391361712

జేఎన్‌టీయూ	:	9700637537
కూకట్‌పల్లి	:	9390881116
కేపీహెచ్‌బీకాలనీ	:	9700637537
హైదర్‌నగర్	:	90309 14499
వివేకానందనగర్	:	8074804695
ఆల్విన్ కాలనీ	:	8074804695
మూసాపేట్	:	9642840016
మోతీనగర్	:	9959472949

ట్రాఫిక్ ఉల్లంఘనులపై కేసులు

● ముమ్మరంగా తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు
● సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాకపోవడంతో లెక్కల్లో తారుమారు

కూకట్‌పల్లి: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన నూతన విధానంలో భాగంగా తరచూ తనిఖీలు నిర్వహిస్తూ అధికసంఖ్యలో కేసులు నమోదు చేస్తున్నారు. ఉల్లంఘనను బట్టి జరిమానా విధిస్తూ డ్రైవింగ్ లైసెన్స్ ఖాతాలో పాయింట్లను నమోదు చేస్తున్నారు. ఎవ్వరికెన్ని పాయింట్లు వచ్చాయో వాహనదారులకు సంక్షిప్త సందేశం ద్వారా చేరవేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 12 పాయింట్లు వస్తే లైసెన్స్‌ను రద్దు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం, బుధవారం నిర్వహించిన తనిఖీల్లో నమోదైన కేసులు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ కాలేదు. సాంకేతిక సమస్యతో పాయింట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కాలేదు. రెండు, మూడు రోజుల్లో కొత్త విధానంలో భాగంగా పాయింట్లను వాహనదారులకు పంపేలా చర్యలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నూతన విధానంతో ఎంత మేరకు ట్రాఫిక్ ఉల్లంఘనలు తగ్గుముఖం పడుతాయో వేచి చూడాలి.

ఒక్కరోజులో 91 కేసులు..

ట్రాఫిక్ నిబంధనల అతిక్రమణపై కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భారీగా కేసులు నమోదవుతున్నాయి. కొత్త విధానం అమల్లోకి వచ్చిన మంగళవారం ఒక్కరోజే 91 కేసులు నమోదుయ్యాయి. ఆయా కేసుల ద్వారా రూ.80,850 జరిమానా వసూలైంది. వాటిల్లో అత్యధికంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంపై నమోదైన కేసులే ఉన్నాయి. మంగళవారం నమోదైన కేసులను పరిశీలిస్తే హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వారిపై 44 కేసులు, నో ఎంట్రీ 10, సెల్‌ఫోన్ డ్రైవింగ్ 3, రాంగ్ రూట్ ప్రయాణం 3, అధిక బరువు 1, డేంజర్ డ్రైవింగ్ 5, నో పార్కింగ్ 2, ట్రిపుల్ రైడింగ్ 2, నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేకపోవడం 7, టోయింగ్ కేసులు 5, ఇతర కేసులు 7 నమోదయ్యాయి.

ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపకల్పన..

కొత్తగా అమల్లోకి తెచ్చిన పాయింట్ల విధానాన్ని నిర్వహించేందుకు ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో రోజువారీగా నమోదయ్యే కేసులు ఆటోమేటిక్‌గా సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ అవుతాయి. నమోదైన కేసుల ఆధారంగా పాయింట్ల నమోదు కూడా ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. అయితే నిబంధనలు ఉల్లంఘించినప్పుడు వాహనదారులు ఇచ్చే సెల్‌ఫోన్ నెంబర్‌కు జరిమానా, పాయింట్ల వివరాలు పంపుతారు. ఒకే వ్యక్తిపై 12 పాయింట్లు నమోదైతే వెంటనే అతని డ్రైవింగ్ లెసెన్స్‌ను రద్దు చేస్తారు. రద్దు విషయాన్ని కూడా సెల్‌ఫోన్‌కు సంక్షిప్త సమాచారం ద్వారా పంపుతారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తొలిరోజు నమోదైన కేసులు సాఫ్ట్‌వేర్‌లో అప్‌డేట్ కాలేదు. సాఫ్ట్‌వేర్ కొంత సాంకేతిక సమస్య తలెత్తడంతో పాయింట్ల నమోదు జరగలేదు. రెండు రోజుల్లో సమస్య కొలిక్కి వస్తుందని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు.

తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ అశోక్‌కుమార్

ప్రతిరోజు తనిఖీలు చేపడతాం

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తున్నాం. డ్రంకెన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ పెట్టి కేసులు నమోదు చేస్తున్నాం. సెల్‌ఫోన్ డ్రైవింగ్, డేంజర్ డ్రైవింగ్‌పై కూడా దృష్టి సారించాం. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకొంటున్నాం.

- నర్సింహారావు, ట్రాఫిక్ సీఐ, కూకట్‌పల్లి

వెంకటరమణారెడ్డి, అమెరికా యూనివర్సిటీ ప్రతినిధులు

అమెరికాలో చదివేందుకు మంచి అవకాశాలు

● జేఎన్‌టీయూహెచ్ ప్రొఫెసర్ వెంకటరమణారెడ్డి

కూకట్‌పల్లి: అమెరికాలో ఇంజనీరింగ్ విద్య చదువుకోవాలనుకొనేవారికి మంచి అవకాశాలు ఉన్నాయని జేఎన్‌టీయూహెచ్ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్.వెంకటరమణారెడ్డి అన్నారు. అమెరికాలో ఇంజనీరింగ్ విద్య చదివేందుకు గల అవకాశాలపై బుధవారం జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అమెరికాలో ఇంజనీరింగ్ విద్యలో నూతనంగా ప్రవేశపెట్టిన విధానాలను అమెరికాలోని పుర్దే యూనివర్శిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఇరిక్ వందే ఊర్దే, యూఎస్‌ఏ- ఇండియా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ రీజనల్ అధికారి శ్రావణి వివరించారు. పలువురు ఇంజనీరింగ్ నిపుణులు అమెరికాలో ఇంజనీరింగ్ విద్య అభ్యాసం చేసేందుకు అవసరమైన అడ్మిషన్ల ప్రక్రియ, ఇంటర్న్‌షిప్స్, ఫైనాన్సియల్ సపోర్ట్, విసా పొందే విధానంపై ప్రజన్‌టేషన్స్ ఇచ్చారు.

నాటడమే కాదు సంరక్షించాలి

● కార్పొరేటర్ నరేంద్రాచార్య

బాలానగర్: మొక్కలను నాటడమే కాదు వాటి సంరక్షించే బాధ్యత కూడా చేపట్టాలని కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య ప్రజలకు సూచించారు. బుధవారం డివిజన్ పరిధిలోని గీతానగర్ శ్రీకృష్ణ ఆలయ ఆవరణలో శమి, తులసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దసరా పర్వదినాన భక్తులందరి కలయికకు వేదిక కావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ మొక్కల సంరక్షణ బాధ్యతలను అసోసియేషన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, శ్యాం, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు కమిటీ సభ్యులు సులోచనా రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, తిరుకోటేశ్వర్‌రావు, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయంలో శమి, తులసి మొక్కలను నాటుతున్న కార్పొరేటర్

సందడి చేసిన విద్యార్థులు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీ డివిజన్ హైదర్‌నగర్‌శాఖలో బుధవారం ఆగ్లభాష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఆంగ్లలోని వివిధ అంశాలను ఇచ్చి పోటీలు నిర్వహిచారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలతో విద్యార్థులు

రోడ్ల తవ్వకాల్లోని సమస్యలు పరిష్కరించాలి: కావ్యారెడ్డి

బాలాజీనగర్: అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్లను తవ్వి పనులను పూర్తి చేసిన ప్రాంతాల్లో స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అధికారులను ఆదేశించారు. కేపీహెచ్‌బీకాలనీ మొదటిరోడ్డులోని డ్రైనేజీ పైపులైన్ కోసం రోడ్డును తవ్వి పనులు పూర్తి చేసిన గుత్తేదారు మట్టిని, వ్యర్థాలను అక్కడే వదిలేశాడు. దీంతో స్థానికుల రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో ఆమె బుధవారం పరిశీలించారు. వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆమె వెంట స్థానికులు అక్రం, రఘు, శ్రీశైలం, సలీం, మల్లేష్, సాయి, ఆసీఫ్, ఇస్మాయిల్, దేవేందర్, నగేష్ తదితరులున్నారు.

దాతల సహకారం అభినందనీయం..

బాలాజీనగర్: కాలనీల్లోని ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అన్నారు. మూసాపేట రోడ్డులోని లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో దాతల సహకారంతో చేపట్టబోయే ఫ్లోరింగ్ పనులకు ఆమె బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రావణ, కార్తీక మాసాల్లో ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు విరాళాలు అందజేసిన శాకిలాల్ బరోలాజైన్, నిహాల్ చంద్‌జైన్, ప్రకాష్, గౌతం, బాబూలాల్ కుమార, ప్రభాకర్‌గౌడ్‌ను ఆమె అభినందించారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ప్రభాకర్‌గౌడ్, అరుణ, స్థానిక నాయకులు లక్ష్మిభాయి, దేవి, ఇందిరా, ఉప్పురాము, కృష్ణగౌడ్, అశోక్, పంచగంగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వి వదిలేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్

లక్ష్మీగణపతి ఆలయంలో కలశపూజ..

బాలాజీనగర్: డివిజన్ పరిధి కేపీహెచ్‌బీకాలనీ మూడో రోడ్డులోని లక్ష్మీ గణపతి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాస పూజల్లో భాగంగా స్వామి వారికి 108 కలశాలతో పూజ చేశారు. వేడుకల్లో పాల్గొనేందుకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. పూజల్లో కార్పొరేటర్ కావ్యారెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL DISTRICT JUDGE, R.R. DISTRICT COURT
AT: L B NAGAR, R.R.DISTRICT
E P NO. 205 OF 2015
IN
A.R.B NO. 36 OF 2013
BETWEEN:-
M/s. Shriram City Union Finance Ltd, (KUKATPALLY BRANCH) ...Decree Holder
AND
G.JAGAN MOHAN RAO & Others ..Judgment Debtors
To,
G. Jagan Mohan Rao, S/o Gopal Krishna, R/o D.No.8-5-241/2, Syndicate Bank Colony, Sec-bad-11. ...JDR NO.01
TO WHOMSOEVER IT MAY BE CONCERN
Notice is hereby given to public that the attached immovables(in the above case) will be sold by auction by the Bailiff of the above said court on 10-08-2017 at 10.30 AM., at Ranga Reddy District Premises, L B Nagar.
SCHEDULE OF PROPERTY OF JDR NO.01
All that the Residential House bearing No.6-37/14 on Plot No.14, Sy.No.91(Part), admeasuring 200 Sq.Yds., or 167.80 Sq.Mts., situated at Old Bowenpally Village under Kukapally Municipality Balanagar Mandal, Ranga Reddy District, bounded by:-
NORTH: Neighbours Land
SOUTH: Neighbours House on Plot No.15
EAST: Neighbours House on Plot No.10
WEST: 20 ft Wide Road
The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.
(BY ORDER OF THE COURT)
S.SRINIVAS RAO
ADVOCATE
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn., East Kalyanpuri, Uppal, Hyderabad.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పవన్‌కుమార్ : 9985400015

11 నుంచి ఐటీఐ కోర్సుల అడ్మిషన్లకు కౌన్సెలింగ్

రాయదర్గం: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలోని ఐటీఐ ట్రేడ్స్‌లోని పలు కోర్సుల్లో అడ్మిషన్లకు కౌన్సెలింగ్ ఈ నెల 11న నిర్వహిస్తున్నట్టు ఐటీఐ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్షియా ఆజమ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 040-23008413, 9441250126 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

కూకట్‌పల్లి: ఓ యువకుడు ఉరేసుకున్న ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపంలోని లక్ష్మీపురానికి చెందిన సుబ్రమణ్యం మూసాపేట సమీపంలోని రాజీవ్‌గాంధీనగర్‌లో నివాసముంటూ స్థానికంగా ఉండే ఓ బేకరీలో విధులు నిర్వహిస్తున్నాడు. సొంతూరులో ఉండే తల్లి దేవి, చెల్లెలు రాజేశ్వరి రెండు రోజుల క్రితం సుబ్రమణ్యం వద్దకు వచ్చారు. ఇదిఇలా ఉంటే బుధవారం సాయంత్రం దేవి, రాజేశ్వరి షాపింగ్ చేసేందుకు బయటకు వెళ్లారు. వాళ్లు తిరిగి ఇంటికి వచ్చేసరికి సుబ్రమణ్యం ఇంట్లోని ఫ్యానుకు చీరతో ఉరేసుకొని ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణమని, తన అవయవాలను దానం చేయాలని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. సమాచారం అందుకొన్న పోలీసులు మృతదేహాన్ని గాంధీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై అనీల్‌కుమార్ తెలిపారు.

నేడు గాజులరామారంలో పర్యటించనున్న బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్

కూకట్‌పల్లి: ప్రజల సమస్యలు, అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి అంశాలను పరిశీలించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ గురువారం మేడ్చల్ జిల్లాలోని పలుప్రాంతాల్లో పర్యటించనున్నట్టు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో, అనంతరం మేడ్చల్ నియోజకవర్గంలోని జవహర్‌నగర్‌లో, చివరిగా పోచారంలో పర్యటించి అక్కడ అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహాలను సందర్శిస్తారని ఆయన పేర్కొన్నారు.

కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతు బజార్ ధరలు కేజీలు.. రూపాయల్లో.. టమోట 43, వంకాయ 25, బెండ 35, పచ్చి మిర్చి 43, బజ్జీ మిర్చి 18, కాకర 30, బీర 25, క్యాబేజీ 11, బీన్స్ 43, క్యారెట్ 48, క్యాలీఫ్లవర్ 25, దొండ 23, చిక్కుడు 53, గోకర కాయ 33, బీట్‌రూట్ 25, క్యాప్సీకమ్ 38, ఆలుగడ్డ 13, కీర 15, దోస 19, సొర 15, పొట్ల 18, కంద 26, ఉల్లిపొరక 38, ఉల్లిగడ్డ 15, మామిడి 10-12, అరటి 08-09, చామగడ్డ 26, ముల్లంగి 06-07, మొరం గడ్డ 28, గుమ్మడి 13, నిమ్మకాయలు డజను 12-16, మునగ 05-06 ఈ ధరలు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బిడ్డకు తల్లి పాలే శ్రీరామ రక్ష: కిషోర్‌కుమార్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని సీవో కిషోర్‌కుమార్ మహిళలకు సూచించారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి అంజయ్యనగర్ అంగన్ వాడీ కేంద్రంలో అంగన్ వాడీ టీచర్లు ఉమా రాణి, కృపారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొని పలు సూచనలు చేశారు. ఔషధ గుణాలు మెండుగా ఉంటాయని అందుకే బిడ్డకు పోత పాలు కాకుండా తల్లి పాలే ఇవ్వాల న్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో అందజేస్తున్న పోషక పదార్థాలను బాలింతలు, గర్భిణులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళాగ్రూపు సభ్యులు ఉమాదేవి, గంగమ్మ, కవిత స్థానిక మహిళలు పాల్గొన్నారు.

తల్లిపాలలో పోషక విలువలు మెండు..

మోతీనగర్: తల్లిపాలలో ఉన్న పోషక విలువలతో పిల్లలు పూర్తి ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఎర్రగడ్డ ఆయుర్వేద ఆస్పత్రి గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ రవీందర్ అన్నారు. ఆస్పత్రి లోని గైనకాలజీ ద్రవ్యగుణ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వారోత్సవాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ద్రవ్యగుణ విభాగం అధిపతి డాక్టర్ ఎ.విజయలక్ష్మి మాట్లాడుతూ సృష్టిలో కల్తీ లేనివి తల్లిపాలేనని, పిల్లలను తల్లిపాలకు దూరం చేయకుండా డబ్బాపాలు పట్టడం మానేయాలన్నారు. డబ్బాపాల ద్వారా ఆరోగ్యం చెడిపోతుందని, తమ పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తప్పనిసరిగా చనుపాలు పట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. గురువారం ప్రదర్శనలో భాగంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు చనుపాల వృద్ధికి ఉపయోగించే కొన్ని వంటకాలు, ఔషధాల తయారీ ప్రత్యక్ష కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైద్యులు విద్యానాథ్, నర్సింహ, విజయజ్ఞానేశ్వర్, శ్రీనివాసచారి, ఎం.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ద్రవ్యగుణ విభాగం అధిపతి విజయలక్ష్మి

విద్యార్థులకు మిఠాయిలు పంచుతున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

డిటెన్షన్ ఎత్తివేతపై టీఎన్ఎస్ఎఫ్ హర్షం

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూహెచ్ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో చదివే విద్యార్థులు డిటెన్షన్ విధానాన్ని ఎత్తి వేస్తున్నట్టు జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రకటించడంపై టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మొదటి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వీసీ తీసుకొన్న నిర్ణయంపై విద్యార్థుల్లో ఆనందం నెలకొందని ప్రసాద్ పేర్కొన్నారు. డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు, ఆందోళనలు, ర్యాలీలు చేపట్టామని, విద్యార్థులందరూ కలిసి పోరాడి విజయం సాధించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సహకరించిన బీసీ సంఘం నాయకులు, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, జేఎన్‌టీయూహెచ్ వీసీకి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు స్వీట్లు పంచి పెట్టుకొన్నారు.

కూకట్‌పల్లిలో సందడి చేసిన సినీ నటులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలో బుధవారం పలువురు సినీ, బుల్లితెర నటీనటులు సందడి చేశారు. రామాలయం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన రాజా వారి రుచులు రెస్టారెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో టాలీవుడ్ నటి ఐశ్వర్య గోరక్, హీరో మనాస్ నాగులపల్లి, ఫిల్మ్‌ఛాంబర్ ప్రొడ్యూసర్స్ సెక్టార్ కార్యదర్శి పద్మిని నాగులపల్లి, నిర్మాత, దర్శకులు రాజ్ కందుకూరి, నటుడు నందకిషోర్‌తో పాటు వ్యాపారవేత్తలు ఎస్.వెంకటరెడ్డి, ఎం.ఎస్.నాగరాజు, బి.జగదీష్‌రావు, ఎం.కృష్ణమూర్తి, కె.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవ్ భరత్‌నగర్ గ్రౌండ్ అంటూ ధర్నా

ఫతేనగర్: ఫతేనగర్ డివిజన్ పరిధి భరత్‌నగర్ క్రీడా మైదానాన్ని పార్కుగా మార్చవద్దని కోరుతూ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. సేవ్ భరత్‌నగర్ పార్క్ అనే ఫ్లెక్సీతో భరత్‌నగర్ క్రీడా మైదానం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్థానికుల విజ్ఞప్తి మేరకే..

భరత్‌నగర్ క్రీడా మైదానాన్ని పార్కుగా మార్చాలని స్థానికుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే మైదానంలో బోరు వేయించి అభివృద్ధి పనులు మొదలు పెట్టామని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. చీకటి పడితే మైదానంలో ఆకతాయిలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్రౌండ్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని ధ్వంసం చేశారని అన్నారు. గ్రౌండుకు పక్కనే ఉన్న ప్రైవేటు పాఠశాలకు లబ్ధి చేకూర్చేందుకే విద్యార్థి సంఘాల నాయకులు ధర్నాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు.

గ్రౌండ్ వద్ద బైఠాయించి నినాదాలు చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

భవనం పనులను పర్యవేక్షించిన సతీష్‌గౌడ్

పనులను డీఈ రాజుతో కలిసి పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్

ఫతేనగర్: నేతాజీనగర్‌లో రూ. 10లక్షలతో చేపడుతున్న మహిళా నిర్మాణ భవనాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకు వస్తామని కార్పొరేటర్ సతీష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఉదయం నేతాజీనగర్‌లో చేపడుతున్న మహిళా భవన స్లాబు పనులను డీఈ రాజుతో కలిసి పర్యవేక్షించి పనుల్లో నాణ్యత పాటించాలని గుత్తేదారుకు సూచించారు. ఆయన వెంట సురేందర్‌నాయుడు, సాయినాథ్ గౌడ్, బాపిరెడ్డి, కిరణ్, వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

లోకల్ గైడ్
localguide

కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ సమాచారం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే సీఐతో పాటు పలువురు ఎస్సైలు ఇటీవల బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ వడ్డే ప్రసన్నకుమార్ ఎస్సైలకు సెక్టార్లను కేటాయించారు. స్థానిక కాలనీవాసులు ఏదైనా శాంతిభద్రతల సమస్య తలెత్తితే వెంటనే ఆయా సెక్టార్ల పోలీసులకు సమాచారం అందిచాలని ఆయన కోరారు. దొంగలు, స్నాచర్లు, అనుమానితులు, ఆకతాయిలు, మహిళలను వేధింపులకు గురిచేసే వారి సమాచారం పోలీసులకు అందిస్తే చర్యలు తీసుకొంటామన్నారు.

కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ భుజంగరావు: 9490617338
కూకట్‌పల్లి సీఐ ప్రసన్నకుమార్ : 9490617123
డీఎస్సై అనిల్‌కుమార్ : 9490617449
కూకట్‌పల్లి సెక్టార్ ఎస్సై సురేష్ : 9491039052

కాలనీలు: కూకట్‌పల్లి విలేజ్, బాగ్‌అమీర్, సంగీత్‌నగర్, దయార్‌గూడ, శేషాద్రినగర్, బాలకృష్ణానగర్, దేవినగర్, రామయ్యనగర్, వెంకట్రావ్‌నగర్, మైత్రినగర్, సాయిబాబానగర్, ప్రకాష్‌నగర్, ఏవీబీపురం, శ్రీశ్రీనగర్, రాజీవ్‌గాంధీనగర్, ప్రశాంత్‌నగర్
వివేకానందనగర్‌కాలనీ సెక్టార్ ఎస్సై సురేష్: 9491039052
కాలనీలు: వివేకానందనగర్‌కాలనీ, ఏఎస్.రాజునగర్, ఈనాడుకాలనీ, మెడికల్‌సొసైటీ, సుమిత్రానగర్, పటేల్‌కుంట పార్కు, విజయానగర్‌కాలనీ, అభయాంజనేయస్వామి దేవాలయ ప్రాంతం.

రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం కార్పొరేటర్

మోతీనగర్: రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న బండరాయిని తొలగించడానికి పనులను ప్రారంభించడంతో ఎంతోకాలంగా రోడ్డు నిర్మాణానికి ఉన్న అడ్డు తొలగిపోనుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం తెలిపారు. డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, సఫ్దర్ నగర్ మధ్య ఉన్న బండరాయిని పగులగొట్టే పనులను ఆమె బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సఫ్దర్‌నగర్, రాజీవ్ గాంధీనగర్‌ల మధ్య రోడ్డు నిర్మాణానికి ఈ బండరాయి అడ్డుగా ఉందని పేర్కొన్నారు.

ఈ బస్తీల మధ్య రోడ్డును నిర్మించాలని ఎంతోకాలంగా ప్రయత్నాలు జరుగుతున్నా బండరాయి వల్ల అది సాధ్యపడడం లేదని ఆమె పేర్కొన్నారు. మున్సిపల్ ఉన్నతాధికారుల చొరవతో ఆ బండరాయి తొలగింపునకు మార్గం సుగమమైందన్నారు. కార్యక్రమంలో స్థానిక, టీఆర్ఎస్ నాయకులు మహ్మద్ హమీద్, సుల్తాన్, సల్మాన్, షేక్ ఇస్మాయిల్, సంపత్‌రెడ్డి, మహ్మద్ జావెద్, లక్ష్మి, కవిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

బండరాయిని పగులగొట్టే పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

సునీల్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు


అంబటితో కేకు కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఫతేనగర్: మైక్రోస్మాల్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ, ఉపాధ్యక్షుడు, శోభనాకాలనీ మైక్రో ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి సునిల్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు బాలానగర్ శోభనా కాలనీలోని ఆయన పరిశ్రమ వద్ద అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగాయి. వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్‌గౌడ్, ప్రశాంతినగర్ మైక్రో ఇండస్ట్రీస్ వెల్ఫేర్ అసోసియేషన్, శోభనా కాలనీ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొని అంబటి చేత కేకును కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

నేడు పొదుపు మహిళా సంఘాలకు రుణాల పంపిణీ

బర్కత్‌పుర: నల్లకుంట డివిజన్‌లోని నర్సింహబస్తీలోని కమ్యూనిటిహాల్‌లో పొదుపు మహిళా సంఘాలకు రుణాలను అంబర్‌పేట ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు పంపిణీ చేస్తారని బీజేపీ డివిజన్‌అధ్యక్షుడు శ్యామ్‌రాజ్ ముదిరాజ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా న్యూనల్లకుంటలోని శ్రీరామ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్నం 12 గంటలకు నోట్‌బుక్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.

● సినీ సందడి...

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఓ సినిమా షూటింగ్ చిత్రీకరణతో సందడి నెలకొంది. హోమానందం, పావని హీరో, హీరోయిన్‌న్లుగా నటిస్తున్న మిష్టర్ హోమానందం సినిమాలో పాట చిత్రీకరణ సన్నివేశం ఇక్కడ నిర్వహించారు. మజీద్‌పూర్, గుంతపల్లి గ్రామస్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి సినిమా షూటింగ్‌ను తిలకించారు. **- అబ్దుల్లాపూర్‌మెట్**

'నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించండి'

భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ బ్లైండ్స్ కాలనీలో చేపడుతున్న మహిళా భవన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ చెర్కు సంగీతప్రశాంత్‌గౌడ్ బుధవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, వేగంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాళ్లు ఉమాదేవి, అంజమ్మ, స్థానికులు శోభారాణి, రాములు, జానాబాయ్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం : సర్పంచ్ చిత్తారి

కేక్‌కట్ చేస్తున్న సర్పంచ్ చిత్తారి, ఎంపీటీసీ యశోధ

అబ్దుల్లాపూర్‌మెట్: గ్రామాభివృద్ధే లక్ష్యమని కవాడిపల్లి సర్పంచ్ ఇరుగు చిత్తారి అన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, అధికారుల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు లేని పంచాయతీగా కవాడిపల్లిని తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగ యశోధజంగమయ్యగౌడ్, వార్డు సభ్యులు మూల ఇందిర, సత్తెమ్మ, పెంటమ్మ, యాదమ్మ, ఉడుతల బాలకృష్ణాగౌడ్, ఇరుగు నాగరాజు, సాక్షర భారతి కో-ఆర్డినేటర్లు అలివేలు, స్వప్న, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కార్యాలయ సమాచారం

ధనుంజయ, జీఎం	:	9849906403
లింగం గౌడ్, ఏజీఎం	:	7331134798
శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్	:	7702977006

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

● రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మధార్‌సాహెబు

ఎల్‌బీనగర్: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మధార్‌సాహెబు అన్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసి తప్పుచేసినా, తెలియక చేసిన శిక్షార్హులవుతారన్నారు. ఒకసారి శిక్షకు గురైతే భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. బాల్య వివాహాలు చేసుకోకూడదని బాలకార్మికులుగా పనిచేయకూడదని ఆయన సూచించారు. లైసెన్సు లేకుండా మోటారు సైకిల్ నడపకూడదన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో విద్యనభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తల్లి దండ్రులు, గురువులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ దుష్పరిణామాలను వివరించారు. సదస్సులో సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణరెడ్డి, శ్యామలాదేవి, విజయలక్ష్మీ, స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మధార్‌సాహెబు

రైతుబజార్ గుడిసెవాసుల స్థలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

వనస్థలిపురం: ఎట్టకేలకు రైతుబజార్ వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ పడింది. మూడు బ్లాక్‌ల నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తికావటంతో బుధవారం కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి హౌసింగ్ డీఈ నాయక్, హయత్‌నగర్ మండల అధికారి కోటిలింగం, కాంట్రాక్టర్ రామారావుతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. సెల్లార్, సిల్ట్+తొమ్మిది అంతస్తుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్లాన్‌ను ఆమోదించినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థలాన్ని ఖాళీ చేసి ఇవ్వాలని గుడిసెవాసులకు కార్పొరేటర్ సూచించారు. త్వరితగతిన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తామని ఆయన తెలిపారు. చుట్టూ రోడ్లు, షాపింగ్స్ కోసం షట్టర్లకు స్థలాన్ని వదిలి 1.95 ఎకరాల్లో మూడు బ్లాకుల్ని నిర్మిస్తాస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. శివ, చందు, టీఆర్‌ఎస్ నాయకులు గణేష్, నాయక్, వెంకటప్ప, అరుణ, శంకర్ పాల్గొన్నారు.

ప్లాన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

సర్వే నంబర్ 255లోని ప్రభుత్వ భూమిని కాపాడండి

భాస్కర్‌యాదవ్

హయత్‌నగర్: అన్మగల్ హయత్‌నగర్‌లోని సర్వే నంబర్ 255లో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గజ్జి భాస్కర్ యాదవ్ బుధవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అన్మగల్ హయత్‌నగర్‌లోని సర్వేనంబర్ 255లో కోట్ల విలువ చేసే సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి విడిపించి ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించాలని కోరారు. కొంత మంది దళారులు పట్టా సర్వేనంబర్ వేసి ప్రభుత్వ భూమిలో ప్లాటు విక్రయిస్తున్నారని తెలిపారు. సంవత్సరం కాలంగా ఈ వ్యవహారం జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికే కొంత మంది ప్రభుత్వం పేదల కోసం కల్పించిన జీవో నంబర్ 58, 59 ప్రకారం ఇళ్లను రెగ్యులరైజ్ చేయించుకున్నారని తెలిపారు. సదరు భూములపై పూర్తి స్థాయి విచారణ జరిపితే అసలు దోషులు దొరుకుతారని అన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గజ్జి శ్రీనివాస్ యాదవ్, చైతన్య, ఎండీ ఆదిల్, లింగం సందీప్, కె. భరత్‌లు ఉన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న భాస్కర్‌యాదవ్

రాజకీయంగా ఎదుర్కోలేకే కుట్రలు : లచ్చిరెడ్డి

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్రతిపక్ష నాయకులు కుట్రలు పన్నుతున్నారని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు మొద్దు లచ్చిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడ్తాల్ సంఘటన దురదృష్టకరమన్నారు. అరుణ్‌రెడ్డి కత్తితో టోల్ ప్లాజా సిబ్బందిపై దాడీ చేసినట్లు సీసీ పుటేజీ ల్లో స్పష్టంగా కల్పిస్తోందని గుర్తు చేశారు. అరుణ్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడి అనుచరుడని తెలిపారు. రామ్మోహన్‌గౌడ్ పేరు బదనాం చేసేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు గడ్డం మల్లికార్జున్‌గౌడ్, శ్యామ్‌కుమార్, కందికంటి శ్రీధర్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, నర్సింహారెడ్డి, రవిందర్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగరాజు, రాంబాబు, నాయకులు మహేష్‌గౌడ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న లచ్చిరెడ్డి

చెరువును పరిశీలించిన డీసీ

సాయినగర్‌లో పాదయాత్ర చేస్తున్న డీసీ విజయకృష్ణ

చంపాపేట: చంపాపేట డివిజన్ బైరామల్‌గూడలోని చెరువును బుధవారం ఎల్‌బీనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ విజయకృష్ణ పరిశీలించారు. చెరువు పక్కన ఉన్న సాయినగర్‌కాలనీలో ఆయన పాదయాత్ర చేసి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చెరువులో నుంచి దుర్వాసన వస్తుందని, దోమల బెడద అధికంగా ఉందని, చెరువులోకి మురుగునీరు వెళ్లకుండా ట్రంక్‌లైన్ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు, నాయకులు డీసీ దృష్టికి తీసుకెళ్లారు. డీసీ మాట్లాడుతూ చెరువులో మురుగునీరు కలువకుండా చర్యలు తీసుకుంటామని, ట్రంక్‌లైన్ విషయం పై అధికారుల దృష్టికి తీసుకెళతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో డాక్టర్ మల్లిఖార్జున్, నాయకులు కొక్కొండ సూర్య ప్రకాష్‌గుప్తా, గ్యారగోని ప్రవీణ్, నర్సింహ, పెం టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో తాగుబోతు వీరంగం

సైదాబాద్: చంపాపేట ప్రధానరహదారిపై సుమారు అరగంట పాటు ఓ తాగుబోతు వీరంగం సృష్టించాడు. ట్రాఫిక్ జామ్‌తో రోడ్డుపై ఆగిన ఓ స్కూల్ బస్సు టైరు ముందు అడ్డంగా పడుకున్నాడు. డ్రైవర్ బస్సు దిగొచ్చి తాగుబోతును పక్కకులాగాడు. దీంతో ఆగ్రహించిన తాగుబోతు రాయితో బస్సు అద్దం పగులగొట్టాడు. పగిలిన అద్దాలతో చేతికి గాయం చేసుకున్నాడు. సుమారు అరగంట పాటు రోడ్డుపై వీరంగం సృష్టించిన తాగుబోతు అనంతరం ఫుట్‌పాత్‌పై నిద్రలోకి జారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతనిని ఆదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు.

రోడ్డుపై మందుబాబు హంగామా

బీజేవైఎం మీడియా సెల్ జిల్లా కన్వీనర్‌గా అనిల్‌కుమార్

చంపాపేట: బీజేవైఎం రంగారెడ్డి జిల్లా మీడియా సెల్ కన్వీనర్‌గా చంపాపేటకు చెందిన సిల్వేరు అనిల్‌కుమార్ నియమితులయ్యారు. బుధవారం జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బైతి శ్రీధర్‌యాదవ్ చేతుల మీదుగా అనిల్‌కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ, బీజేవైఎం బలోపేతానికి తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలతోపాటు మీరుఎదుర్కొంటున్న సమస్యలను ఇతరత్రా సమాచారం ఆంధ్రజ్యోతికి ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

ఎల్బీనగర్, ఆర్కేపురం	:9985411064
హయత్‌నగర్	:9440058480
అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట	:9030090760
కొత్తపేట	:9848632021
మన్సూరాబాద్, నాగోల్	:9490747807
వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	:9985410133
	9391912999

డ్రైనేజీ వ్యర్థాలను తొలగించాలి

బండ్లగూడ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి వ్యర్థాలను తీసి రోడ్లపై అలాగే వదిలేస్తున్నారు. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం ఒక పక్క స్వచ్ఛ హైదరాబాద్ అంటూ ప్రచారం చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో సిబ్బంది అమలు చేయటం లేదు. ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలి.

- శ్యాంరెడ్డి, బండ్లగూడ

పశుల కొట్టంలోని వ్యర్థాలు డ్రైనేజీలోకి

మన్సూరాబాద్ ఆదిత్యనగర్‌లో పశువుల కొట్టం ఉంది. అందులోని పేడ, ఇతర వ్యర్థాలు డ్రైనేజీలో కలుస్తున్నాయి. దీంతో డ్రైనేజీ నిండి తరచూ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పశువుల కొట్టంలోని వ్యర్థాలు డ్రైనేజీలో కలపకుండా అధికారులు తగిన చర్య తీసుకోవాలి.

- మోహన్‌రెడ్డి, ఆదిత్యానగర్

ఆహ్లాదం... సాయిరాంనగర్ కాలనీ

- రహదారుల వెంట ఏపుగా పెరిగిన చెట్లు
- పచ్చిక బయళ్లతో పార్కులు

చంపాపేట: విశాలమైన రహదారులు... రహదారుల వెంట ఏపుగా పెరిగిన చెట్లు.. పచ్చని గడ్డితో కళకళలాడుతున్న పార్కులు... ఆ కాలనీలోకి అడుగుపెడితే ఎటుచూసినా ఆహ్లాదమే కన్పిస్తుంది. చంపాపేట డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీ 1992లో ఏర్పడింది. కాలనీలో 245 ప్లాట్లు ఉన్నాయి. కాలనీలో హుడా లేఅవుట్ ప్రకారం 1997లో భవన నిర్మాణాలు చేపట్టారు. కాలనీలో విశాలమైన రహదారులు ఏర్పాటుచేసుకున్నారు.

పచ్చిక బయళ్లతో పార్కులు

కాలనీలో మొత్తం 4 పార్కులున్నాయి. ఇందులో రెండు పార్కులు పూర్తిగా పచ్చిక బయళ్లతో కళ కళలాడుతున్నాయి. పూలమొక్కలు, పచ్చని గడ్డి, ఏపుగా పెరిగిన చెట్లతో పార్కులు హరితవనంగా తలపిస్తున్నాయి. నిత్యం పార్కుల్లో ఆయా కాలనీలకు చెందిన వృద్ధులు, యువకులు, మహిళలు నడకతో పాటు వ్యాయామం, యోగా వంటివి చేస్తుంటారు. కాలనీ ఏర్పడినప్పుడు రహదారుల వెంట అసోసి యేషన్ వారు మొక్కలను నాటారు. అప్పుడు నాటిన మొక్కలే నేడు వృక్షాలుగా దర్శనమిస్తున్నాయి.

సీనియర్ సిటిజన్స్‌కు వేదికగా...

సాయిరాంనగర్ కాలనీకి రెండు అసోసియేషన్‌లు ఉన్నాయి. ఒకటి సాయిరాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్. అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, మరొకటి సీనియర్స్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్. ఆధ్యక్షు డిగా కంచర్ల యాదగిరిరెడ్డి కొనసాగుతున్నారు. సీని యర్ సిటిజన్ల కాలక్షేపానికి పార్కు వేదికగా మారింది. సాయంత్రం వేళల్లో భాగవతం, పారా యణం, ప్రాణాయామం, యోగా, నడకకు వినయోగిస్తున్నారు.

పచ్చని గడ్డి, చెట్లతో కళకళలాడుతున్న పార్కు, కాలనీలో ఏర్పాటు చేసిన హుడా లేఅవుట్ బోర్డు

కాలనీలో రహదారిపై ఏపుగా పెరిగిన చెట్లు

కాలనీలో ప్రముఖుల నివాసాలు

సాయిరాంనగర్ కాలనీలో ఉన్నతస్థాయి ఉద్యో గులతో పాటు పదవీ విరమణ పొందిన పలువురు ఉద్యోగులు ఉంటున్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో ఇంజనీర్ ఇన్ ఛీఫ్‌గా పనిచేస్తున్న ధన్ సింగ్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ రఘునాథ్‌రావు, రిటైర్డ్ ఐఏఎస్ ఎల్లప్పతో పాటు పలు డిపార్టుమెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎందరో ఉన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల దానం

సాయిరాంనగర్ కాలనీలో సబ్‌స్టేషన్ నిర్మిస్తామంటే కాలనీ వాసులు సుమారు 3000ల గజాల స్థలాన్ని ఉచితంగా అందజేశారు. 33/11కేవి విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు ట్రాన్స్‌కో ఏఈ, ఏడిఈ, డీఈ కార్యాలయాలు చంపాపేట పేరుతో కొనసాగుతున్నాయి. సబ్‌స్టేషన్ పక్కనే కాలనీ వాసులు శ్రీ కోదండ రామాలయ దేవస్థానాన్ని ఏర్పాటు చేసుకొని నిత్యపూజలు కొనసాగిస్తున్నారు. కాలనీలోని రహ దారులు, పార్కులు పచ్చదనంతో కళకళలాడుతూ అహ్లాదకరమైన వాతావరణాన్ని తలపిస్తున్నాయి.

అండర్‌గ్రౌండ్ కేబుల్ వేయాలి...

సాయిరాంనగర్ కాలనీలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలి. రహదారుల వెంట చెట్లు ఏపుగా పెరిగాయి. విద్యుత్ వైర్లకు అడ్డంకిగా మారాయని తరచూ చెట్ల కొమ్మలు నరికివేస్తున్నారు. చెట్లను కాపాడాలని, మొక్కలు పెంచాలని ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది.

-కృష్ణారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

సీనియర్ సిటిజన్‌లకు భవనం నిర్మించాలి

సాయిరాంనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్‌లకు విశాలమైన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. వృద్ధుల కోసం గ్రంథాలయం ఏర్పా టు చేయాలి.

-కంచర్ల యాదగిరిరెడ్డి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

ట్రంక్‌లైన్ ఏర్పాటు చేయాలి

సాయిరాంనగర్ కాలనీలోకి వరదనీరు రాకుండా అడ్డుకట్ట వేయాలి. కాలనీలోకి పై ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో పాటు డ్రైనేజీ నీటితో ఇబ్బందు లకు గురవుతున్నాం. ట్రంక్‌లైన్ ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలి.

-కృపాకర్‌రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షుడు

ఐకమత్యంతోనే బీసీల సమస్యల పరిష్కారం

బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం నేత

కార్యక్రమంలో మాట్లాడుతున్న రఘురాం నేత

వనస్థలిపురం: బీసీ కులాలు సంఘటితంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ రఘురాం నేత పిలుపు నిచ్చారు. కలిసి కట్టుగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారమవుతాయిన గుర్తు చేశారు. బీఎన్‌రెడ్డినగర్ చౌరస్తాలో బుధవారం తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసగించారు. ఈనెల 9న ఇబ్రహీంపట్నంలో శాస్త్ర గార్డెన్‌లో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక(టీమాస్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఎంబీసీ, మైనార్టీల ప్రజా సంఘాలతో కలిసి మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ నిర్వాహణ, జన సమీకరణ వంటి అంశాలతో పాటు కర పత్రాల పంపిణీ, గోడపత్రికల విడుదలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజా సంఘాల నాయకులతో చర్చించారు. సభకు రాష్ట్ర స్టీరింగ్ కమిటీ కన్వీనర్లు జాన్ వెస్లీ, గద్దర్, కంచె ఐలయ్య, ప్రొఫెసర్ తిరుపతి, విమలక్క, తమ్మినేని వీరభద్రం, మేడిపాపయ్య మాదిగి, అద్దంకి దయాకర్ హాజరువుతున్నట్లు తెలిపారు. బి.సామెల్, అరుణ్‌కుమార్, యాదయ్య, చంద్రమోహన్, రామచందర్, జగన్, మనోహన్, వెంకన్న, తాటి ఎల్లయ్య, వినోద్, మహేష్, వెంకటేష్, బాలచందర్, జగన్‌మోహన్‌రావు, భగవంత్‌రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘానికి స్థలం కేటాయించండి

బీసీ తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

ఎల్‌బీనగర్: తెలంగాణ బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘానికి స్థలం కేటాయించాలని తెలంగాణ బీసీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నను కలిసిన ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన జూనియర్ న్యాయవాదులకు మూడు సంవత్సరాల పాటు నెల రూ. 8000 వేతనం చెల్లించాలని సీనియర్ న్యాయవాదులకు నెలకు రూ. 10000 పించన్ ఇవ్వాలన్నారు. న్యాయవాదులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. న్యాయవాదుల కోరికలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారని కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భూపాల్‌రాజ్, రావుల మల్లేష్, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వర్ రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జోగు రామన్నకు వినతిపత్రం అందజేస్తున్న జూపల్లి కృష్ణ

డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత ఉండాలి : కార్పొరేటర్

చంపాపేట: జీహెచ్‌ఎంసీ నిధులతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతగా చేయాలని కార్పొరేటర్ సామ రమణారెడ్డి కోరారు. చంపాపేట డివిజన్ రెడ్డికాలనీలో రూ.6.30 లక్షలతో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం కార్పొరేటర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో కాలనీవాసుల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో రఘుమారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రాజిరెడ్డి, గంగబాబు, సురేందర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, గుణశేఖర్, నర్సింహ, శ్యామ్‌కుమార్, సత్యానారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శిగా బల్‌దేవ్‌రెడ్డి

హయత్‌నగర్: టీఆర్‌ఎస్ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శిగా కోహెడ గ్రామానికి చెందిన కందాళ బల్‌దేవ్‌రెడ్డిని నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బల్‌దేవ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో టీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

తుర్కయంజాల్ గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు వద్ద చేరిన మురుగునీరు

తుర్కయంజాల్‌కు మురుగు సమస్య

- గ్రామానికి చేరుతున్న ఎగువ ప్రాంతాల డ్రైనేజీ నీరు
- కలుషితమవుతున్న భూగర్భ జలాలు
- పందులకు ఆవాసంగా నాలా

హయత్‌నగర్: ప్రణాళిక లేకుండా రాగన్నగూడ, తుర్కయంజాల్, కమ్మగూడ కాలనీలకు చెందిన డ్రైనేజీని లోతుట్టు ప్రాంతానికి వదలడంతో మురుగు నీరంతా తుర్కయంజాల్‌కు వెళ్లే దారిలో కల్వర్టు వద్ద చేరి చెరువును తలపిస్తోంది. మలమూత్ర విసర్జనలు సైతం నాలాలోకి వదలడంతో విపరీతమైన కంపుకొడుతోంది. తుర్కయంజాల్ గ్రామానికి వెళ్లాలంటే ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. పాలకులు మారుతున్నా సమస్య మాత్రం రోజురోజుకు జఠిలమవుతోంది. తుర్కయంజాల్, రాగన్నగూడ, కమ్మగూడ ప్రాంతాల్లో కొత్తగా వెంచర్లు ఏర్పాటు కావడంతో మురుగు నీరంతాలోతట్టు ప్రాంతాలకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతమైన తుర్కయంజాల్ నాలాకు చేరుకుంటోంది. రాగన్నగూడ నుంచి వస్తున్న మురుగునీరుకు అడ్డంగా తుర్కయంజాల్ గ్రామస్థులు మట్టి పోశారు. అయినా మురుగు నీరు తుర్కయంజాల్ కల్వర్టు వద్దకు చేరి మురుగు కుంటగా మారింది. మురుగు కుంటలో పందులు, బర్రెలు తిరుగుతుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మూడు గ్రామ పంచాయతీలు కలిసి 15 లక్షలు కేటాయిస్తే ఎమ్మెల్యే నిధుల నుంచి 15 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించినట్లు గ్రామస్థులు తెలిపారు.

రాగన్నగూడ కాలనీ నుంచి...

ఇటీవల కాలంలో రాగన్నగూడలో అనేక కొత్త కాలనీలు వెలిసాయి. మురుగునీరు నాలాలోకి వదిలివేస్తున్నారు. దీంతో మురుగునీరంతా తుర్కయంజాల్ కల్వర్టు వద్దకు చేరి చెరువును తలపిస్తోంది. గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

-సుదర్శన్‌రెడ్డి, గ్రామపంచాయతీ సభ్యుడు

ప్రభుత్వ భూమిలో నాలా ఏర్పాటు చేయాలి

మూడు గ్రామాల మురుగు నీరు వల్ల తుర్కయంజాల్ గ్రామస్థులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. మూడు గ్రామాలకు అనుకూలంగా ఉండే విధంగా నాలా నిర్మించాలి. మాసబ్ చెరువుకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో శుద్ధి చేసి చెరువులోకి వదలాలి.

- ధన్‌రాజ్, గ్రామపంచాయతీ సభ్యుడు

5 లక్షలు ఇచ్చేందుకు తీర్మానం చేశాం

మూడు గ్రామ పంచాయతీలకు చెందిన వారు 15 లక్షలు ఇస్తే ఎమ్మెల్యే నిధులు 15 లక్షలు కలిపి నాలా ఏర్పాటు చేస్తాం. అందులో భాగంగానే తుర్కయంజాల్ గ్రామ పంచాయతీ నుంచి రూ. 5 లక్షలు ఇచ్చేందుకు తీర్మానం చేయడం జరిగింది.

- తేజ్‌సింగ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి

జ్యోతి వారధి

మీ ప్రాంతంలో వీధి దీపాల సమస్య ఉందా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

రహదారులు అంధకారంగా ఉన్నాయా...? వీధి దీపాలు ఉన్నా వెలగడంలేదా...? ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదా...? కాలనీలు, బస్తీలలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగక పోవడంతో చీకటిమయంగా మారుతున్నదా...? హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను 'జ్యోతివారధి' దృష్టికి తీసుకురండి. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు

నాగోల్, మన్సూరాబాద్, హయత్‌నగర్, బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ల ప్రజలు వీధిదీపాల సమస్యలను ఫోన్‌ద్వారా తెలియజేయవచ్చు.

తేదీ : 3 (గురువారం)

సమయం : **ఉదయం 9 నుంచి 11 గంటల వరకు**

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

చేయాల్సిన నెంబరు : **9490747807**

సినిమా థియేటర్ల సమాచారం

- విష్ణు థియేటర్, విజయవాడ జాతీయ రహదారి, చింతలకుంట
  - మేనేజర్ ఎల్లాగౌడ్: 9246360239
- సుష్మా థియేటర్, విజయవాడ జాతీయ రహదారి, వనస్థలిపురం
  - మేనేజర్ విఠల్‌రెడ్డి: 8897034566, 9440566902
- సంపూర్ణ థియేటర్, రైతుబజార్ దగ్గర, వనస్థలిపురం
  - మేనేజర్ మాణిక్‌రెడ్డి: 9290452970

లోకల్ గైడ్
localguide

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట (లోకల్) 43-00, టమాట (618) 43-00, వంకాయ 25-00, బెండకాయ 33-00, పచ్చిమిర్చి 43-00, కాకరకాయ 28-00, బీరకాయ 23-00, క్యాలీఫ్లవర్ 28-00, క్యాబేజీ 11-00, క్యారెట్ 48-00, దొండకాయ 23-00, ఆలుగడ్డ 14-00, ఉల్లిగడ్డ 15-00, గోకరకాయ 33-00, దోసకాయ 23-00, సొరకాయ(1)15-00, పొట్లకాయ(1) 18-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 53-00, చామగడ్డ 28-00, ములగకాడ 33, కందగడ్డ 25-00, బీట్‌రూట్ 25-00, కీర 16-00, ఫ్రెంచ్‌బీన్స్ 43-00, క్యాప్సికమ్ 38-00.

గుర్తుతెలియని మహిళ మృతి

సంతోష్‌నగర్: సోమవారం సాయంత్రం గుర్తుతెలియని మహిళ సంతోష్‌నగర్ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద మహిళ పడిపోయి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మహిళను వైద్యపరీక్షల కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు 45 ఏళ్ల వయస్సు ఉంటుందని పోలీసులు బావిస్తున్నారు. కేసును సంతోష్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో మట్టి తవ్వకాలపై వివాదం

సమాధులు దెబ్బతింటున్నాయని గ్రామస్థుల ఆందోళన

అధికారుల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

మన్సూరాబాద్: మన్సూరాబాద్ పెద్ద చెరువులో సమాధుల వద్ద మట్టి తవ్వకాలపై బుధవారం వివాదం ఏర్పడింది. సమాధులు దెబ్బతినేలా మట్టి తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు అడుకొని నిరసన వ్యక్తం చేశారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందు కోసం చెరువులోని మట్టిని కట్టపైకి తరలిస్తున్నారు. అయితే చెరువు లోపలి భాగంలోని సమాధుల వద్ద తవ్వకాలు చేపడుతుండటంపై స్థానికులు జక్కిడి మల్లారెడ్డి, నాంపల్లి శంకరయ్య, సురేశ్, గుర్రం వెంకట్‌రెడ్డి, అశోక్, సంరెడ్డి రాజిరెడ్డి తదితరులు బుధవారం అక్కడికి వచ్చి తవ్వకాలను అడ్డుకొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సమాధులు దెబ్బతినేలా తవ్వకాలు ఎలా చేపడతారని అక్కడికి వచ్చిన అధికారులను నిలదీశారు. తవ్వకాలు చేపడుతున్న కాంట్రాక్టర్ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరిగేషన్ ఎస్‌ఈ శేఖర్‌రెడ్డి స్పందిస్తూ.. సమాధుల వద్ద తవ్వకాలు జరుపకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తవ్వకాలు చేపట్టిన చోట తిరిగి మట్టిని నింపాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించటంతో వివాదం సద్దుమణిగింది. తాతముత్తాల నుంచి ఇక్కడ అంత్యక్రియలు జరుపుతున్నామని, శ్మశానవాటికకు అధికారికంగా స్థలం కేటాయించాలని అధికారులను స్థానికులు కోరారు.

కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ వెంకట ప్రసీద, ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SPECIAL COURT FOR SC & ST (POA) ACT CUM VII ADDITIONAL DISTRICT JUDGE :: NALGONDA AT : NALGONDA
O.S. No. 121 OF 2015

Between:
Sri K. Ravi and (3) Others ...Plaintiffs
AND
Smt. Nalla Yogeswari Reddy and (7) others ...Defendants

To
1. Smt. Nalla Yogeswari Reddy W/o. Late Janardhan Reddy, Aged about : 55 years, Occ: Housewife
2. Sri Nalla Krishna Reddy S/o. Late Janardhan Reddy, Aged about : 27 years, Occ: Student.
3. Smt. Nalla Harineela Reddy @ Harinika Reddy D/o. Late Janardhan Reddy W/o. Kumballa Prashanth Reddy, Aged about: 30 Years, Occ: Private Employee.

All are R/o.H.No.17-1-382/R/25/26/27, APSRTC Colony, Champapet, Hyderabad.

Take notice that Plaintiffs filed O.S.No.121 OF 2015 against the Defendants a suit for Specific Performance in respect of Agricultural land in Sy.No.s' 379/3, 379/1, 379/1, 379/2, 383/3, 383/1, 379/3, 383/1, 383/1, 383/2, 383/3 total admeasuring Ac. 18-19 gts. Likewise the Agricultural land in Sy.No.362/1, 363/1, 360/1/2, 360/1/2/2, 360/1, 359/3, 361/3, 361/2, 361/1, 359/2/2, 361/2, 361/1, 359/2/1, 359/1, 361/2, 361/1 total ademasuring Ac.28-13 gts. Likewise the Agricultural land in Sy.No.339, 384/2 admeasuring Ac. 08-39 gts. Likewise Agricultural land in Sy.No.362/2, 363/2, 338/3, 362/3, 363/3, 339 total admeasuring Ac.20-15 gts all are situated at Vinjamuru Grampanchayat, Chinthapally Mandal, Nalgonda District in I.A. No.690 of 2015 had pleased to grant Statu-Quo against you from alienating above said lands as per the orders of Hon'ble Court, you are hereby directed to appear before the Hon'ble Court on 17.8.2017 at 10.30 in respect of the above case as otherwise the matter will be decided in your absence.

Sd/- **A. VIJAY BHASKER REDDY**
Advocate

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

జగన్ : 9985435777
సి.హెచ్. వీరాస్వామి : 9985420264

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాజేంద్రనగర్, షేక్‌పేట్ డివిజన్- 9985411067, మెహిదీపట్నం, లంగర్‌హౌజ్, టోలిచౌకి, నానల్‌నగర్, మురాద్‌నగర్- 9848310521, 9989889979, కార్వాన్, గుడి మల్కాపూర్, విజయనగర్ కాలనీ, అహ్మద్‌నగర్, ఆసిఫ్‌నగర్ - 9985404743, 88011 41414

ఆలయాలకు రెండోదఫా చెక్కుల పంపిణీ

రెండో దఫా చెక్కులను అందజేస్తున్న కార్పొరేటర్ ప్రకాష్

కార్వాన్: బోనాల పండగ సందర్భంగా ప్రభుత్వం పలు దేవాలయాలకు ఎండోమెంట్ ఆధ్వర్యంలో అందించినటువంటి రెండోదఫా చెక్కులను బుధవారం కార్పొరేటర్ బంగారి ప్రకాష్ ఆలయ నిర్వాహకులకు అందించారు. ప్రభుత్వం ప్రతీ దేవాలయానికి చెక్కులను అందజేయాలన్న సదుద్దేశంతో రెండో దఫాకూడా మొదటి దఫాలో అందనటువంటి వారికి చెక్కులను అందజేసిందని కార్పొరేటర్ బంగారి ప్రకాష్ తెలిపారు. రానున్న రోజుల్లో కూడా బోనాల పండగను మరింత ఘనంగా నిర్వహించేందుకు మరిన్ని నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, టీఆర్ఎస్ నాయకులు తూముకుంట అరుణ్, జూపల్లి భాస్కర్, శివరాత్రి రాములు, పప్పీ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఏసీపీ జైపాల్‌కు సన్మానం

గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీని సన్మానిస్తున్న గోల్కొండ ట్రస్టుబోర్డు చైర్మన్ శేఖర్‌యాదవ్, శేఖర్‌రెడ్డి, హనుమయ్య

మెహిదీపట్నం: నెల రోజులు పాటు సాగిన గోల్కొండ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ) అమ్మవారి బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని, ఇందుకు అన్ని ప్రభుత్వ శాఖాధికారులు పూర్తిస్థాయిలో సహకరించారని ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ బాతుక శేఖర్‌యాదవ్ అన్నారు. బోనాలు ఉత్సవాల్లో నెల రోజులు పాటు ట్రాఫిక్ సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో సహకరించిన గోషామహల్ సబ్‌డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జైపాల్‌ను కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ జైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది రావడం విశేషమని ఆయన అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ కార్వాన్ అసెంబ్లీ హడ్‌హక్ కమిటీ సభ్యులు కె.చంద్రశేఖర్‌రెడ్డి, హనుమయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాట్ల పరిశీలన

ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

లంగర్‌హౌజ్: జీహెచ్ఎంసీ చేపట్టిన ఎల్‌ఈడీ లైట్‌ల ఏర్పాట్లు అన్ని ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కార్వాన్ నియోజకవర్గంలో ఎల్‌ఈడీ లైట్లను జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేపట్టింది. ఈ ఏర్పాట్లును బుధవారం టోలిచౌకి, గోల్కొండ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎల్‌ఈడీ లైట్‌ల ఏర్పాట్లును కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ పరిశీలించారు. ఎల్‌ఈడీ లైట్‌ల నాణ్యత, వాటి పనితీరుపై అడిగి తెలుసుకున్నారు.

ట్రాఫిక్ కష్టాలు తీరేదెన్నడో?

మసాబ్‌ట్యాంక్ నుంచి షేక్‌పేట్ నాలాకు వెళ్లాలంటే నరకం ● పెరిగిన బస్సుల రవాణా ● వీఐపీతో ట్రాఫిక్ సమస్య

టోలిచౌకి నుంచి షేక్‌పేట్ నాలా వరకు ట్రాఫిక్‌జాం అయిన దృశ్యాలు

లంగర్‌హౌజ్: నగర రహదారులపై రోజు రోజుకు ట్రాఫిక్ కష్టాలు అధికమౌతున్నాయి. ఎప్పుడూ రోడ్లన్నీ బిజీబిజీగా మారుతున్నాయి. మాసాబ్ ట్యాంక్ నుంచి షేక్‌పేట్ నాలా రహదారిపై వెళ్లాలంటేనే వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. ఈ రోడ్డుపై ట్రాఫిక్‌ను చూస్తేనే వాహనదారులు జంకుతున్నారు. ఉదయం 9 దాటితే మెహిదీపట్నం రహదారిపై నుంచి నగరానికి వెళ్లాలన్నా, నగరం నుంచి మెహిదీపట్నం మీదుగా నగర శివారులకు వెళ్లాలన్నా వాహనదారులకు కష్టాలు తప్పడంలేదు. పెరుగుతున్న జనాభా, దానికి తగ్గట్లుగా వాహనాలు పెరగడంతో ట్రాఫిక్ కష్టాలు అధికం అవుతున్నాయి. రహదారులు మాత్రం వాహనాలకు తగ్గట్లుగా వెడల్పు కాకపోవడం ఇందుకు ప్రధాన కారణం. అంతే కాక ప్రధాన ప్రాంతాలైన మెహిదీపట్నం, టోలిచౌకి, నానాల్‌నగర్, షేక్‌పేట్ నాలా ఆయా ప్రాంతాలన్నీ రహదారులను ఆక్రమించి అక్రమంగా వ్యాపారాలు, వాహనాల పార్కింగ్‌లు ఈ ట్రాఫిక్‌జాంకు కారణం అవుతున్నాయి. ఇది ఇలా ఉంటే మరో ప్రక్క వీఐపీ మూమెంట్‌కు తోడు నగర శివారుల్లోని పలు విద్యాసంస్థలకు చెందిన బస్సులు అధికంగా రాకపోకలు సాగిస్తుండడంతో ఈ రహదారి పై ట్రాఫిక్ జఠిలంగా మారింది. ట్రాఫిక్ సిగ్నల్‌పడితే కిలో మీటర్ పొడువున వాహనాలు నిలిచివుంటున్నాయి. సాధారణంగా ట్రాఫిక్ సిగ్నల్‌లేని సమయంలో నత్తనడకన వాహనాలు వెళుతున్నాయి. వాహనాలపై తామనుకున్న సమయానికి వెళ్లాలనుకుంటే కుదరని పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు ఎన్ని చర్యలు చేపడుతన్నా ఫలించడం లేదు. ప్రధాన కారణం రహదారులు అవసరానికి తగ్గట్లుగా అభివృద్ధి జరపకపోవడమే నన్నా వాదనలు వాహనదారులు నుంచి వినిపిస్తున్నాయి.

వీఐపీల వల్లే నెమ్మదిగా వాహనాలు

వీఐపీ మూమెంట్ ఉన్నప్పుడల్లా వాహనాలు మూమెంట్ నెమ్మదిగా ఉంటుంది. ప్రతీ రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:00 గంటల వరకు దాదాపు 500 బస్సులు నగర శివారులు నుంచి నగరంలోకి వస్తున్నాయి. దీని వల్ల ట్రాఫిక్ నెమ్మదిగా సాగుతోంది. నగర శివారుల్లోని పలు విద్యాసంస్థలకు చెందిన బస్సులు ఒక్కసారిగా నగరంలోకి రావడం, ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్నాయి. ట్రాఫిక్‌జాం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

- సతీష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్, టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్

కంటి చూపుమేరకు వాహనాల బారులు

టోలిచౌకి నుంచి మెహిదీపట్నం వైపు నుంచి వచ్చే రహదారిపై చూస్తే కంటిచూపు మేరకు వాహనాలే కనిపిస్తున్నాయి. ఆ వాహనాలు నత్తనడకనా ముందుకు సాగుతుండడంతో వెనుక నుంచి వచ్చే వాహనాలు కూడా వాటి వెంటనే ఉంటుండడం వల్ల రోడ్లు ఎప్పుడూ ఖాళీగా కనిపించడం లేదు. రోజుకు రోడ్లు పైకి కొత్త వాహనాలు రావడం, వీఐపీ మూమెంట్‌తో ట్రాఫిక్ సిగ్నల్ నిలిపివేస్తుండడం ఈ ట్రాఫిక్ సమస్యకు బలమైన కారణాలుగా చెప్పవచ్చు. రహదారులను అభివృద్ధి చేస్తేనే నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. నగరం ఎటూ వంద కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా ఆ మేరకు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు మాత్రం కనిపించడం లేదు.

ఎక్కడపడితే అక్కడ చెత్త - కనిపించని స్వచ్ఛత

ఆసిఫ్‌నగర్ ప్రధాన రహదారిపై రోడ్డుపై పేరుకుపోయిన చెత్తాచెదారం

కార్వాన్: ఎక్కడపడితే అక్కడ చెత్తను పారివేయకుండా నిర్ణీత స్థలంలోనే వేసేందుకు కొన్ని చోట్ల జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేసినప్పటికీ రోడ్లుపై మాత్రం ఎక్కడ చూసినా చెత్తే దర్శనం ఇస్తోంది. ఇంటింటికి వచ్చి చెత్తను తీసుకెళ్లేందుకు జీహెచ్ఎంసీ పారిశుధ్యం విభాగం అధికారులు చేపట్టిన చర్యలు కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో మచ్చుకైనా కనిపించడం లేదు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్వచ్ఛ భారత్, తెలంగాణ సీఎం కేసీఆర్ స్వచ్ఛ హైదరాబాద్ అంటూ పరిశుభ్ర వాతావరణం కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలపై కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో ప్రజలకు పూర్తిగా అవగాహన లేదన్నదానికి నిదర్శనం రోడ్లుపై ఎక్కడపడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమివ్వడమే నని చెప్పవచ్చు. కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల్లో అధిక శాతం మురికి వాడలు ఉండగా, మిగతా ప్రాంతాల్లో బస్తీలు, కాలనీలు మితంగా ఉన్నా యి. కాలనీల్లో కొద్దిగా స్వచ్ఛ హైదరాబాద్‌పై ప్రజల్లో చైతన్యం ఉన్నప్పటికీ బస్తీల్లో మాత్రం అది కనబడడం లేదు. చెత్తను బస్తీల వాసు లు చెత్త కుండీల పరిసర ప్రాంతాల వద్ద పారవేసి చేతులు దులుపుకుంటున్నారు. అం తే కాకుండా పుట్‌పాత్ వ్యాపారులు, ఇతర వ్యాపార కేంద్రాల్లోని చెత్తను వారు చౌరస్తాల్లో ఎక్కడపడితే అక్కడ పారవేయడంతో అది కాస్తా చెత్తకుప్పలుగా పేరుకుపోయి చెత్తకుండీలను తలపిస్తున్నాయి. అంతే కాకుండా తీవ్ర దుర్వాసనను వెదజల్లుతున్నాయి. దీంతో రోడ్డు పై వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సినటువంటి జీహెచ్ఎంసీ అధికారులు సైతం తూతూ మంత్రంగా చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి చేతులు దులుపుకుంటున్నారు.

స్వచ్ఛ హైదరాబాద్ పేరిట హడావిడి చేసిన ప్రభుత్వ అధికారులు ఇప్పు డు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకొని హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛ హైదరాబాద్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తల్లి ప్రాముఖ్యాన్ని ప్రచారం చేయండి

తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న సర్పంచ్ ప్రవీణ్‌యాదవ్

నార్సింగ్: తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి తల్లికి తల్లి పాల ప్రాముఖ్యతను వివరించాలని మంచిరేవుల గ్రామ సర్పంచ్ మేకల ప్రవీణ్‌యాదవ్ అన్నారు. మంచిరేవుల అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను సర్పంచ్ ప్రవీణ్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఈ విధంగా ప్రచారం కల్పించడం చాలా గొప్ప విషయమని నేడు ఎంత ఆధునిక యుగంలో మనం ఉన్నా, పిల్లలకు తల్లి పాలే బలమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, తల్లులు పాల్గొన్నారు.

ఖానాపూర్ గ్రామంలో ఎంపీపీ తలారి మల్లేష్, సర్పంచ్ రామేశ్వరం నర్సింహ నూలిపురుగుల మందు విద్యార్థులకు పంపిణీ చేయడం, తల్లి పాల కోసం ప్రచారం చేయడం కోసం గ్రామ ఆరోగ్య కమిటీతో ప్రత్యేక సమావేశమై వివరాలు వెల్లడంచారు. గ్రామంలో ప్రతి పిల్లలకు నూలి పురుగులు (డి-వార్మింగ్) మందులను పంపిణీ చేయాలని సూచించారు. అలాగే తల్లిపాల వారోత్సవాలపై తగిన ప్రచారం చేయాలని ఇంటింటికి తిరిగి తల్లులకు ప్రభుత్వం సూచించిన వివరాలు వెల్లడించాలన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం: విద్యుత్ మరమ్మత్తులు కారణంగా 11 కేవీ సాలేనగర్, 11 కేవీ ఎన్ఎస్ఎఫ్ కాలనీ ఫీడర్ పరిధిల్లో గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

సాలేనగర్ ఫీడర్ పరిధిలో.. సాలేనగర్ కంచె, ధన్‌కోట

ఎన్ఎస్ఎఫ్ ఫీడర్ పరిధిలో.....

ఎన్.ఎస్.ఎఫ్ కాలనీ, సూర్యనగర్, బాల్‌రెడ్డినగర్, అక్బర్‌పురా, మినార్ కాలనీ, వీర్‌శాంత్‌కాలనీ, ఓవైసీ కాలనీ తదితర ప్రాంతాల్లో కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

గోల్కొండకు వెళ్లే రహదారుల మరమ్మతులు

బాపూఘాట్ నుంచి టిప్పుఖాన్‌పూల్ బ్రిడ్జి వరకు చేస్తున్న బీటీరోడ్డు పనులు

మెహిదీపట్నం: ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి చారిత్రాత్మకమైన గోల్కొండ కోట వరకు రహదారులన్నింటిని తళుక్కుమనిపించే విధముగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం చర్యలు చేపట్టింది. ఇందుకు గాను మెహిదీపట్నం, నానాల్‌నగర్ మీదుగా గోల్కొండ కోటకు వచ్చే రహదారులన్నింటిపై ప్యాచ్ వర్కులు, అవసరమైన చోట బీటీ రహదారుల పనులు చేపట్టారు. దాదాపు కోటి రూపాయిలకు పైగా ఈ రహదారుల అభివృద్ధితో పాటు అప్రోచ్ రోడ్డుల మరమ్మతులు, పుట్‌పాత్‌లు మెరుగులు చేపట్టే పనులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఇప్పటికే 82 లక్షల రూపాయిలతో బీటీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ మంజూరు చేసింది. ఈ పనులు గత రెండు రోజులుగా జీహెచ్ఎంసీ వార్డు 9 పరిధిలో కొనసాగుతున్నాయి. నానాల్‌నగర్ చౌరస్తా నుంచి ఫ్లోర్‌మిల్, లంగర్‌హౌజ్ చౌరస్తా, లంగర్‌హౌజ్ బ్రిడ్జి, బాపూఘాట్, టిప్పుఖాన్ పూల్ బ్రిడ్జిచౌరస్తా, రాందేవ్‌గూడ చౌరస్తా, మిలటరీ మఖైదర్వాజా, గోల్కొండ కోట వరకు బీటీ రోడ్డు ప్యాచ్ వర్కు పనులు నిర్వహిస్తున్నారు. అంతేకాక నానాల్‌నగర్ చౌరస్తా నుంచి టోలిచౌకి మీదుగా కులీ కుతుబ్‌షాహీ టూంబ్స్, బంజారాదర్వాజా, కఠోర హౌజ్, గోల్కొండ కోట వరకు బీటీరోడ్డు ప్యాచ్ వర్కు పనులు చేపట్టనున్నట్లు డీఈ రఘు, ఏఈ శ్రీనివాస్ రావులు తెలిపారు. 23 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపారు. ఇందులో పుట్‌పాత్‌లకు రంగులు, రోడ్డు మధ్యలో జిబ్రా గుర్తులతో పాటు మరిన్ని పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను పంపారు. ఈ ప్రతిపాదనలకు సంబంధించి పనులన్నీ మంజూరైతే సాధ్యమైనంత త్వరలో పనులు చేపడతామని అధికారులు తెలిపారు.

పంద్రాగస్టు వేడుకలకు పనులు

పంద్రాగస్టు వేడుకలను దృష్టిలో ఉంచుకొని గోల్కొండ కోటకు వెళ్లే రహదారులన్నింటిని అందంగా తీర్చిదిద్దుతున్నాం. అందుకు అవసరమైన పనులన్నింటిని ఇంజనీరింగ్ విభాగం చేపట్టింది. దీనికి తోడు పారిశుద్ధ్యం విభాగం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి గోల్కొండ కోటలో పంద్రాగస్టు రోజున జాతీయ పతాకాన్ని ఎగరవేయనుండడంతో కార్యక్రమానికి విచ్చేసే రహదారులన్నింటిని తళుక్కుమనే విధంగా తీర్చిదిద్దుతున్నాం.

- ప్రదీప్‌కుమార్, డీఎంసీ, సర్కిల్ 7బీ జీహెచ్ఎంసీ

తాగిన మైకంలో కారు డ్రైవింగ్

ద్విచక్రవాహన దారుడిపై కర్రతో దాడి

లంగర్‌హౌజ్: సన్‌సిటీ మీదుగా లంగర్‌హౌజ్ వైపు వస్తున్న ఓ కారులో ఉన్న వ్యక్తులు మంగళవారం రాత్రి బాపూఘాట్ వద్ద హల్‌చల్‌చేశారు. తాగిన మైకంలో కారు హారన్ మోగిస్తూ ముందున్న ద్విచక్ర వాహనదారులను ముప్పుతిప్పలు పెట్టారు. ఎందుకు హారన్ మ్రోగిస్తున్నారని ప్రశ్నించిన పాపానికి కారులో ఉన్న వ్యక్తులు ద్విచక్ర వాహనదారుడిపై కర్రతో దాడిచేశారు. వివరాల్లోకి వెళితే... మద్యం మత్తులో కారునడుపుతూ సన్‌సిటీ మీదుగా నల్గొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ఆశీష్‌కుమార్‌తో పాటు మరికొందరు కారులో లంగర్‌హౌజ్ వైపుకు వస్తున్నారు. మద్యం మత్తులో కారు నడుపుతున్న వ్యక్తి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా హారన్ మ్రోగిస్తున్నారు. సన్‌సిటీకి చెందిన నసీరొద్దీన్ ద్విచక్ర వాహనంపై వారు నడుపుతున్న కారుముందు లంగర్‌హౌజ్ వైపుకు వస్తున్నాడు. ఎందుకు హారన్ మ్రోగిస్తున్నారని బాపూఘాట్ వద్ద వాహనాన్ని ఆపి ప్రశ్నించాడు. ఈ విషయంపై ఇరువురు మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలో ఆశీష్‌కుమార్ వెంట ఉన్న వారు కారులో నుంచి కర్రను తీసి ద్విచక్ర వాహన దారుడిపై దాడికి దిగారు. అంతేకాక అక్కడి నుంచి పరారీ అయ్యారు. ఈ సంఘటన తెలుసుకున్న సబ్ఇన్‌స్పెక్టర్ జగన్ గాయాలకు గురైన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, పరారీలో ఉన్న వ్యక్తులు కోసం కారును స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని జగన్ తెలిపారు. అయితే ఆశీష్‌కుమార్‌తో ఉన్న వ్యక్తి తాను పోలీసునంటూ హల్‌చల్ చేశాడు. దీంతో లంగర్‌హౌజ్ పోలీసులు హల్‌చల్ చేశారంటూ సోషల్‌మీడియాలో పెద్దఎత్తున ప్రచారం జరిగింది. చివరగా చూస్తే బాపూఘాట్ వద్ద జరిగిన ఈ సంఘటనలో కారులో ఉన్న వ్యక్తి నేనూ పోలీసునంటూ హల్‌చల్ చేయడమే కారణంగా మారింది.

చీప్ లిక్కర్ బాటిల్స్ పట్టివేత

వ్యక్తి అరెస్టు

లంగర్‌హౌజ్: కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారుతో పాటు వాటిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అలిజాపూర్ ప్రాంతానికి చెందిన బల్వీర్‌సింగ్ (28) మారుతీ ఓమినీ కారులో చీప్‌లిక్కర్, మద్యం బాటిల్స్‌ను అక్రమంగా తరలిస్తున్నాడు. లంగర్‌హౌజ్ నుంచి ఇబ్రహీంబాగ్ మీదుగా అలిజాపూర్ పుప్పాల్‌గూడా వైపునకు వెళుతున్న కారు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఇబ్రహీంబాగ్ వాసవి కళాశాల వద్ద పట్టుకున్నారు. కారులో 193 చీప్‌లిక్కర్ బాటిల్స్, మ్యాక్‌డొనాల్డ్, ఇంపోరియల్‌బ్లూ, ఆఫీసర్‌ఛాయిస్, ఐవాట్స్, రాయల్‌స్టేగ్ లాంటి 84 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మారుతీ ఓమినీ కారు నెంబర్ ఏపీ 29ఏసీ6591 కారును స్వాధీనం చేసుకున్నారు. బల్వీర్‌సింగ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ దీక్ష

లంగర్‌హౌజ్‌లో రిలే నిరాహారదీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

లంగర్‌హౌజ్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపాలని ఎమ్మార్పీఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కుమ్మరి సత్యనారాయణ అన్నారు. లంగర్‌హౌజ్‌లో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మాణం చేసి, ప్రధాన మంత్రి వద్దకు సీఎం కేసీఆర్ రెండు సార్లు వెళ్లి కేంద్రం త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరి రెండు అడుగులు ముందుకు వేశారని ఆయన అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో బిల్లు పెట్టే విధముగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన తెలిపారు. నిరాహారదీక్షలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, దేవేందర్, వీ.ఎస్.రాజు, యువసేన నాయకుడు బోగి బాలరాజ్, అశోక్, నాగేంద్, పి. గణేష్, తదితరులు పాల్గొన్నారు.

షాదీముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

మెహిదీపట్నం: అర్హులైనవారందరూ ప్రభుత్వం తరుపున వచ్చే సంక్షేమ పథకాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. బుధవారం షాదీముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కులను అర్హులందరికీ అందజేశారు. గోల్కొండ మండల రెవెన్యూ పరిధిలోని 19 చెక్కులను అర్హులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, మజ్లీస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పార్టీలో చేరిక

ఎమ్మెల్యే కౌసర్

మెహిదీపట్నం: ఏఐఎంఐఎం పార్టీ అభివృద్ధిని చూసి ప్రజలు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. బుధవారం హకీంపేట్, మీరాజ్‌కాలనీ, ఎండీలైన్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన మహిళలు మజ్లిస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మజ్లిస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రజలు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలన్నింటిని దగ్గరుండి ప్రజలకు అందే విధముగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. అంతేకాక పార్టీ తరుపున ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తున్నామని, వీటన్నింటిని గమనించిన ప్రజలు పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. మజ్లిస్ పార్టీలో చేరేందుకు ఆసక్తిగలవారంతా ముందుకు రావాలని ఆయన తెలిపారు.

మతాలకు అతీతంగా ప్రజల్లోకి వెళ్లి అభివృద్ధిని చేపడుతున్నామని ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు.

ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ సమక్షంలో మజ్లిస్ పార్టీలోకి చేరుతున్న మహిళలు

అంచెలంచెలుగా డ్రైనేజీ సమస్య పరిష్కారం

శాతంపహాడ్‌లో 18 లక్షలతో సివరేజ్‌లైన్ పనులు ప్రారంభం

లంగర్‌హౌజ్: కార్వాన్ నియోజకవర్గంలో అంచెలంచెలుగా డ్రైనేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా ముందుకెళుతున్నామని కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకి శాతం పహాడ్‌లో జలమండలికి చెందిన రూ. 18 లక్షల నిధులతో సివరేజ్ లైన్ పనులను ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ డ్రైనేజీ సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన అన్నారు.

కార్యక్రమంలో జలమండలి డివిజన్ 3 జీఎం స్వామి, డీజీఎం జవహర్‌ఆలీ, ఇతర మజ్లీస్‌పార్టీ నాయకులు హాజరైయ్యారు.

కరెంట్ సమస్యలుంటే ఫోన్ చేయండి

మెహిదీపట్నం: తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారులు ఢంకా మోగించి మరీ చెబుతున్నారు. అయితే కేవలం విద్యుత్ మరమ్మతుపనులు ఉన్నప్పుడు మాత్రమే కరెంటు కోతలు ఉంటాయని, లేని పక్షంలో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, ఇతర సమస్యలు వల్ల కరెంటు పోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అయితే రేతిబౌలి తెలంగాణ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ పరిధిలో ఉన్న కొన్ని ఎఫ్‌వోసీ సెంటర్లకు సంబంధించిన ప్రాంతాలు వారీగా ఫోన్‌నెంబర్లు వివరాలు ఈ కింది విధముగా ఉన్నాయి.

విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ఎఫ్‌వోసీ	ఫోన్‌నెంబర్లు
ఇబ్రహీంబాగ్ సబ్‌స్టేషన్ ఎఫ్ఓసి	9493193119
హిమయాత్‌సాగర్ సబ్‌స్టేషన్ ఎఫ్ఓసి	8688749801
గోల్కొండ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619782
లంగర్‌హౌజ్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619784
షేక్‌పేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619794
మెహిదీపట్నం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619796
రేతిబౌలి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619780
మాసాబ్‌ట్యాంక్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619790
ఏసీ గార్డ్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619786
ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619792
విజయనగర్‌కాలనీ విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎఫ్‌వోసీ	9490619788

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 97036 18721
శ్రీనివాస రావు : 9985921368

ఆంధ్రజ్యోతి
18
మల్కాజిగిరి నియోజకవర్గం
హైదరాబాద్ । గురువారం 3 ఆగస్టు । 2017

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో యాంటి డ్రగ్స్ వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. యువత తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్ యాదవ్, రోహిత్, విద్యాసాగర్, శ్రీనివాస్, సాయికిరణ్, మహేశ్, సంజయ్, కౌశిక్ పాల్గొన్నారు. - మల్కాజిగిరి

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తం

ఏఎస్‌రావునగర్: కాప్రా సర్కిల్ ఏఎస్‌రావునగర్, చర్లపల్లి డివిజన్‌లలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా కొనసాగుతుంది. అనేక కేంద్రాలలో కనీససౌకర్యాలు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అద్దె కొంపలలో అరకొర వసతుల నడుమ వారు ఆశ్రయం పొందుతున్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని బీజేఆర్ కాలనీ, మారుతీనగర్, చర్లపల్లి డివిజన్‌లోని చిన్న చర్లపల్లి, పెద్ద చర్లపల్లి, పుక్కట్‌నగర్, భరత్‌నగర్ తదితర ప్రాంతాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు అన్నీ ఇరుకైన అద్దె గదులలో నడుస్తున్నాయి. ప్రతి కేంద్రంలో దాదాపు ముప్పై మంది చిన్నారుల వరకు ఉంటున్నారు. చర్లపల్లిలో చిన్న చర్లపల్లి, భరత్‌నగర్ రెండు సెంటర్లకు ఒక్క టీచర్ నిర్వహిస్తున్నారు. సరైన గాలి, వెలుతురు, మరుగుదొడ్ల సదుపాయం, పారిశుధ్య నిర్వహణలేక చెత్తాచెదారం తదితర సమస్యలతో ఇరుకైన గదులలో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తుండడంతో చిన్నారులకు పౌష్టికాహారం దేవుడెరుగు గాని ఇతర అనారోగ్య సమస్యలు ఎదురయ్యే దుస్థితి నెలకొంది. దాదాపు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు కూర్చోవడానికి, పడుకోవడానికి సరైన వసతి లేకపోవడంతో కటికనేల మీద కూర్చొనే భోజనం, నిద్ర పోవాల్సిన పరిస్థితి ఉంది. పిల్లలు ఆడుకోవడానికి ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఆటవస్తువులు ఉండాలి కాని అవి ఎక్కడా కనిపించడం లేదు. ఆయా కేంద్రాలలో రిజిస్టర్ మెయింటనెన్స్ కూడా సరిగా ఉండడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

బీజేఆర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో కటిక నేలమీదనే నిద్రిస్తున్న చిన్నారులు

పుక్కట్‌నగర్ అంగన్ వాడీ కేంద్రంలో ఆహార నాణ్యతను పరిశీలిస్తున్న స్థానికులు

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించాలి. ఇరుకైన అద్దె గదుల్లో సదరు కేంద్రాలను నిర్వహించడంవల్ల చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అన్ని కేంద్రాలకు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను నియమించాలి. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు వడ్డించే ఆహారం నాణ్యత లోపిస్తుంది. నాసిరకం బియ్యం, పప్పుదినుసులతో ఆహారం వండుతున్నారు. దీంతో చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు దృష్టి సారించాలి.

- కేవీఎల్ఎన్ రావు, చర్లపల్లి

రైల్వే సమస్యలపై జీఎంతో చర్చించిన ఎమ్మెల్సీ

రైల్వే జీఎంను కలిసి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యలపై ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, మల్కాజిగిరి వాసులు రైల్వే జీఎం వినోద్ కుమార్‌యాదవ్‌ను బుధవారం కలిసి చర్చించారు. ముఖ్యంగా మల్కాజిగిరి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కొన్ని ఎంఎంటీఎస్ సర్వీసులు ప్రవేశపెట్టాలని, మౌలాలి- హైటెక్ సిటీ మధ్య నూతనంగా ఎంఎంటీఎస్ రైలు ప్రవేశపెట్టాలని కోరారు. మల్కాజిగిరి పరిధిలో పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు హైటెక్‌సిటీలో ఉద్యోగాలు చేస్తున్నారని నిత్యం ఇక్కడి నుంచి హైటెక్‌సిటీకి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన జీఎం దృష్టికి తెచ్చారు. అదే విధంగా అభివృద్ధి చెందుతున్న మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని జీఎంకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. లాలాగూడ- మల్కాజిగిరి రైల్వేస్టేషన్ల మధ్యన డ్రైనేజీ సిస్టం బాగాలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శి బీటీ శ్రీనివాస్, ప్రతినిధి బృందం సభ్యులు ప్రియతం రామకృష్ణ, వాసంశెట్టి శ్రీనివాస్, మంత్రవాది రాంచందర్ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ఆధ్వర్యంలో జీఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు.

జవహర్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

యాప్రాల్: జవహర్‌నగర్ గ్రామం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నానని మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ బుధవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్‌నగర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాల వంటి వసతుల కల్పన కోసం నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

ఘట్‌కేసర్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఏపీఎం తౌర్యానాయక్ తెలిపారు. నేడు మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో నిరుద్యోగులు ఇంగ్లీష్, కంప్యూటర్ నేర్చుకొనుటకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పదవ తరగతి, పైచదువులు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత శిక్షణతో పాటు మూడు నెలల వరకు వసతి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

హోమియో ఉచిత వైద్యశిబిరానికి స్పందన

బోడుప్పల్: ఫీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత హోమియో వైద్యశిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. శంకర్‌నగర్ డివిజన్ టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింహారావు ఆధ్వర్యంలో కమిటీ హాల్ వద్ద ప్రతి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హోమియో ఔషధ ప్రమాణీకరణ విభాగం కేంద్రీయ హోమియోపతి పరిశోధన మండలి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ప్రతి వారం నిర్వహిస్తున్నటు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రాధిక -దమ్మాయిగూడ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ డివిజన్ రాధికా చౌరస్తా నుంచి దమ్మాయిగూడ రోడ్డులో పుట్‌పాత్ ఆక్రమణలను బుధవారం జీహెచ్‌ఎంసీ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో రోడ్డు పుట్‌పాత్ ఆక్రమణలవల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ట్రాఫిక్, స్థానిక పోలీసులు సహకారంతో ఆక్రమణలను తొలగించారు. ఇక నుంచి రోడ్డు ఆక్రమణలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఏసీపీ సంతోష్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీఎస్‌లు మదన్‌రాజు, మనోరాజు, శ్రీనివాస్, చైన్‌మెన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

● పరిశీలన..

నాచారంలోని లాల్‌బహదూర్‌శాస్త్రి సామాజిక భవనం చాలా కాలంగా సగం స్లాబ్ వేసి పూర్తికాకుండా ఉండటంతో బుధవారం డివిజన్ కార్పొరేటర్ శాంతిశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను మంజూరు చేయిస్తామని, తొందరలోనే పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, జంగం అశోక్, శ్రీరాంసత్యనారాయణ, నవీన్, రామరాజు, రాజేష్‌గౌడ్, గ్యారకిరణ్, మల్లేష్, బుచ్చిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. - నాచారం

పార్కింగ్ లారీలతో డేంజర్

● లారీలను ఢీకొని మృత్యువాత పడుతున్న ప్రజలు

నాగారం ఐకం కంపెనీ మూలమలుపు వద్ద నిలిపిన లారీలు

కీసర: మండల పరిధిలోని పలు ప్రధాన రహదారులపై డ్రైవర్లు లారీలను తమ ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. ఆ లారీలను ఢీకొని ద్విచక్ర వాహనాదారులు ప్రాణాలు కోల్పోతున్నా సంబంధిత అధికారులు డ్రైవర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. మండల పరిధిలోని నాగారం, రాంపల్లి, కీసర, ఆహ్మద్‌గూడ, చీర్యాల్, యాద్గార్‌పల్లి, తిమ్మాయిపల్లి తదితర గ్రామాల ప్రధాన రోడ్డుపై లారీలు, డీసీఎం, ఇతర భారీ వాహనాల డైవర్లు తమ ఇష్టానుసారంగా వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా లారీలను పార్కింగ్ చేస్తుండటంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్లపై మలమూత్రవిసర్జనకని, టీకని, టిఫిన్‌కని కారణాలు లేకున్నా కాలయాపాన కోసం లారీ డ్రైవర్లు ప్రధాన రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. కాగా మండలంలోని నాగారం గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి ఆహ్మద్‌గూడ వరకు విద్యుత్ దీపాలు వెలుగుతున్న, ఐకాం వద్ద ఉన్న అటవీ శాఖ రోడ్డు వద్ద, మండలంలోని ఇతర ప్రధాన రహదారుల వద్ద విద్యుత్ దీపాలు లేక పూర్తిగా అంధకారం ఉంటుంది. దీనికి తోడు లారీలు, ఇతర వాహనాలు రోడ్లపై, మూలమలుపు వద్ద పార్కింగ్ చేస్తున్నారు. దీంతో యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో మండల కేంద్రం కీసరలోని పెంతాకాస్ట్ చర్చి దగ్గర్లోని మూల మలపు వద్ద ఒక రెడిమిక్స్ లారీ రాత్రి పార్క్ చేశాడు. కాగా మూల మలపు వద్ద పూర్తిగా అంధకారం ఉండటంతో ఆగి ఉన్న లారీని గమనించక ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు లారీని ఢీకొట్టారు. దీంతో వారు అక్కడిక్కడే మృతి చెందారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

మౌలాలి డివిజన్‌లోని పలు కాలనీలలోగల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని టీఆర్ఎస్ నాయకుడు అమీనుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

- మౌలాలి

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి

మల్కాజిగిరి 7801004123 అల్వాల్ 9391147510
నేరేడ్‌మెట్ 9989548837 మౌలాలి 9177377393
గౌతంనగర్ 8885550588 యాప్రాల్ 9391175116

పెండింగ్ పనులను పూర్తి చేయించండి

సర్కిల్ కార్యాలయంలో డీసీ అధికారులతో డివిజన్ అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న కార్పొరేటర్ 'ఆకుల'

మల్కాజిగిరి: డివిజన్‌లో పెండింగ్ పనులను సత్వరమే జరిగేలా చర్యలు తీసుకుని డివిజన్ అభివృద్ధికి సహకరించాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు వివిధ శాఖల అధికారులను కోరారు. ఈమేరకు బుధవారం ఉదయం ఆయన జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలోని డీసీ చాంబర్‌లో ఆయా విభాగాల అధికారులతో అభివృద్ధి, పెండింగ్ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఇప్పటికే మంజూరయిన రోడ్లు, భూగర్భ డ్రైనేజీలు, మురుగు కాలువలతో పాటు నీటి సమస్య నివారణకుగాను బోరు వెల్ మరమ్మతులు, పైప్‌లైన్‌ల ఏర్పాటు సత్వరమే పూర్తిచేయించాలని అన్నారు. ముఖ్యంగా డివిజన్‌లో శానిటేషన్ పనులు సక్రమంగా జరుగడం లేదని శానిటరీ అధికారులు, సిబ్బంది శానిటేషన్‌పై దృష్టిపెట్టి డివిజన్‌ను పరిశుభ్రతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా తాళ్ళబస్తీ వద్ద రైల్వే ట్రాక్ సమీపంలో నిత్యం చెత్తను డంప్ చేస్తున్నారని దీంతో చూసేవారికి సైతం ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఇక్కడి నుంచి చెత్తడంపింగ్‌ను ఎత్తివేయాలని ఆయన శానిటరీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ రోడ్డుపై సైతం డంపింగ్‌ను నిలిపివేయాలన్నారు. ముఖ్యంగా ప్రజలు సైతం పచ్చదనం పరిశుభ్రతలో డివిజన్‌ను ఆదర్శవంతంగా ఉంచేందుకు చేసే ప్రయత్నంలో పూర్తిగా సహకరించాలని కోరారు. నాలాలు, కల్వర్టులపై అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారని ప్రశ్నించారు. నాలాలు, కల్వర్టులపై నిర్మాణాలు సాగిస్తున్న వారిపట్ల తక్షణమే చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో డీసీ వేణుగోపాల్, డీఈ నాగేందర్, ఏఈ స్వాతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డిలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణకు చేరిన బస్సుయాత్ర

యాప్రాల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ ఇన్‌చార్జి చినయ్‌విశ్వం, బాలమల్లేష్

యాప్రాల్: ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్ బస్సు యాత్ర ఆగస్టు 1న తెలంగాణలోకి ప్రవేశించింది. రాష్ట్రంలో ఈ బస్సు యాత్ర నాలుగు రోజులుగా కొనసాగుతుందని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఈ బస్సుయాత్ర యాప్రాల్‌కు చేరింది. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ జాతీయ ఇన్‌చార్జి, కేరళ మాజీ మంత్రి చినయ్‌విశ్వం, తెలంగాణ ఇన్‌చార్జి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ తెలంగాణ ఇన్‌చార్జి ఎన్. బాలమల్లేష్, పూలమాలలువేసి నివాళులర్పించారు. దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్య, యువజన వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని, తెలంగాణలో అందరికీ శాస్త్రీయ విద్యావిధానం అమలు చేయాలని, కేజీ టు పీజీ ఉచిత విద్యను తక్షణమే అమలు చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఓంకార్, నాగజ్యోతి, దశరథ్, కృష్ణమూర్తి, జంగయ్య, చంద్రయ్య, సదానంద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహా మహిమాన్వితుడు

లక్ష్మీవేంకటేశ్వరుడు

- భక్తుల కోరికలు తీర్చే ఇష్టదైవంగా ప్రసిద్ధి
- ప్రతిఏటా సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు
- నేటి నుంచి ఐదురోజుల పాటు అంగరంగ వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఆనంద్‌బాగ్ క్రాస్‌రోడ్‌లో నెలకొన్న శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారు భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇష్టదైవంగా ప్రసిద్ధిగాంచారు. అనతికాలంలోనే ఈ ఆలయ ప్రతిష్ట దినదిన ప్రవర్ధమానమై నేడు నగరంలో పేరుగాంచిన స్వామివారి ఆలయాల్లో ఇదొక ఆలయంగా ప్రసిద్ధికెక్కింది. నిత్యం ఈ ఆలయంలో నిత్యకల్యాణం పచ్చతోరణంలా వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వివిద ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఇక శనివారం స్వామివారి వారం కావడంతో వేలమంది భక్తులు ఎక్కడెక్కడినుంచో వచ్చి స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించుకుని తరిస్తుంటారు. ప్రతి నెలా రెండో ఆదివారం స్వామివారి కల్యాణోత్సవాన్ని అయ్యావార్లు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఒకప్పుడు అతి చిన్న ఆలయంగా అవతరించిన స్వామివారి ఆలయం నేడు ఎంతో మంది భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తుంది. సుమారు 27 సంవత్సరల క్రితం ఇక్కడ శ్రీరామ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నగుడి ఏర్పాటుచేసి అందులో స్వామివారి విగ్రహం పెట్టి పూజలు చేసేవారు. కాలక్రమేణ స్థల మహత్యమో ఏమో గాని ఇక్కడ భక్తిభావం పెరిగి ఈ ఆలయం నేడు ఎంతో ప్రాశస్త్యం సంపాదించింది. 1996-98 మధ్య కాలంలో ఆలయంలో ఆంజనేయస్వామి మూలవిరాట్‌తో పాటు, అమ్మవారి మూలవిరాట్‌లు ప్రతిష్ఠింపచేశారు. దీంతో ఈ ఆలయాన్ని 2001లో దేవాదాయ శాఖ ఆధీనంలోకి వెళ్లి మరింత అభివృద్ధికి నోచుకుంది. దాతల సహకారంతో 2003లో ధ్వజస్థంభ ప్రతిష్టాపన, 2014లో ఆలయకమిటీ ప్రతినిధులు, భక్తుల సహకారంతో గాలిగోపుర నిర్మాణం పూర్తిచేసి ఆలయాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకవచ్చారు. ప్రతిశనివారం ఈ ఆలయంలో వచ్చిన విరాళాలతో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహిస్తున్నారు.

ఆలయంలో నిత్యకల్యాణం పచ్చతోరణం..

ఈ ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి శుక్రవారం పల్లకీసేవ, శనివారం భక్తులకు, పేదలకు అన్నసంతర్పణ, ప్రతినెల రెండో ఆదివారం లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది ధనుర్మాస ప్రత్యేక పూజల్లో భాగంగా నెలరోజులపాటు ప్రత్యేక పూజలు, ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, ఉత్తర ద్వారా దర్శనం, స్వామివారికి చందనోత్సవం నిర్వహిస్తారు.

కొలిచే భక్తుల కొంగు బంగారం

ఈ ఆలయంలో స్వామివారిని కేవలం స్వామివారి

ఆనంద్‌బాగ్‌లోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయం

కోవెలలో వెలిగించిన దీపకాంతుల మధ్యనే భక్తులు దర్శనం చేసుకుంటారు. స్వామివారి ఆలయంలో ఎలాంటి విద్యుత్ కాంతులు ఉండవు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, పెళ్లిళ్ల సకాలంలో జరగాలనుకున్న భక్తులు స్వామివారి ఆలయంలో 108 ప్రదక్షిణాలు చేసి మొక్కుకుంటే ఆ కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో ఎక్కడెక్కడి నుంచో భక్తులు కోరికలు తీర్చే వెంకన్న దర్శనానికి వస్తుంటారు.

స్వామివారి మూలవిరాట్

నేటినుంచి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రతిఏటా నిర్వహించే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ఐదురోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. గురువారం ఉదయం ప్రభాతసేవ, కోయిల్ అళ్వార్ తిరుమంజన సేవ, సాయంత్ర అంకురార్పణ, శుక్రవారం ధ్వజారోహణం, గరుడహోమం, భేరీపూజ, దేవతాహ్వానం, శనివారం ఎదుర్కోలు ఉత్సవం, శ్రీవారి కల్యాణం, సాయంత్రం స్వామివారి రధయాత్ర హనుమంతసేవ, ఆదివారం సుదర్శన హోమం, పూర్ణాహుతి, చక్రస్నానం, వసంతోత్సవం, మహాకుంభ సంప్రోక్షణ, సాయంత్రం దేవతోద్వాసన, శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధనలు, సప్తవరణాలు, దీపోత్సవం, డోలోత్సవం, దర్బార్‌సేవ, కార్తీక పౌర్ణమి సోమవారం రోజున ఉత్సవాంత స్నపనం, అరమణి కైంకర్యం, శ్రీనివాస గద్యం, మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

రెండు దశాబ్దాలుగా స్వామివారి సేవలో..

స్వామివారి సేవలో రెండు దశాబ్దాలుగా అర్చకునిగా పనిచేస్తున్నాను. భక్తుల కొలిచే బంగారంగా స్వామివారి సేవలు చెప్పలేనివి. భక్తులు తమకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వారి ఇబ్బందులు స్వామివారి ఆలయంలోకి వచ్చి దర్శనం చేసుకుని మనసారా మొక్కుకుంటే వారి ఇబ్బందులు తొలిగిపోయి సర్వసుఖాలు అనుభవిస్తారని నమ్మకం. అందుకే ఈ ఆలయానికి భక్తుల సంఖ్య రానురానూ మరింత పెరుగుతుంది. భక్తుల సహయ సహకారాలతో ఆలయాన్ని ఎంతో అభివృద్ధిలోకి తీసుకరాగలిగాం. దేవాదాయ శాఖ నుంచి సైతం ఆలయ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది.

- ముడుంబై వేంకటరమణాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు

భక్తుల సహకారంతోనే..

వేలాదిమంది భక్తుల సహకారంతోనే ఆలయం నేడు ఎంతో అభివృద్ధి చెందింది. వారి సహకారంతోనే స్వామివారికి, అమ్మవార్లకు బంగారు ఆభరణాలు సమకూరాయి. భక్తుల కొంగుబంగారంగా స్వామివారు నిలుస్తున్నారు కావునే భక్తుల తాకిడి ఈ ఆలయానికి ఉంటుంది..

- చంద్రమోహన్, ఈవో

డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపా కాంప్లెక్స్, లాల్‌బహదూర్‌నగర్‌లలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఎన్.జగదీష్‌గౌడ్ వాటర్‌వర్క్స్, మున్సిపల్ అధికారయంత్రాంగంతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా నీటి సమస్య, లీకేజీలు, భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు, రోడ్లు తదితర సమస్యలను ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకవచ్చారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం జాన్‌షరీఫ్, మేనేజర్ రజనీకాంత్, లతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

డివిజన్‌లో అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహిస్తున్న కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

● మురుగు.. పరుగు

మౌలాలి డివిజన్‌లోని లక్ష్మీనగర్ కాలనీలోగల స్మశానవాటిక మందు వారం రోజులుగా మురుగునీరు ఉప్పొంగి కాలనీలోని ప్రధాన, అంతర్గత రహదారుల వెంబడి ప్రవహిస్తుండడంతో కాలనీవాసులు, సమీపంలో ఉన్న స్కూలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శానిటేషన్ అధికారులకు పిర్యాదు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- మౌలాలి

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-31, బెండకాయ-33, పచ్చిమిర్చి-43, కాకరకాయ- 28, బీరకాయ-23, క్యాబేజి-11, బీన్స్-43, క్యారెట్-48, కాలీఫ్లవర్-23, దొండకాయ-23, చిక్కుడు-53, గోకరకాయ-33, బీట్‌రూట్-25, కాప్సికం-38, ఆలుగడ్డ-14, కీర-16, దోసకాయ-23, సొరకాయ-15, పొట్లకాయ-18, కందగడ్డ-23 ఉల్లిపొరక-9, ఉల్లిగడ్డలు-13, అరటి-9, చామగడ్డ-28, ముల్లంగి-9.

పిల్లలకు తల్లిపాలు శ్రేష్ఠం

● డాక్టర్ ప్రసన్న లక్ష్మీ ● ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు

డాక్టర్ ప్రసన్న లక్ష్మీ

అల్వాల్: తల్లిపాల ఆవశ్యకతను వివరించడంతో పాటు తల్లిపాల వలన కలిగే ఉపయోగాలను గర్భిణులకు, తల్లులకు వివరించేందుకు తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. శిశువుల ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటానికి తల్లిపాల ఎంతో ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు. తల్లి తీసుకున్న ఆహారం నుంచి విలువైన పోషకాలు, విటమిన్‌లు, మినరల్స్ తల్లిపాల నుంచి శిశువుకు అందుతాయి. అందుకే తల్లిపాలు అమృతమని అంటారు. నేటి ఆధునిక కాలంలో మహిళలు ఉద్యోగాలు చేస్తుండటంతో చిన్నారులకు పాలు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని పరిస్థితుల్లో కొంత మంది పోతపాలు పట్టిస్తారు. పోతపాల వలన శిశువు ఎదుగుదల ఉండదని, ఆనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులకు ముర్రుపాలు తాగించడంతో వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని డాక్టర్ ప్రసన్నలక్ష్మీ పేర్కొన్నారు. తల్లిపాలు పిల్లలకు దివ్యౌషధమన్నారు. ఆగస్టు 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ఆవశ్యకతను ఆంధ్రజ్యోతికి వివరించారు.

ప్రశ్న:తల్లిపాలతో పిల్లలకు ఎలాంటి ఉపయోగం.

జవాబు: తల్లిపాలు శిశువు ఎదుగుదలకు ఎంతో దోహదపడుతాయి. శిశువులు పుట్టిన వెంటనే తల్లి పాలు తాగించాలని అప్పుడే వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ప్రతి తల్లి పిల్లలకు పాలివ్వడానికే ప్రాధాన్యత ఇవ్వాలి. కొంత మందికి పోతపాలు తాగిస్తుంటారు. అది మంచి పద్ధతి కాదు. వీలైనంత వరకు తల్లిపాలు తాగించాలి. తల్లిపాలు తాగించకపోతే శిశువులో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

ప్రశ్న: కొంత మంది పాలివ్వడానికి మహిళలు ఇష్టపడరు. వారికి ఎలాంటి సూచనలు ఇస్తారు?

జవాబు: ఆధునిక యుగంలో మహిళలు ఉద్యోగాలు చేస్తుంటారు. డెలివరీ అయిన కొద్ది రోజులకే తిరిగి విధుల్లోకి చేరాల్సిన పరిస్థితి. అలాంటి వారు శిశువులకు నిర్ణీత సమయంలో పాలు ఇవ్వలేకపోతున్నారు. కొంత మంది మహిళలు తమ శరీర ఆకృతి దెబ్బతింటుందనే భావనతో పాలు ఇవ్వరు. ఇది మంచి పద్ధతి కాదు. తల్లిపాలే శిశువుకు మేలు.

ప్రశ్న: శిశువుకు తల్లిపాలు ఎన్ని నెలల వరకు అందించాలి?

జవాబు: శిశువు జన్మించినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇస్తే మంచిది. ఆరు నెలల నుండి రెండేళ్ల వరకు తల్లిపాలతోపాటు ఆహార పదార్థాలను అందివ్వాలి. ఆరు నెలల పాటు తల్లి పాలు తాగిన శిశువులో ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. వ్యాధి నిరోధక శక్తి సైతం వారిలో పెరుగుతుంది.

ప్రశ్న: శిశువుకు పాలు తాగించడం వలన ఎలాంటి ఫలితాలు ఉంటాయి.

జవాబు: శిశువుకు తల్లిపాల నుంచి శరీర అవసరానికి కావాల్సినటువంటి విటమిన్‌లు, మినరల్స్ అందుతాయి. తల్లి, బిడ్డల మధ్య అన్యోన్యతకు దోహదపడుతుంది. బిడ్డకు పాలు ఇవ్వని వారితో పోలిస్తే ఇచ్చిన వారికి వెంటనే గర్భం వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

ప్రశ్న: ప్రసవం అయిన తరువాత ఎప్పటి నుంచి శిశువుకు పాలు ఇవ్వొచ్చు.

జవాబు: ప్రసవం తరువాత గంట నుంచే శిశువుకు పాలు ఇవ్వాలి. శస్త్రచికిత్స ద్వారా ప్రసవించిన వారికి ఆరు గంటల నుంచి 12 గంటల మధ్య బిడ్డకు పాలు ఇవ్వాలి.

ప్రశ్న: ముర్రు పాల వల్ల శిశువుకు ఉపయోగం ఏమిటి?

జవాబు: శిశువు పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలి. ఈ ముర్రు పాలు శిశువుకు వ్యాక్సినేషన్ లాంటిది. తప్పనిసరిగా తాగించడానికి ప్రయత్నించాలి. ఈ పాలు పసుపు పచ్చగా, జిగురుగా ఉంటాయి. కొంత మంది శిశువుకు తాగించడానికి ఇష్టపడరు. శిశువు జన్మించిన వెంటనే తాగిస్తే మరీ మంచిది.

'గుంతలకు వెంటనే మరమ్మతులు చేయాలి'

డిఫెన్స్‌కాలనీలోని భవన్స్ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్‌కాలనీలోని భవన్స్ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డులో ఏర్పడిన గుంత కారణంగా ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి రోజు వందల మంది విద్యార్థులు, వివిధ పనులు మీద ఈ రోడ్డు ద్వారా ప్రయాణిస్తుంటారు. అయితే రోడ్డుపై పెద్దపెద్ద గుంత కారణంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పదిహేను రోజుల క్రితం చిన్న గుంత ఏర్పడి రోజురోజుకు పెరిగి నేడు సగం రోడ్డు వరకు వ్యాపించింది. గుంత లోతు పెరుగుతూ ప్రమాదాలకు నిలయంగా మారింది. అయినా పట్టించుకొనేవారు లేరని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాలలో ఈ మార్గం ద్వారా ప్రయాణించాలంటనే భయంతో వణికిపోతున్నారు. వాహనాదారులు, పాదచారులకు ప్రమాదకరంగా ఉన్న ఈ గుంతకు వెంటనే మరమ్మతులు చేయాలని విద్యార్థులు, ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు చెక్కుల పంపిణీ

ఆలయ కమిటీ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న జితేంద్రనాథ్

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్‌లోని ఆలయకమిటీ సభ్యులకు బోనాల పండుగకు సంబంధించిన చెక్కులను కార్పొరేటర్ జితేంద్రనాథ్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, జనార్దన్, శ్రావణ్ ముదిరాజ్, గౌతమ్, తిరుపతిరావు, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఎన్‌క్లేవ్‌లో దొంగతనం

తెరిచి ఉన్న బీరువా, సెంట్రల్ లాక్‌ను పగులగొట్టిన దుండగులు

అల్వాల్: అల్వాల్‌లోని జొన్నబండ గణేష్ ఎన్‌క్లేవ్‌లో బుధవారం తెల్లవారుజామున ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఇంటికి తాళం వెసి కుటుంబ సభ్యులు పెళ్లికి వెళ్లడంతో చోరీ జరిగింది. గణేష్ ఎన్‌క్లేవ్‌లో తెల్లవారుజామున 2 నుంచి 3 గంటల మధ్యలో దొంగలు ప్రధాన ద్వారానికి ఉన్న సెంట్రల్ లాక్‌ను తొలగించి లోనికి ప్రవేశించారు. ఇంట్లో బీరువాలో దాచిన 40 వేల నగదు, 4 తులాల బంగారు ఆభరణాలు, ఒక ల్యాబ్‌టాప్‌ను తీసుకుని పరారయ్యారు. ఇంటి యజమాని కృష్ణమోహన్‌రెడ్డి, భార్య మాధవి బంధువుల పెళ్లి కోసం వెళ్లిన సమయంలో పక్కా ప్లాన్ వేసిన దుండుగుల దొంగతనానికి పాల్పడ్డారు. బీరువాలు, కబోర్డులను తొలగించి నగదును, బంగారు ఆభరణాలను దోచుకున్నారు. ఊరి నుంచి తిరిగొచ్చిన కృష్ణమోహన్‌రెడ్డి చోరీ విషయం గమనించి అల్వాల్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అంతకు ముందు పోలీసులు డాగ్ స్క్వాడ్‌ను రప్పించి చోరీ విషయాన్ని పరిశీలించారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

అల్వాల్: బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. అల్వాల్‌లో బీజేపీ నూతన కార్యాలయాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. 2019లో బీజేపీ గెలుపు కోసం కిందిస్థాయి కార్యకర్తలతో నాయకులు ఎప్పటికప్పుడు సమావేశమవుతూ పార్టీని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పెద్దగా జరగడం లేదని, ప్రజలంతా జాతీయ పార్టీ అయిన బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ పార్టీ బీజేపీనేనని ఆయన పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు, బలహీనవర్గాల సమస్యలు పూర్తిగా తొలగిపోతాయన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కార్యకర్తలు, నాయకులు ఎప్పటికప్పుడు చొరవచూపాలని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను చేయాల్సిన అవసరం ఉందన్నారు. అల్వాల్ సర్కిల్‌లో బీజేపీ బలంగా ఉందని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఈ నూతన కార్యాలయం దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షుడు కాంతారావు, కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు జగదీష్, రాజాసింహారెడ్డి, వెంకటేష్, రాజ్‌కుమార్‌గౌడ్, శ్రీశై లం, అనిల్ రాజ్, కృష్ణారెడ్డి, శేఖర్, సంతోష్‌గౌడ్, శ్రీకాంత్, ప్రకాష్‌బాబు, సందీప్, రాణా పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

రజకుల సమస్యలు పరిష్కారానికి తహసీల్దార్‌కు వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రజక సంఘు సభ్యులు

మౌలాలి: రజక కులస్థుల సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ అశ్వార్‌అహ్మద్‌ను తెలంగాణ రజక (దోబి) అభివృద్ధి సంస్థ సభ్యులు కోరారు. మల్కాజిగిరి తహసీల్దార్ అశ్వార్ అహ్మద్‌ని సంస్థ సభ్యులు కలిశారు. అనంతరం వారు సంతోష్‌మానగర్ కాలనీలో మీడియాతో మాట్లాడుతూ సరైన దోబీఘాట్లు లేనందున కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నేరేడ్‌మెట్, ఆర్కెపురం, కృష్ణానగర్, దేవినగర్, కాకతీయనగర్, వాజ్‌పెయినగర్, భగత్‌సింగ్‌నగర్, అంతెయ్యనగర్‌లో నివసిస్తున్న సుమారు 300 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.నేరేడ్‌మెట్ పరిధిలోని ముక్కిడి దాని చెరువు సమీపంలో స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ గ్రేటర్ చైర్మన్ ఎం.నర్సింహ, సలహాదారుడు సుధాకర్, నేరేడ్‌మెట్ అధ్యక్షుడు దామగల్ల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి పులిమామిడి రమేష్, కార్యదర్శి శంకర్, కోశాధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 9985908909

ఆంధ్రజ్యోతి
18
ముషీరాబాద్
హైదరాబాద్ గురువారం 3 ఆగస్టు 2017
నియోజకవర్గం

మంచినీటి సరఫరా బంద్‌తో ఇబ్బందిపడ్డ ప్రజలు

ముషీరాబాద్: కృష్ణా పైప్‌లైన్ మరమ్మతులలో భాగంగా బుధవారం మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందిపడ్డారు. చిలకలగూడ రిజర్వాయర్ పరిధిలోని ముషీరాబాద్, ఆజామాబాద్, బాగ్‌లింగంపల్లి సెక్షన్లతోపాటు భోలక్‌పూర్‌లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడ్డప్పటికీ జలమండలి అధికారులు అవసరమైనవారికి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశారు. చిలకలగూడ రిజర్వాయర్ డీజీఎం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసరం ఉంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు.

హుండీని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది,భక్తులు

ఆంజనేయస్వామి హుండీ ఆదాయం 2,95,766

చిక్కడపల్లి: చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి ఆలయం హుండీ ఆదాయం 2లక్షలా95వేలా766 రూపాయలు వచ్చింది. బుధవారం ఆలయంలో రెండు నెలల ఆరు రోజుల హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ అసిస్టెంట్‌కమిషనర్ బాలాజి, ఇన్‌స్పెక్టర్ ధీరజ్‌కుమార్ సమక్షంలో ఆలయ సిబ్బంది, భక్తులు లెక్కించారు. ఆలయ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఈవో హేమంత్‌కుమార్, ధర్మకర్తలు మనోహర్, రమేశ్‌గాంధీ, వంశీ, దయానంద్, కె.నరేశ్‌రెడ్డి, రచ్చ శ్రీనివాస్, ప్రభుషా, ఎక్స్ అఫీషియో మెంబర్ కృష్ణమూర్తి, ఆలయ అర్చకులు వెంకన్న, సిబ్బంది ఆచారి, భక్తులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలో పేర్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకుడు బాబర్, జీహెచ్‌ఎంసీ సిబ్బంది

'ఓటరు జాబితాలో పేర్లు నమోదుచేసుకోవాలి'

ముషీరాబాద్: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదుచేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్ ఆలీ బాబర్ అన్నారు. బుధవారం జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించారు. స్థానికులు మహ్మద్ హుస్సేన్ ఆలీ బాబర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సహకరించారు. ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించారు. పేర్లు లేని వారి వివరాలు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సూచించి ట్యాబ్‌లో నమోదుచేయించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటుహక్కు ఉండాలని సూచించారు. భోలక్‌పూర్‌లో అనేక మంది ఓటుహక్కులేని వారు ఉన్నారని, వారిని గుర్తించి పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిలానీ, జహంగీర్, సలీం పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం

ముషీరాబాద్: ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాలలో ఇద్దరు పురుషులు, ఓ యువతి అదృశ్యమయ్యారు. పోలీసుల కథనం ప్రకారం ముషీరాబాద్‌లోని భరత్‌నగర్‌కు చెందిన వి.జితేందర్ (32) బోయిన్‌పల్లిలోని రక్షణ ఎంటర్‌ప్రైజెస్‌లో రికవరీ ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతనెల 25వ తేదీన ఇంటినుంచి బయటకు వెళ్లిన జితేందర్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ముషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. అలాగే గంగపుత్ర కాలనీకి చెందిన ఎస్.కె.అశిష్‌కుమార్ సాహు (21) వృత్తిరీత్యా ప్లంబర్. గత నెల 28న ఉదయం 10.30గంటలకు ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో అతని తండ్రి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆయన కొంత కాలంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. భోలక్‌పూర్‌కు చెందిన ఉమర్ కుమార్తె నేహా ఆఫ్రిన్ (22) గత నెల 29న సాయంత్రం 4 గంటలకు భోలక్‌పూర్‌లోని గుల్షన్‌నగర్‌కు వెళ్లారు. తండ్రితో మీరు ఇంటికి వెళ్లండి తాను కొద్దిసేపటి తర్వాత వస్తానని చెప్పింది. కానీ ఆమె ఎంత సేపటికీ తిరిగి ఇంటికి రాలేదు. తల్లిదండ్రులు బంధువులు, స్నేహితులలో ఆమె కోసం వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

ఆత్మకథ తరంగాలు ఆవిష్కరణ

చిక్కడపల్లి: వైఎస్ఆర్.మూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాయ గానసభలోని కళా లలిత కళావేదికలో ప్రముఖ సాహితీవేత్త డా. పోతుకూచి సాంబశివరావు సాహితీజీవిత ప్రాధాన్యతను వివరిస్తూ రూపొందించిన ఆత్మకథ తరంగాలు ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా డా.పోతుకూచి సాంబశివరావును ఘనంగా సన్మానించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన సాహితీవేత్త డా.బి.జయరాములు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డా. టి.గౌరీశంకర్ మాట్లాడుతూ పోతుకూచిని ఈ దశాబ్ద విశిష్ట రచయితగా పేర్కొనవచ్చన్నారు. ఆయన ఒక వ్యవస్థ, ఒక సంస్థ అని ఆయన బహుముఖీన రచనావ్యాసంగాలు చేస్తూ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నారన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలు తెలంగాణ రాబోయే రోజుల్లో చేయడానికి ప్రేరణగా పోతుకూచి నిలుస్తారన్నారు. కార్యక్రమంలో సంఘసేవకులు వైఎస్ఆర్ మూర్తి, గానసభ అధ్యక్షులు కళా జనార్దనమూర్తి పాల్గొన్నారు.

ఆత్మకథ తరంగాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జయరాములు, జనార్దనమూర్తి, గౌరీశంకర్ తదితరులు

గానసభ ఆధ్వర్యంలో ఆగస్టులో 19 కార్యక్రమాలు

చిక్కడపల్లి:త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో 19 కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి తెలిపారు. - 3న నోరి రఘురాం మూర్తి రచించిన పుస్తకావిష్కరణ, - 5న జంధ్యాల పాపయ్యశాస్త్రి జయంతి సందర్భంగా ఆత్మీయ సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో సూలూజుసుధాకర్ బృందంచే సినీగీతాల ఆలాపన, - 6న ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా చిక్కా రామదాసు నిర్వహణలో సాహిత్యసభ, - 7న విశ్వకవి రవీంద్రనాథ్‌ఠాగూర్ వర్ధంతి సందర్భంగా దేశభక్తి గీతాల ఆలాపన, - 8న చెళ్లపిళ్ళ వేంకటశాస్త్రి జయంతి సందర్భంగా ఆక్కిరాజు సుందరరామకృష్ణచే పౌరాణిక నాటక ప్రదర్శన, - 9న రేలంగి వెంకటరామయ్య జయంతి సందర్భంగా లఘుచిత్ర ప్రదర్శన, - 10న యర్రగొల్ల శ్రీనివాస్‌యాదవ్ బృందంచే త్యారగాజకృతుల ఆలాపన, 15న స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఉదయం జాతీయ జెండావందనం, సాయంత్రం పుస్తకావిష్కరణ, - 16న జిక్కి వర్ధంతి సందర్భంగా సినీగీతాల ఆలాపన, - 17న రావిశాస్త్రి జయంతి సందర్భంగా చిక్కా రామదాసు సాహిత్య సభ, - 18న నీలగిరి పత్రిక స్థాపకులు వేంకట రామనరసింహారావు నీలగిరి పత్రిక పుస్తకావిష్కరణ, - 23న టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కూచిపూడి నృత్యం, దేశభక్తి గీతాల పాటలు, - 24న దాశరథి రంగాచార్య జయంతి సందర్భంగా సాహిత్యసభ, - 25న దేవులపల్లి రామానుజరావు జయంతి సందర్భంగా సాహిత్యసభ, - 28న ఆత్మీయ సాంస్కృతిక సమితి, గానసభ సంయుక్త ఆధ్వర్యంలో కమలమ్మ స్మారక పురస్కారాల ప్రదానం, త్యాగరాజ కృతుల ఆలాపన, - 29న వేటూరి ప్రభాకరశాస్త్రి వర్ధంతి సందర్భంగా సాహిత్యసభ, - 30న పెండ్యాల నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా సినీ గీతాల కార్యక్రమం, - 31న ఆరుద్ర జయంతి సందర్భంగా సినీగీతాల కార్యక్రమం, ఆదిభట్ల నారాయణదాసు జయంతి సందర్భంగా హరికథాగానం ఉంటుందని వివరించారు. ప్రతి కార్యక్రమం సాయంత్రం 6గంటలకు ప్రారంభం అవుతుందని జనార్దనమూర్తి వివరించారు.

నేడు నటి రెజీనాకు కళానిలయం-సౌందర్య సిల్వర్ క్రౌన్ ప్రదానం

చిక్కడపల్లి: కళానిలయం ఆధ్వర్యంలో గురువారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సినీనటి రెజీనాకు కళానిలయం-సౌందర్య సిల్వర్ క్రౌన్‌ను ప్రదానం చేస్తామని నిర్వాహకులు సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో తమిళనాడు పూర్వ గవర్నర్ డా. కొణిజేటి రోశయ్య ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. సినీనటి సౌందరయ్య 47వ జయంతి సందర్భంగా పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు వివరించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జమున, లక్ష్మీపార్వతి తదితరులు

'సినారెలాంటి ప్రజాకవిని చూడలేము'

చిక్కడపల్లి: సాహితీశిఖరం సినారె అని, ఎన్టీఆర్ విజ్ఞాన్‌ట్రస్ట్ అధ్యక్షురాలు డా.నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత డా. సి.నారాయణరెడ్డి 87వ జయంతి సందర్భంగా రచయిత్రుల కొత్త కథలు కథా సంపుటి ఆవిష్కరణసభ బుధవారం సాయంత్రం త్యాగరాయగానసభలో జరిగింది. కొత్త కథలు కథా సంపుటిని ప్రముఖ సినీనటి జమునారమణారావు ఆవిష్కరించి సంపుటిలో రచనలు చేసిన ప్రముఖ రచయిత్రులను సన్మానించారు. ఆవిష్కృత గ్రంథాన్ని అమెరికా డల్లాస్ కార్డియాలజిస్ట్ డా.శ్రీనివాస్‌రెడ్డి ఆళ్ళ స్వీకరించారు. అధ్యక్షత వహించిన డా.నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ సినారె లేని సభను ఊహించడం కష్టం అన్నారు. రెండు యూనివర్శిటీలకు వీసీగా, సాంస్కృతిక మండలి ఛైర్మన్‌గా ఎన్నో పదవులు అలంకరించారన్నారు. అధికారభాషా సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన సినారె అంటేనే సాహిత్యం అన్నారు. అలాంటి ప్రజాకవిని చూడలేమన్నారు. ప్రముఖ రచయిత్రి డా. సి.ఆనందారామం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ హ్యూస్టన్ పూర్వ అధ్యక్షురాలు శారద ఆకునూరి, వంశీ సంస్థల వ్యవస్థాపకులు డా.వంశీ రామరాజు, అధ్యక్షురాలు డా.తెన్నేటి సుధాదేవి, రచయిత్రులు కామేశ్వరి, పోల్కంపల్లి శాంతాదేవి, పోలాప్రగడ రాజ్యలక్ష్మి, ముదిగంటి సుజాతారెడ్డి, ఆచార్య శరత్‌జ్యోత్స్నారాణి, వాసా ప్రభావతి, కృష్ణకుమారి, ముక్తేవి భారతి, బలభద్రపాత్రుని రమణి, తమిరిశ జానకి, పొత్తూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ, రాజు, కేదారినాథ్

'ఎస్సీ వర్గీకరణ జరిగేవరకూ పోరాటం'

ముషీరాబాద్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గండి కృష్ణ డిమాండ్‌చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షల కార్యక్రమానికి గండి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మాదిగ కులస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంకితభావంతో కృషిచేయాలన్నారు. మందకృష్ణమాదిగ సారథ్యంలో కొనసాగుతున్న ఉద్యమంలో తమవంతు బాధ్యతను నెరవేరుస్తున్నామని అన్నారు. కేదారినాథ్, గంట.రాజు, జె.జ్ఞానేశ్వర్, గజ్జల రాజశేఖర్, సురేష్, నాగేందర్, బాబు దీక్షలో పాల్గొన్నారు.

'పట్టుదలతో చదివితే సివిల్స్‌లో రాణించొచ్చు'

బర్కత్‌పుర: విద్యార్థులు పట్టుదలతో చదివితే సివిల్స్‌లో రాణించవచ్చని విశ్రాంత కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ వై.సత్యనారాయణ తెలిపారు. ప్రతి సబ్జెక్టుపై మంచి అవగాహన పెంపొందించుకోవాలని అప్పుడే ర్యాంకు సాధించగలుగుతారని అన్నారు. బుధవారం బర్కత్‌పురలోని ఆర్‌బీవీఆర్.రెడ్డి కాలేజీలో ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వై.సత్యనారాయణ మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన తరువాత సివిల్స్ పరీక్ష రాయవచ్చని చెప్పారు. సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధిస్తే ఐఏఎస్ అవుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి సబ్జెక్టులను ఆప్షనల్‌గా ఎంచుకుని వాటిపై పట్టు సాధించాలని పుస్తక పరిజ్ఞానంతో పాటు ఇతర సామాజిక అంశాలపై అవగహన పెంచుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి సివిల్స్‌లో ర్యాంకు సాధించాలనే పట్టుదలతో కష్టపడి చదవాలని ఇందుకోసం ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సామాన్య, పేద కుటుంబంలో పుట్టిన వారు సివిల్స్‌లో మంచి ర్యాంకులు సాధిస్తున్నారని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీ సివిల్స్‌లో ర్యాంకు సాధించేందుకు పూర్తి సహకారం అందిస్తుందని ఆయన అన్నారు.

'ఆకుపచ్చ తెలంగాణను నిర్మించుకుందాం'

బర్కత్‌పుర: కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ చెట్లను పెంచాలని కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా పిలుపునిచ్చారు. నగరంలో చెట్లను నరికివేయడం వల్ల కాలుష్యం పెరిగిపోయి ప్రజలు ప్రాణాంతకమైన రోగాలబారిన పడుతున్నారని అన్నారు. ఆకుపచ్చ తెలంగాణాను నిర్మించుకోవడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం చేపట్టారని, దీనిలో ప్రతిఒక్కరూ భాగస్వాములై ముఖ్యమంత్రి కలలను నిజం చేయాలని ఆమె కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని చప్పల్‌బజార్‌లోని అభివృద్ధి కార్యాలయం వద్ద దాదాపు వెయ్యి మొక్కలను పాఠశాల విద్యార్థులకు, స్థానికులకు పంపిణీ చేశారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఘనంగా వీడ్కోలు

చిక్కడపల్లి: చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదవీబాధ్యతలు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఉద్యోగ విరమణ చేశారు. వీడ్కోలు సమావేశం అనంతరం సత్యనారాయణను చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ మంత్రి సుదర్శన్ తన కారులో ఆయనను కోర్చోబెట్టి గౌరవంగా వీడ్కోలు పలికి ఇంటికి పంపించారు. సమావేశంలో మంత్రి సుదర్శన్ మాట్లాడుతూ సత్యనారాయణ తన ఉద్యోగకాలంలో నిబద్ధత, క్రమశిక్షణతో ప్రజలకు అందించిన సేవలు విలువైనవన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు షేక్‌నాగుల్ మీరా, లఖన్‌రాజు, మల్లయ్య, సూర్యానాయక్, మధు, బాల్‌రాజ్, నరేందర్, రాజు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా,
ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని
ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లు	: 99854 11018
ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్లు	: 9393004039
కవాడిగూడ డివిజన్	: 93933 80080
గాంధీనగర్ డివిజన్	: 93911 01017

కవాడిగూడ బీమా మైదానంలో మట్టికుప్పలను తొలగించే పనులను పరిశీలిస్తున్న లాస్యనందిత

'బస్తీల్లో మట్టికుప్పలు తొలగించాలి'

కవాడిగూడ: కవాడిగూడ డివిజన్‌లోని బస్తీలు, మురికివాడలలో పేరుకుపోయిన మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రం చేయాలని కార్పొరేటర్ జి.లాస్యనందిత అధికారులకు సూచించారు. కవాడిగూడ బీమా మైదాన్‌లో పేరుకుపోయిన మట్టికుప్పలను తొలగించాలని స్థానిక బస్తీవాసుల విజ్ఞప్తిమేరకు బుధవారం మట్టికుప్పలను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగించారు. మట్టికుప్పల తొలగింపు పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో మట్టికుప్పలు పేరుకుపోకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికులు తమ బస్తీలో ఏమైనా కూల్చివేతలు, నిర్మాణ పనులు చేపడితే వ్యర్థాలను బస్తీలో వేయకూడదన్నారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, రాంరెడ్డి, మున్సిపల్ సూపర్‌వైజర్ ఆనంద్ పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న హోంమంత్రి నాయిని, శ్రీనివాస్‌యాదవ్

రాహుకేతు కాలసర్పదోష నివారణ పూజలు మంచి పరిణామం: హోంమంత్రి

చిక్కడపల్లి: రాహుకేతు కాలసర్పదోష నివారణ పూజలు నగర ప్రజలకుఅందుబాటులోకి తేవడం మంచి పరిణామమని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో రాహుకేతు కాలసర్ప ప్రతిమ చరప్రతిష్ట మహోత్సవం బుధవారం జరిగింది. మూడు రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా బుధవారంనాటి కాలసర్పప్రతిమ చరప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో రాహుకేతు సర్పదోష నివారణకు జరిగే పూజలు దేవాలయంలో భక్తులకు అందుబాటులోకి తేవడం పట్ల హర్షం ప్రకటించారు. ఆలయ చైర్మన్ బీఎన్.శ్రీనివాస్‌యాదవ్, ఈవో దేవనాథం మాట్లాడుతూ రాహుకేతు కాలసర్పదోషం ఉన్నవారికి ఈ పూజలు చేయడం వల్ల దోషం పోవడంతోపాటు మేలు జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా శాంతిహోమం, పూర్ణాహుతి, రాహుకేతు కాలసర్ప ప్రతిమ చరప్రతిష్ట పూజలు, సామూహిక కాలసర్పదోష నివారణ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చింగి శ్రీనివాసరావు, వై.చంద్రశేఖర్, ప్రభాకర్, మురళీధర్, కిషోర్‌కుమార్, పి.అరుణ, ఆలయ ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, రాధాకృష్ణమూర్తి, ఆలయ మాజీ చైర్మన్ రామ్మోహన్‌రావు, టీఆర్‌ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్, కార్పొరేటర్లు ముఠా పద్మ నరేశ్, వి.శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు పున్నసత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, పాశం రవి, కృష్ణయాదవ్, శ్రీకాళహస్తి దేవాలయం ధర్మకర్త బాలాజి, ఆలయ భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

కోర్కెలు తీర్చే రంగానగర్ నల్లపోచమ్మ

రంగానగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయం, అమ్మవారి విగ్రహం

- **దేవాలయానికి 50 ఏళ్ల చరిత్ర**
- **యేటా శ్రావణమాసంలో బోనాలు**
- **దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి**

ముషీరాబాద్: భక్తుల కోర్కెలు తీర్చే మహిళగల తల్లిగా రంగానగర్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయం విరాజిల్లుతోంది. 50 సంవత్సరాల క్రితం రంగానగర్‌లో అమ్మవారు వెలిసింది. ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలతోపాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి దేవాలయానికి వస్తుంటారు. ఆలయ కమిటీ నిర్వాహకులు దాతల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రతియేటా అమ్మవారికి శ్రావణ మాసంలో బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. పోతరాజుల ఊరేగింపు, ఫలహారం బండ్లు, తొట్టెలను అమ్మవారికి సమర్పిస్తారు.

శ్రీ నల్లపోచమ్మ ఆలయ చరిత్ర

భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో 1965లో అమ్మవారు వెలిశారు. ఆ కాలంలో స్థానికులు తట్టు, తదితర రోగాలతో ఇబ్బందులు పడుతుంటే స్థానికులైన ఏర్పుల యాదయ్య, ఇమ్మడి కనకయ్య, ఆకునూరు పోచయ్య, రాజయ్య అమ్మవారికి గుడి కట్టిస్తామని మొక్కడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉండడంతో అదే సందర్భంలో చిన్నగుడిని కట్టించారు. 1996లో కార్తీక మాసంలో దేవాలయ పునర్‌నిర్మాణ పనులు ప్రారంభించారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. 1997 డిసెంబర్ 14న మూడు అడుగుల అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

దేవాలయం దినదినాభివృద్ధి

రంగానగర్‌లోని అమ్మవారి దేవాలయం దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందింది. దేవాలయాన్ని 21 అడుగుల ఎత్తు గోపుర నిర్మాణ పనులు పూర్తిచేశారు. ప్రహరీని నిర్మించారు. అమ్మవారి ఎదురుగా నంది విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. అమ్మవారి విగ్రహాన్ని మరింత ముస్తాబుచేసేందుకు విగ్రహం వెనుకభాగంలో సుందరంగా తీర్చిదిద్దారు. 2005లో గ్రేటర్ హైదరాబాద్ టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెన్.శ్రీనివాస్‌రావు దేవాలయానికి ముఖద్వారాన్ని నిర్మించారు. ప్రతియేటా శ్రావణమాసంలో బోనాలను వైభవంగా నిర్వహిస్తారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో అలంకరిస్తారు. అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠను పురస్కరించుకుని ప్రతియేటా డిసెంబర్‌లో చండీహోమం, అన్నదానం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

దాతల సహకారంతో అభివృద్ధి

దాతల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి పరుస్తున్నాం. చిన్నగుడిగా వెలిసిన అమ్మవారికి భారీ దేవాలయాన్ని దాతల సహకారంతో నిర్మించాం. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తిచేశాం. అమ్మవారి అలంకరణ కోసం ప్రత్యేక ఆభరణాలు తయారుచేయించాం. ప్రతి శ్రావణ మాసంలో బోనాలను వైభవంగా నిర్వహిస్తాం. వందలాది కుటుంబాలు అమ్మవారికి బోనంతో నైవేద్యం పెట్టడంతో పాటు తమ మొక్కులను తీర్చుకుంటారు.

ఏర్పుల వెంకటేష్, చైర్మన్

ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం

బోనాల ఉత్సవాలతోపాటు దేవీనవరాత్రి ఉత్సవాలు, ఆలయ వార్షికోత్సవం ప్రతియేటా వైభవంగా నిర్వహిస్తాం. ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లుచేస్తాం. స్థానిక రంగానగర్ కుటుంబాలతోపాటు పద్మశాలీకాలనీ, గాంధీనగర్, భోలక్‌పూర్ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకోవడానికి తరలివస్తారు. ఈ నెల 6న ఆదివారం బోనాలతో పాటు ఫలహారం బండ్లు, పోతరాజుల ఊరేగింపు ఉంటుంది.

పరశురాం, అధ్యక్షుడు, రంగానగర్

భక్తులకు అన్ని ఏర్పాట్లు

దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లుచేశాం. ఉదయం 5.30నుంచి ప్రారంభమయ్యే పూజలకు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్లు అఖిల్ అహ్మద్, వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నారు.

వై.శ్రీనివాస్, బస్తీ నాయకుడు

విద్యార్థుల స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆన్‌లైన్ సేవలు

ముషీరాబాద్: విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారికి హిదాయత్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సేవలందిస్తున్నారు. ముషీరాబాద్‌లోని ఏక్‌మినార్ వద్ద ఫౌండేషన్ కార్యాలయంలో బుధవారం విద్యార్థులు అందజేసే దరఖాస్తులను ఉచితంగా ఆన్‌లైన్ చేస్తూ బీసీ, ఎస్సీ, మైనారిటీ ప్రభుత్వ శాఖలకు దరఖాస్తులను అందజేస్తున్నారు. కార్యక్రమాన్ని హిదాయత్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ మహ్మద్ షాహిద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలు నివసిస్తున్నాయని, వారిని ఆదుకోవడానికి తమవంతు సహకారం అందించేందుకు ఉచిత ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. స్కాలర్‌షిప్ దరఖాస్తులతోపాటు వివిధ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో ప్రభుత్వానికి అందజేస్తున్నామన్నారు. హిదాయత్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజలకు తమవంతు సహకారం అందిస్తున్నామన్నారు.

ఆన్‌లైన్ కేంద్రంలో విద్యార్థులకు సహకారం అందిస్తున్న మహ్మద్ షాహిద్

పర్‌ఫెక్ట్ ఉమెన్ అవార్డులను బహూకరిస్తున్న షహనాఖాన్, జనార్దనమూర్తి, వైఎస్ఆర్.మూర్తి

పర్‌ఫెక్ట్ ఉమెన్ అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి: వైజ్‌మెన్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాయగానసభలోని కళాలలిత కళావేదికలో వివిధ రంగాల మహిళలకు పర్‌ఫెక్ట్ ఉమెన్ అవార్డులను బహూకరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్తకిమణులు జ్యోతిశేఖర్, అంజలి, సినీటీవీ నటి లక్ష్మి, తేజోవతిలకు అవార్డులు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెగాసిటి క్లబ్ అధ్యక్షురాలు షహనాఖాన్ మాట్లాడుతూ తమ రంగాల ద్వారా భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుతున్న మహిళలను ఎంపికచేసి అవార్డులు ఇవ్వడం సముచితంగా ఉందన్నారు. నిర్వాహకులు వైఎస్ఆర్.మూర్తి, గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, సినీనటుడు జెఎల్.శ్రీనివాస్, రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్ స్కూల్ కబడ్డీ, ఖోఖో పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

ముషీరాబాద్: రాఘవేంద్ర స్పోర్ట్స్ క్లబ్ తెలంగాణ, బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమి సంయుక్తాధ్వర్యంలో ఇంటర్ స్కూల్ కబడ్డీ, ఖోఖో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్కి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీలోపు దరఖాస్తులు తమకు అందజేయాలని కోరారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కళాశాల స్పోర్ట్స్ గ్రౌండ్‌లో పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు ఫోన్ నెం.8885175937సంప్రదించాలని కోరారు.

'పింగళి వెంకయ్యను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలి'

పింగళి వెంకయ్య జయంతి సభలో పాల్గొన్న బీఎస్.రాములు, కళా జనార్దనమూర్తి, మనోహరరావు

చిక్కడపల్లి: జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్యను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని వక్తలు అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతి ఉత్సవాలు గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్.రాములు, సర్వార్థ సంక్షేమ సమితి అధ్యక్షులు పీవీ.మనోహరరావు హాజరై మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన భారత జాతీయ పతాకం రెపరెపలు ప్రతి భారతీయుడిని దేశం అంటే ఎంతో గర్వించేలా చేస్తాయన్నారు. ప్రపంచంలో భారతదేశం ఔన్నత్యాన్ని, గుర్తింపును చాటిచెప్పడంలో పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం చిహ్నంగా నిలుస్తుందన్నారు. ఆయన చేసిన సేవలకు భారత ప్రభుత్వం సముచిత గౌరవం ఇవ్వాలన్నారు. గాన సభ సభ్యులు తాళ్లపల్లి చక్రపాణి, సినీ దర్శకులు లక్ష్మణరేఖ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

భారతరత్న ఇవ్వాలి

రాంనగర్: జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని పలువురు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పింగళి వెంకయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కె.ఎస్.ఎస్.జగదాంబ ఆధ్వర్యంలో రాంనగర్ గుండూలోని ట్రస్ట్ కార్యాలయంలో 140వ జయంతి ఉత్సవం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పోతుకూచి సాంబశివరావు, చిన్మయ ఆధ్యాత్మిక సొసైటీ డైరెక్టర్, రిటైర్డ్ లేబర్ కమిషనర్ ఆచార్య సత్యమూర్తి, విద్యావేత్త అడవికొలను కనక రాజు, ఎం.సీతారత్నం, సీ.హెచ్.రుక్మిణి హాజరై పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పింగళి వెంకయ్య చేసిన సేవలకు భారత ప్రభుత్వం అతని పేరిట పోస్టల్ స్టాంప్ విడుదలచేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. భారత పతాకంలో దేశ కీర్తిప్రతిష్ఠలను ప్రపంచానికి చాటిన పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలన్నారు.

జ్యోతి వారధి

జీహెచ్ఎంసీ సర్కిల్-15 యూసీడీ విభాగానికి సంబంధించిన సమస్యలున్నాయా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

జీహెచ్ఎంసీ సర్కిల్-15 ముషీరాబాద్ నియోజకవర్గం యూసీడీ పరిధిలో పొదుపు సంఘాలకు రుణాలు సకాలంలో ఇస్తున్నారా, కొత్త గ్రూప్‌ల ఏర్పాటులో సమస్యలున్నాయా? అధికారులు సహకరిస్తున్నారా? లేదా వంటి వాటిని 'ఆంధ్రజ్యోతి వారధి' దృష్టికి తీసుకురండి. వాటిని జీహెచ్ఎంసీ యూసీడీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తాం.

ఫోన్ చేయాల్సిన ప్రాంతాలు

ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్, రాంనగర్, ముషీరాబాద్, భోలక్‌పూర్, కవాడిగూడ, గాంధీనగర్ డివిజన్ల లోని ప్రాంతాలు.

తేదీలు: ఆగస్టు 2, 3వ తేదీల్లో..

సమయం: ఉదయం 9 నుంచి 11 గంటల వరకు
: మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు

ఫోన్ చేయాల్సిన నెం.9393353519, 9985411018

వాట్సాప్ నెంబర్: 9393353519

Email: ajckpzone@gmail.com

రఘువీర్‌ప్రతాప్‌ను అభినందించిన రోశయ్య

చిక్కడపల్లి: నెలరోజుల్లో వృక్షాలు అంశంపై 3వేల కవితలు రాసి లండన్‌కు చెందిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో పేరు నమోదుచేసుకున్న ప్రముఖ కవి, సంఘసేవకులు రఘువీర్ ప్రతాప్‌ను తమిళనాడు మాజీ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య తన నివాసంలో అభినందించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డును డా.రోశయ్య చేతులమీదుగా అందుకున్నారు. డా.రోశయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కో-ఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రతాప్‌ను అభినందిస్తున్న రోశయ్య, నరేందర్‌గౌడ్

నడవడానికి వీల్లేకుండా ఉన్న ఫుట్‌పాత్

జవహర్‌నగర్‌లో శిథిలావస్థకు ఫుట్‌పాత్

చిక్కడపల్లి: జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత కారణంగా ఫుట్‌పాత్‌లు నిరుపయోగంగా మారాయి. ఫుట్‌పాత్‌లు ఉన్నా ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లు కబ్జాకు గురికాగా మరికొన్ని ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో ప్రజలు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్ 15 పరిధిలోని జవహర్‌నగర్ మెయిన్‌రోడ్‌లో ఫుట్‌పాత్ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. చౌరస్తాలో ఎప్పుడూ ట్రాఫిక్ కిక్కిరిసిపోతుంది. పాదచారులు రోడ్డుపై నడువలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి ఫుట్‌పాత్‌లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

6న సైకాలజిస్టులకు శిక్షణా శిబిరం

చిక్కడపల్లి: మానసిక సమస్యల పరిష్కారంపై సైకాలజిస్టులకు వృత్తినైపుణ్యాల్లో జాతీయ స్థాయి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్- ఇండియా జాతీయ మహిళా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మాకమలాకర్ తెలిపారు. బుధవారం అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీకేర్ కాన్ఫరెన్స్‌హాల్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 6న ఆదివారం విజయవాడ గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో నిర్వహించే ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సైకాలజిస్టులు పాల్గొంటారన్నారు. హైదరాబాద్ ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్య, పరిశోధనాలయం ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డా. చెన్నంశెట్టి వెంకటసుబ్బయ్య, జాతీయ అధ్యక్షులు డా.హిప్నో కమలాకర్ శిక్షణ ఇస్తారన్నారు. సైకాలజీ, సెక్సాలజి, సైకోథెరపి, సైక్రియాట్రిక్ సోషల్‌వర్క్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్, డిప్లొమో పూర్తిచేసినవారు, చేస్తున్నవారు హాజరుకావచ్చునన్నారు. ఆసక్తిపరులు హోటల్ ఐలాపురం, గాంధీనగర్, విజయవాడ చిరునామాలో ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. వివరాలకు ఫోన్‌నెం.9390044031, 9390044032ను సంప్రదించాలని పద్మాకమలాకర్ కోరారు.

ప్రమాదపు అంచున విద్యార్థుల ప్రయాణం

చిక్కడపల్లి: చిక్కడపల్లిలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సుల్లో స్థలం లేకపోవడంతో విద్యార్థులు ఫుట్‌బోర్డులపై వేలాడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. చిక్కడపల్లి నుంచి నిత్యం వేలాదిమంది విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, యువతీయువకులు, గృహిణులు వెళుతుంటారు. సరిపడ బస్సులు లేకపోవడం వల్ల ఫుట్‌బోర్డుపై నిలబడి ప్రమాదపుటంచున ప్రయాణం సాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో నుంచి జారిపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదం అని తెలిసినా ఫుట్‌బోర్డులపై వేలాడుతూ ప్రయాణిస్తున్న పరిస్థితిలు కనిపిస్తున్నాయి. విద్యార్థులు అవసరాలకు తగ్గట్లుగా ఆర్టీసీ బస్సులు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వచ్చే బస్సులు సైతం కిక్కిరిసిపోతున్నాయి. విద్యార్థులు నిలిచేందుకు కూడా బస్సుల్లో స్థలం లేకపోవడం వారికి శాపంగా మారింది. విద్యార్థులు ఫుట్‌బోర్డుపై కూడా స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంఘటనలు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల రవాణా వ్యవస్థ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

'జవహర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి'

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్‌లో తరచుగా ఏర్పడుతున్న డ్రైనేజీ పొంగిపొర్లే సమస్యను పరిష్కరించాలని టీడీపీ డివిజన్ అధ్యక్షుడు మారిశెట్టి నర్సింగ్‌రావు డిమాండ్ చేశారు. నిత్యం ఈ జవహర్‌నగర్ మెయిన్‌రోడ్డులో డ్రైనేజీ లీకేజీతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. జలమండలి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా వస్తున్నాం. చేస్తున్నాం అంటున్నారేతప్ప సమస్యలను మాత్రం పరిష్కరించడంలేదని ఆరోపించారు. దీంతో పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇళ్ల ముందు నుంచి డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతుండడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే మహిళలు జంకుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు.

అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు

దుర్గాభవానీ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

కవాడిగూడ: కవాడిగూడ డివిజన్ గగన్‌మహల్ వద్ద ఉన్న దోమలగూడ వార్డు కార్యాలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గాభవాని ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారికి ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో ప్రతిష్ఠించారు. హెల్త్ సానిటరీ జవాన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల 31వ తేదీ నుంచి బుధవారం వరకు విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాలు జరిగాయి. అసోసియేషన్ నాయకులు, మున్సిపల్ జవాన్లు ఇ.లింగం, సీతారాం దంపతులు, మోహన్‌దాస్, ఆర్. యాదగిరి, లక్ష్మినారాయణ, ప్రేమ్‌నందం, హెల్త్ సానిటరీ జవాన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వెంకటయ్య, రాజయ్య, ఎల్లమయ్య, శ్రీనివాస్, శంకర్, విజయకుమార్, టీఆర్ఎస్ నాయకులు దూలం శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నాయకులు వనం రవియాదవ్, ప్రవీణ్, టి.రవీందర్, భరత్‌రాజ్, మహేందర్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలకు సర్కిల్-15 డీఎంసీ కృష్ణశేఖర్, ఎంహెచ్‌వో డాక్టర్ భార్గవ్ నారాయణలు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

IN THE COURT OF THE I ADDL. DISTRICT JUDGE :: MEDAK AT SANGAREDDY
I.A.No. 1070 OF 2016
in
O.S.No. 42 OF 2010

Between:
Smt. Sharayubala Dubey (died)
Brij Bhushan Dubey and others.
...Petitioners/Plaintiffs.
And
Kummari Narsimulu & others,
... Respondents/defendants.

To
1. V.Narayan Rao S/o Rama Rao, R/o Patancheru, District Medak,
2. M.Hari Prasad S/o M.Venkat Subbaiah, R/O C-54, Madhava Nagar, Ameerpet, Hyderabad,
3. Smt. M.Venkat Ramani W/o K.R.Srinivasan, R/o H.No.1-1-550, Golconda Cross Road, Musheerabad, Hyderabad,
4. Veeresham S/o Rama Kistaiah, R/o Durga Photo Studio, Patancheru, Sangareddy District,
5. Dovvur Subramanyam S/o Subbaiah, R/o H.No.2-70, Fateh Nagar, Hyderabad,
6. B.R.V. Manoj Kumar S/o B.Raghavendra Chary, R/o Ismailkhanpet, Mandal Sangareddy,
7. Ravipathi Koteshwar Rao S/o Surya Narayana, R/o Gundavalli Village, Cherukupally Mandal, District Guntur,
8. Smt. Kanneez Abbas W/o A.P.Abbas, R/o H.No.91, S.D.Road, Secunderabad,

WHEREAS the petitioners have filed the above I.A. to restore the suit dismissed for default dated. 21.07.2016 against you. The said I.A. is posted to 31.08.2017 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader. failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
Sd/ MAHMOOD ALI, ANUSHA MAHMOOD, P.BAL REDDY, Advocates, Hyderabad.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
అంజిరెడ్డి : 99859 21362

శ్రీరాంనగర్ కాలనీలో యువకుడి అదృశ్యం

గచ్చిబౌలి: కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలోని దుకాణంలో విధులు నిర్వహించేందుకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైయ్యాడు. యూసఫ్‌గూడలో ఉండే షేక్ అబ్దుల్ నవీద్(21) రోజువారీగా విధులు నిర్వర్తించేందుకు శ్రీరాంనగర్ కాలనీలోని అపోలో ఫార్మసీకి గత నెల 30న వచ్చాడు. అయితే అప్పటి నుంచి నవీద్ కనిపించక పోవడంతో తల్లిదండ్రులు బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో తల్లి అమీనాబేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

నాలాలో వ్యర్థ రసాయనాలు

- ఎస్‌వీ కో-ఆపరేటీవ్ సొసైటి రామిరెడ్డినగర్, సుభాష్‌నగర్‌లలో...
- పీసీబీ అధికారులకు స్థానికుల ఫిర్యాదు
- శాంపిల్స్ సేకరించిన సిబ్బంది

నాలాలో శాంపిల్స్ సేకరిస్తున్న పీసీబీ సిబ్బంది

నాలాలో వ్యర్థ రసాయనాలు

జీడిమెట్ల: జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని ఎస్‌వీ కో-ఆపరేటివ్ సొసైటీలో వ్యర్థ రసాయనాలు ఏరులై పారుతున్నాయి. కొన్ని పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను దర్జాగా నాలాల్లోకి వదులుతున్నారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో పీసీబీ అధికారులు వ్యర్థ రసాయనాలను విడుదల చేస్తున్న దాదాపు 12 పరిశ్రమలను మూసివేశారు. దీంతో పరిశ్రమల యజమానుల ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటామని హామీ పత్రాలు, బ్యాంక్ గ్యారెంటీతో తిరిగి కంపెనీలను ప్రారంభిస్తున్నారు. హామీలను తుంగలో తొక్కి యథావిధిగా పరిశ్రమల యజమానులు తిరిగి యథేశ్చగా వ్యర్థాలను నాలాల్లోకి వదులుతున్నారు. జీడిమెట్ల, ఎస్‌వీ కో-ఆపరేటీవ్ సొసైటీలలోని పరిశ్రమల యజమానులకు పరిపాటిగా మారిపోయింది

బుధవారం ఉదయం మైలాన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఎదురుగా ఉన్న ఓపరిశ్రమ పక్కనే పారుతున్న నాలాలో ప్రమాదకరమైన వ్యర్థ రసాయనాలు పారుతుండటం, భరించలేని వాసనలు వెదజుల్లుతుండటంతో స్థానికులు కాలుష్య నియంత్రణ బోర్డు ఈఈ పాఠక్‌కు ఫిర్యాదు చేశారు. కుళ్లిపోయిన కోడిగుడ్డు వాసన వస్తున్న ఈ రసాయనాలతో భరించలేక ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు. పీసీబీ ఎనలిస్ట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకుని సాబూరి కెమికల్స్ ఆవరణలోను, దీని పక్కనే ప్రవహిస్తున్న నాలాలోని కెమికల్స్ శాంపిల్స్ తీసుకుని ల్యాబ్ పంపిస్తామన్నారు.

వాసనలు భరించలేకపోతున్నాం

ఎస్‌వీ కో-ఆపరేటీవ్ సొసైటీలోని కొన్ని రసాయన పరిశ్రమలు వదులుతున్న విషవాయువులు, వ్యర్థ రసాయన జలాలతో ఉండలేని పరిస్థితి చోటుచేసుకుందని స్థానికులు పేర్కొన్నారు. అనుమతి లేని కంపెనీలు తమ ఉత్పత్తుల ద్వారా వెలువడుతున్న రసాయన వ్యర్థాలను మోటార్ల ద్వారా, లేదా నాలాల్లోకి వదులుతున్నారు. అంతేకాక కొన్ని కంపెనీలు ఉత్పత్తుల ముసుగులో భారీ డంపింగ్‌కు పాల్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చీకటిపడితే చాలు ఈప్రాంతమంతా పరిశ్రమల నుంచి వెలువడుతున్న విషవాయువులతో స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అంతేకాక నాలాల్లో కుమ్మరిస్తున్న వ్యర్థ రసాయనాల నుంచి వెలువడుతున్న దుర్గంధ భరితమైన వాసనతో చుట్టు పక్కలకాలనీలు, బస్తీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు.

ప్రధానంగా రామిరెడ్డినగర్, సుభాష్‌నగర్ ప్రజలు ఈపరిశ్రమల బారీన పడి అవస్థలు పడుతున్నారు.

వ్యర్థాలను వదిలే పరిశ్రమలను మూసేస్తాం

ప్రమాదకరమైన వ్యర్థ రసాయన జలాలను ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు పంపించకుండా నాలాల్లోకి వదిలే పరిశ్రమలను మూసి వేస్తామని పీసీబీ ఈఈ పాఠక్ పేర్కొన్నారు. సాబూరీ కెమికల్స్‌లో మా సిబ్బంది శాంపిల్స్ తీసుకున్నారు. ఈ పరిశ్రమ నుంచి వ్యర్థ జలాలు విడుదలవుతున్నట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకుంటాం.

- పాఠక్, ఈఈ, పీసీబీ

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎంఎల్ఆర్ఐటీ విద్యార్థులు

దుండిగల్: రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బుధవారం జరిగిన జిల్లా స్థాయిలో జరిగిన వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన దుండిగల్‌లోని మర్రిలక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన 5గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల11,12,13 తేదీలలో గచ్చిబౌలిలోని స్టేడియంలో రిపోర్ట్ చేయవలసి ఉంటుంది. షార్ట్‌పుట్ విభాగంలో సీఎస్ఈ మూడో సంవత్సరం చదువుతున్న డీ.వెంకట వినిత్, షార్ట్‌పుట్, డిస్కర్స్ త్రో విభాగంలో ఈసీఈ రెండో సంవత్సరం చదువుతున్న శ్రీదేవి, ఎంటెక్ మూడో సంవత్సరం చదువుతున్న సాయితేజ జావెలిన్ త్రో, 5కిలోమీటర్ల రన్నింగ్‌లో ఏఈఆర్ఓ మొదటి సంవత్సరం చదువుతున్న యోగి, ఆదే విధంగా 100, 200 మీటర్ల రన్నింగ్‌లో ఏఈఆర్ఓ మొదటి సంవత్సరం చదువుతున్న సుధీర్‌కుమార్‌లు గెలుపోంది రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గెలుపొందిన కీడ్రాకారులకు కళాశాల చైర్మన్ వెటరన్ అథ్లెటిక్ క్రీడాకారుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించాడు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, కోశాధికారి మమత, పీడీలు రమేష్, శ్రీనివాస్, రవికుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడి

కుటుంబానికి 2లక్షల నష్ట పరిహారం అందజేత

పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల చెక్కును అందజేస్తున్న నగర మేయర్ రామ్మోహన్

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోరోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ రెండు లక్షల రూపాయల చెక్కును బుధవారం అందజేశారు. జూన్ 5వతేదీన విధి నిర్వాహణలో ఉన్న పారిశుధ్య కార్మికుడు టీ.బాబురావు రోడ్డు ప్రమాదంలో గాయపడా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా కింద రెండు లక్షల రూపాయాలను భార్యా పిల్లలకు అందజేశారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ శంకరయ్య, ఏసీహెచ్‌అండ్ ఎస్ రవికిరన్, ఎస్ఎఫ్ఏ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్యాల శివకుమార్, దాసరి పండు పాల్గొన్నారు.

టెంపుల్ చౌరస్తాలో స్తంభించిన ట్రాఫిక్

వాహనాల మధ్యలో ఆగిపోయిన స్కూల్ వ్యాన్‌ను తోస్తున్న ధన్‌రాజ్‌యాదవ్, అతడి స్నేహితులు

నిజాంపేట్: నిజాంపేట్ ఆంజనేయ దేవాలయ బస్టాప్ చౌరస్తాలో అడ్డదిడ్డంగా వాహనాల రాకపోకలతో బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో బారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. ఈ చౌరస్తాలో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు వాహనాలు అడ్డదిడ్డంగా రావడంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారుతుంది. దీంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమయాల్లోనే పాఠశాలలు, కళాశాలల బస్సు రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనికి తోడు బస్టాప్‌లో ఆటోల తిష్ట ట్రాఫిక్ సమస్యకు తీవ్ర అటంకం కలిగిస్తుంది. బుధవారం సాయంత్రం ఎక్కడి కక్కడ వాహనాలు నిలిచిపోవడం, ఈ ట్రాఫిక్‌లోనే స్కూల్ వ్యాన్ ఆగి మోరాయించింది. దీంతో సమస్య మరింత జఠిలంగా మరింది. అదే సమయంలో స్నేహితులతో కలిసి ఆటూగా వెళ్తున్న సర్పంచ్ తనయుడు ధన్‌రాజ్‌యాదవ్ ఆగిపోయిన బస్సును స్నేహితులతో కలిసి పక్కకు తొలగించారు. వాహనాల రాకపోకలు సాఫీగా వెళ్లే విధంగా తగిన చర్యలు చేపట్టారు. దీంతో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులంతా ఊపిరి పీల్చుకున్నారు.

దుండిగల్ గ్రామ పంచాయతీని అభివృద్ధి పరుస్తా

వార్షికోత్సవాల్లో సర్పంచ్ గణేష్

సర్పంచ్‌ను సన్మానిస్తున్న పాలక వర్గ సభ్యులు

దుండిగల్: దుండిగల్, మల్లంపేట గ్రామ పంచాయతీల నాల్గో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దుండిగల్‌లో సర్పంచ్ కావలి గణేష్ అధ్యక్షతన పాలక వర్గం సభ్యులు, పంచాయతీ ఉద్యోగులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల పదవీకాలంలో పాలకవర్గం సభ్యుల సహకారం, గ్రామ ప్రజల మద్దతుతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాన్ని అదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పని చేస్తున్నామని, మరో సంవత్సరం కాలం పాటు ఇదే విధంగా సహాయ సహకారాలను పాలక వర్గం సభ్యులు, ప్రజలు అందించాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి సభ్యులు సర్పంచ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదయ్య, నక్క దర్శన్, ఈ.నగేష్, పిట్ల నాగార్జున, డీ.జయమ్మ, ప్రేమ్‌సింగ్, అనిల్ పాల్గొన్నారు.

మల్లంపేట గ్రామాభివృద్ధే ధ్యేయం

- సర్పంచ్ అనంత్‌స్వామి

కార్యాలయంలో సమావేశమైన సర్పంచ్, వార్డు సభ్యులు

దుండిగల్: మల్లంపేట గ్రామ సర్పంచ్ అర్కల అనంత స్వామి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం నాల్గో వార్షికోత్సవ వేడుకలు పంచాయతీ కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనంతస్వామి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పంచాయతీ పాలకులు పని చేస్తున్నామన్నారు. మరో సంవత్సరం ఉన్న పదవీ కాలంలో ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ధ్యేయం అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రాజ్‌కుమార్, వార్డు సభ్యులు హన్మంతరావు. బాలకృష్ణ, నవీన్, శంకర్, విశ్వేశ్వర్, ధనలక్ష్మీ, మంజూల, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటితో ఇబ్బందులు

పారుతున్న డ్రైనేజీ నీరు

షాపూర్‌నగర్: సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్, శారదాకాలనీల మధ్య మ్యాన్‌హోల్ ఓవర్‌ఫ్లో కారణంగా మురుగునీరు రోడ్డుపైన ప్రవహిస్తుంది. దీంతో ఈరోడ్డుపై రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. విపరీతమైన దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు ముక్కున గుడ్డవేసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. నెలరోజులుగా మురుగునీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఒక్క అధికారి సమస్యపై దృష్టి కేంద్రీకరించకపోవడంతో స్థానికులు మురికి కూపంలో కాలం వెళ్ళదీస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

6న నిరుద్యోగ యువతకు

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై వర్క్‌షాప్

ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకులు ఉద్యోగావకాశాను అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఒక్కరోజు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. ఆగస్టు 6 ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఐడీపీఎల్ క్రాస్ రోడ్డులోని ఎంపీఆర్ కాంప్లెక్స్ ఐశ్వర్య రెస్టారెంట్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈశిక్షణలో పాల్గొనే వారికి ఇంటర్వ్యూలకు ఎలా సన్నద్ధం కావాలి, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాల వికాసం, సరైన పద్ధతిలో రెస్యూమ్ తయారు చేసుకోవడం, స్వల్ప వ్యవధిలో ఉద్యోగం సంపాదించడం వంటి అంశాల్లో తర్ఫీదు ఇవ్వనున్నట్టు వివరించారు. అసక్తిగల కామర్స్, ఇంజనీరింగ్, బిజినెస్, గ్రాడ్యూయేట్ ఉత్తీర్ణులు చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9505 144 144 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

దుండిగల్:	9392480853
నిజాంపేట్:	8500820093
కుత్బుల్లాపూర్:	9440053793
జీడిమెట్ల:	9440053793
జగద్గిరిగుట్ట:	9652702514
షాపూర్‌నగర్:	9396508482
పేట్‌బషీరాబాద్:	9652702514
గాజుల రామారం:	9392480853

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలను నెంబర్లకు ఫోన్ చేసి తెలప వచ్చు, ఫొటోలను ఈ వాట్సప్‌కు పంపొచ్చు

రహదారులపై మురుగునీటిని తొలగించరా...?

రహదారిపై మురుగునీరు

పేట్‌బషీరాబాద్:బస్తీలో రహదారులపై మురుగు పరవళ్లు తొక్కుతుంది. జీడిమెట్ల డివిజన్‌లోని బజరంగ్‌హిల్స్, హనుమాన్ దేవాలయం సమీపంలో మురుగునీరు నిత్యం రహదారిపై ప్రవహిస్తుండడంతో గుంతలమయంగా తయారైంది. ప్రతి నిత్యం ఈ రహదారిలో మురుగనీరు వర్షపు నీరులా ఏరులై పారుతుంది. రహదారిపై వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో గుంతల్లో నిలిచిన నీరు పాదచారులపై పడుతుంది. అధికారులు స్పందించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

ఏటీఎంలో డ్రాచేసిన నోటు చెల్లదంటూ తిరస్కరణ

బ్యాంకు అధికారులు తిరస్కరించిన నోటు ఇదే

పేట్‌బషీరాబాద్: ఆంధ్ర బ్యాంక్ ఏటీఎంలో పదివేల రూపాలయలను బుధవారం పాండురంగారావు డ్రా చేశాడు. పది వేల రూపాయలలో ఒక రెండు వేల రూపాయల నోటుకు ఆయిల్ గీతలు పడి ఉండడంతో బ్యాంక్‌లోకి తీసుకువెళ్లాడు. బ్యాంక్ అధికారి ఆ నోటు చెల్లదం టూ తిరస్కరించారు. దీంతో ఇప్పుడే ఏటీఎం నుంచి డ్రా చేసుకొని వచ్చానని రంగారావు మేనేజర్‌కు చెప్పాడు. బ్యాంక్ ఏటీఎంలో వచ్చిన నోటును కూడా తీసుకోకపోవడం ఏమిటని ఆంధ్రజ్యోతితో ఆవేదనను వ్యక్తం చేశాడు. రోజంగా పని చేస్తేనే పూట గడిచే ఈ పరిస్థితి ఏటీఎంలో వచ్చిన రెండు వేల నోటు చెల్లదంటే ఇది ఎక్కడి పరిస్థితి.

కాలుష్యాన్ని అరికట్టడానికి మొక్కలు నాటాలి

మొక్కలు నాటుతున్న జోనల్ మేనేజర్ మాధవి

జీడిమెట్ల: పెరుగుతోన్న కాలుష్యాన్ని పారదోలడానికి ప్రతి పారిశ్రామికవేత్త తమ కంపెనీ ఆవరణలో విధిగా మొక్కలు నాటాలని టీఎ్‌ఎఐఐసీ జోనల్ మేనేజర్ బీ.మాధవి అన్నారు. బుధవారం జీడిమెట్ల పారిశ్రామికవాడ ఎస్‌వీసీఐఈ-ఐలా ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రోడ్డు నెంబర్ 5మైలాన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పక్కన ఏర్పాటు చేసిన హరితహారాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హరితహారాన్ని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పారిశ్రామికవేత్తలు మంచి కార్యక్రమంగా భావించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా కొనసాగించాలని సూచించారు. గతంలో ఎంతో కాలుష్యం ఉండేదని నేడు మొక్కలు నాటిన తర్వాత ఎంతో మార్పు వచ్చిందని పేర్కొన్నారు. ప్రధానంగా రసాయన పరిశ్రమలు తమ కంపెనీల ఆవరణలో మొక్కలు నాటి కాలుష్యాన్ని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా కమిషనర్ సత్యనారాయణ, ఎస్‌వీసీఐఈ చైర్మెన్ భరత్, సెక్రెటరీ జీ.ఎస్.రెడ్డి, మేనేజర్ బాషా, కృష్ణారెడ్డి, భరద్వాజ్ పాల్గొన్నారు.

కబ్జాను అడ్డుకున్న స్థానికులు

- రాజీవ్ గృహకల్పలో యథేచ్ఛగా కబ్జా
- సహకరిస్తున్న స్థానిక నేతలు
- ప్రభుత్వ స్థలాలపై లోపించిన నిఘా

కబ్జారాయుళ్లతో వాగ్వాదం చేస్తున్న రాజీవ్‌గృహకల్ప వాసులు

జగద్గిరిగుట్ట: రాజీవ్ గృహకల్పలో దాదాపు 60 గజాల స్థలాన్ని కబ్జా చేస్తుండడంతో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు బుధవారం అడ్డుకున్నారు. హౌసింగ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా రాయుళ్లు ఆక్రమించుకొని క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. రాజీవ్‌గృహకల్ప నిర్మాణం చేపట్టేటప్పుడు 104 బ్లాకులకు గాను అప్పటి ప్రభుత్వం దాదాపు 26ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలంలో 54బ్లాకులు నిర్మించి వదిలేశారు. నిర్మించిన బ్లాకులను 2009లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను అందజేశారు. హౌసింగ్ బోర్డు అధికారులకు కేటాయించిన స్థలంలో కొన్ని గృహాలు నిర్మాణం కాకపోవడంతో మిగిలిన స్థలాన్ని స్థానిక నాయకులు కొంత మంది కబ్జా చేసి క్రయవిక్రయాలు చేసి నిర్మాణాలు చేపట్టినారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నా, తిరిగి యథేచ్ఛగా నిర్మాణాలు కబ్జాదారులు నిర్మాణాలు చేపడుతున్నారు.

ఈ స్థలంపై రెండు మూడు సార్లు ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారులు వచ్చి సర్వే నిర్వహించినా ఫలితం లేకపోవడంతో విజిలెన్స్ అధికారులకు అప్పగించారు. విజిలెన్స్ అధికారులు హద్దులు ఏర్పాటు చేసిన రాళ్లను కూడా తొలగించారు. కబ్జా రాయుళ్లకు తోడు రాజీవ్ గృహకల్పలో ఉన్న కొంత మంది చోటమోటా నాయకులు ఏకమై కబ్జాలకు ఉసిగొల్పుతూ వారి వద్ద నుంచి డబ్బులు తీసుకుంటున్నారనే విమర్శలు స్థానికంగా వెల్లువెత్తుతున్నాయి.

కబ్జారాయుళ్ల చేతిలో చిక్కుకొని క్రయవిక్రయాలు సాగిస్తున్న విషయం హౌసింగ్ బోర్డు అధికారులకు తెలిసే జరుగుతుందని గృహకల్పలో జోరుగా ప్రచారం జరుగుతుంది. హౌసింగ్ బోర్డు అధికారులు పట్టించుకోకపోవడంతోనే భూమి అన్యాక్రాంతమవుతుందని రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. గృహకల్ప 44వ బ్లాకు సమీపంలోని స్థలాన్ని ఓ వ్యక్తి ఇళ్లు నిర్మాణం కాకముందే కొనుక్కొని ఉన్నానని లబ్ధిదారులతో వాగ్వాదానికి దిగాడు. రాజీవ్ గృహకల్పలో కేటాయించిన స్థలంలో ఆక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వెలిశాయని మహిళలు కబ్జారాయుళ్లపై తిరగబడ్డారు. ఈ స్థలంలో నిర్మాణం జరిగితే ఇంటి ముందు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా ఉంటుందని ఇప్పటికైనా హౌసింగ్‌బోర్డు అధికారులు, రెవెన్యూ అధికారులు పట్టించుకొని ఉన్న భూమిని అయినా కాపాడాలని రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం

కబ్జా చేస్తున్న వారిపై స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. రాజీవ్ గృహకల్పలోని కొంత మంది స్వార్ధ ప్రయోజనాల కోసం విలువైన భూమిని కబ్జారాయుళ్లతో చేతులు కలిపి అమ్ముకోవడానికి ఉసిగొల్పుతున్నారు. ఈ స్థలంలో నిర్మాణం జరిగితే పోలీసు, రెవెన్యూ, హౌసింగ్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసి కూల్చి వేయిస్తాం. ఈ నిర్మాణంతో చుట్టూ పక్కల ఉన్న 44 బ్లాకుల వారు ఏదైనా శుభకార్యాలు చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఆఖాళీ స్థలం ఉంటే శుభకార్యాలు, సమావేశాలకు ఉపయోగపడుతుంది.

- లక్ష్మి, రాజీవ్ గృహకల్పవాసి

'మొక్కలను పెంచే బాధ్యత తీసుకోవాలి'

విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఉప కమిషనర్ సుధాంష్

జగద్గిరిగుట్ట: పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి విద్యార్థి ఇచ్చిన మొక్కలను ఇంటి ఆవరణలో నాటుకొని పెంచే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు పూలు, పండ్ల మొక్కలను కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ సుధాంష్, కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలకు ఉదయం, సాయంత్రం వేళల్లో నీటిని పోసి పెంచుకోవలసిన బాధ్యత ఉందన్నారు. కాలనీలలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వస్తే ప్రభుత్వం చెట్లను అందజేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేపడుతున్న హరితహార కార్యక్రమంలో భాగస్వామ్యులు అవుతూ మొక్కలు నాటినప్పుడే హరిత తెలంగాణ సాధ్యమువుతుందన్నారు. అనంతరం గాంధీనగర్‌లో లీకేజీ అవుతున్న నీటిని పరిశీలించి జలమండలి అధికారులకు సమాచారం అందించి తక్షణమే మరమ్మతులు చేయించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానందా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మినాథ్, బాలు, వార్డు కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి ,అబ్దుల్‌ఖాదర్, లక్ష్మణ్, పాషా, వెంకటసాయి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన బాచుపల్లి ఎస్ఐ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్ఐ శంకర్

నిజాంపేట్: ప్రగతీనగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎస్ఐ శంకర్ పోలీసులతో కలిసి సందర్శించినారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

క్యాంపు కార్యాలయాన్ని బాచుపల్లిలో నిర్మించాలి

దుండిగల్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోలేని ప్రాంతంలో నిర్మించడం తగదని రంగారెడ్డి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయాన్ని నిర్మించే విషయమై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదట్లో బహదూర్‌పల్లి గెస్ట్ హౌజ్‌లోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మిస్తారని ప్రకటించారు. కానీ ఆ స్థలంలో జూనియర్ కాలేజీ మంజూరయ్యిందని క్యాంపు కార్యాలయాన్ని ఫాక్స్‌సాగర్‌లో నిర్మిచండం సమంజసం కాదన్నారు. జూనియర్ కాలేజి నిర్మించడం కోసం మండల పరిషత్ కార్యాలయం ముందు ఆప్పట్లోనే 10 ఎకరాల స్థలం కేటాయించారని, ఇప్పుడు ఆస్థలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మిస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా స్థలాలను మారుస్తూ ప్రజలకు అందుబాటులో లేని ప్రాంతంలో కార్యాలయాలు నిర్మించడం పట్ల తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అవసరమైతే ఆందోళన చేస్తామని కృష్ణారెడ్డి హెచ్చరించారు.

'మనూ'లో 11 నుంచి ఐటీఐ అడ్మిషన్లు

రాయదర్గం: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ)లోని ఐటీఐ ట్రేడ్లకు సంబంధించి పలు కోర్సుల్లో అడ్మిషన్లకు కౌన్సెలింగ్ ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్షియా ఆజమ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 7వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 040-23008413, 9441250126 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు.

'చెత్త'లో బతుకులు

- దుర్భరంగా పారిశుధ్య కార్మికుల జీవితాలు
- చెత్తను తరలిస్తూ జీవనోపాధి
- రోగం వచ్చినా పనిలోకి వెళ్లాల్సిందే
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న కార్మికులు

చెత్తను తరలించే పేదవారు నివసిస్తున్న గుడిసెలు ఇవే

షాపూర్‌నగర్: వీధుల్లో, రహదారుల్లో, ఇళ్లల్లో పేరుకుపోయిన చెత్తను తరలించే పారిశుధ్య కార్మికులు నిలువ నీడలేక, పిల్లలను చదివించుకోలేక అవస్థలు పడుతున్నారు. నిత్యం పరిసరాలను పరిశుభ్రం చేస్తూ, పారిశుధ్య కార్మికులు మాత్రం మురికి కూపంలో కొట్టుమిట్టాడుతున్నారు. తలదాచుకోవడానికి నిలువ నీడలేక, చాలీ చాలనీ ఆదాయంతో ఉన్ననాడు తింటూ, లేనినాడు పస్తులు ఉంటూ కాలం వెళ్లదీస్తున్నామని వాపోతున్నారు. గాజులరామారం, సూరారం డివిజన్‌లలో చెత్తను ప్రతిరోజు ఆటోట్రాలీలు, చెత్తరిక్షాలలో చెత్తను డంపింగ్ యార్డులకు చేరవేస్తారు. నిత్యం దుర్గంధంతో కూడిన చెత్తాచెదారాలను తరలిస్తూ అనారోగ్యాలకు గురవుతున్నారు.

సమాజాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్యం కార్మికులం మురికి కూపంలో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పారిశుధ్య కార్మికులు ఉండటానికి సరియైన ఇళ్ల స్థలాలు లేక పాడుబడిన ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలను, రోడ్ల పక్కన ఉన్న కొద్ది పాటి స్థలాన్ని ఆసరా చేసుకుని చిన్న పాటి గుడిసెలు వేసుకొని అందులోనే కాలం వెళ్లదీస్తున్నారు.

సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ పక్కనే గల శారదాకాలనీ సొసైటీలో గుడిసెలలో ఆవాసం ఉంటున్నారు. వీరు 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం నుంచి వలస వచ్చి చెత్తను తరలిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఇక్కడ 10 కుటుంబాలవారు చెత్తను తరలిస్తూ జీవిస్తున్నారు. మొదట కూకట్‌పల్లిలోని సాయిబాబానగర్‌లో ఉండేవారమని, తరువాత కుత్బుల్లాపూర్‌కి వచ్చి గుడిసెలు వేసుకొని ఆవాసం ఉంటున్నట్లు తెలిపారు. ఈప్రాంతంలోని ఉషోదయకాలనీ, ఉషాముళ్ళపూడి కాలనీ, సంజీవ్‌గాంధీనగర్, చెన్నారెడ్డినగర్, రోడామిస్త్రీనగర్, మల్లారెడ్డినగర్, ద్వారాకానగర్, గాజులరామారం, బాలాజీలే అవుట్, శ్రీవెన్ ఎన్‌క్లేవ్, హెచ్‌ఏఎల్‌కాలనీ, మార్కెండేయనగర్, నెహ్రూనగర్, మహదేవపురం, తదితర ప్రాంతాలలోని చెత్తను డంపింగ్ యార్డులకు తరలిస్తూ జీవనోపాధిని పొందుతున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడం లేదని, ఎప్పటి నుంచో ఇళ్ళ స్థలాలు ఇవ్వమని వేడుకొన్నా ఒక్క అధికారి మా చెత్త బతుకులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి చెత్తను తరలిస్తే ప్రతి ఇంటికి 50రూపాయలు వస్తాయని, కొంతమంది ఇస్తారు, కొంతమంది సరిగా ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవికూడా నెలకు ఒకసారి ఇవ్వడంతో కుటుంబం గడవని దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నట్లు పారిశుధ్య కార్మికులు తెలిపారు. ప్రభుత్వం తమగోడును పట్టించుకొని తమకు ప్రభుత్వం కట్టిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు కానీ, ఇళ్ల స్థలాలు కానీ ఇవ్వాలని వేడుకొంటున్నారు.

స్థిరనివాసం కల్పించి ఆదుకోవాలి

ఒకపూట తింటే మరోపూట పస్తులుండే దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నాము. నెలంతా కష్టపడి పని చేస్తేనే ఇంటికి 50రూపాయలు ఇవ్వరని, తమ పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాము. అధికారులు చెత్తను తరలించేందుకు కొంతమందికి ఆటోట్రాలీలు ఇచ్చారని, కొంతమందికి ఇవ్వలేదు. ప్రభ్వుతం నుంచి ఎటువంటి సహకారం అందడంలేదు. అందరితోపాటు ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూడాలి. నిత్యం మురికి కూపంలో కొట్టుమిట్టాడే కార్మికులను ఆదుకోవాలి. గుడిసెలలో ఉంటున్న మాకు ప్రభుత్వం స్థిర నివాసం కల్పించి ఆదుకోవాలి.

- రామాంజనేయులు, చెత్తకార్మికుడు

జ్యోతి వారధి

ఆర్టీఏ కార్యాలయంలో సమస్యలపై...

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

కుత్బుల్లాపూర్, నియోజకవర్గంలోని డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్‌లకు సంబంధించి ఇబ్బందులు పడుతున్నారా? అధికారులు సకాలంలో స్పదించడం లేదా ? ఇలాంటి సమస్యలపై జ్యోతి వారధికి ఫోన్ చేసి మీ సమస్యలను చెప్పండి. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా చేస్తాం .

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు..

గాజులరామారం, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్, చింతల్, సూరారం, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, డివిజన్ వాసులు, దుండిగల్, కొంపల్లి, నిజాంపేట్, గాగిల్లాపూర్, గండి మైసమ్మ, బాచుపల్లి, మల్లంపేట్ తదితర గ్రామాలు, పలు కాలనీల వాసులు ఫోన్ చేసి సమస్యలను తెలుపవచ్చును.

తేదీలు : 3,4 (గురు, శుక్రవారం)
సమయం : ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు
మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు
ఫోన్ చేయాల్సిన నెంబర్ : 9652 702 514
జ్యోతివారిధికి ఫోన్ చేయగలరు
ఉదయం 8 నుంచి 10 గంటల వరకు
సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు
వాట్సప్ నెంబర్ : 9392480853
Email : kpzoneaj@gmail.com

విరగగొట్టిన గేట్ పిల్లర్లను పునర్మించాలి

ఎల్లమ్మగుడి వద్ద విరగొట్టి పడవేసిన పిల్లర్లు

షాపూర్‌నగర్: గాజులరామారం డివిజన్ శ్రీరాంనగర్- బీ బస్తీ సంక్షేమ సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. కమిటీ సబ్యుడు ఎస్.ఆంజనేయులు మాట్లాడుతూ బస్తీలోగల శ్రీఎల్లమ్మ, పోచమ్మ దేవాలయానికి రక్షణకోసం ఇరువైపులా రెండు గేట్లు నిర్మించుటకు సుమారు 40 వేల రూపాయలు వెచ్చించామని, దీనిపై కొందరు కావాలని విమర్శలు చేయడం తగదన్నారు. కమిటీవారు నిర్మించిన మూడు పిల్లర్లను స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఎన్. నందు గౌడ్ కూల్చి వేయడమేకాక దీనికి రాజకీయ రంగురుద్దడం ఎంత వరకు సమంజసం అన్నారు. దీనిపై కొందరు నాలుగు లక్షల అరవై వేలతో రోడ్డును నిర్మించామని చెప్పుకోవడం విచారకరం అన్నారు. పిల్లర్లు ఎవరు కూల్చి వేశారో వారే పునర్మించాలని బస్తీవాసులు డిమాండ్ చేశారు.

విద్యార్థులు బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నిజాంపేట్: బాచుపల్లి గ్రామలోని అక్షర ఐటీ క్యాంపస్‌లో టీఆర్ఎస్ విద్యార్థి విభాగం సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం జరిగింది. దీనికి ముఖ్యతిథిగా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు హాజరయ్యారు. విద్యార్థులకు సభ్యత్వ నమోదు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులంతా తప్పనిసరిగా టీఆర్ఎస్ విభాగంలో చేరి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి సర్పంచ్ ఆగం పాండు, టీఆర్ఎస్‌వీ విభాగం విద్యార్థులు విజయ్‌రాంరెడ్డి, బాల్‌రెడ్డి, అఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదును అందజేస్తున్న ఎమ్మెల్సీ

నోరుతెరచిన బోరుబావి

రాజీవ్‌గాంధీనగర్ పక్కన ఖాళీస్థలంలో మూతలేని బోరుబావి

షాపూర్‌నగర్: చిన్నారులు బోర్లలో పడి ప్రాణాలు కోల్పోతున్నా యజమానులు, అధికారులు నిర్లక్ష్యం వీడడంలేదు. మొన్ననే రంగారెడ్డి జిల్లాలో 18నెలల చిన్నారి బోరుబావిలో పడి ప్రాణాలు కోల్పోయిన ఈసంఘటన విధితమే. నీరులేని బోరు బావులను పూడ్చి వేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినా అధికారులు పట్టించుకోవడంలేదు. సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ పక్కనే ఓఖాళీ ప్లాటులో ఆరు నెలల క్రితం స్థల యాజమాని బోరుబావిని తవ్వించి వదిలేశాడు. బోరుబావుల్లో అన్యం పుణ్యం ఎరుగని చిన్నారులు ప్రమాదవశాత్తు పడి అర్థాంతరంగా తనువు చాలించి కన్నవారికి కడుపుకోతను మిగుల్చుతున్నారు. అధికారులు, స్థలాల యాజమాన్యం నిర్లక్ష్యంతో ఎన్ని ప్రమాదాలు జరిగినా తిరిగి పునరావృతం అవుతున్నాయి. ఇక్కడ బోరు బావికి సమీపంలోనే చెత్త తరలించేవారు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. తల్లి తండ్రులు నిత్యం చెత్త తరలించే పనిలో ఉండడంతో ఎపుడు ఏమీ జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య కార్మికుల పిల్లలు ఇక్కడే మల, మూత్రాలు చేస్తుండడంతో ఎప్పుడు ఏమవుతుందోనని అందోళన చెందుతున్నారు. తక్షణమే బోరు యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పున్నారావు : 9985921366

'రామారావు అక్రమాలపై విచారణ జరపాలి'

నాంపల్లి: రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు ఇష్టానుసార నిర్ణయాలు, ఏకపక్ష చర్యలతో ఉద్యోగులను వేధిస్తున్నాడని, తన అక్రమాలు, అవినీతి చర్యలతో శాఖను భ్రష్టుపట్టిస్తున్నాడని నగర టీఎన్జీవో అధ్యక్షుడు రాయికంటి ప్రతాప్ ఆరోపించారు. ప్రభుత్వం. పంచాయతీరాజ్ కమిషనర్‌ను తప్పుదోవ పట్టించి.. ఇష్టానుసార నిర్ణయాలతో ఉద్యోగులను సతాయించడమే పనిగా పెట్టుకున్నాడని దుయ్యబట్టారు. బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో నగర శాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

పదో రోజుకు చేరిన రిలే దీక్ష

రిలే నిరాహార దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బంజారాహిల్స్: ఎస్సీ వర్గీకరణ బిల్లును వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు పదో రోజుకు చేరాయి. ఫిలింనగర్‌లో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరంలో దాదాపు పన్నెండు మంది రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. బెంజిమెన్, నడిమింటి కృష్ణ, కాటూరి రమేష్, రవి, నాగరాజు, అశోక్, జి.ప్రశాస్, జి.వెంకట్ పాల్గొన్నారు.

పరిధి దాటితే జైలే

పెనాల్టీ పాయింట్లపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీవీఎస్ రామలింగరాజు

ట్రాఫిక్ 'పెనాల్టీ పాయింట్ల'పై అప్రమత్తంగా ఉండాలి: రామలింగరాజు

యూసుఫ్‌గూడ: దేశంలోనే ప్రప్రథమంగా మన నగరంలో ప్రవేశపెట్టిన ట్రాఫిక్ ఉల్లంఘనలకు పెనాల్టీ పాయింట్ల విషయంలో పౌరులు అప్రమత్తంగా ఉండాలని, యువకులు ఈ విషయంలో మరింత అవగాహన పెంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ సజావుగా సాతుందని ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీవీస్. రామలింగరాజు పేర్కొన్నారు.బుధవారంయూసుఫ్‌గూడలోని సెయింట్ మేరీస్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, ఉల్లంఘనలకు విధించబోయే పెనాల్టీ పాయింట్లు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని వివరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమాలపై అవగాహనకోసం రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఏ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్ని పెనాల్టీ పాయింట్లు పడతాయి, ఎన్ని పాయింట్లు దాటితే లైసెన్సు రద్దు చేయబడుతుంది వంటి విషయాలు వివరంగా వివరించారు. మన నగరంలో ఏటా సంభవిస్తున్న ప్రమాదాల్లో జరిగే మరణాలు 70 నుంచి 80శాతం వరకు 30 నుంచి 35 సంవత్సరాల లోపు వారేనని, వాటిలో కూడా 70శాతం హెల్మెట్ లేక పోవటం వల్ల సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కాబట్టి యువత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకుని పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

పాయింట్ల విధానం..

సీసీ కెమెరాల పుటేజీతో గానీ, ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కెమెరాలతో ఫొటోలు తీయటం జరిగినప్పుడు కానీ పెనాల్టీ పాయింట్లు పడవు.. వీటి ఆధారంగా వాహనదారులకు చలాన్లు విధించటం జరుగుతుంది. పోలీస్ అధికారులు ప్రత్యేకంగా వాహనదారుడిని ఆపి కేసు రాసినప్పుడు మాత్రమే పెనాల్టీ పాయింట్లు పడి లెక్కకు రావటం జరుగుతుందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామలింగరాజు పేర్కొన్నారు.

ఏ ఉల్లంఘనకు ఎన్ని పాయింట్లు

- డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులను తీసుకుని పోవటానికి 1 పాయింటు
- గూడ్స్ వాహనాల్లో(ట్రాలీ ఆటోలు, లారీలు) ప్రయాణికులను అనధికారంగా తీసుకుపోవడానికి 2 పాయింట్లు
- కారులో సీట్‌బెల్టు పెట్టుకోకుండా, ద్విచక్రవాహనం హెల్మెట్లు లేకుండా నడపటం వంటి వాటికి 1 పాయింట్
- రాంగ్‌రూట్ డ్రైవింగ్, అతివేగం గంటకు 40 కిలోమీటర్లు వేగానికి మించినా 2 పాయింట్లు.
- సెల్‌ఫోన్ డ్రైవింగ్, వాహనానికి ఇరుపక్కల అధిక మోతాదులో వస్తువులు వేసుకువెళ్లటం, సిగ్నల్ అతిక్రమించటం, ట్రాఫిక్ లైన్‌లు క్రాస్ చేయటం, అపాయకరంగా వాహనం నడిపితే 2 పాయింట్లు.
- మద్యం సేవించి ద్విచక్రవాహనం నడిపితే 3 పాయింట్లు,
- మద్యం సేవించి నాలుగు చక్రాల వాహనాలు నడిపితే 4 పాయింట్లు
- ప్రజా రవాణ వాహనాలు బస్సులు, క్యాబ్‌లు, ఆటోలు నడిపితే 5 పాయింట్లు
- వాహన బీమా (ఇన్సూరెన్సు) లేకపోతే 2 పాయింట్లు

12 పాయింట్లు దాటితే లైసెన్సు రద్దు

పెనాల్టీ పాయింట్ల విధానం మంగళవారం నుంచి అమలులోకి వచ్చింది. కాగా రెండు సంవత్సరాలు లోపు అనగా ఈ ఆగస్టు నుంచి 24 నెలల్లో పైన తెలిపిన విధంగా 12 పాయింట్లు మించి పెనాల్టీ పడితే వారికి 1 సంవత్సరం పాటు డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయబడుతుంది. ఈ డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేసిన సంవత్సర కాలంలో ఎక్కడైనా వాహనం నడుపుతూ అధికారులకు చిక్కితే జైలు శిక్ష విధించబడుతుంది. సంవత్సరం తరువాత లైసెన్సును పునరుద్ధరిస్తారు. మరల 12 పాయింట్లు దాటితే లైసెన్స్‌ను సంవత్సరం రద్దు చేయటం జరుగుతుంది. మూడో సారి కూడా 12 పాయింట్లు దాటితే జీవిత కాలం లైసెన్సు రద్దు చేయబడుతుంది.

మద్యం తాగి వాహనం నడిపిన వారికి బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్ 100శాతంకు మించితే జైలు శిక్ష పడుతుంది. ప్రతి కేసుకు అధార్ నెంబరు లింక్ చేస్తారు కాబట్టి ఇలాంటి ఉల్లంఘనల వల్ల జైలు శిక్ష పడటం వల్ల కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు ఎదురవుతాయి. విదేశాల్లో విద్య కోసం, ఉపాధి కోసం వెళ్లేందుకు ఈ కేసులు అడ్డుగా నిలిచే ప్రమాదం ఉంటుందని, అందువల్ల అప్రమత్తం ఎంతో అవసరమని ఆయన వివరించారు.

లోకల్ గైడ్
localguide

ఉజ్జయిని మహంకాళి
దేవస్థానంలో పూజలు

ప్రతినిత్యం (సోమ, బుధ, గురు, శని వారాల్లో)
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం.
ఉదయం 6 గంటల నుంచి 11.30 నిమిషాల వరకు అర్చనలు.
ఉదయం 11.30 నిమిషాల నుంచి మధ్యహ్నం 12 గంటల వరకు షోడషోపచార పూజ, హారతి, మహానివేదన, ద్వారబంధనం.
సాయంత్రం 4 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు అర్చనలు.
సాయంత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 నిమిషాల వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు అర్చనలు.
రాత్రి 8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ (అద్దాల మండపంలో జరుగును)

శుక్రవారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిజ అభిషేకం.
ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు అర్చనలు.

మధ్యాహ్నం
12.30 నిమిషాల నుంచి 1.30 నిమిషాల వరకు షోడషోపచార పూజ, ద్వారబంందనం.
సాయంత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 నిమిషాల వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నిమిషాల నుంచి రాత్రి 9.30 నిమిషాల వరకు అర్చనలు.

రాత్రి
8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ(అద్దాల మండపంలో)
రాత్రి 9.30 నిమిషాల నుంచి రాత్రి 10 గంటలక వరకు షోడషోపచార పూజ, హారతి, మంత్ర పుష్పం, అవదారాయలు, పవళింపు సేవ, ద్వారబందనం.

మంగళ వారం, ఆదివారం
ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం.
ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అర్చనలు.
మ.1నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వార బందనం.
సాయంత్రం 4 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు అర్చనలు.
సాయత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 నిమిషాల వరకు అర్చనలు
రాత్రి 8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ (అద్దాల మండపంలో జరుగును)
రాత్రి 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు షోడషోపచార పూజలు, హారతి, మంత్ర పుష్పం అవదారాయాలు, పవళింపు సేవ, ద్వారభందనం.

తాజా 'మన' కూరగాయలు

- **ఎర్రగడ్డ డివిజన్‌లో రెండు మన కూరగాయల మార్కెట్లు**
- **ఎప్పటికప్పుడు తాజాగా దిగుబడి**

మార్కెట్‌లో సిద్ధంగా ఉన్న కూరగాయలు, జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద గల మార్కెట్

ఎర్రగడ్డ: సరసమైన ధరలు.. అందుబాటులో అన్ని రకాల తాజా కూరగాయలు.. ఇవీ మన కూరగాయల మార్కెట్ ప్రత్యేకతలు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన కూరగాయల మార్కెట్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. బహిరంగ, సూపర్ మార్కెట్‌లో ఎక్కువ ధరలకు కూరగాయలు కొనలేని వారు, సుదూర ప్రాంతాల్లో ఉన్న రైతుబజార్లకు వెళ్లలేని వారికి మనకూరగాయల మార్కెట్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. తాజా కూరగాయలు లభిస్తుండడంతో పాటు బహిరంగ మార్కెట్‌కన్నా తక్కువ ధరలకు దొరుకుతున్నాయి. దీంతో మార్కెట్‌కు రోజురోజుకూ వినియోగదారుల సంఖ్య పెరుగుతోంది. బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలు అధికంగా ఉండడంతో వినియోగదారులు మనకూరగాయల మార్కెట్లవైపే మొగ్గు చూపుతున్నారు. ఆధునిక సూపర్‌మార్కెట్లను తలపించే విధంగా కూరగాయలను వినియోగదారులకు ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసి అందిస్తున్నారు.

మార్కెట్ నిర్వహణ

మనకూరగాయల మార్కెట్ల నిర్వహణ బాధ్యత తెలంగాణ మార్కెటింగ్‌శాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. నగరంలోని ఒక్కొక్క ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న మన కూరగాయల మార్కెట్లను ఒక్కో ప్రైవేటు సంస్థకు నిర్వహణ బాధ్యతలను మార్కెటింగ్ శాఖ అప్పగిస్తుంది. బోయిన్‌పల్లి మార్కెట్ నుంచి ప్రభుత్వమే కూరగాయలను కొనుగోలు చేసి మన కూరగాయల మార్కెట్‌కు అందజేస్తుంది. రోజువారి కూరగాయల ధరలను కూడా ప్రభుత్వమే నిర్ధారించి నిర్వాహకులకు కొంత కమిషన్ పద్ధతిన కూరగాయల ధరలను నిర్ణయించి వాటిని వినియోగదారులకు విక్రయిస్తోంది. కళ్యాణ్‌నగర్ వెంచర్-3లోని మనకూరగాయల మార్కెట్‌ను జనేర అనే సంస్థకు అప్పగించింది. జనప్రియ అపార్ట్‌మెంట్స్ వద్ద గల మార్కెట్‌ను ఫార్మ్ పిక్స్ అనే సంస్థకు అప్పగించింది. వెయింగ్ మిషన్ల ద్వారా బిల్లింగ్ చేసి వినియోగదారులకు కచ్చితమైన బిల్లులను అందజేస్తారు.

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi
మీ ప్రాంతంలోని సమస్యలను
ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలపొచ్చు
బేగంపేట - 9985411082
అమీర్‌పేట - 9393482469
పద్మారావునగర్- 9291347147
సనత్‌నగర్- 9866305718
రాంగోపాల్‌పేట- 9000532942

సంకల్పానికి ఊపిరి

- సామాజిక కార్యకర్త.. విద్యాప్రదాత.. పార్థసారథి
- వీధి బాలలను చేరదీసి ప్రాథమిక విద్యాబోధన
- ఆదర్శంగా నిలుస్తున్న విశ్రాంత ఉద్యోగి

సనత్‌నగర్: ఆయన ఒక విశ్రాంత ఉద్యోగి.. సాధారణ జీవితాన్ని గడుపుతుంటారు. తన స్తోమతకు తగినట్టుగా సమాజం కోసం ఏదైనా చేయాలని తపన పడుతుంటారు. అనుకోవడమే ఆలస్యం.. ఆలోచనను ఆచరణలోకి పెడతారు. ఇప్పటివరకు సనత్‌నగర్ డివిజన్‌లో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు. నిత్యం సమాజ హితం కోసం మదనపడే ఆయనే బీకేగూడకు చెందిన కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత ఉద్యోగి పార్థసారథి, తొలినాళ్లలో బీకేగూడ పార్క్ వద్ద మధ్యాహ్న మిత భోజన కేంద్రాన్ని ప్రారంభించారు. అనతి కాలంలోనే అందరి మన్ననలు ఈ కేంద్రం అందుకుంది. ప్రస్తుతం రోజుకు సుమారు 300 మంది వరకు ఈ కేంద్రం ద్వారా మధ్యాహ్నం కడుపు నింపుకుంటున్నారు. ఎస్ఆర్‌నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించి ఉచిత వైద్య శిబిరాలను కూడా ఏర్పాటుచేశారు. తన తోటి వారిని కలుపుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పార్థసారథి 2015లో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్తమ సామాజిక కార్యకర్తగా అవార్డు కూడా పొందారు. ఆయనలోని ఈ ధృడ సంకల్పం.. సేవా తత్పరతే నేడు అనేకమంది వీధి బాలలకు ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేసిందని చెబుతారు ఎంతో నిరాండంబరంగా.

ఉత్తమ సామాజిక కార్యకర్తగా అవార్డును కేంద్ర, రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా అందుకుంటున్న పార్థసారథి

ప్రతి చిన్నారి చదువుకోవాలి

ఒక రోజు పార్థసారథి తన ఇంటికి వస్తుండగా కొందరు వీధి బాలలు రోడ్డు పక్కన ఆడుతూ కనిపించారు. వారు రహదారిపై అటూఇటు పరుగులు తీస్తూ కనిపించారు. వారిని చూసిన పార్థసారథి వాహనాన్ని ఆపి పిల్లలను పలకరించారు. వారి తల్లి దండ్రులు కూడా పనులకు వెళ్లారని తాళం వేసి ఉండడం వల్ల బయటనే ఆడు కుంటున్నామని చెప్పారు. అది ఆయన మనసుకు బాధ కలిగించింది. 'రేపటి పౌరులు నేడు వీధుల్లో ఆడుకుంటూ విద్యాభ్యాసానికి దూరం కావడం కలిచివేసింది'. దీంతో వారి కోసం ఏదైనా చేయాలని సంకల్పించుకున్నదే తడవుగా సేవా కార్యక్రమాలలో పాల్గొనే సహచరులను సంప్రదించారు. వారి సలహాలు, సూచనల మేరకు ప్రణాళికలు రూపొందించుకున్నారు. తొలుత పాఠశాలలకు వెళ్లకుండా రోడ్లపై ఆడుకునే చిన్నారులను గుర్తించారు. వారికి చిరుతిండ్లను ఇచ్చి తల్లిదండ్రుల వివరాలను సేకరించేవారు. తర్వాత చిన్నారులు చ దువుపై ఉన్న ప్రాధాన్యతను వివరించేవారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి వివరాలను సేకరించేవారు. ఆపై ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల వివరాలను సేకరించారు. అనంతరం వారంతా ఒక్క చోట ప్రాథమిక విద్యను నేర్చుకోవడానికి సొంత ఖర్చులతో తన ఇంట్లోనే ఒక కేంద్రాన్ని కూడా ఏర్పాటుచేశారు. ప్రతి చిన్నారి చదువుకోవాలనే తన సంకల్పానికి ఊపిరి పోశారు.

విద్యార్థులకు తరగతులు బోధిస్తున్న పార్థసారథి, ఇతరులు

పేద విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న అమీర్‌పేట ఇన్‌స్పెక్టర్ వహీదుద్దీన్

బీకే గూడ ఇంటి ఆవరణలోనే బడి

బీకేగూడలోని పార్థసారథి ఇంటి ఆవరణంలోని కొంత భాగాన్ని ప్రాథమిక విద్యా కేంద్రాన్ని నిర్వహించుకోవడానికి కేటాయించుకున్నారు. తను గుర్తించిన వీధి బాలలు కేంద్రానికి వచ్చేలా కష్టపడ్డారు. వారికి ప్రతి రోజూ సాయంత్రం పూట ప్రార్థనలతో ప్రారంభించి తరగుతులు నిర్వహించి అనం తరం ముగిస్తారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఈ కేంద్రం ఇప్పుడు చుట్టుపక్కల బస్తీ వాసుల నుంచి మంచి ఆదరణను పొందుతోంది. పిల్లలకు ఎటువం టి రుసుము తీసుకోకుండానే చదువు చెప్తున్నారు. వీధి బాలలను తన ఇంటికి పంపాలని వారికి చదువు చెప్తానని అందరికీ వివరిస్తారు. ప్రాథమిక విద్యా కేంద్రానికి వచ్చే పిల్లలందరికీ తన సొంత ఖర్చులతో ప్రతి రోజూ తినుబండారాలు, అల్పాహారం అందచేస్తారు. ఈ క్రమంగా వారికి చదువుపై ఆసక్తి పెంచి తమంతటా తామే బడికి వెళ్తామనేలా చేస్తున్నారు. ఆయన వద్ద శిక్షణ పొందిన అనంతరం ఆ పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఈ కేంద్రం నుంచి 40 మంది పిల్లలు పాఠశాలలో చదువుకుంటున్నారు. ప్రస్తుతం 30 మంది పిల్లలు ఈ కేంద్రంలో ఉన్నారు.

విద్యతో ప్రపంచాన్ని జయించొచ్చు

చదువు ఉంటే ప్రపంచం నలుమూలల ఏ పనైనా చేసి ప్రపంచాన్ని జయించొచ్చు. చిన్నారులు ఓ రోజు రోడ్డుపై అటూఇటు తిరుగుతుండగా వారికి చాక్లెట్లు ఇచ్చి పూర్తి సమాచారం తెలుసుకున్నాను. ఆవిషయాన్ని నా తోటి మిత్రులైన కొంతమంది సీనియర్ సిటిజన్లను సంప్రదించగా అందరం కలసి వారికి కావాల్సిన పాఠ్యపుస్తకాలు, పెన్నులు, బ్యాగులను, డ్రస్సులు అందిస్తామని ముందుకు రావడంతో అందరం సమిష్టి నిర్ణయంతో ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 6.30గంటల వరకు ప్రాథమిక విద్యా ట్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటుచేశాం. అన్ని దానాలలో కెల్లా విద్యాదానం గొప్పదనే సిద్ధాంతంతో నడిపిస్తున్నా.

- పార్థసారథి, కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ విశ్రాంత ఉద్యోగి

మహిళలను వేధించిన యువకుల అరెస్ట్

హసన్‌నగర్: ఆటోలో షాపింగ్‌కు వెళ్తున్న మహిళలను వెంబడించి వేధించిన నలుగురు పోకిరీలను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శాస్త్రిపురం కాలనీకి చెందిన యువకులు జరార్ బిన్ ఉమర్, మహ్మద్ ఖమర్ అలీ, ఖాజా సమీరుద్దీన్, మహ్మద్ అన్వర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. సోమవారం మొగల్‌కాలనీకి చెందిన ఫాతిమాబేగం తన వదిన సపురా బేగంతో కలిసి ఆటోలో ఆబిడ్స్‌కు షాపింగ్‌కు వెళ్తుండగా నలుగురు యువకులు వెంబడించి ఆటోడ్రైవర్‌ను చితకబాది ఇద్దరు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నలుగురు యువకులును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అప్పు అడిగినందుకు బీరు సీసాతో దాడి

హసన్‌నగర్: అప్పు ఇచ్చిన అతనిపై ఓ వ్యక్తి హత్యాయత్నం చేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. తలాబ్‌కట్టకు చెందిన మహ్మద్‌జావిద్ (32) తన బావమరిది అయిన మహ్మద్ ఫైసల్‌తో కలిసి వంట పని చేస్తుంటాడు. కొద్దిరోజుల క్రితం ఫైసల్‌కు తెలిసిన ఓ వ్యక్తి ఎజాజ్, జావిద్ వద్ద నుంచి రూ.650 అప్పుగా తీసుకున్నాడు. తీసుకున్న డబ్బులు ఇవ్వకుండా దాటవేస్తున్నాడు. ఈనెల 1వ తేదీన డబ్బులు కావాలని కోరగా ఎజాజ్ దానమ్మ జోపిడి వద్దకు రావాలని చెప్పాడు. డబ్బుల కోసం జావిద్ రాత్రి 2 గంటల సమయంలో దానమ్మ జోడి వద్దకు రావడంతో అక్కడి వారిద్దరి మధ్య వాగ్వవాదం జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఎజాజ్ కల్లు సీసా పగలగొట్టి జావిద్ మెడపై కొట్టి పారిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు 307 సెక్షన్ కింద కేసు నమోదు చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నిందితుని కోసం గాలిస్తున్నారు.

యువకుడి అదృశ్యం

పహాడిషరీఫ్: ఇంటి నుంచి బయటికి వెళ్ళిన ఓ వ్యక్తి తిరిగి రాలేదు. బాలాపూర్ కొత్తపేటకు చెందిన జాహెద్ అలీఖాన్ కుమారుడు రియాజ్ ఖాన్ (30) టోలిచౌకిలోని వీడియోకాన్ షోరూమ్‌లో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. జూలై 24న పని కోసమని ఇంటి నుంచి వెళ్ళిన రియాజ్‌ఖాన్ రాత్రయినా తిరిగిరాలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు షోరూమ్‌కు ఫోన్ చేయగా ఈరోజు పనికి రాలేదని చెప్పాడు. దీంతో అతని స్నేహితులు, తెలిసినవారి వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో బాలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

భార్యతో గొడవపడి..

చార్మినార్: భార్యతో గొడవపడి ఇంటి నుంచి బయటికి వెళ్ళిన ఓ వ్యక్తి తిరిగిరాలేదు. గత నెల 14న కొంపల్లికి చెందిన యూసఫ్‌ఖాన్ (30) భార్య అతియా బేగంతో కలిసి చంచల్‌గూడలోని చిన్నమ్మ ఇంటికి వచ్చారు. అదే రోజు భార్యాభర్తల మధ్య వాగ్వివాదం జరిగింది. యూసుఫ్‌ఖాన్ బయటికి వెళ్ళి రాత్రయినా తిరిగిరాలేదు. బస్తీలో, స్నేహితులు, తెలిసినవారి వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో డబీర్‌పురా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

తుక్కుగూడలో గృహిణి..

పహాడిషరీఫ్: ఇంటి నుంచి బయటికి వెళ్ళిన ఓ యువతి తిరిగి రాలేదు. తుక్కుగూడకు చెందిన రమావత్ శ్రీరాం,రమావత్ లలిత (19) భార్యాభర్తలు. లలిత జూలై 31న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటికి వెళ్ళి రాత్రయినా తిరిగి రాలేదు. దీంతో భర్త రమావత్ శ్రీరాం పహాడిషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'పోలీస్ గృహనిర్మాణ సంస్థ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి'

రవీంద్రభారతి: రాష్ట్ర పోలీస్ గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ గృహ నిర్మాణ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ బుధవారం డీజీపీ అనురాగ్‌శర్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రామ్‌దాస్, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, సభ్యులు సుధాకర్, వెంకట్‌రాములు, నర్సింగ్‌రావు, వీణ, పద్మ తదితరులు మాట్లాడుతూ పోలీస్ గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ డీజీపీని కోరినట్టు తెలిపారు.

మహిళలకు వివిధ అంశాల్లో శిక్షణ

నాంపల్లి: మహిళలకు వృత్తిపరమైన స్వయం ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఫ్యాషన్ డిజైన్, బ్యూటిషీయన్, సోలార్ తదితర అంశాలపై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఔత్సాహికులైన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోందని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల మహిళా ఔత్సాహికుల సంఘం అధ్యక్షురాలు లక్ష్మీవాణి తెలిపారు. నాంపల్లిలో చేనేతభవన్ సెల్లార్ కింద సంఘం కార్యాలయంలో ధరఖాస్తులు అందించాలి. వివరాల కోసం 9948662862 నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

కంటోన్మెంట్ అభివృద్ధిపై కేంద్రం సానుకూలం: రామకృష్ణ

సికింద్రాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ చెప్పారు. మంత్రి టి.పద్మారావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌ల సహకారంతో తాము న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ రామ్‌రావు భామ్రేను, బండారు దత్తాత్రేయను కలిసి, కంటోన్మెంట్‌లోని సమస్యలు, అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై వివరించామని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నూతన భవన నిర్మాణ నిబంధనలను అమలు చేయాలని, బీఆర్ఎస్, బీపీఎస్ పథకాలు ప్రవేశపెట్టాలని, ఎఫ్ఎస్ఐ శాతం పెంచాలని, కేంద్ర ప్రభుత్వం బకాయి ఉన్న సర్వీసు చార్జీలను విడుదల చేయాలని, ఉద్యోగుల బదిలీలను అమలు చేయాలని, జేఎన్ఎన్‌ఆర్‌యూఎం తదితర పథకాలను సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కూడా అమలు చేయాలని కేంద్ర మంత్రులను కోరినట్టు రామకృష్ణ పేర్కొన్నారు. డిఫెన్స్ స్థలాలను బదలాయించి, పేదలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరామని చెప్పారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, 6వ వార్డు సభ్యుడు కె.పాండుయాదవ్, 8వ వార్డు సభ్యుడు లోకనాథంలతో కలిసి కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి బామ్రే, బండారు దత్తాత్రేయలను కలిసినట్టు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించారని రామకృష్ణ పేర్కొన్నారు. కంటోన్మెంట్ సమస్యలను రక్షణ శాఖ దృష్టికి తీసుకువెళ్లడానికి సహకరించిన కేంద్ర మంత్రి దత్తాత్రేయ, మంత్రి పద్మారావులకు కంటోన్మెంట్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. సమావేశంలో బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

బౌద్ధనగర్: మద్యం మత్తులో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పద్మారావునగర్ వెంకటాపురానికి చెందిన ఎండీ అక్బర్(25), మలైకాలు భార్యాభర్తలు. వీరికి రెండు సంవత్సరాల పాప ఉంది. మంగళవారం రాత్రి పదిగంటల సమయంలో అక్బర్ ఇంటికి తాగివచ్చి భార్యతో గొడవ పడ్డాడు. దీంతో భార్య పక్కనే ఉన్న కమ్యూనిటీహాలులో పడుకుంది, బుధవారం ఆరుగంటల సమయంలో భార్య వచ్చి తలుపుకొట్టగా భర్త తలుపు తీయలేదు. పక్కవారి సాయంతో తలుపు పగులకొట్టగా అక్బర్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు.ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ : టమాట 43, నల్లవంకాయ 33, పొడుగు వంకాయ 31, బెండకాయ 33, పచ్చిమిర్చి 43, బజ్జి మిర్చి 23, క్యాప్సికం 38, పచ్చ కాకరకాయ 28, తెల్ల కాకర 18, పందిరి బీర 23, బీర 18, క్యాబేజి 11, క్యారెట్ 48, దొండకాయ 18...23, బీన్స్ 43, గింజ చిక్కుడు 53, చిక్కుడు 33, గోకరకాయ 33, కీర 21..16 , దోసకాయ 23, బీట్‌రూట్ 25, ఉల్లిగడ్డ 14, ఆలుగడ్డ 14, చామ గడ్డ 28, కందగడ్డ 25, కాలీఫ్లవర్ 28, సొరకాయ 15, పొట్లకాయ 18, అల్లం కోహిర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

ఈ చెట్లకు రక్షణేదీ?

- నీరు లేక ఎండిపోతున్న డివైడర్ల మధ్య ఉన్న చెట్లు
- గతంలో నాటిన మొక్కలను విస్మరిస్తోన్న జీహెచ్‌ఎంసీ
- నీరుగారుతోన్న ప్రభుత్వం లక్ష్యం

అమీర్‌పేట: కాంక్రీట్ జంగల్‌గా మారిన నగరాన్ని హరితమయంగా తీర్చిదిద్దుదాం.. మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి. మానవ మనుగడకు చెట్లే ఆధారం.. నాటిన మొక్కలను పసిపిల్లల్లా సంరక్షించుదాం.. అనే నినాదాలతో పాలక నేతలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల నినాదాలతో నగరం హోరెత్తుతుండగా మరోవైపు నాటిన మొక్కలకు సంరక్షణ లేక ఏపుగా పెరిగి ఎండిపోతున్నాయి. నగరాన్ని హరితమయంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్‌ఎంసీ కోటి మొక్కలను నాటాలనే లక్ష్యం పెట్టుకుందే తప్ప గతంలో నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను విస్మరిస్తోంది. దీంతో డివిజన్‌లోని పలు ప్రాంతాలలో డివైడర్ల మధ్య నాటిన మొక్కలు, ట్రీ గార్డ్‌లు, వాటర్ సౌకర్యం లేక ఏపుగా పెరిగి ఎండిపోతున్నాయి. గత సంవత్సరం పలు ప్రాంతాల్లో నాటిన మొక్కలు మేకలు, బర్రెలకు ఆహారంగా మారాయి. నాటిన వారం రోజులకే ప్రతి చోటా మో డుబారి కనిపించాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాటుతున్న మొక్కల బాధ్యత ను తూతూ మంత్రంగా తీసుకుంటున్నారు. లక్షలాది మొక్కలు పంపిణీకి అందుబాటులో ఉన్నప్పటికీ వీటిని ఎక్కడ నాటాలో తెలియక ఆట స్థలాలు, సం రక్షణ లేని ప్రాంతాల్లో వీటిని నాటుతూ తమ బాధ్య త అయిపోయిందని భావిస్తుండడంతో ప్రభుత్వ లక్ష్యం ఆదిలోనే నీరు గారుతోంది. గత సంవత్సరం నాటిన 90 శాతం మొక్కలు సంరక్షణ లేక పశువులకు మేతగా మారగా మరికొన్ని చోట్ల ట్రీగార్డులు, నీరు లేక ఎండిపోయిన విషయం తెలిసిందే. గత అనుభవాల నుంచి పాఠా లు నేర్చుకుని నేడు నాటుతున్న మొక్కలపై దృష్టి సారించకపోవడంతో వర్షాభావ పరిస్థితుల వల్ల పలుచోట్ల నాటిన మొక్కలు ఆకులు రాలి ఎండిపోయి కనిపిస్తున్నాయి. అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తా అమోఘ టిఫిన్ సెంటర్ ముందున్న డివైడర్ల మధ్య నాటిన ఏపుగా పెరిగిన చెట్లు పదుల సంఖ్యలో ఎండిపోయి కనిపిస్తున్నాయి. భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించి రాష్ట్రాన్ని హరితమయంగా చే సేందుకు చేపట్టిన ఈ భగీరథ ప్రయత్నం నీరు గారకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

అమీర్‌పేట సత్యం థియేటర్ చౌరస్తా వద్ద ఎండిపోయిన డివైడర్ మధ్య ఉన్న చెట్లు

మొక్కలు నాటి వదిలేస్తున్నారు

నగరాన్ని హరితమయంగా తీర్చిదిద్దుతామని ఇటు పాలక నేతలు, అటు జీహెచ్‌ఎంసీ అధికారులు చెప్తున్న మాటలకు చేతలకు ఎలాంటి పొంతన ఉండడం లేదు. హరితహారం పేరుతో డివిజన్‌లో నాటుతున్న మొక్కలు సంరక్షణ లేక మేకలు, గేదెల కు ఆహారంగా మారుతున్నాయి. మరికొన్ని చోట్ల నాటిన మొక్కలకు నీటి సౌలభ్యం లేక ఎండిపోతున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం తీసుకుని ముందుకు పోతున్నప్పటికీ నగరంలో మాత్రం ఆశించిన స్థాయిలో ఫలితాలు ఉండడం లేదు. వెంటనే జీహెచ్‌ఎంసీ, స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు విధిగా స్థానికులు చొరవ చూపి నాటిన మొక్కలను సంరక్షించాలి.

- సీహెచ్ రాము, అమీర్‌పేట

చెట్లతోనే మానవ మనుగడ

మానవ మనుగడకు ఆధారమైన చెట్లను సంరక్షించడంలో స్థానికులు బాధ్యత తీసుకోవడం లేదు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నగరంలో పంపిణీ చేస్తున్న మొక్కలను తూతూ మంత్రంగా పలుచోట్ల నాటి ఫొటోలకు ఫోజులిస్తూ మరుసటి రోజు మరిచిపోతున్నారు. దీంతో పలు చోట్ల నాటిన మొక్కలు ఆదిలోనే ఎండిపోతున్నాయి. ప్రధానంగా అమీర్‌పేట సత్యం టాకీస్ చౌరస్తా, ట్రాఫిక్ ఐల్యాండ్ ముందున్న డివైడర్ల మధ్య నాటిన చెట్ల పరిరక్షణ చేపట్టకపోవడంతో ఎస్‌ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ సిగ్నల్ వరకు ఉన్న చెట్లు ఎండిపోయాయి. ముందు గా నాటిన మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి.

- ఆర్ సునీల్, అమీర్‌పేట

జ్యోతి వారధి

సనత్‌నగర్ డివిజన్‌లో

విద్యుత్ సమస్యలున్నాయా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఉంటుందా..? ట్రాన్స్‌ఫార్మర్లపై లోడు పెరిగి ఇబ్బందులు వస్తున్నాయా..? అధికారులు ఫిర్యాదులపై స్పందించడం లేదా..? మీటర్ రీడింగ్ కోసం సకాలంలో సిబ్బంది వస్తున్నారా..? విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయా..? తదితర సమస్యలపై సనత్‌నగర్ డివిజన్ వారు తమ సమస్యలను ఆంధ్ర'జ్యోతి వారధి' దృష్టికి తీసుకురండి. మీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తాం.

కాల్ చేయవలసిన ప్రాంతాల వారు

సనత్‌నగర్ డివిజన్‌లోని సనత్‌నగర్ ఎస్సార్టీ, 2 ఆర్టీ, అల్లావుద్దీన్ కోఠి, జెక్‌కాలనీ, బీకేగూడ, బల్కంపేట, అశోక్‌కాలనీ, మోడల్‌కాలనీ, పారిశ్రామిక వాడ, డీఎన్ఎం కాలనీ, తదితర ప్రాంతాల వారు తమ సమస్యలను ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు.

తేదీలు: 3, 4 (గురు, శుక్రవారం)

సమయం: ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు

ఫోన్ చేయాల్సిన మొబైల్ నంబర్: 9866305718

వాట్సప్ నంబర్: 9985411082

Email: ampzone2017@gmail.com

● నియామక పత్రం

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సనత్‌నగర్ నియోజకవర్గం రాంగోపాల్‌పేట్ డివిజన్ కన్వీనర్‌గా సికింద్రాబాద్ పార్లమెంటు ఇన్‌చార్జి ఎ.భాస్కర్ నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న దువ్వల్ల శ్రవణ్ కుమార్ (రాంగోపాల్‌పేట్)

● చెక్కుల అందజేత

రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన జిలానీ బి, బాలేష్‌యాదవ్‌లకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఒక్కరికి 40 వేల రూపాయల చెక్కులను అందజేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ శ్రీనివాస్‌గౌడ్, మునీర్ పాల్గొన్నారు.

(రాంగోపాల్‌పేట్)

● హరితహారం

హరితహారంలో భాగంగా సుభాష్ రోడ్డులోని సెయింట్ ఆంటోనీస్ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యార్థినులకు 200 మొక్కలను పంపిణీ చేసిన కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్, ప్రి న్సిపాల్ సిస్టర్ జి.ఫాతిమా తదితరులు

(రాంగోపాల్‌పేట్)

'డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి'

డ్రగ్స్‌కు దూరం.. అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీడీపీ గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు షకిలారెడ్డి, విద్యార్థినులు

బేగంపేట: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని టీడీపీ గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు షకిలారెడ్డి అన్నారు. ఎస్సార్‌నగర్‌లోని సీఎంఎస్ కళాశాలలో డ్రగ్స్‌కు దూరం అనే అంశంపై జరిగిన అవగాహన కార్యాక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే పరిణామాలను వివరించడంతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని వివరించారు. అనంతరం నో-డ్రగ్స్ అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు, తెలుగు మహిళా నేతలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అశోక్ : 9985401223

'6నెలల వరకు పిల్లలకు తల్లి పాలను ఇవ్వాలి'

మౌలాలి: తల్లి మురుపాలు అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి 6 నెలల వరకు తప్పనిసరిగా అందించాలని అప్పుడే పిల్లలు శారీరకంగా దృఢంగా తయారవుతారని లాలాపేట ప్రభుత్వ క్లస్టర్ ఆసుపత్రి వైద్యురాలు రేణుక పేర్కొన్నారు. బుధవారం తల్లి పాల వారోత్సవాన్ని పురస్కరించుకొని లాలాపేటలో ఉన్న ప్రభుత్వ క్లస్టర్ ఆసుపత్రిలో వైద్యులు తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తల్లులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి స్థానికులు సహకరించాలి: సాయన్న

మారేడుపల్లి: డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి స్థానికులు సహకరించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న కోరారు. మారేడుపల్లిలోని స్వామి వివేకానంద బస్తీలో బుధవారం సికింద్రాబాద్ ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో సుగుణ, మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల రూపా, జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ మెంబర్ నరసింహముదిరాజ్, హౌసింగ్ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. స్థానిక డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. వీలైనంత త్వరగా ఇళ్లను ఖాళీ చేయాలని కోరారు. ఈ నెల 10లోపు ఖాళీ చేస్తే 15వ తేదీ వరకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ విభేదాలు మరిచి డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణం సాఫీగా జరిగేవిధంగా అధికారులకు లబ్ధిదారులు సహకరించాలని కోరారు. రెండో విడతలో భాగంగా మరికొద్దిరోజుల్లో ఓల్డ్ హౌసింగ్‌బోర్డులో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. వీటిని సంవత్సరంలోపు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని స్థానికులకు చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టి.ఎన్.శ్రీను, పిట్ల నాగేష్, ప్రసన్నాంజనేయస్వామి ఆలయ చైర్మన్ గంగారాం, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

'ఆలయాల అభివృద్ధికి కృషి'

భక్తుల మనోభావాలను పండుగ పర్వదినాలను దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి పాటుపడాలని నిర్వాహకులను ఎమ్మెల్యే జి.సాయన్న కోరారు. బుధవారం పికెట్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నిర్మించతలపెట్టిన సాయిబాబా ఆలయం పనులకు ఆలయ చైర్మన్ వినోద్ కుమార్‌తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఎం.కె. రామ్మోహన్, సీ.ఆర్.వెంకట్రావ్, ఎన్.వేణుగోపాలచారి, బి.గణేష్, ఎ.విజయలక్ష్మి, ఎక్స్ అఫీషియో మెంబర్ సుబ్రమణ్యశర్మ, ఈవో మహేందర్‌కుమార్, స్థానిక నాయకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

షీ టాయిలెట్స్ ప్రారంభం

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ పాస్‌పోర్టు కార్యాలయం వద్ద మహిళలకోసం అధునాతన షీ టాయిలెట్స్‌ను ఎమ్మెల్యే జి.సాయన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఆకుల రూప, హరికృష్ణ, జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ మెంబర్ నర్సింహముదిరాజ్, జోనల్ కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కమిషనర్ రవికుమార్, హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ, డిప్యూటీ ఈఈ జయశ్రీ, ఏఈ ప్రశాంతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, అశోక్‌కుమార్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందనగర్ వాసులతో సమావేశమైన ఎమ్మెల్యే సాయన్న, ఆర్‌డీవో చంద్రకళ, హౌసింగ్ అధికారులు

లోకల్ గైడ్

లాల్‌బజార్ విద్యుత్ అధికారుల సమాచారం

పేర్లు	హోదా	ఫోన్ నెంబర్
డి.సుదీప్‌రెడ్డి	ఎఎఈ	9440812905
టి.జి.ప్రకాశం	ఎల్ఐ	7382298626
కె.వి.రావు	ఎల్ఐ	7382298578
కె.వరప్రసాదరావు	ఎల్ఎం	7382298582
కె.చంద్రశేఖర్	ఎల్ఎం	9959643572
ఎన్.శేఖర్	ఎల్ఎం	9440612608
ఎం.విజయసురేష్	ఎల్ఎం	9618714444
కె.శ్రీరాములు	ఎల్ఎం	8008473960
బి.చందా	ఎఎల్ఎం	9949926099
కె.ఆర్.శివ	సీఎల్	9885111489
ఎండి యూసుఫ్	సీఎల్	9030191523
ఆర్.రాజు	సీఎల్	9248170293
ఎం.గోపాల్‌రెడ్డి	సీఎల్	9553682343
బాలరాజ్	సీఎల్	9177164236

తిరుమలగిరి ఆర్‌టీఏ అధికారుల ఫోన్ నెంబర్లు

డా. కె.వెంకటరమణ	ఆర్‌టీఓ	9948788445
హన్మంతేష్	ఏఓ	9849853565
సాయిబాబా	ఎంవీఐ	9912266628

బొల్లారం రైతుబజారు అధికారుల ...

సాయికుమార్	ఈఓ	7330733754

శ్రీ హనుమాన్ దేవాలయం డౌటన్‌బజారు

విఠలయ్య	ఈఓ	9959217171

అయ్యప్ప దేవాలయం, బొల్లారం

మహేందర్‌కుమార్	ఈఓ	9247773821

శ్రీ మహంకాళి దేవాలయం, లాల్‌బజార్

మహేందర్‌రెడ్డి	ఈఓ	7893883865

అడ్డగుట్ట డివిజన్ సమాచారం

నర్సింహ	ఎలక్ట్రీషియన్	9989068568
వెంకటేష్	ప్లంబర్	9989695211
అజీజ్	టైలర్	9866704339
మున్నా	బైక్ మెకానిక్	9951207579
అక్బర్	టైరు పంక్చర్	9912794323
రమేష్(రాంజీ)	తాపీ మేస్త్రి	9603876162
కుమార్	కార్పెంటర్	9346491461
సాయిబాబా	హౌజ్ రెంటల్	7799493877
ప్రతాప్	జీహెచ్ఎంసీ-సూపర్‌వైజర్	8008060535
యూసుఫ్	వాటర్‌వర్క్స్-సూపర్‌వైజర్	9849368304
దశరథ్	అడ్డగుట్ట- వీధిదీపాలు	9392348169
అమర్‌నాథ్	తహసీల్దార్ - మారేడుపల్లి	9440815880
డాక్టర్ ఉపేందర్	అడ్డగుట్ట ఆరోగ్యకేంద్రం	8297216622
గోవర్ధన్	బీఎస్ఎన్ఎల్- ఏఈ	9491309050
కె.లక్ష్మణగుప్త	సహారా ఏజెంట్	9246589821
రమణమ్మ	(ప్రభుత్వ స్కూలు -లాలాగూడ నెంబరు1)	9491047260
సక్కుబాయి	(సికింద్రాబాద్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్)	8885887172
శ్రీను	ఫ్రిజ్ - కూలర్ మెకానిక్	9849111668
వాసు	టీవీ మెకానిక్	9618608702
రఘు	పూజారి	9618099252
వెంకటరమణాచారి	(హనుమాన్ ఆలయ పూజారి)	9701820039
మీసేవ	తుకారాంగేట్	04027733096

'మెట్టుగూడ అంగన్‌వాడీ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి'

చిలకలగూడ: మెట్టుగూడ అంగన్‌వాడీ కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని టీడీపీ డివిజన్ అధ్యక్షుడు డి.శివరాంయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ దాదాపు 20 మంది పిల్లలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇక్కడ ఉంటారు. ఫ్యాను, ట్యూబ్‌లైట్‌లు లేక పిల్లలు అవస్థలు పడుతున్నారన్నారు. ఆవరణలో సిమెంటు ఫ్లోరింగ్ లేదు. చెత్త చెదారంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని అన్నారు. బాత్‌రూంలో నీటి సౌకర్యం లేదు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక కార్పొరేటర్, అధికారులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఆహ్లాదవాతావరణం కల్పించి ఎదిగే పిల్లలకు కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న శివరాంయాదవ్

● హరితహారం

డివిజన్‌లోని టిపూఖానా మజీద్ ఆవరణలో మదర్సాకు చెందిన విద్యార్థులతో కలసి తార్నాక కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రేటర్ యువజన అధ్యక్షుడు ఆలకుంట హరి, నాయకులు ఖాజా, ముజీద్, పయాజ్ తదితరులు పాల్గొన్నారు.

- మౌలాలి

హరితహారం కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో నాటడానికి తీసుకువచ్చిన మొక్కలను మారేడుపల్లి నెహ్రూనగర్ పార్కులో నిర్లక్ష్యంగా వదిలివేయడంతో ఎండిపోయిన దృశ్యం

- మారేడుపల్లి

కంటోన్మెంట్ జేఏసీ కమిటీ ఎన్నిక

తిరుమలగిరి: తిరుమలగిరిలోని లాల్‌బజారు మహాకాళి దేవాలయం ప్రాంగణంలో బుధవారం జరిగిన జేఏసీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే మచ్చేందర్‌రావు, గౌరవ సలహాదారులుగా నాగేష్ పటేల్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా కన్వీనర్‌గా ఏబెల్, కో-కన్వీనర్‌గా రమేష్, వినయ్, మహిళా కన్వీనర్‌గా వరలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా డేవిడ్, శంకర్, వినోద్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు సమావేశంలో తెలిపారు. కార్యక్రమంలో కో-చైర్మన్ ఇటెకల పురుషోత్తం సమక్షంలో కంటోన్మెంట్ జేఏసీ లాలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

లాల్‌బజారులో సమావేశమైన జేఏసీ నాయకులు

ఆరో రోజుకు ఎమ్మార్పీఎస్ నాయకుల రిలేనిరాహార దీక్షలు

బోయిన్‌పల్లి: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ బోయిన్‌పల్లి నాయకుడు విజయ్‌మాదిగ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం కంటోన్మెంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పరశురామ్, సుదర్శన్, దఫేదార్, రాజేష్ ఈ శిబిరానికి చేరుకుని సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు మాచర్ల శ్రీనివాస్ శిబిరానికి చేరుకుని రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న సభ్యులతో కాసేపు చర్చించి వారికి మద్దతు తెలిపారు.

రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

బొల్లారం రైతుబజారులో కూరగాయల ధరలు

తిరుమలగిరి: కిలో ఒక్కింటికి రూపాయల్లో....టమాట-43, వంకాయలు-21, బెండకాయలు-33, క్యారట్-51, దోసకాయలు-15, చిక్కుడుకాయలు-53, పొట్లకాయ-18, సొరకాయ-18, మునగ-48, గోకరకాయలు-33, బీన్స్-43, బీట్‌రూట్-23, దొండకాయలు-25, ఆలుగడ్డ-13, కాకరకాయలు-28, చామగడ్డ-28, బీరకాయలు-28, కీర-18, క్యాప్సికం-43, పచ్చిమిర్చి-43, క్యాబేజి-11, కందగడ్డ-21, క్యాలిఫ్లవర్-28, ఉల్లిగడ్డ-14.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

మీ ప్రాంతంలోని సమస్యలను ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపాచ్చు

సికింద్రాబాద్ 99854 11024, బోయిన్ పల్లి 8179335234
మారేడ్‌పల్లి 90145 32199, చిలకలగూడ9849821758
బౌద్ధనగర్ 90000 44454, అడ్డగుట్ట 99854 13813
తిరుమలగిరి 89784 41431

చిరువ్యాపారుల నుంచి రూ. 1.38లక్షల జరిమానా

సికింద్రాబాద్: రైళ్లు, రైల్వే స్టేషన్లలో అనధికారికంగా కార్యకలాపాలు సాగిస్తున్న చిరు వ్యాపారులపై దక్షిణమధ్యరైల్వే అధికారులు కేసులు నమోదు చేశారు. వారి వద్ద నుంచి లక్షా 38వేల రూపాయల జరిమానా వసూలు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో శాతవాహన, ఫలక్‌నుమా, విశాఖ, గోదావరి ఎక్స్‌ప్రెస్‌లను తనిఖీ చేసిన అధికారులు 92మంది వ్యాపారులను పట్టుకున్నారు. వారిని రైల్వే స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచారు. వారి వద్ద నుంచి లక్షా 38వేల రూపాయలను జరిమానాగా వసూలు చేశారు. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ బి.డి.క్రిస్టోఫర్, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ కె.సేంథిల్ పర్యవేక్షణలో 16 మంది టిక్కెట్ చెకింగ్ సిబ్బంది, 10 మంది కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లు, 10 మంది ఆర్పీఎఫ్ సిబ్బంది ఈ తనిఖీలల్లో పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధిని పట్టించుకోరా..

• 7వ వార్డులోని పార్కుల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం

తిరుమలగిరి: కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డులోని పలు కాలనీల్లోని పార్కులు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. ఆహ్లాదాన్ని పంచే పార్కులు విషసర్పాలు, తేళ్లు, చెత్త చెదారం, దుమ్ము ధూళితో దర్శనమిస్తున్నాయి. దీంతో స్థానికులు పార్కులకు వెళ్ళాలంటేనే జంకుతున్నారు. పూలమొక్కలు, ఔషద మొక్కలు, ,సుగంధ ద్రవ్యా ల మొక్కలతో కళకళలాడాల్సిన పార్కులు పిచ్చి మొక్కలతో దర్శనమిసున్నాయి. కాంక్రీట్ జంగల్‌గా మారిన నగరంలో ఆహ్లాదకరంగా ఉండాలని ఓ పక్క ప్రభుత్వం సంకల్పించి హరితహారంలో భాగంగా నగరంలో అత్యధికంగా మొక్కలు నాటడానికి ప్రయత్నిస్తుంటే కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 7వ వార్డులో పార్కులు మాత్రం అధ్వానంగా తయారయ్యాయి. వార్డు పరిధిలోని బంజారానగర్, రవికాలనీ, ఐఓబీ కాలనీలలోని పార్కులు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండి ఉండడంతో స్థానికులు సాయంత్రం, ఉదయం పార్కులకు వెళ్ళకుండా ఇళ్లకే పరిమితమవుతున్నారు. కాసింత సేద తీరడానికి పార్కులు సరిగాలేకపోవడంతో వృద్ధులు ఒకింత అసహనానికి గురవుతున్నారు. పార్కులను అభివృద్ధి చేయాలంటూ కంటోన్మెంట్ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించినా ఫలితం శూన్యమంటున్నారు. చిన్నారులు ఆడుకోవడానికి పార్కులో ఆట పరికరాలు కూడా లేవు. కాలనీల్లో ఏర్పాటు అవుతున్న సమయంలో పార్కులకు 40 శాతం కింద ల్యాండ్ కేటాయించడానికి అధికారులు తీసుకుంటున్న చొరవ అభివృద్ధికి మాత్రం చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు స్పందించి పార్కులు అభివృద్ధి చేయాలని పలువురు కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

బంజారానగర్ పార్కులో చెత్తా చెదారం

స్వచ్ఛమైన గాలి అవసరం

జంటనగరాలు పూర్తిగా పొల్యూషన్‌తో కూరుకుపోయాయి. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి పార్కుల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి. పార్కుల్లో క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలి.

- గణేష్, లాల్‌బజారు

వార్డు కమిటీ సభ్యుల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సామల హేమ

బౌద్ధనగర్: నామాలగుండు మంత్రి కార్యాలయంలో బుధవారం వార్డు కమిటి సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్, సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, వార్డు కమిటీసభ్యులతో డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా డివిజన్ పలుబస్తీల్లో మొక్కలు నాటాలని, రోడ్లుకు మరమ్మతులు చేపట్టాలని, సివరేజీ సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలని, మంచినీటి సరఫరా సవ్యంగా జరుగుతుందో లేదో బస్తీల్లో పర్యటించాలని కార్పొరేటర్, వార్డు సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో సభ్యులు వీజే లక్ష్మణ్‌రావు, శేఖర్, సాయియాదవ్, రూపేశ్, గౌస్, జాకీర్, తోబుల సరస్వతి, తులసీబాయి, రాజేశ్వరి, అనితా, లక్ష్మితో పాటు అధికారులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీని వ్యతిరేకించండి'

సంఘం సభ్యులతో పసుల రాంమూర్తి

అడ్డగుట్ట: ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని వ్యతిరేకించాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రాంమూర్తి కార్యకర్తలకు సూచించారు. బుధవారం తుకారాంగేట్‌లోని తెలంగాణ మాల మహానాడు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 10న జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని వ్యతిరేకించాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మోసపూరితంగా పార్లమెంట్‌లో పెట్టాలని అగ్రవర్గాలు కుట్రపన్నుతున్నాయని రోపించారు. న్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దుతు తెలిపిన రాజకీయ పార్టీలను వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చేప్తామని హెచ్చరించారు. దళితుల అభివృద్ధిని కాంక్షించే రాజకీయ పార్టీలకు మాలల మద్దతు ఉంటుందన్నారు. ఆగస్టు 11,12,13 రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బక్కూరి నర్సింగ్‌రావు, రాజనర్సు, మధు, కిష్టయ్య, యాదగిరి, మల్లేశం పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధి పట్ల కేంద్రం సానుకూలం: రామకృష్ణ

సికింద్రాబాద్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ చెప్పారు. రాష్ట్ర మంత్రి టి.పద్మారావు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌ల సహకారంతో తాము న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ రామ్‌రావు భామ్రేను, బండారు దత్తాత్రేయను కలిసి, కంటోన్మెంట్‌లోని సమస్యలు, అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై వివరించామని ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నూతన భవన నిర్మాణ నిబంధనలను అమలు చేయాలని, బీఆర్‌ఎస్, బీపీఎస్ పథకాలు ప్రవేశపెట్టాలని, ఎఫ్ఎస్ఐ శాతం పెంచాలని, కేంద్ర ప్రభుత్వం బకాయి ఉన్న సర్వీసు చార్జీలను విడుదల చేయాలని, ఉద్యోగుల బదిలీలను అమలు చేయాలని, జేఎన్ఎన్ఆర్‌యూఎం తదితర పథకాలను సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కూడా అమలు చేయాలని కేంద్ర మంత్రులను కోరినట్టు రామకృష్ణ పేర్కొన్నారు. అలాగే... డిఫెన్స్ స్థలాలను బదలాయించి, పేదలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరామని చెప్పారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, 6వ వార్డు సభ్యుడు కె.పాండుయాదవ్, 8వ వార్డు సభ్యుడు లోకనాథంలతో కలిసి కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి బామ్రే, బండారు దత్తాత్రేయలను కలిసినట్టు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించారని రామకృష్ణ పేర్కొన్నారు. కంటోన్మెంట్ సమస్యలను రక్షణ శాఖ దృష్టికి తీసుకువెళ్లడానికి సహకరించిన కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రి టి.పద్మారావులకు కంటోన్మెంట్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. బోర్డు సభ్యులు కె.పాండుయాదవ్, లోకనాథం, మాజీ సభ్యుడు బి.ప్రభాకర్ సమావేశంలో పాల్గొన్నారు.

6వ వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం: పాండుయాదవ్

బోయిన్‌పల్లి: 6వ వార్డు ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు సభ్యుడు కె.పాండుయాదవ్ అన్నారు. బుధవారం 6వ వార్డు పరిధిలోని ఎస్‌బీఐ కాలనీలో స్థానిక ప్రజలతో కలిసి వార్డు సభ్యుడు పాండుయాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌బీఐ కాలనీలోని ప్రజలు డ్రైనేజీ, పైపులైన్లు, మ్యాన్‌హోల్స్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ కాలనీలో పర్యటిస్తున్న పాండుయాదవ్

అనుమతులు లేని ఇంటి నిర్మాణ పనుల నిలిపివేత

మారేడుపల్లి: కంటోన్మెంట్ బోర్డు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చివేయడం తథ్యమని అసిస్టెంట్ ఇంజనీరు బాలకృష్ణ హెచ్చరించారు. బోర్డు సీఈవో ఆదేశాల మేరకు బుధవారం పికెట్ పిషల్‌పురాలో కంటోన్మెంట్ బోర్డు అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీంతో కంటోన్మెంట్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో బోర్డు డిమాలిషన్ సిబ్బంది సెంట్రింగ్ చెక్కలను తొలగించి ఇంటి నిర్మాణ పనులను నిలిపివేయించారు.

• నివాళి

జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా బుధవారం ట్యాంక్‌బండ్‌పై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మేకల హర్షకిరణ్, తదితరులు.

- బౌద్ధనగర్

ఫ్యాన్‌కు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

బౌద్ధనగర్: మద్యం మత్తులో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పద్మారావునగర్ వెంకటాపురానికి చెందిన ఎండీ అక్బర్(25), మలైకాలు భార్యభర్తలు. వీరికి రెండు సంవత్సరాల పాప ఉంది. మంగళవారం రాత్రి పది గంటల సమయంలో అక్బర్ ఇంటికి తాగివచ్చి భార్యతో గోడవ పడ్డాడు. దీంతో భార్య పక్కనే ఉన్న కమ్యూనిటీహాలులో పడుకుంది, బుధవారం ఆరుగంటల సమయంలో భార్య వచ్చి తలుపుకొట్టగా భర్త ఎంతకీ తలుపు తీయలేదు. పక్కవారి సహాయంతో తలుపు పగులకొట్టగా అక్బర్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఆమె పోలీసులకు సమాచారం అందించింది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ స్వచ్ఛ భారత్ గ్రేటర్ కన్వీనర్‌గా ప్రభుగుప్తా

బౌద్ధనగర్: బీజేపీ స్వచ్ఛ భారత్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్‌గా చిలకలగూడకు చెందిన కె.ఎం.ప్రభుగుప్తా నియామితులైయ్యారు. ఈ మేరకు నియామక పత్రాలను బుధవారం బీజేపీ గ్రేటర్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో, 16 అసెంబ్లీ నియోజకవర్గాలలో, నగరంలో ఉన్న డివిజన్లలో త్వరలోనే కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ రోడ్లపై నడిచేదెట్ల..

- పలు ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా రహదారులు
- గుంతలు పడిన రోడ్లతో ప్రయాణికుల నరకయాతన

బౌద్ధనగర్: బౌద్ధనగర్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో రోడ్లు అస్తవ్యస్తంగా తయారవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. గుంతలు పడినరోడ్లపై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతల పడిన రోడ్ల గురించి పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతలు పడిన రోడ్లపై మురుగు నిల్వ ఉంటుందని దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. వారాసిగూడ నుంచి మహ్మద్‌గూడ వెళ్లే రహదారిని మూడు నెలల క్రితం జలమండలి విభాగం అధికారులు సివరేజీ పైపులైన్, మంచినీటి పైపులైన్లు మార్చడానికి తవ్వారు. రెస్టోరేషన్ పనులు పూర్తి అయి నెలలు గడుస్తున్నా ఈ మార్గంలో నూతన రోడ్డును వేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డు మొత్తం గుంతలు పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వారాసిగూడ, ఇతర ప్రాంతాల నుంచి ముషీరాబాద్ మీదుగా ట్యాంక్‌బండ్, సచివాలయం, లక్డీకాపూల్ ఇతర ప్రాంతాలకు ఎంతో మంది వాహనాదారులు ఈ మార్గం నుంచి ప్రతిరోజూ ప్రయాణిస్తారు. వీరు గుంతలు పడిన రోడ్లపై వెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. న్యూఅశోక్‌నగర్, అంబానగర్, ఈశ్వరిబాయినగర్, తదితర ప్రాంతాల్లో నెలల కింద తవ్విన రోడ్లను అధికారులు నిర్లక్ష్యంగా వదిలివేశారు. బౌద్ధనగర్ అంబానగర్ మీదుగా రాంనగర్, కోఠి ఇతర ప్రాంతాలకు ద్విచక్రవాహనదారులు నిత్యం అధిక సంఖ్యలో వెళుతుంటారు. న్యూఅశోక్‌నగర్ నుంచి మధురానగర్ వెళ్లే రహదారిలో రోడ్లను తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. కొద్దిపాటి వర్షానికే గుంతలలో నీరు నిలుండడంతో పాదచారులు, వృద్ధులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తవ్వినరోడ్ల స్థానంలో నూతన రోడ్లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

న్యూఅశోక్‌నగర్ చిల్లా వద్ద గుంతలు పడిన రోడ్డు

తవ్విన రోడ్లతో ఇబ్బందులు

వారాసిగూడ, మహ్మద్‌గూడ మార్గంలో రోడ్డును తవ్వి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్తరోడ్డు వేయలేదు. రాత్రివేళ ఈ రోడ్డుమీద ప్రయాణించడం ప్రమాదం. చాలామంది ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడిన సందర్భాలు ఉన్నాయి. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలి.

- సంధ్య, వారాసిగూడ

గుంతలు పడిన రోడ్లతో నరకయాతన

న్యూఅశోక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద గుంతలు పడిన రోడ్డుతో నరకయాతన అనుభవిస్తున్నాం. పైపులైన్ మరమ్మతుల నిర్మాణం కోసం కొత్తగా వేసిన సిమెంట్‌రోడ్డును మధ్యలో తవ్వివేశారు. బస్తీలోని పిల్లలు ఆడుకుంటూ వెళ్లి గుంతల రోడ్ల వల్ల ప్రమాదాల పడ్డ సందర్భాలూ ఉన్నాయి. ఆరునెలల క్రితం తవ్విన రోడ్డును ఇప్పటి వరకు వేయలేదు.

- ఆశూ యాదవ్, న్యూఅశోక్‌నగర్

కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

మారేడుపల్లి: కడుపునొప్పి భరించలేక ఆస్పత్రికి చికిత్స నిమిత్తం ద్విచక్రవాహనంపై స్నేహితుని సహాయంతో వెనకాల కూర్చుని వెళుతుండగా వేగంగా దూసుకువచ్చిన కారు ఢీ కొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై వెనకాల కూర్చున్న యువకుడి కాలు విరిగింది.

ఎస్‌ఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. సంజీవయ్యనగర్‌కు చెందిన భాస్కర్ కడుపునొప్పి ఇతర చికిత్స కోసం తన స్నేహితుడు నిరంజన్‌తో కలిసి ఆస్పత్రికి వెళ్ళడానికి బుధవారం మారడుపల్లి నెహ్రూనగర్ మీదుగా వెళుతున్నాడు. గీతా నర్సింగ్ హోం సమీపంలో అతివేగంగా దూసుకువచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. వెనకాల కూర్చున్న భాస్కర్‌కు కుడికాలు విరిగింది. అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వేగంగా కారు నడిపినందుకు యజమానిపై కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE-KRISHNA AT GUDIVADA O.S.No. 23/2016

Between :
Kamineni Baby Sakunthala, W/o. Venkata Subbarao
Hindu, aged 72 years, proparties, Kakulapadu Village,
Bapulapadu Mandal, Gannavaram JCJC **Plaintiff**
And
1) Dandamudi Sita Bramaramba (died)
2) Cherukuri Jhansi Rani W/o. Late Madhusudhana
Babu Pradamuri Colony, Plot No. 70 and 71 Sainikpur,
Secundereabad, City civil courts Hyderabad.
3) Cherukuri Krishna Chaitanya, S/o. Late Madhusudhana
Babu Pradampuri colony Plot No. 70 and 71 Secunderabad,
City civil courts Hyderabad.
4) Cherukuri Sai Koti Kiran, S/o. late Madhusudhana
Babu Pradampuri Colony, Plot No. 70 and 71,
Sainikpur, Secunderabad, City civil courts Hyderabad.
5) Atluri Naga Swomya, W/o. Sriram Dasu J.P. nagar, **- Defendents**
7th phase Bangalore, Bangalore City Civil courts

పై నెంబరు దావా శ్రీ కోర్టు వారి నుంచి పంపబడిన నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitue Service ద్వారా సమన్లు అమలు జరుపుటకు ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలో ఏవైనా ఆక్షేపణలు యున్న యెడల ది. 22-8-2017 ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయటమైనది.

వాయిదా :
ది. 22-08-2017

G.L.N.V. APPAJI, B.Com, B.L.
Advocate for Petitioner
// By Court Order //

IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE-KRISHNA AT GUDIVADA
I.A.NO. 1487/2016 in O.S.No. 23/2016

Between :
Kamineni Baby Sakunthala, W/o. Venkata Subbarao
Hindu, aged 72 years, proparties, Kakulapadu Village,
Bapulapadu Mandal, Gannavaram JCJC **Petitioner / Plaintiff**
And
1) Dandamudi Sita Bramaramba (died)
2) Cherukuri Jhansi Rani W/o. Late Madhusudhana
Babu Pradamuri Colony, Plot No. 70 and 71 Sainikpur,
Secundereabad, City civil courts Hyderabad.
3) Cherukuri Krishna Chaitanya, S/o. Late Madhusudhana
Babu Pradampuri colony Plot No. 70 and 71 Secunderabad,
City civil courts Hyderabad.
4) Cherukuri Sai Koti Kiran, S/o. late Madhusudhana
Babu Pradampuri Colony, Plot No. 70 and 71,
Sainikpur, Secunderabad, City civil courts Hyderabad.
5) Atluri Naga Swomya, W/o. Sriram Dasu J.P. nagar, **- Defendents**
7th phase Bangalore, Bangalore City Civil courts
6) Dandamudi Seetha Ramabramham, S/o. Jayaramaiah
Aged 59 years, employee, TMT Quarters, Ballari Ballari JCJ
7) Boppana Umalakshmi, W/o. Venkata Jithendra,
H/o. Boppana Dasradhamanoharam, Hindu, aged 55 years,
Narasimharaopet, Eluru, Eluru JCJC
8) Dandamudi Rajasekhar, S/o. Jayaramaiah, Hindu, aged 52
D.No. 28-13-4/3, Santhinagar, Eluru, Eluru JCJC
9) Dandamudi Venugopal, S/o. Jayaramaiah, Hindu,
Aged 50 years Agriculture, Pedapadu Village, Pedapadu Mandal
Eluru JCJC - Respondents (6-9 are Proposed LRs)

పై నెంబరు దావా IA/487/2016 Petition శ్రీ కోర్టు వారి నుంచి పంపబడిన నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitue Service ద్వారా సమన్లు అమలు జరుపుటకు ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున పై నెంబరు IA1487/2016 పిటీషన్ పై ఏవైనా ఆక్షేపణలు యున్న యెడల ది. 22-8-2017 ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని లేక న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయటమైనది.

వాయిదా :
ది. 22-08-2017

G.L.N.V. APPAJI, B.Com, B.L.
Advocate for Petitioner
// By Court Order //

షీ టాయిలెట్స్ ప్రారంభం

షీ టాయిలెట్స్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భార్గవి

చిలకలగూడ: చిలకలగూడ క్రాస్ రోడ్డులో షీ టాయిలెట్స్‌ను మెట్టుగూడ కార్పొరేటర్ భార్గవి బుధవారం ప్రారంభించారు. మహిళలు టాయిలెట్స్ వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మోండా మార్కెట్ ఎఈ ప్రశాంతి, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్యానికి ప్రాధాన్యం

చిలకలగూడ: డివిజన్ పరిధిలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు కార్పొరేటర్ భార్గవి పేర్కొన్నారు. బుధవారం మెట్టుగూడ ప్రభుత్వ ఆస్పత్రిలో చెత్త చెదారం తొలగింపునకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీలో చెత్త తొలగింపునకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎ.కృష్ణ, సనీల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీనగర్ మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బోయిన్‌పల్లి: కంటోన్మెంట్ బోర్డు 1వ వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి బాపూజీనగర్ ప్రధాన రహదారిపై ఉన్న మ్యాన్‌హోల్ విరిగిపోయి వారం రోజులుగా ప్రమాదకరంగా మారింది. 'ఈ మ్యాన్‌హోల్‌తో జరభద్రం' అనే వార్త ఆంధ్రజ్యోతి టాబ్లాయిడ్ జోన్ పేజీలో మంగళవారం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో స్పందించిన కంటోన్మెంట్ బోర్డు అధికారులు బుధవారం బాపూజీనగర్‌లో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్‌ను పూర్తిగా తొలగించి కొత్త మ్యాన్‌హోల్‌ను ఏర్పాటు చేశారు చేశారు. ఈ తరుణంలో స్థానికులు అజిత్, శ్రీకాంత్, నల్లపోచమ్మ ఆలయం పూజారి శ్రీనివాస్‌చారి తదితరులు ఆంధ్రజ్యోతి పత్రికకు, విలేకరికి అభినందనలు తెలిపారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేసిన దృశ్యం

'సమస్యల పరిష్కారానికి కృషి'

అడ్డగుట్ట: అడ్డగుట్ట డివిజన్‌లో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అడ్డగుట్ట కార్పొరేటర్ విజయ కుమారి అన్నారు. బుధవారం అడ్డగుట్ట సీ సెక్షన్‌లో కార్పొరేటర్ పర్యటించారు. మంచినీళ్ల సమస్యతో పాటూ ఇతర సమస్యల్ని కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు హంసరాజు, వార్డు సభ్యుడు వై.సత్తయ్యగౌడ్, శ్రీనివాస్, ప్రవీణ్, రామప్ప, మహ్మద్, గౌసుద్దిన్‌లు పాల్గొన్నారు.

గుట్టను పరిశీలిస్తున్న కార్పొరేటర్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అంజయ్య : 99859 21364
డి.వి.అశోక్ : 99859 21365

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్: కల్యాణిగార్డెన్ 11కేవీ విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చందానగర్ ఏఈ ఖాద్రీ తెలిపారు.

మాతృశ్రీనగర్, కల్వరీ టెంపుల్‌రోడ్డు, మెట్రోస్టేషన్, రాజారాం కాలనీ, మల్లారెడ్డి కాంప్లెక్స్, మియాపూర్ మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

'ప్రతి పౌరుడూ మొక్కలు నాటి సంరక్షించాలి'

మొక్కను నాటుతున్న కమిషనర్ సందీప్ శాండిల్య, గాంధీ

మియాపూర్: భవిష్యత్ తరాల మనుగడ కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటి బాధ్యతగా వాటిని సంరక్షించాలని సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య అన్నారు. బుధవారం మియాపూర్‌లోని ప్రశాంత్‌నగర్‌లో కెనరీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు మేకా రమేష్, నవతారెడ్డి, మాదాపూర్ జోన్ డీసీపీ విశ్వ ప్రసాద్, ఏసీపీ రవికుమార్‌లతో కలిసి ఆయన మొక్కలు నాటారు.

'తులీప్' అసోసియేషన్‌లో ఓనర్స్‌కు సభ్యత్వం

గచ్చిబౌలి: కొండాపూర్ గోల్డెన్ తులీప్ ఎస్టేట్స్ కాలనీలోని అన్ని అపార్టుమెంట్‌ల ఫ్లాట్ ఓనర్స్‌కు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌లో సభ్యత్వం కల్పించేందుకు అసోసియేషన్ కార్యవర్గం అంగీకరించిందని కాలనీ ఫ్లాట్స్ ఓనర్స్ పేర్కొన్నారు. ఈమేరకు ఇటీవల అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు విద్యాసాగర్ కాలనీ ఫ్లాట్స్ ఓనర్స్‌తో సమావేశం నిర్వహించి ఈ మేరకు ప్రకటించారని ఫ్లాట్ ఓనర్స్ నరేందర్‌కుమార్, అమర్‌నాథ్, సుబ్రహ్మణ్యం, అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు ఎస్‌వీఎన్ రాజు చెప్పారు. బుధవారం కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ సభ్యుత్వ నమోదుకు సంబంధించి త్వరలో విధివిధానాలు రూపొందించేందుకు అంగీకరించారని తెలిపారు. ఈఏడాది డిసెంబర్ 31నాటికి ప్రస్తుత కార్యవర్గం పదవీకాలంముగుస్తుందని, సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకుంటారని వివరించారు. కాగా అసోసియేషన్‌లో కాలనీవాసులందరికీ సభ్యత్వ కల్పించాలని గతనెల 22వ తేదీన జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని కొంతమంది కాలనీవాసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు కలుగజేసుకొని నచ్చజెప్పారు. రెండు గ్రూపులు సమావేశం ఏర్పాటుచేసుకొనిఅసోసియేషన్ నూతన సభ్యుత్వంపైనిర్ణయం తీసుకోవాలని పోలీసులు చెప్పిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

కాలనీల్లో ఎల్ఈడీ వీధిలైట్లు: కార్పొరేటర్ రాగం

గచ్చిబౌలి: డివిజన్‌లోని ప్రతికాలనీలో ఎల్ఈడీ వీధిలైట్లు ఏర్పాటుచేస్తామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ అన్నారు. గచ్చిబౌలి వీధినెంబర్-1లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న ఎల్ఈడీ వీధిదీపాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ నాగరాజు, నేతలు రాజు, పరీద్, మహేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్‌స్‌లో చేరిక

టీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ఐడీఏబొల్లారం: రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు యువత ఆకర్షితులవుతున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఖాజీపల్లికి చెందిన శ్రవణ్‌కుమార్‌తో పాటు 20మంది పలు పార్టీల యువకులు మహిపాల్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ రవీందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు వాహబ్, నాయకులు పాల్గొన్నారు.

'మంచి అలవాట్లతోనే ఉత్తమ పౌరులు'

మాదాపూర్: విద్యార్థులకు విద్యావిజ్ఞానంతో పాటు మంచి అలవాట్లు నేర్చుకుంటే వారు భవిష్యత్‌లో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని మాదాపూర్‌లోని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ సౌమ్య అన్నారు. బుధవారం ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్లబ్‌లో ఇంగ్లిష్‌ను అవలీలగా చదివిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

చెరువులను దత్తత తీసుకోవాలి

ఆహ్లాదకరమైన వాతావరణం కోసమే చెరువుల సుందరీకరణ.. గుర్రపుడెక్క తొలగింపు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: భవిష్యత్‌తరాలకు తాగునీటి సమస్య లేకుండా, ప్రస్తుతం నివసిస్తున్నవారికి ఆహ్లాదకరమైన వాతావరణంతో కూడిన ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికే సొంత డబ్బులతో చెరువుల సుందరీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం మియాపూర్ డివిజన్‌లోని జేపీఎన్ నగర్, గురున్నాథం చెరువులో ఉన్న గుర్రపుడెక్క తొలగింపు కోసం సొంత డబ్బులతో కార్పొరేటర్ మేకా రమేష్‌తో కలిసి ఆయన పనులు ప్రారంభించారు. ప్రజలు కూడా భాగస్వాములయితే చెరువుల సుందరీకరణ ద్వారా అందరికి మేలు చేసినవారవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సాఫ్ట్‌వేర్ సంస్థల యజమానులు, వ్యాపారులు, కాలనీ అసోసియేషన్ సంఘాలు, చెరువులను దత్తత తీసుకుని భవిష్యత్ తరాలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా.. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ముందుకు రావాలని కోరారు. ఇప్పటికే బచ్చుకుంట, పటేల్‌చెరువు, రేగులకుంట చెరువులను జీహెచ్ఎంసీ నిధుల ద్వారా సుందరీకరణలో భాగంగా గుర్రపుడెక్కను తొలగించడం జరిగిందన్నారు. పటేల్‌చెరువు, గురున్నాథం చెరువులను సొంత డబ్బులతో గుర్రపుడెక్కను తొలగించడానికి ముందుకువచ్చానని.. ఇతరులు కూడా స్పందించాలని పిలుపు నిచ్చారు.

ఈ సందర్భంగా దాదాపు 20 అపార్టమెంట్లకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు, పలు కాలనీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పురుషోత్తమ్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, అక్తర్, వాలా హరీశ్‌రావు, మాదవరం గోపాల్, మోహన్‌రావు, అన్నేరాజు, తదితరులు పాల్గొన్నారు.

గురున్నాథం చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

కాల్వ నిర్మాణంతో ముంపు నుంచి విముక్తి

నాలాల వెడల్పుతో పాటు వరదనీటి కాల్వలను నిర్మించి లోతట్టు ప్రాంతాలకు వరదముంపు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం దీప్తిశ్రీనగర్‌లో కార్పొరేటర్ నవతారెడ్డితో కలిసి రేగులకుంట చెరువుతూం నుంచి గంగారం పెద్ద చెరువుకు కలిపే వరకు 6.5 అడుగుల వెడల్పుతో నిర్మించనున్న వరదనీటి కాల్వ నిర్మాణానికి ఆయన శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నోయేళ్లుగా వర్షం వచ్చిన ప్రతిసారి ఇబ్బందులు పడుతున్న దీప్తిశ్రీనగర్ వాసులకు ఈ పనులు పూర్తవడం మూలంగా ఇబ్బందులు తొలగనున్నాయని పేర్కొన్నారు. కార్పొరేటర్ నవతారెడ్డి మాట్లాడుతూ ప్రజల అభ్యర్థన మేరకు వరదనీటి కాల్వ నిర్మాణం చేపట్టడం జరిగిందని, రాబోయే రోజుల్లో లోతట్టు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నూతక్కి పూర్ణచందర్‌రావు, స్థానికులు సత్యనారాయణ, సురేష్, రాజేశ్వర్‌రెడ్డి, రమణకుమార్, నాయకులు బొబ్బ విజయ్ రెడ్డి, ఉప్పల పాటి శ్రీకాంత్, నార్నే శ్రీనివాస్, ఆశ, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించేందుకే భారీగా నిధులు వ్యయంచేసి రిజర్వాయర్లను ఏర్పాటు చేయడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం హఫీజ్‌పేట డివిజన్‌లోని మైత్రీనగర్ ఫేజ్-2లో హడ్కో నిధులతో నిర్మించిన మంచినీటి నల్లాను కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఎన్నోయేళ్లుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చొరవతో తాగునీటి సమస్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి భారీగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ హఫీజ్‌పేట డివిజన్‌లో ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుండా ఇచ్చిన హామీలు నేరవేర్చడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.కార్యక్రమంలో వాటర్ వర్క్స్‌మేనేజర్లు నాగప్రియ, సుబ్రమణ్యం, కాలనీ వాసులు బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, విజయ్‌భాస్కరరెడ్డి, సీబీరెడ్డి, వెంకటేశ్వరరావు,రామ్‌లక్ష్మణ్, మధుసూదన్, చంద్రశేఖర్, రవి,అశోక్, ఎండీఅక్తర్, బాబుమోహన్, దేవేందర్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లు నవతారెడ్డి, జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి వరదనీటి కాల్వ పనులు, మంచినీటి నల్లాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు

శేరిలింగంపల్లి: యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలై బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం డోయిన్స్ కాలనీలోని విద్యాంజలి ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మానసిక శాస్త్ర నిపుణులు అషేర్, కుమారి, ఆశా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా వాడుతున్నట్లు తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మాదకద్రవ్యాలు వాడే వ్యక్తుల వద్ద దుర్వాసన వస్తుందని, ఒంటరిగా ఉండేందుకు ఆసక్తి చూపుతారని, సాహసాలుచేస్తుంటారన్నారు. ఈ అంశాలే కాకుండా వాడే వ్యక్తుల శరీరాల్లో అనేక మార్పులు చోటుచేసుకుంటాయని, ఈ అంశాలు తల్లిదండ్రులు గమనించాలన్నారు. పిల్లల్లో ఆత్మస్థైర్యం పెంచడంలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమన్నారు. కరస్పాండెంట్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ మమతారెడ్డి, ప్రిన్సిపాల్ బాలత్రిపుర సుందరి, ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న వక్తలు, విద్యార్థులు

మార్తాండ్‌నగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

గచ్చిబౌలి: కొండాపూర్ డివిజన్ మార్తాండ్ నగర్‌లో కార్పొరేటర్ హమీద్‌పటేల్ బుధవారం స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీరోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహ్మద్ అలీ, శ్రీనివాస్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, సంబంధిత చిత్రాలు, సమాచారాన్ని వాట్సప్ ద్వారా పంపాలన్నా ఆంధ్రజ్యోతి ప్రతినిధిని ఈ కింది సెల్ నెంబర్లలో సంప్రదించండి

మియాపూర్: 9885619096
మాదాపూర్: 9703663744
రాయదుర్గం: 9246394121
శేరిలింగంపల్లి: 9989299155
చందానగర్: 8498809082
ఖేల్‌కాలనీ: 9348999990
ఐడీఏబొల్లారం: 9550604756
హైదర్‌నగర్: 9985400078
గచ్చిబౌలి: 9949848421,
వివేకానందనగర్: 9390881116

జ్యోతి వారధి

ట్రాఫిక్ సమస్యతో
ఇబ్బందులు పడుతున్నారా?
'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారా, చౌరస్తాల్లో సిగ్నల్స్ పనిచేయక వాహన దారులు అడ్డదిడ్డంగా వెళ్తున్నారా, పలు ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బంది కనబడటం లేదా, వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఇష్టారాజ్యంగా చలానాలు రాస్తున్నారా, మీ ప్రాంతంలో ఏఏ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది, ఇలాంటి సమస్యలన్నింటిని ఆంధ్రజ్యోతి దృష్టికి మీపేరు, మీ ప్రాంతం మీ సమస్య గురించి చెప్పండి... వాటిని మేము మాదాపూర్ ట్రాఫిక్ సీఐ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తాం. - మాదాపూర్

ఫోన్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు..

రాయదుర్గం, గచ్చిబౌలి, మాదాపూర్, టెలికాంనగర్, కొత్తగూడ, కొండాపూర్, హైటెక్‌సిటీ, సీఆర్ ఫౌండేషన్, ఇజ్జత్‌నగర్, ఖానామేట్, గుట్టలబేగంపేట, కావూరిహిల్స్, ఎస్‌బీఐకాలనీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలవారు

తేదీ: ఈ నెల 3, 4, 5 (గురు, శుక్ర, శనివారం)
సమయం: ఉ. 8 నుంచి మ. 10 గంటల వరకు
సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు
ఫోన్, వాట్సప్ చేయాల్సిన నెం: 97036 63744
email: slpzone99@gmail.com

లోకల్ గైడ్
localguide

నల్లగండ్ల మార్కెట్‌లో
కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: (కిలో రూ.) టమాట 70, వంకాయ 40, బెండకాయలు 40, బీరకాయ 35, క్యాబేజీ 15, క్యారెట్ 60, దొండకాయలు 40, చిక్కుడు కాయలు 55, గోరుచిక్కుడు 40, ఆలుగడ్డ 20, దోసకాయ 25, చామగడ్డలు 40, క్యాప్సికం 40, బీన్స్60, కాకర 50, ఉల్లిగడ్డ 15, పచ్చిమిర్చి 70, కీరా 30, సొరకాయ(ఒకటి) 20, పాలకూర 10కి 3కట్టలు, కొత్తిమీర 20కి 4కట్టలు, మెంతికూర 10కి 3కట్టలు, తోటకూర 10కి 4కట్టలు, గోంగూర 10కి 4కట్టలు, ములక్కాయలు 20కి 3.

గురువారం సంతలు

మాదాపూర్: మాదాపూర్‌లోని ఎస్సీబస్తీలో సంత
చందానగర్: చందానగర్ ముస్లింబస్తీ రహదారిపై సంత
మియాపూర్: జేపీఎన్‌నగర్ విశ్వనాథగార్డెన్, ఓల్డ్‌హఫీజ్‌పేటలో..

ఆధ్యాత్మికం

మాదాపూర్: గురువారం అయ్యప్ప సొసైటీలోని సాయిబాబా దేవాలయంలో ఉ. 5గంటలనుంచి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.
ఐడీఏబొల్లారం: ఐడీఏబొల్లారంలోని సాయిబాబా దేవాలయంలో ఉ.5- మ.12.30గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.
మియాపూర్:శ్రీధర్మపురిక్షేత్రంలోని సాయిబాబా, హెచ్ఎంటీస్వర్ణపురి, పాతమియాపూర్,గోకుల్‌ప్లాట్స్,బీకేఎన్‌క్లేవ్‌లోని సాయిబాబాఆలయాల్లో ఉ.6-మ.12గంటల వరకు పూజలు, కాకడ హారతి నిర్వహిస్తారు.
చందానగర్: హుడాకాలనీ ఫేజ్-1,2 సాయిబాబా, వేముకుంట వేణుగోపాలస్వామి ఆలయప్రాంగణంలో,అన్నపూర్ణఎన్‌క్లేవ్‌లోనిసాయిబాబా ఆలయాల్లో ఉ.5.30-10గం.వరకు అభిషేకాలు, అర్చనలు ఉంటాయి.

ముగిసిన కృష్ణా మూడో దశ పనులు..
హైటెక్ సిటీలో తీరిన నీటి కష్టాలు

పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన రిజర్వాయర్.. ట్యాంకర్లకు తగ్గిన డిమాండ్

హైటెక్‌సిటీలో జలమండలి వారు నూతనంగా నిర్మించిన రిజర్వాయర్

మాదాపూర్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భగీరథ ప్రయత్నంలో నగరంతో పాటు హైటెక్‌సిటీకీ నీటి కష్టాలు తీరాయి. హైటెక్ సిటీ అనగానే అందరికీ గుర్తొచ్చేది ఐటీ కంపెనీలు, సుందరమైన భవనాలు, ఖరీదైన కార్లు, విలాసవంతమైన జీవితం.. వీటి వెనుక మంచినీటి కన్నీటి కష్టాలు ఎవరికీ తెలియవు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మూడు రోజులకో సారి.. అదీ తక్కువ ప్రెషర్‌తో 20 నిమిషాల నుంచి 30 నిమిషాలు మాత్రమే రావడంతో నీటి కోసం ఈ ప్రాంతాల్లో నివసించేవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. నీరు దేనికీ సరిపోకపోడంతో జలమండలి వాటర్ ట్యాంకర్లను బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి. బుక్ చేసిన ట్యాంకర్లు ఇంటికి చేరాలంటే మూడు నుంచి నాలుగు రోజుల సమయం పట్టేది. దీంతో ధర ఎక్కువైనా స్వచ్ఛమైన నీరు కాకపోయినా ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొని ఉండేది. జీహెచ్ఎంసీ పరిధిలో వాటర్‌వర్క్స్ అధికారుల సమష్టి కృషితో కృష్ణా మూడో ఫేజ్ నీటిసరఫరాను ప్రారంభించడంతో ఇక్కడి నీటి కష్టాలు తీర్చారు. ప్రస్తుతం మాదాపూర్, హైటెక్ సిటీ పరిసర ప్రాంతాల్లోని ఐటీ కంపెనీలకు, బస్తీలకు, కాలనీలకు కృష్ణా మూడో ఫేజ్ పనులు పూర్తవడంతో హైటెక్ సిటీతో పాటు మాదాపూర్ చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో నీటి సమస్య తీరింది.

మూడో ఫేజ్‌తో తీరిన నీటి కష్టాలు..

హైటెక్ సిటీ పరిసరాల్లో నెలకొన్న నీటి కష్టాలు కృష్ణ మూడో ఫేజ్‌తో తీరాయి. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ హైటెక్ సిటీ ప్రాంత ప్రజలకు వరంలా మారింది. నిత్యం నీరు సరఫరా కావడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. వాటర్ వర్క్స్ అధికారులు మూడు రోజులకు ఒక్కసారి సరఫరాఅయ్యే మంచి నీరు నేడు గంటన్నర కంటే ఎక్కువ సేపు రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హైటెక్‌సిటీలోని ఐటీ కారిడార్‌లో 10వేల నల్లా కనెక్షన్లు ఉన్నాయి. వాటన్నిటికి మంచి నీటి సరఫరా అవుతోంది. ప్రస్తుతం రోజువిడిచి రోజు సరఫరా చేస్తున్నారు.

ట్యాంకర్లకు తగ్గిన డిమాండ్..

గతంలో నీటి సరఫరా లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారానే తాగునీటిని సరఫరా చేసేవారు. దీంతో ప్రతి రోజు సుమారు మూడు వందల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగేది. ప్రస్తుతం 90శాతం నీటి సమస్య తీరడంతో ట్యాంకర్లకు డిమాండ్ తగ్గింది. దీంతో లారీల ద్వారా నీటిని సరఫరా చేసే తమకు ఇంటింటి నల్లాకనెక్షన్‌తో వాటర్ డిమాండ్ తగ్గింది.

-నాగరాజు, వాటర్‌ట్యాంకర్ యజమాని

సరఫరా మరింత మెరుగు పరుస్తాం..

హైటెక్‌సిటీ చుట్టుపక్కల ప్రాంతాలకు మంచినీటి సమస్య పూర్తిస్థాయిలో తీరింది. ప్రభుత్వం, ఉన్నతాధికారులతో రెండవ రిజర్వాయర్ కూడా అందుబాటులోకి వచ్చింది. గతంలో ఒకే రిజర్వాయర్ ఉండటంతో నీటి సరఫరా చేయలేకపోయాం. ప్రస్తుతం ఈ ప్రాంతానికి సరిపోయే నీటి సామర్థ్యం ఉంది. ఐటీ కంపెనీలతో పాటు బస్తీలు, కాలనీలకు తాగునీరు సరిపడా సరఫరా చేస్తున్నాం.

- ప్రభాకర్, వాటర్ వర్క్స్ మేనేజర్

అందుబాటులోకి రిజర్వాయర్..

మాదాపూర్ వాటర్‌వర్క్స్ కార్యాలయం పక్కనే ఐదు వేల కిలో లీటర్ల సామర్థ్యంగల మరో నూతన రిజర్వాయర్‌ను నిర్మించారు. గత కొన్ని రోజులుగా రిజర్వాయర్ పనులు పూర్తయ్యాయి. దీంతో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి ఐటీ కారిడార్‌తో పాటు అంజయ్యనగర్, గచ్చిబౌలి, సిద్దిఖ్‌నగర్, కొండాపూర్, కొత్తగూడ, ఖానామెట్, మాదాపూర్‌తో పాటు ఐటీ కంపెనీ పరిసర ప్రాంతాల్లో నీటి సమస్య తీరింది. రెండు రిజర్వాయర్లు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతంలో ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా నీటి సమస్యను పరిష్కరించారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: కార్పొరేటర్

శేరిలింగంపల్లి: ప్రభుత్వం విద్యా వ్యాప్తికి ఎంతగానో కృషిచేస్తున్నదని.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డికాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.ప్రైవేట్‌కుదీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిదుతోందని,పేద, బడుగు వర్గాల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపు నిచ్చారు. కాలనీఅధ్యక్షుడుకొండాల్‌రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌నాయక్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

గోపీ చెరువును పరిశీలిస్తున్న అధికారులు కార్పొరేటర్..

బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లు

రానున్న బతుకమ్మ ఉత్సవాలకు గోపిచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ అన్నారు. బుధవారం గోపీ చెరువును జీహెచ్ఎంసీ, ఇరిగేషన్‌శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. గత సంవత్సరం వరకు చాకలివాని కుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేసేవారని.. ఈసారి గోపీచెరువులో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు. గోపిచెరువు బతుకమ్మ ఉత్సవాలకు శేరిలింగంపల్లి ప్రాంత మహిళలకు ఎంతో అనువుగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. చెరువు వద్ద విద్యుత్ దీపాలు .. మెట్లు నిర్మించాలని అధికారులకు సూచించారు. పనులన్నీ త్వరలో ప్రారంభించి పూర్తిచేస్తామని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తట్టు, రుబెల్లా వ్యాధులపై అవగాహన

డాక్టర్ శ్రీవాణి

ఐడీఏబొల్లారం: సీజనల్‌లో వచ్చే తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షించుకునేందుకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ చిన్నారులకు వ్యాధి నియంత్రణ టీకాలు వేయించాలని ఐడీఏ బొల్లారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణిఅన్నారు. తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ టీకాలపై స్థానిక మోడల్ స్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధులను నివారించడానికి ఒకే మందును కనిపెట్టారని.. దేశవ్యాప్తంగా ఈ నెల17నుంచి సెప్టెంబర్ 21 వరకు పాఠశాలల్లో టీకాలు వేస్తారన్నారు. తట్టు కారణంగా చిన్నారులకు మెదడువాపు వ్యాధి, న్యుమోనియా, విరేచనాలు వంటి వ్యాధులు వచ్చి ప్రాణాలకు అపాయం కలుగుతుందన్నారు. రుబెల్లా వ్యాధివల్ల గర్భంతో ఉన్న వారికి పుట్టబోయే బిడ్డపై దుష్ప్రభావం చూపుతుందని, బిడ్డకు కంటిలోపాలు, వినికిడి లోపం వంటివి సంభవిస్తాయని, గర్భస్రావం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వీటిని నియంత్రించేందుకు వ్యాక్సిన్‌ను 9నెలలు నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మనూ'లో 11 నుంచి ఐటీఐ అడ్మిషన్లు

రాయదర్గం: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ)లోని ఐటీఐ ట్రేడ్లకు సంబంధించి పలు కోర్సుల్లో అడ్మిషన్లకు కౌన్సెలింగ్ ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్శియా ఆజమ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 7వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 040-23008413, 9441250126 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు.

రోడ్డు దాటాలంటే టెన్షన్..

సమస్యలను పరిష్కరించి ట్రాఫిక్ క్లియరెన్స్‌కు చర్యలు: ట్రాఫిక్ సీఐ వాసు

సీఐ వాసు

మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలపై ప్రజలు ఆంధ్రజ్యోతి వారధికి ఫిర్యాదు చేశారు. పలుచౌరస్తాల్లో ఆటోల పార్కింగ్, హోటల్స్, వ్యాపార సముదాయాల వద్ద అక్రమ పార్కింగ్‌తో రోడ్లపై ట్రాఫిక్ జాం అవుతోందని వారు తెలియజేశారు. పలుచోట్ల రహదారి ఇరుకుగా మారడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందని తెలియజేశారు. కొండాపూర్, లింగంపల్లి, బీహెచ్ఈఎల్, హైదర్‌నగర్, బొల్లారం రహదారుల్లో నిత్యం వందలకొద్దీ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పలుచోట్ల సిగ్నలింగ్ వ్యవస్థ పనిచేయడం లేదని, రోడ్డుదాటేందుకు డివైడర్లు ఓపెన్‌గా లేకపోవడంతో విద్యార్థులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఈ సమస్యలను ఆంధ్రజ్యోతి మియాపూర్ ట్రాఫిక్ సీఐ వాసు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించారు.

-మియాపూర్

[జ్యోతి వారధి]

సమస్య: బొల్లారం రోడ్డులో జేపీఎన్‌నగర్, నరెన్ గార్డెన్, శిల్పగార్డెన్ ఒకేలైన్‌లో దగ్గర దగ్గరగా డివైడర్లు ఓపెన్ ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీనిని పరిష్కరించాలి.

- సీహెచ్ శ్రీనివాస్, మియాపూర్

సమాధానం: బొల్లారం రోడ్డులో మూడుచోట్ల మలుపులు ఉన్నమాట వాస్తవమే. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికే వీటిని ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి రోడ్డుపై ఉన్న గుంతల మరమ్మతులు చేపట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం. దీంతో ట్రాఫిక్ సమస్య తీరుతుంది.

సమస్య: నిజాంపేట సిగ్నల్‌వ్యవస్థ పనిచేయక పోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సిగ్నల్ వ్యవస్థకు మరమ్మతులు చేయాలి.

- ఆంజనేయులు, నిజాంపేట

సమాధానం: సిగ్నల్‌వ్యవస్థ పనిచేసేలా చర్యలు తీసుకుంటాం. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.

సమస్య: మియాపూర్ ఆల్విన్‌చౌరస్తాలో ఆటోల అక్రమ పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది. పరిష్కరించండి.

- మహేష్‌కుమార్, ప్రశాంత్‌నగర్

సమాధానం: ఆల్విన్‌చౌరస్తా నుండి ఐసీఐసీఐ బ్యాంకు వరకు, చందానగర్‌కు వెళ్లే ఆల్విన్‌మలుపు వద్ద ఆటోల అక్రమ పార్కింగ్‌పై గతంలో చర్యలు తీసుకున్నాం. అక్రమ పార్కింగ్ చేసిన వారికి చలానా కూడా రాస్తున్నాం. వెంటనే వీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

సమస్య: గంగారం నుంచి చందానగర్, బీహెచ్ఈఎల్ వరకు రోడ్డు దాటేందుకు డివైడర్ ఓపెన్, సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో కాలనీవాసులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

-మూర్తుజా, జేపీఎన్‌నగర్

సమాధానం: ట్రాఫిక్ సమస్య రద్దీదృష్ట్యా డివైడర్లు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డు దాటేందుకు ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌ల కోసం ప్రతిపాదనలు పంపాం. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది.

సమస్య: హఫీజ్‌పేట ఫ్లైఓవర్ నుంచి కొండాపూర్ చౌరస్తా వరకు రోడ్డు ఇరుకుగా ఉండటం.. అనేక చోట్ల రోడ్డుపైనే బస్టాప్‌లు ఉండటంతో వాహనాలు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది.

-సంజీవ్, దీప్తిశ్రీనగర్

సమాధానం: రోడ్డు ఇరుకుగా ఉండటంతో పాటు కొన్నిచోట్ల వాహనాల అక్రమ పార్కింగ్.. రోడ్డు అధ్వానంగా ఉండటంవల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు పంపాం.

సమస్య: కొండాపూర్, కొత్తగూడ చౌరస్తాల్లో పలు హోటల్స్ వద్ద వాహనాల అక్రమ పార్కింగ్‌తో రోడ్డు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది.

- వెంకట్, కొండాపూర్

సమాధానం: హోటళ్లు, వ్యాపార సముదాయాల ముందు వాహనాల పార్కింగ్ చేస్తే చలానాలు రాసి పార్కింగ్‌ను తొలగిస్తాం. నోటీసులు కూడా జారీ చేసి వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం.

భద్రతా లోపంవల్లే ప్రమాదాలు: జన్‌సేవా

జన్‌సేవాసంఘ్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న నరేంద్రప్రసాద్

ఐడీఏబొల్లారం: పరిశ్రమల్లో భద్రతా లోపంవల్లే కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని జన్‌సేవాసంఘ్ గ్రామ అధ్యక్షుడు నరేంద్రప్రసాద్ అన్నారు. జన్‌సేవాసంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులోభాగంగా గ్రామంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు. దూర ప్రాంతాలనుంచి వచ్చిన కార్మికులు పరిశ్రమల్లో భద్రత లేకపోవడంతో నిండు జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. భద్రతాలోపం కారణంగానే రెడ్డిల్యాబ్‌లో మహేష్ అనే కార్మికుడు మృతిచెందాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జన్‌సేవా సంఘ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోనేరు పనులను పరిశీలించిన డీసీ

చందానగర్: చందానగర్ డివిజన్ గంగారం పెద్ద చెరువులో నిర్మిస్తున్న కోనేరు నిర్మాణ పనులను బుధవారం చందానగర్ సర్కిల్-21 ఉపకమిషనర్ టి.వెంకన్న, స్థానిక కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ మాట్లాడుతూ వినాయక, బతుకమ్మల నిమజ్జనానికి రాష్ట్ర ప్రభుత్వం కోనేరులను నిర్మిస్తోందని, అందులో భాగంగానే గంగారం పెద్ద చెరువులో ఆరు నెలల నుంచి కోనేటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. వినాయక నిమజ్జనంకోసం కోనేరు నిర్మాణ పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలతో పూర్తిచేయాలని ఇరిగేషన్ ఏఈ శేషాద్రిని డీసీ ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జాతీయ రహదారినుంచి కోనేరు వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ భక్తులకు నిమజ్జనం సమయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ లైట్లను త్వరలో ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజయ్య, సులోచన, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువుల నిషేధం పై 'స్వదేశీ' అవగాహన

రాయదుర్గం: స్వదేశ్ జాగరణ్‌మంచ్ ఆధ్వర్యంలో చైనా వస్తువులను నిషేధించాలని రాయదుర్గంలో బుధవారం ఆ సంస్థ సభ్యులు ప్రజలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు యువజన సంఘాలు, కుల సంఘాల సభ్యులకు అవగాహన కల్పించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వయంసేవక్, భజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న వీహెచ్‌పీ కార్యకర్తలు

IN THE COURT OF THE
IV ADDITIONAL DISTRICT
JUDGE : TIRUPATI
O.S.NO. 212 OF 2016
S.Subramanyam Raju ...Plaintiff
Vs
S.Balasubramanyam Raju
S/o S.Subramanyam Raju,
D.No.301, KGN House,
H.No.1-60/228/136, Anjaiah
Nagar, Near Masgid,
Gachibowli, Hyderabad -
500 032, Telangana State ...Defendant
ప్రతివాదికి సమనులు
మీ పై వాది పై సూటు దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 1-9-2017వ తేదీ ఉ॥ 10.30 గంటలకు స్వయంగా గానీ, వకీలు ద్వారాగానీ పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షముగా విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.
వాయిదా : 01-09-2017
యం.మోహన్ రాజు
వాదితరపు న్యాయవాది, తిరుపతి.

వ్యక్తి అదృశ్యం

షేక్ అబ్దుల్‌నవీద్

గచ్చిబౌలి: కొండాపూర్ శ్రీరాం నగర్ కాలనీలోని ఒక మెడికల్ దుకాణంలో విధులు నిర్వహించేందుకు వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఏఎస్సై సలాం కథనం ప్రకారం... యూసుఫ్‌గూడలో ఉండే షేక్ అబ్దుల్ నవీద్(21) శ్రీరాంనగర్‌కాలనీలోని అపోలో ఫార్మసీకి గత నెల 30న వచ్చాడు. అయితే అప్పటి నుంచి నవీద్ కనిపించక పోవడంతో తల్లిఅమీనాబేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై పేర్కొన్నారు.

మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలి: గాంధీ

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ సాయిబాబా

కొండాపూర్ 8వ బెటాలియన్‌లో మొక్క నాటుతున్న అభిలాష్‌బిస్త్

రాయదుర్గం: మొక్కలు నాటేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. నానక్‌రాంగూడ, టెలికాంనగర్‌లో బుధవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి ఆయన పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు రాగం జంగయ్యయాదవ్, మీనా, ఇందిర, దార్గుపల్లి నరేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

8వ బెటాలియన్‌లో .. ఐజీ అభిలాష్ బిస్త్

గచ్చిబౌలి: రాష్ట్ర ప్రత్యేక పోలీస్ విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభిలాష్ బిస్త్ కొండాపూర్ 8వ బెటాలియన్ ఆవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ హెచ్ సత్యనారాయణ, అసిస్టెంట్ కమాండెంట్‌లు రవిచంద్ర, రాము, డీఎస్పీలు శ్రీనివాస్, హన్మంత్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
బాలరాజు : 9985410659
సతీష్‌బాబు : 9985921392

శ్రీరాంనగర్ కాలనీలో యువకుడి అదృశ్యం

గచ్చిబౌలి: కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలోని దుకాణంలో విధులు నిర్వహించేందుకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైయ్యాడు. యూసఫ్‌గూడలో ఉండే షేక్ అబ్దుల్ నవీద్(21) రోజువారీగా విధులు నిర్వర్తించేందుకు శ్రీరాంనగర్ కాలనీలోని అపోలో ఫార్మసీకి గత నెల 30న వచ్చాడు. అయితే అప్పటి నుంచి నవీద్ కనిపించక పోవడంతో తల్లిదండ్రులు బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో తల్లి అమీనాబేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

మేయర్ బొంతు రామ్మోహన్

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బొంతు రామ్మోహన్

కాప్రా : కాప్రా సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాప్రా, ఏఎస్‌రావునగర్, హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్ డివిజన్‌ల కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులతో బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఆయన అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్కిల్‌లో ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులు, కొత్త అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో చర్చించారు. సర్కిల్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఎల్‌ఈడీ వీధిదీపాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. చర్లపల్లి బీఎన్‌రెడ్డినగర్‌లో పరిశ్రమల కాలుష్యం, నాచారం నాలా కల్వర్టుపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, ఆయా డివిజన్‌లలో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ మాట్లాడుతూ సర్కిల్‌లో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. సర్కిల్‌లోని ఆరు డివిజన్‌లలో ఇటీవల కోటి 49 లక్షలతో పలు అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. రూ.11.74 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రస్తుతం కొనసాగతున్నాయని, రూ.13.70 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించామని, రూ.97 లక్షలతో పలు అభివృద్ధి పనులు టెండర్ల ప్రక్రియలో ఉన్నాయని ఆమె వివరించారు. అనంతరం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చర్లపల్లి డివిజన్ కాలనీవాసులతో మేయర్ సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో డీసీ పంకజతో పాటు కార్పొరేటర్లు స్వర్ణరాజ్, గొల్లూరి అంజయ్య, పావనీ రెడ్డి, పన్నాల దేవేందర్‌రెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డీఈ బాలక్రిష్ణ, ఎలక్ట్రికల్ డీఈ రవీంద్ర, ఏఎంవోహెచ్ మంజులవాణీ తదితరులు పాల్గొన్నారు.

● వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించిన మేయర్

హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని రాజీవ్‌నగర్ కాలనీలోగల పార్కులో రూ.9.50 లక్షలతో చేపట్టనున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు బుధవారం మేయర్ బొంతు రామ్మోహన్ శంకుస్థాపన చేశారు.

అలాగే ఇక్కడ రూ. 5 లక్షలతో చేపడుతున్న చైన్‌లింక్ ఫెన్సింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, పన్నాల దేవేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు బేతి సుభాష్‌రెడ్డి, వంజరి ప్రవీణ్, సురేష్, బాలు, సుశీల్, రమేష్, రాజు, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా బోరంపేట వంశీ

బోరంపేట వంశీకి నియామక పత్రాన్ని అందజేస్తున్న ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు

ఉప్పల్ : ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి నూతన అధ్యక్షుడిగా బోరంపేట వంశీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఉప్పల్ రామస్వామి ఫంక్షన్‌హాల్‌లో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు న్యాయవాది ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఉత్సవాలకు బిన్నంగా ఈ ఏడాది ఉప్పల్ రింగురోడ్డులో ఉత్సవాలు భిన్నంగా, వైభవంగా, సాంప్రదాయబద్దంగా నిర్వహిస్తామన్నారు. నూతన కమిటీ సభ్యులుగా ముక్కాల రామకృష్ణ, బోరంపేట రామరాజు, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, ఎల్లగోని ప్రకాష్‌గౌడ్, చింతల నర్సింహ్మారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్ రెడ్డి, వెంకటేష్, అరటికాయల వంశీ, లక్ష్మణ్, సాయిగౌడ్, గంధం సంపత్‌గౌడ్ బాకారం అరుణ్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు అరటికాయల భాస్కర్, కందికంటి, పోగుల దయాకర్‌రెడ్డి, అశోక్‌కుమార్‌గౌడ్, గోనె అర్జున్‌రెడ్డి, తవిడబోయిన గిరిబాబు, లేతాకుల రఘుపతిరెడ్డి, ఈగ సంతోష్, ఆకిటి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్రా రుణాలు చిరువ్యాపారులకు వరం : ఎమ్మెల్యే ప్రభాకర్

ఉప్పల్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్రా రుణాలు చిరువ్యాపారులకు వరంగా మారాయని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం వివిధ బ్యాంకుల నుంచి ముద్రా రుణాలు పొందిన ఉప్పల్ చిలుకానగర్ మహిళలకు ఆయన చెక్కులు, డీడీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్రా రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని, మహిళలు స్వయం కృషితో ఎదుగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొరిగె కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణగౌడ్, ఈగ శ్రీనివాస్, మార్నేని ఫణీందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ముద్రా రుణాల చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

'కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం'

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ వీరాచారి

బోడుప్పల్: కులవృత్తుల ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ వీరాచారి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన కో కన్వీనర్ల ఎంపికపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా బుధవారం బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు పదిమంది కో కన్వీనర్లను నియమించనున్నట్లుగా ఆయన తెలిపారు. తొలి విడతగా మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఉట్కూరి కిషన్‌చారి, ఉప్పల్ నుంచి బలవంతచారిలను కన్వీనర్లుగా నియమించామన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో కో కన్వీనర్లను నియమిస్తామని తెలిపారు. విశ్వకర్మలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన 200 కోట్ల నిధులను లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు.

● బహిరంగ సభకు అనుమతి లేదు

విశ్వ బ్రాహ్మణ సంఘం నుంచి ఎటువంటి అనుమతి లేకుండానే ఉప్పల్ డిపో వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్న ఓ నాయకుడి బహిరంగ సభకు ఎవరూ వెళ్లాల్సిన అవసరం లేదని వీరాచారి తెలిపారు. తప్పుడు ప్రచారంతో ప్రభుత్వం కుల సంఘాలకు చేస్తున్న లబ్ధిని పేదలకు అందకుండా చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. దీనిని ఎవరూ నమ్మవద్దని, ఈ సమావేశానికి విశ్వ బ్రాహ్మణులు ఎవరూ హాజరు కావద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు కిషన్‌చారి, బలవంతచారి, బోడుప్పల్ ఉపాధ్యక్షుడు మట్టయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కబంధహస్తాల్లో మోదీ సర్కార్

ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ వల్లీ ఉల్లా ఖాద్రీ

ఈసీఐఎల్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు

ఏఎస్‌రావునగర్: కార్పొరేట్ సంస్థల కబంధహస్తాల్లో మోదీ సర్కార్ బందీ అయిందని, దీంతో నిరుపేదలకు మెరుగైన ప్రభుత్వ విద్య, వైద్యసేవలు అందని ద్రాక్షలా మారాయని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జాతీయ అధ్యక్షుడు సయ్యద్ వల్లీ ఉల్లా ఖాద్రీ పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సేవ్ ఇండియా-చేంజ్ ఇండియా(దేశాన్ని కాపాడండి-దేశాన్ని మార్చండి)అనే నినాదంతో దేశ వ్యాప్తంగా లాంగ్ మార్చ్ పేరిట 20రోజులుగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర బుధవారం ఈసీఐఎల్‌కు చేరుకుంది. ఈ బస్సు యాత్రకు స్థానిక ఏఐఎస్ఎఫ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కామన్‌స్కూల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని, విదేశీ విశ్వవిద్యాలయాల ప్రైవేటు బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టపరచాలని అన్నారు. దేశ సమగ్రత, ఔన్నత్యానికి మరో స్వాతంత్ర్యపోరాటం అవసరమని, తద్వారా అవినీతిలేని నూతన సమసమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం దేశంలో దళితులు, మైనార్టీలు, అణగారిన వర్గాలపై దాడులు హెచ్చుమీరాయని ఆరోపించారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు అపరాజిత రాజా, కార్యవర్గ సభ్యులు స్టాలిన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శివరామకృష్ణ, నాయకులు బినయ్, విశ్వమ్, బాలమల్లేష్, టి. శ్రీనివాస్, టి. సత్యప్రసాద్, మహేష్, సతీష్ కుమార్, విశాల్, దుర్గాప్రసాద్, నవీన్, నరేష్, సుమతి, నాగజ్యోతి, లక్ష్మణ్, ఓంకార్, ఐలయ్య, దశరథ్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మేయర్

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నగర మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం నగర మేయర్ బొంతు రామ్మోహన్ ప్రారంభించారు. రూ.19లక్షల వ్యయంతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు.

అభివృద్ధిపనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. కాంట్రాక్టర్‌లు పోటీపడి ఎక్కువ లెస్‌కు టెండర్‌లు వేస్తున్నారని, దీంతో పనులలో నాణ్యత లోపించే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నగరంలో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, ఈఈ కోటేశ్వరరావు, డీఈ బాలకృష్ణ, వార్డు కమిటీ సభ్యులు కే.సోమయ్యచారి, టీఆర్‌ఎస్ నాయకులు పి.మణిపాల్ రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపె పాల్గొన్నారు.

కుషాయిగూడ మార్కెట్‌లో కూరగాయల ధరలు

ఏఎస్‌రావునగర్: కుషాయిగూడ మార్కెట్‌లోని హోల్‌సెల్, రిటైల్‌లలో కూరగాయల ధరలు బుధవారం కేజీ చొప్పున ధర రూపాయలలో ఈ విధంగా ఉన్నాయి బీన్స్-50, బీరకాయ-30, పచ్చిమిర్చి-50, టమోట-60, బెండకాయ-30, వంకాయ-20, కాకరకాయ-30, గోకరకాయ-30, క్యాప్సికమ్-35, ఆలుగడ్డ-15, కీర-18, దోసకాయ-20, సొరకాయ ఒక్కటి-10, చామగడ్డ-30, బీట్‌రూట్-40, క్యాబేజి-15, క్యారెట్-50, ఉల్లిపొర-25, ఉల్లిగడ్డ-15 గుమ్మడికాయ-20, నిమ్మకాయలు డజను-24, మునక్కాయ ఒక్కటి-2 చొప్పున అమ్మకాలు జరుగుతున్నాయి.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

ఉప్పల్ - 93910 50676, కాప్రా - 9347516565
నాచారం - 9703261459, ఏఎస్‌రావునగర్ - 9848266193
రామంతాపూర్ - 9849046476, బోడుప్పల్ - 9394969799, మేడిపల్లి - 9703026910

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తం

బీజేఆర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నేలమీదనే పడుకున్న చిన్నారులు

ఏఎస్‌రావునగర్: కాప్రా సర్కిల్ ఏఎస్‌రావునగర్, చర్లపల్లి డివిజన్‌లలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా కొనసాగుతుంది. అనేక కేంద్రాలలో కనీససౌకర్యాలు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అద్దె కొంపలలో అరకొర వసతుల నడుమ వారు ఆశ్రయం పొందుతున్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని బీజేఆర్ కాలనీ, మారుతీనగర్, చర్లపల్లి డివిజన్‌లోని చిన్న చర్లపల్లి, పెద్ద చర్లపల్లి, పుక్కట్‌నగర్, భరత్‌నగర్ తదితర ప్రాంతాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు అన్నీ ఇరుకైన అద్దె గదులలో నడుస్తున్నాయి. ప్రతి కేంద్రంలో దాదాపు ముప్పై మంది చిన్నారుల వరకు ఉంటున్నారు. చర్లపల్లిలో చిన్న చర్లపల్లి, భరత్‌నగర్ రెండు సెంటర్లకు ఒక్క టీచర్ నిర్వహిస్తున్నారు. సరైన గాలి, వెలుతురు, మరుగుదొడ్ల సదుపాయం, పారిశుధ్య నిర్వహణలేక చెత్తాచెదారం తదితర సమస్యలతో ఇరుకైన గదులలో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తుండడంతో చిన్నారులకు పౌష్టికాహారం దేవుడెరుగు గాని ఇతర అనారోగ్య సమస్యలు ఎదురయ్యే దుస్థితి నెలకొంది. దాదాపు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు కూర్చోవడానికి, పడుకోవడానికి సరైన వసతి లేకపోవడంతో కటికనేల మీద కూర్చొనే భోజనం, నిద్ర పోవాల్సిన పరిస్థితి ఉంది. పిల్లలు ఆడుకోవడానికి ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఆటవస్తువులు ఉండాలి కాని అవి ఎక్కడా కనిపించడం లేదు. ఆయా కేంద్రాలలో రిజిస్టర్ మెయింటనెన్స్ కూడా సరిగా ఉండడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

పుక్కట్‌నగర్ అంగన్ వాడీ కేంద్రంలో ఆహార నాణ్యతను పరిశీలిస్తున్న స్థానికులు

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలి

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించాలి. ఇరుకైన అద్దె గదుల్లో సదరు కేంద్రాలను నిర్వహించడంవల్ల చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అన్ని కేంద్రాలకు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను నియమించాలి. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు వడ్డించే ఆహారం నాణ్యత లోపిస్తుంది. నాసిరకం బియ్యం, పప్పుదినుసులతో ఆహారం వండుతున్నారు. దీంతో చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు దృష్టి సారించాలి.

\- కేవీఎల్‌ఎన్ రావు, చర్లపల్లి

చెరువుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

● జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి

లోతట్టు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి

రామంతాపూర్ : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చెరువులు, కుంటల అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ తూర్పు జోనల్ కమిషనర్ డాక్టర్ గంగాధర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బుధవారం రామంతాపూర్ చిన్న చెరువుతో పాటు లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. చెరువు స్థలాలను పరిరక్షించడంతో పాటు చెరువులలోకి మురుగునీరు చేరకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా చెరువులలో దోమలు వృద్ధి చెందకుండా గంబూసియా చేపలను విడుదల చేయాలని, డ్రైనేజీ నీరు చెరువులలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చర్యలు చేపట్టాలని, ప్రధాన రహదారులలో వర్షపు నీరు నిలువకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అదేగాక ఏటీఐ ప్రహరీని ఆనుకుని నిరుపయోగంగా ఉన్న పురాతన గదిని తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ డీసీ డాక్టర్ ఎన్.యాదగిరిరావు, ఈఈ రాజయ్య, డీఈ నరేందర్‌గౌడ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, సూపర్‌వైజర్ సురేందర్‌రెడ్డి, ఏఎంహెచ్‌వో డాక్టర్ ఉమాగౌరి, శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్ ఉన్నారు.

'మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్న కేసీఆర్'

మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను విడుదల చేస్తున్న జ్యోతి

రామంతాపూర్ : మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి పేర్కొన్నారు. బుధవారం హబ్సిగూడ వీధి నెంబర్-8లోని సంస్థ కార్యాలయంలో అధ్యక్షురాలు పట్లోళ్ళ శ్రీలక్ష్మీరెడ్డితో కలిసి మహిళలు తయారుచేసిన వివిధ రకాల వినిమయ వస్తువులను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తెలంగాణ సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ యూత్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని మహిళలలో వృత్తినైపుణ్యాన్ని పెంపొందించేందుకు తగిన శిక్షణను అందించడం ద్వారా ఆర్థిక పురోగతికి సంస్థ ఎనలేని కృషి చేస్తుందని ఆమె వెల్లడించారు. పేద పిల్లలకు వసతితో పాటు విద్యా, భోజనం, వైద్య సేవలను అందించడంతో పాటు విరివిగా ఉచిత వైద్య శిబిరాలను సంస్థ ద్వారా చేపడుతుండటం ప్రశంసనీయమని ఆమె అన్నారు. మహిళలు టీ సేవా సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి జ్యోతి, కార్యదర్శి గెల్లా శరణ్య, మాధవి, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

● ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

మొక్కలను నాటుతున్న ఎమ్మెల్సీ జనార్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ గంధం జ్యోత్స్న తదితరులు

రామంతాపూర్ : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం రామంతాపూర్ ప్రగతినగర్‌లోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావుతో కలిసి మొక్కలను నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యత, కాలుష్య నివారణ కోసం ప్రతిఒక్కరూ విధిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. పచ్చదనంతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, ప్రాణవాయువును అందించేందుకు మొక్కలను విరివిగా నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్ గంధం జ్యోత్స్న మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా ప్రాథమిక పాఠశాల సమస్యలను కార్పొరేటర్ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నమ్మ, వార్డు కమిటీ సభ్యులు వి.నర్సింగరావు, రాధమ్మ, టీఆర్ఎస్ నాయకులు కొప్పు నర్సింగరావు, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంబుసాయి, ఆలె రమేష్, మురళీ, వెంపటి శ్రీనివాస్, వనంపల్లి శ్రీనివాస్, కె.నర్సింహ పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు
పింఛన్ అందించాలని డీసీకి వినతి

డీసీకి వినతిపత్రం సమర్పిస్తున్న ఒంటరి మహిళలు

రామంతాపూర్ : నిరుపేద ఒంటరి మహిళలకు పింఛన్‌ను అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎన్.యాదగిరిరావుకు సీపీఎం రామంతాపూర్ కన్వీనర్ ఎర్రం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఒంటరి మహిళలు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒంటరి మహిళ పింఛన్ కోసం చేసుకున్న దరఖాస్తులను యూసీడీ అధికారులు తిరస్కరించడం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఒంటరి తనంతో ఇళ్లలో పాచిపని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని, నిరుపేద కుటుంబాలకు చెందిన తమకు పింఛన్‌ను అందించి ఆదుకోవాలని వినతిపత్రంలో వారు కోరారు. కాగా ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన డీసీ దరఖాస్తుల విషయంలో తగిన విచారణను జరిపి ఫించన్లను అర్హులైన వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు వారు వెల్లడించారు.

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని విద్యుత్ బిల్ కలెక్టర్ల వినతి

రామంతాపూర్: విద్యుత్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల తరహాలోనే తమ ఉద్యోగాలను సైతం క్రమబద్ధీకరించాలని కోరుతూ బుధవారం హబ్సిగూడ డివిజన్ విద్యుత్ బిల్ కలెక్టర్లు అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి రాంరెడ్డికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన బిల్ కలెక్టర్లలో డి.దేవేందర్, ఎ.శ్రీనివాస్, సందీప్, విజయ్, అంకం, భాగ్యలక్ష్మీ, స్వరూప, కె.మంజులత, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

అశోక్‌నగర్‌లో సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో

ఇబ్బందుల్లో వాహనదారులు

- రాకపోకల సమయాల్లో అవస్థలు
- రాత్రివేళల్లో తప్పని తిప్పలు
- అధికారులు చొరవ తీసుకోవాలి
- సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు

నాచారం: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్, నెహ్రూనగర్‌లలోగల ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటుచేయకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ ప్రధాన రహదారి గుండా నిత్యం రాకపోకలను సాగించే సమయాలలో వాహన చోదకులు, పాదచారులు, ప్రయాణికులు నానాఅవస్థలు పడుతున్నారు. అశోక్‌నగర్, నెహ్రూనగర్ ప్రధాన రహదారి గుండా ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సమీపంలోనే కాప్రా సర్కిల్ కార్యాలయం ఉండటం, పనినిమిత్తం నిత్యం వందలాది ప్రజలు ఈ ప్రధాన రహదారి గుండానే రాకపోకలను సాగిస్తుంటారు. అంతేగాకుండా రాత్రివేళల్లో భారీ వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తుంటాయి. చర్లపల్లి పారిశ్రామిక వాడలకు సైతం దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన వాహనాలు సరుకుల నిమిత్తం రాత్రివేళల్లో రాకపోకలు కొనసాగిస్తుంటాయి. రాత్రివేళల్లో ఈ దారి గుండా వెళ్లేటప్పుడు సెంట్రల్ లైటింగ్ లేకపోవడం కారణంగా పలువురు వాహనదారులు ఆందోళనకు గురవుతూ ప్రయాణాలను సాగిస్తున్నామంటూ వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రాంతాల ప్రజలు నిత్యం ఉద్యోగాలకు వెళుతూ రాత్రివేళల్లో తిరిగి ఇంటికి చేరుకునే క్రమంలో ఈ దారుల గుండా రాత్రివేళల్లో రాకపోకలకు తీవ్రమైన ఆటంకం నెలకొందని పలువురు స్థానిక ప్రజలు అసహనాన్ని వ్యక్తంచేస్తున్నారు. రాత్రి సమయాలలో ప్రయాణించేటప్పుడు గతంలో పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు సైతం ఉన్నాయంటూ స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. అశోక్‌నగర్, నెహ్రూనగర్, మర్రిగూడ తదితర ప్రాంతాలకు వెళ్లే కొత్తవారు ప్రయాణించేటప్పుడు దారి సరిగ్గా కనబడక ఏ విధంగా వెళ్లాలో తెలియని గందరగోళ పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు దాటేటప్పుడు, యూ టర్న్ చేసే సమయాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు వాహనదారులు, స్థానిక ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడే హడావుడి చేసే అధికారులు రాత్రి సమయాలలో ప్రయాణికులు, వాహనచోదకులు అంధకారంలో రాకపోకలను సాగిస్తున్నా సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలను ఎందుకు చేపట్టడం లేదంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు అశోక్‌నగర్, నెహ్రూనగర్ ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటుచేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని స్థానిక ప్రజలు అభిప్రాయాలను వ్యక్తంచేస్తున్నారు.

మల్లాపూర్ అశోక్‌నగర్‌లో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ లేని ప్రధాన రహదారి

తగిన చర్యలు తీసుకుంటాం

మల్లాపూర్‌లోని అశోక్‌నగర్, నెహ్రూనగర్‌లలో ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి సాంకేతికంగా వీలు పడదు. అయితే ప్రధాన రహదారిపైగల సమీప ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలపై ఎల్‌ఈడీ బల్బులను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. రాత్రివేళల్లో రాకపోకలను సాగించే సమయాలలో ప్రజలు, వాహన చోదకులు ఇబ్బందులకు గురికాకుండా తగిన చర్యలను తీసుకుంటాం.

- రవీంద్ర, కాప్రా సర్కిల్ డీఈఈ

రాకపోకల సమయాల్లో ఇబ్బందులు

రాత్రివేళల్లో అశోక్‌నగర్, నెహ్రూనగర్ ప్రధాన రహదారుల గుండా రాకపోకలను సాగించే సమయాలలో సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నాము. ప్రతిరోజు వందలాది వాహనాలు రాకపోకలను సాగిస్తుంటాయి. సమీపంలోనే పలు పారిశ్రామిక కేంద్రాలు ఉండటంతో రాత్రివేళల్లో భారీ వాహనాలు సైతం రాకపోకలను కొనసాగిస్తుంటాయి. ప్రధాన రహదారులపై సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- సురేష్, మల్లాపూర్

రాధికా-దమ్మాయిగూడ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

రోడ్లపై ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ డివిజన్ రాధికా చౌరస్తా నుంచి దమ్మాయిగూడ రోడ్డులో పుట్‌పాత్ ఆక్రమణలను బుధవారం జీహెచ్‌ఎంసీ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో రోడ్డు పుట్‌పాత్ ఆక్రమణలవల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా ట్రాఫిక్, స్థానిక పోలీసులు సహకారంతో ఆక్రమణలను తొలగించారు. ఇక నుంచి రోడ్డు ఆక్రమణలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఏసీపీ సంతోష్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీఎస్‌లు మదన్‌రాజు, మనోరాజు, శ్రీనివాస్, చైన్‌మెన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

● పరిశీలన..

నాచారంలోని లాల్‌బహదూర్‌శాస్త్రి సామాజిక భవనం చాలా కాలంగా సగం స్లాబ్ వేసి పూర్తికాకుండా ఉండటంతో బుధవారం డివిజన్ కార్పొరేటర్ శాంతిశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను మంజూరు చేయిస్తామని, తొందరలోనే పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిజెన్ శేఖర్, జంగం అశోక్, శ్రీరాంసత్యనారాయణ, నవీన్, రామరాజు, రాజేష్‌గౌడ్, గ్యార కిరణ్, మల్లేష్, బుచ్చిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. - నాచారం

హోమియో ఉచిత వైద్యశిబిరానికి అనూహ్యస్పందన

ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న శంకర్‌నగర్ కాలనీవాసులు తదితరులు

బోడుప్పల్: ఫీర్జాదిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత హోమియో వైద్యశిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. శంకర్‌నగర్ డివిజన్ టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింహారావు ఆధ్వర్యంలో కమిటీ హాల్ వద్ద ప్రతి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హోమియో ఔషధ ప్రమాణీకరణ విభాగం కేంద్రీయ హోమియోపతి పరిశోధన మండలి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ప్రతి వారం నిర్వహిస్తున్నటు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్

సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల ధర్నా

కళాశాల ప్రిన్సిపాల్‌ను ఘెరావ్ చేసిన విద్యార్థులు

రామంతాపూర్ : రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించి పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బాబు స్పియర్‌ను విద్యార్థులు ఘెరావ్ చేసి సమస్యలను పరిష్కరించాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్‌లో మౌలిక వసతులు కరువై విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని దుయ్యబట్టారు. హాస్టల్‌లో తాగేందుకు నీరు సైతం లేకపోవడం శోచనీయమని, విద్యుత్ సరఫరా జరగకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాలేకపోతున్నారని వారు వెల్లడించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ హామీనివ్వడంతో విద్యార్థులు ధర్నాను విరమించారు. కార్యక్రమంలో టీవీయూవీ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి జహంగీర్, నాయకులు నవాబ్, శరత్, సందీప్, శ్రీను, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

● టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు

ఈసీఐఎల్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో బుధవారం నిర్వహించిన టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సభ్యత్వాన్ని అందజేస్తున్న నగరమేయర్ బొంతు రామ్మోహన్, కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ కాప్రా సర్కిల్ ఉపాధ్యక్షుడు జి.బాబుగంగపుత్ర, ఉప్పల్ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పజ్జూరి పావనీరెడ్డి, అంజయ్య, దేవేందర్‌రెడ్డి, నాయకులు పి.మణిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. (ఏఎస్‌రావునగర్)

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 99859 08909
ఎం. అరుణ్ : 99854 02127

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.
●హిమాయత్‌నగర్- 9985406882
●అఫ్జల్‌గంజ్ -9985499090
●బర్కత్‌పుర- 9391109283
నాంపల్లి - 9885034776

'మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలి'

సదస్సులో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ మధుకర్ స్వామి

నాంపల్లి: మాధక ద్రవ్యాల వాడకం వల్ల అనేక అనర్థాలకు దారితీస్తోందని హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.మధుకర్ స్వామి అన్నారు. బుధవారం మల్లేపల్లిలో అన్వరూల్ ఉలూం కళాశాల హాల్‌లో హబీబ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని డ్రగ్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా యువత చైతన్యంతో పోరాడాలన్నారు. కళశాల స్థాయిలో చేడు అలవాటును రానీయకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఎక్కడైనా డ్రగ్ సరఫరా చేస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అక్రమంగా గుట్కా తయారీ, విక్రయాలపై విస్తృత దాడులు చేస్తున్నామని, ఈ దిశగా సుమారు 10 లక్షల పైగా గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు. ఈ సదస్సులో కళాశాల ఆధ్యాపకురాలు జ్యోత్స్న, గణేశ్‌కుమార్, ఎస్‌ఐలు విజయకృష్ణ, ముత్యంరాజు, శివనంద్, శేఖర్ వర్మ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

'రామారావు అక్రమాలపై విచారణ జరపాలి'

నాంపల్లి: రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు ఇష్టానుసార నిర్ణయాలు, ఏకపక్ష చర్యలతో ఉద్యోగులను వేధిస్తున్నాడని, తన అక్రమాలు, అవినీతి చర్యలతో శాఖను భ్రష్టుపట్టిస్తున్నాడని నగర టీఎన్జీవో అధ్యక్షుడు రాయికంటి ప్రతాప్ ఆరోపించారు. ప్రభుత్వం. పంచాయతీరాజ్ కమిషనర్‌ను తప్పుదోవ పట్టించి.. ఇష్టానుసార నిర్ణయాలతో ఉద్యోగులను సతాయించడమే పనిగా పెట్టుకున్నాడని దుయ్యబట్టారు. బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో నగర శాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నవారికి ప్రమోషన్లు రాకుండా అడ్డుకోవడంతోపాటు వివిధ జిల్లాల నుంచి ఉద్యోగులకు ఇక్కడికి అడ్డదారుల్లో తీసుకొచ్చి పనులు చేయిస్తున్నాడని మండిపడ్డారు. రామారావు సాగిస్తున్న ఏకపక్ష నిర్ణయాలు, అక్రమాలు, అవినీతి నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం వెంటనే విచారణకు ఆదేశించాలని కోరారు. ఉద్యోగుల ప్రయోజనాలకు విఘాతం కల్గించేలా వ్యవహరిస్తున్నాడని, అర్హులైన వారికి ప్రమోషన్లు రాకుండా అడ్డుకుంటున్నాడని, ఇతర జిల్లాల నుంచి డిప్యూటేషన్లను ప్రోత్సహిస్తున్నాడని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర విభజన నేపధ్యంలో ఉద్యోగులు, సూపరింటెంట్ల పోస్టుల విషయంపై ప్రభుత్వాన్ని తప్పుదొవ పట్టిస్తున్నాడని, శాఖ కమిషనర్‌కు తెలియకుండానే వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను భేఖాతర్ చేస్తూ.. ఆఫీస్‌లో ఇష్టారాజ్యంగా మార్చేశారని ఆరోపించారు. ఫలితంగా ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం పరిగణించి వెంటనే రామారావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతోపాటు ఆయన అక్రమాల నిర్వాకంపై విచారణ జరపాలని రాయికంటి ప్రతాప్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నగర టీఎన్జీవో కార్యదర్శి నిరంజన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీరాం, విజయమోహన్ రావు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌కు వ్యతిరేకంగా 9 నుంచి ఉద్యమం!

నాంపల్లి: కేంద్రం ఏకపక్షంగా అమలు చేస్తున్న కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం విధానానికి వ్యతిరేకంగా ఉద్యోగులు దశలవారీగా ఆందోళనబాటకు సిద్ధం కావాలని టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ పిలుపునిచ్చారు. కేంద్రపాలకులు ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ తీసుకున్న నిర్ణయమే సీపీఎస్ వ్యవస్థ అని, దీన్ని రద్దు చేసేవరకు ఉద్యోగులు ఈనెల 9వ తేదీ నుంచి 28 వరకు దశలవారీగా నగరంలో పలు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్నట్టు ప్రకటించారు. బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో జిల్లా భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం ఉద్యోగుల ప్రయోజనాలకు విఘాతం కల్గించేలా కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, ధర్నాలు చేయాలని కోరారు. ఈనెల 29న నగరంలో సుమారు 10వేల మంది ఉద్యోగులతో బహిరంగ సభను నిర్వహించనున్నట్టు ముజీబ్ హుస్సేనీ వెల్లడించారు. ఆంధ్రాలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకురావాలని కోరారు. వివిధ శాఖల్లో ఖాళీల పోస్టుల భర్తీ చేయాలని, ఉద్యోగుల ఆదాయ పరిమితిని ఐదు లక్షలకు పెంచాలి, సీనియారిటీ ప్రకారం ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

కళలకు రాజులు

మట్టి ప్రతిమలు, పతంగులు, రాఖీల తయారీలో ధూల్‌పేట్ లోథ్‌క్షత్రియ కళాకారుల ప్రత్యేకత

అఫ్జల్‌గంజ్: ధూల్‌పేట్ పేరు వినగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది గుడుంబా తయారీ.. లోథ్ క్షత్రియులు గుడుంబాను తయారుచేస్తూ స్థానికంగా విక్రయించడంతో పాటు జంటనగరాలకు, శివారు ప్రాంతాలు, సమీప జిల్లాలకు సరఫరా చేస్తుంటారు. కానీ లోథ్ క్షత్రియుల్లో గుడుంబా తయారీ కాకుండా వినాయక, దుర్గాదేవి విగ్రహాలతో పాటు మట్టి ప్రతిమలు, పతంగుల, రాఖీలు తయారీతో పాటు పలు రకాల కళల్లో నిష్ణాతులైన గొప్ప కళాకారులూ ఇక్కడ ఉండడం గమనార్హం. వీరు తయారుచేసే కళాఖండాల్లో కళాత్మకత ఉట్టిపడుతోంది. వీరి చేతుల్లో రూపుదిద్దుకున్న వినాయక, దుర్గాదేవి విగ్రహాలతో పాటు మట్టి ప్రతిమలు, పతంగులకు, రాఖీలు జంటనగరాలతో పాటు, రాష్ట్రం, దేశ, విదేశాల్లో మంచి డిమాండ్ ఉంది. వినాయక చవితి, రాఖీ పండుగ, సంక్రాంతి పండుగలు వస్తున్నాయంటే పదిహేను రోజుల నుంచే కొనుగోలుదారులతో ఈ ప్రాంతం కిటకిటలాడుతుంది. ఏ దుకాణంలో చూసినా వినాకయ విగ్రహాలు రాఖీలు, పతంగులు హోల్‌సేల్ రూపంలో ఇక్కడ లభించడం ప్రత్యేకత. దీంతో నగరం నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి రిటైల్ అమ్మకదారులు ధూల్‌పేట్ మార్కెట్‌కు వచ్చి నెంబర్ 1 నుంచి నెంబర్ 40వరకు ఎత్తున్న భారీ విగ్రహాలను, పతంగులను కొనుగోలు చేస్తుంటారు.

ఉత్తరప్రదేశ్ నుంచి వలస

సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం నిజాం హయాంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుంచి నగరానికి వలస వచ్చిన లోథ్‌క్షత్రియులు ధూల్‌పేట్‌లో స్థిరపడ్డారు. నిజాం నిరంకుశ పరిపాలకు వ్యతిరేకంగా లోథ్‌క్షత్రియ వీర వనిత రాణి అవంతీబాయితో సహా పలువురు లోథ్‌క్షత్రియులు పోరాడారు. గుడుంబా తయారీతో పాటు వినాయక, దుర్గాదేవి విగ్రహాలు, మట్టి ప్రతిమలు, పతంగుల తయారీ వీరి ప్రధాన వృత్తి.

10 నెలల పాటు పనిలో నిమగ్నం

ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి మొదలుకొని జనవరి వరకు సుమారు 10 నెలల పాటు చిన్నా, పెద్దా తేడాలేకుండా వినాయక, దుర్గామాత విగ్రహాలు, మట్టి ప్రతిమలు, పతంగుల తయారీలో లోథ్ క్షత్రియ కళాకారులు నిమగ్నమవుతారు. వీరి చేతుల్లో వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలు రూపుదిద్దుకుంటాయి. విగ్రహాలను తీర్చిదిద్ది రంగులు, చమ్‌కీ తదితర అద్దకాలను ఆపాదించి వాటికి ప్రాణం పోయడంలో వారికి వారే సాటి. మట్టితోనే వీరి జీవితాలు ముడిపడి ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. దశావతారాలను ఒకే విగ్రహంలో అమర్చడం ధూల్‌పేట్ వినాయక విగ్రహాల కళాకారులకే సాధ్యం. కళలే వీరికి జీవనాధారం కల్పిస్తుండగా మట్టిలో మాణిక్యాలుగా వారు ఎల్లప్పుడూ మట్టితోనే అంటిపెట్టుకొని ఉంటారు. పండుగ వేళల్లో అందరూ సంబరాలు జరుపుకుంటే వీరు మాత్రం విగ్రహాల తయారీలో లీనమైపోతారు.

వేలాది మందికి ఉపాధి

ధూల్‌పేట్ కళాకారులు విగ్రహాలను బంకమన్ను, సున్నం, ప్లాస్టర్ ఆఫ్ పారీస్, కొబ్బరిపీచు, కాలుష్యరహిత రంగులతో రెండు అడుగల ఎత్తు నుంచి 25 అడుగుల వరకు తయారుచేస్తారు. వీరు తయారు చేసిన వినాయక విగ్రహాలను వినాయక చవితి పండుగకు ఒక నెల ముందు నుంచి, దుర్గామాత విగ్రహాలను వినాయక చవితి పండుగ తర్వాత నుంచి ధూల్‌పేట్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తారు. జంటనగరాలు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి మండప నిర్వాహకులు ఇక్కడకు వచ్చి విగ్రహాలను కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. వినాయక, దుర్గాదేవి విగ్రహాల తయారీలో ధూల్‌పేట్‌తో పాటు ఒరిస్సా, నాందేడ్, బిలోలీ, గుల్బర్గా ప్రాంతాల్లోని వేలాది మంది కళాకారులు ఉపాధి పొందుతున్నారు.

సరసమైన ధరలకే విగ్రహాలు

ధూల్‌పేట్ కళాకారుల చేతుల్లో రూపుదిద్దుకునే నాణ్యమైన కళాత్మకత వినాయక, దుర్గామాత విగ్రహాలు ఇతర ప్రాంతాల్లో విక్రయించే విగ్రహాల ధరల కంటే తక్కువగానే ఉంటాయి. విగ్రహాల ఎత్తును బట్టి 20 రూపాయల నుంచి మొదలుకొని లక్ష రూపాయల వరకు ధరలో విగ్రహాలు లభిస్తాయి.

షోలాపూర్ నుంచి విగ్రహాల దిగుమతి

ధూల్‌పేట్ ప్రాంతంలో గతంలో మొదట జీరో నుంచి పన్నెండు నెంబరు వరకు ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను తయారు చేయడంతో పాటు భారీ విగ్రహాలను కూడా ఇక్కడి కళాకారులు తయారు చేస్తుండేవారు. అయితే కాలక్రమేనా భారీ విగ్రహాల విక్రయాల వల్ల లాభాలు అధికంగా రావడంతో ఇక్కడి కళాకారులు చిన్న విగ్రహాల తయారీపై మక్కువ తగ్గింది. దీంతో భారీ విగ్రహాలు తయారు చేస్తున్నారు. ధూల్‌పేట్‌లో చిన్న నుంచి పెద్ద విగ్రహాల వరకు హోల్‌సేల్‌లో లభిస్తాయని కొందరు వ్యాపారులు మహరాష్ట్రాలోని సోలాపూర్ నుంచి చిన్నపాటి విగ్రహాలను దిగుమతి చేసి ఇక్కడి మార్కెట్‌లో రిటైల్, హోల్‌సేల్ రేట్లలో విక్రయిస్తున్నారు.

వినాయక విగ్రహాన్ని తయరు చేస్తున్న లోథ్‌క్షత్రియ కళాకారుడు

కళాకారులను ఆర్థికంగా ఆదుకోవాలి

ధూల్‌పేట్ విగ్రహ కళాకారులు ఎక్కువ మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. వినాయ క, దుర్గామాత విగ్రహాల తయారీకి తగినంత పెట్టుబడి లేక వారు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఎక్కువ వడ్డీకి డబ్బులు తీసుకుంటున్నారు. వచ్చిన లాభంలో వడ్డీ కట్టడానికే సరిపోతుంది. ప్రభుత్వం పేద విగ్రహ కళాకారులను గుర్తించి, పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేస్తే వారిని ఆర్థికంగా ఆదుకున్నట్టవుతోంది.

- మాడిశెట్టి సదానందంగుప్తా, రహీంపురా

ప్రభుత్వ సహకారం అవసరం

రోజురోజుకూ పెరిగిపోతున్న ధరల కారణంగా కళాకారులు ఇబ్బందులు పడుతున్నారు. వినాయక, దుర్గామాత విగ్రహాల తయారీకి ఉపయోగించే స్టీల్, బంకమన్ను, సున్నం, కాలుష్యరహిత రంగులు, కొబ్బరిపీచు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తదితర ముడి పదార్థాల ధరలు ప్రతి సంవత్సరం పెరిగిపోతుండడంతో కళాకారులకు నష్టం వాటిల్లుతోంది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సబ్సిడీ ధరలకు ముడి పదార్థాలను అందజేస్తే బావుంటుంది.

- ఎంబీ. రఘునాథ్, చుడీబజార్

'రక్షాబంధన్ రోజు హెల్మెట్లను బహుమతిగా ఇవ్వాలి'

హెల్మెట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ముఖేష్ సింగ్

అఫ్జల్‌గంజ్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు ఎంపీ కవిత ఆదేశాల మేరకు గోషామహల్‌లో దశల వారీగా మహిళలచే వారి సోదరులకు హెల్మెట్లను ఉచితంగా అందజేస్తున్నామని గోషామహల్ కార్పొరేటర్ ముఖేష్ సింగ్ తెలిపారు. గోషామహల్ మహిళా నాయకురాలు ప్రియాగుప్తా ఆధ్వర్యంలో గిఫ్ట్ హెల్మెట్ గిఫ్ట్ లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖేష్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై హెల్మెట్లను పలువురికి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ముఖేష్ సింగ్ మాట్లాడుతూ రక్షాబంధన్ రోజు ప్రతి ఇంట్లో సోదరులకు సోదరీమణులు రక్షాబంధన్ కానుకగా హెల్మెట్లను బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎంపీ కవిత ఇలాంటి కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శంకర్‌లాల్ యాదవ్, బెజిని శ్రీనివాస్, సుధాకర్, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

● ఆవిష్కరణ

గోషామహల్ నియోజకవర్గంలో టీఆర్ఎస్వీ సభ్యత్వ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నందకిశోర్ వ్యాస్, కార్పొరేటర్ మమతా గుప్తా, ఆర్వీ మహేందర్ కుమార్, టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతికిరణ్, సురేష్ ముదిరాజ్, ఎస్. ధన్‌రాజ్, శాంతిదేవీ, నాగరాజు యాదవ్, సాయి పాల్గొన్నారు. **(అఫ్జల్‌గంజ్)**